విరసం

అరుణతార

సాహిత్య సాంస్కృతిక మాస పత్రిక

సంపుటి : 35 సంచిక : 4 మే - జూన్ 2012

వెల : రు. 20/- (292)

-: స్వీకారం :-



వేగుచుక్కల వెలుతురులో...

ప్రచురణ : ఎబిఎంఎస్ ప్రచురణ

వెల : రు. 10/-

పేజీలు : 23



కామ్రేడ్ గుండేటి శంకర్ జీవితం - ఉద్యమం

ప్రచురణ : విప్లవ రచయితల సంఘం

వెల : రు. 10/-

పేజీలు : 40

కా॥ సింగన్న స్మృతిలో

ప్రచురణ : విప్లవ రచయితల సంఘం

వెల : రు. 5/-

పేజీలు : 18



భారత్‌పై అరుణతార

రచయిత : యాన్ మిర్డాల్

ప్రచురణ : మలుపు బుక్స్

వెల : రు. 100/-

పేజీలు : 228



ఝాన్సీ

రచయిత : మహాశ్వేతాదేవి

ప్రచురణ : మలుపు బుక్స్

వెల : రు. 150/-

పేజీలు : 238



కొన్ని కలలు కొన్ని కన్నీళ్ళు ఒక సునామి

కేతిరెడ్డి యాకూబ్‌రెడ్డి కవిత్వం

ప్రచురణ : గోదావరి సాహితి మిత్రులు

వెల : రు. 40/-

పేజీలు : 46



కించిద్విషాదం

రచయిత : ముక్తవరం పార్థసారథి

ప్రచురణ : వికాసం బుక్స్

వెల : రు. 60/-

పేజీలు : 100



అపరాజిత

రచయిత : ముక్తవరం పార్థసారథి

ప్రచురణ : వికాసం బుక్స్

వెల : రు. 100/-

పేజీలు : 200



చలపాక నానీలు

రచయిత : చలపాక ప్రకాష్

ప్రచురణ : రమ్యభారతి

వెల : రు. 30/-

పేజీలు : 56



జర్నలిస్ట్ అంతర్వీక్షణం

రచయిత : వి. హనుమంతరావు

ప్రచురణ : డేటా న్యూస్ ఫీచర్స్

వెల : రు. 50/-

పేజీలు : 80



దండకారణ్యంలో గ్రీన్‌హంట్

ప్రతిఘటన - మన కర్తవ్యం

ప్రచురణ : విప్లవ రచయితల సంఘం

వెల : రు. 60/-

పేజీలు : 138



గెరిల్లా యుద్ధం - మార్క్సిజం

ప్రచురణ : దిక్సూచి ప్రచురణలు

వెల : రు. 60/-

పేజీలు : 178



The Flames of Narayanpatna

Charvaka Publications

Price : 60/-

Pages : 112



చైనా ప్రజా విముక్తి సైన్యం

పుట్టుక - అభివృద్ధి

ప్రచురణ : దిక్సూచి ప్రచురణలు

వెల : రు. 40/-

పేజీలు : 116

ప్రసేన్‌బాబు మవోవాది నహీ హై

ప్రచురణ : చార్వక ప్రకాశన్

వెల : రు. 75/-

పేజీలు : 115

KLVA 101M160

అరుణతార
సాహిత్య సాంస్కృతిక మాసపత్రిక

విరసం

292

సంపుటి : 35 ◈ సంచిక : 4 ◈ మే - జూన్, 2012

సంపాదకుడు
చలసాని ప్రసాద్

వర్కింగ్ ఎడిటర్
డి.వి. రామకృష్ణారావు
ఎం.ఐ.జి. - 14, ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ,
కార్బైడ్ కంపెనీ ఎదురుగా,
మౌలాలి, హైదరాబాద్ - 500040

* **కేవలం పోస్ట్, బుక్‌పోస్ట్ ల ద్వారా**
రచనలు పై చిరునామాకూ,
* ఇ-మెయిల్ ద్వారా
arunatara1977@gmail.com
కూ రచనలు పంపవచ్చు

సంపాదకవర్గం :
ఉజ్వల్
బాసిత్
కూర్మనాథ్

చందాలు పంపాల్సిన చిరునామ
మేనేజర్
ఎస్. రవికుమార్
5-1307, దొరసానిపల్లె రోడ్,
ప్రొద్దుటూరు, కడప జిల్లా - 516360
సెల్ : 9866021257

విరసం కార్యదర్శి చిరునామా
పి. వరలక్ష్మి
5-1820, గీతాశ్రమం వీధి,
ప్రొద్దుటూరు, కడప జిల్లా - 516360

డి.టి.పి. అండ్ లే అవుట్
ఎస్. రాజు

కవర్ డిజైన్
శ్రీను
సృజనా గ్రాఫిక్స్, ప్రొద్దుటూరు

ఈ సంచిక వెల : రు. 20/-

సంపాదక రేఖ...

తొలకరి వర్షంతో అక్కడ విత్తనాలు జల్లి బతుకు పంటను పండిద్దామనుకుంటే సాధ్యం కాలేదు. ఈ సారి తొలకరి వర్షం కూడా ఎప్పటిలానే పీడితుల రక్తం కలుపుకునే పారింది. ఒక దగ్గర భూస్వామ్య పెత్తందారులు, మరో దగ్గర సామ్రాజ్యవాద పెట్టుబడికి వనరులను దోచిపెడుతున్న దళారీ బూర్జువాలు. ఇదీ ఉమ్మడిగా మన పాలకుల స్వభావం. స్థలం, కాలం, సంఘటనల స్వరూపం మాత్రమే వేరు.

శ్రీకాకుళం జిల్లా వంగర మండలంలోని లక్ష్మింపేట గ్రామంలో జూన్ 12 ఉదయం మాలల రక్తం ఏరులై పారింది. భూమ్మీద బతుకును వెతుక్కున్నందుకు ఆ ఊరి తూర్పు కాపులు బాంబులు, బరిసెలు, కత్తులు, గొడ్డళ్ళతో ఐదుగురు మాలలను వెంటాడి నరికి చంపారు. మహిళలు కారంపొడి చల్లుతూ తమ వారికి సహకరించారు. పెద్దా, చిన్నా, ఆడ, మగా, ధనిక, పేద తేడాలు లేని కుల ఐక్యతతో మాలలపై దాడి చేశారు. చుట్టుపక్కల గ్రామాల తూర్పు కాపుల సహకారాన్ని తీసుకున్నారు. కాళ్ళు, చేతులు, నడుములు విరగ్గొట్టారు. కనుగుడ్లు పొడిచేశారు. 25 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. మళ్ళీ శ్రమ చేసుకోడానికి వీలు లేకుండా చేసేశారు. ఆ ఊరిలో అంటరానితనం ఉంది. పెత్తందారుల అణిచివేత ఉంది. వారికి పాలకుల అండా ఉంది. లక్ష్మింపేట మాలలు ఏ భూస్వాముల భూములనో దున్నుకోవడానికి తిరగబడలేదు. ఏ ధనికరైతుల భూములనో స్వాధీనం చేసుకోవాలనుకోలేదు. వేలాది ఎకరాల భూములను చాపగా చుట్టేసుకున్న పెట్టుబడిదారుల జోలికీ పోలేదు. మడ్డువలస ప్రాజెక్టు కింద ముంపుకు గురికాని భూమిని సాగు చేసుకుంటున్నారు. ప్రభుత్వం పట్టాదారులకు నష్టపరిహారాలు చెల్లించి, స్వాధీనం చేసుకున్న భూమిలో కొద్దిపాటి భూమిని తమ బతుకు కోసం సాగు చేసుకుంటున్నారు. అయితే వారు వారి కాళ్ళ మీద నిలబడడం, తమకు లొంగి ఉండకపోవడం, లోబడి ఉండకపోవడం ఆ ఊరి తూర్పు కాపులకు నచ్చలేదు. అంటరానితనాన్ని, తూర్పు కాపుల ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ సొంతంగా ఆత్మగౌరవంతో బతికే మాలల ప్రయత్నమూ నచ్చలేదు. మాలలకు చెందిన మహిళ ఊరి సర్పంచు అయిన దగ్గర నుంచి ఈ వివాదాలు మరింత ముదిరిపోయాయి. భూమి కోసం, రాజకీయ ఆధిపత్యం కోసం జరిగిన పెనుగులాటలో ఐదుగురు మాలలు ప్రాణాలు కోల్పోయారు.

అలాగే జూన్ 28న చత్తీస్‌గడ్‌లోని బీజాపూర్ జిల్లాలోని సార్కిన్‌గూడ ప్రాంతంలో ప్రభుత్వ సాయుధ బలగాలు ఆదివాసులపై మారణహోమం సృష్టించాయి. సార్కిన్‌గూడ, కొత్తగూడ, రాజుంపేట - ఈ మూడు బాసగూడ గ్రామంలో భాగంగా ఉన్నాయి. మొత్తంగా బాసగూడలోని ఆదివాసులు ఊరిలోని పడావుపడిన భూములను సాగులోకి తీసుకరావడం, కొత్తగా ఏర్పడిన కుటుంబాలకు భూములను కేటాయించడం, చనిపోయినవాళ్ళ భూములను సాగులోకి తీసుకరావడం వంటి లక్ష్యాలతో వందమందికి పైగా సమావేశమయ్యారు. వారిపైన ఆ రోజు రాత్రి సాయుధ బలగాలు గుండ్ల వర్షం కురిపించాయి. 17 మంది ఆదివాసులు చనిపోయారు. చనిపోయిన వారిలో ఐదుగురు స్కూల్‌కు వెళుతున్న పిల్లలు కూడా ఉన్నారు. ఆదివాసుల కోసం 1 ఆఫ్ 70 చట్టాలు ప్రకటించి, 5వ షెడ్యూలు కింద హక్కులను పొందుపరిచి, అడవిపై ఆదివాసులకే హక్కు అని ఓ పక్కన నమ్మబలుకుతూ, వారు నిజంగానే ఆ భూమి దగ్గరకు వెళ్ళినప్పుడు రాజ్యం రక్తం పారిస్తోంది. మనుషుల ప్రాణాలను హరిస్తోంది. లక్ష్మింపేట దళితులైనా, బాసగూడ ఆదివాసులైనా వ్యవసాయం చేసుకుందామని భూమి దగ్గరకు పోయినప్పుడు ప్రాణాలు బలిపెట్టాల్సి వచ్చింది. ప్రకృతి దగ్గరకు పోవడానికి, బతుకును పండించుకోవడానికి వీలు లేకుండా ఈ వ్యవస్థ అడ్డుపడుతోంది.

భూమి, నీరు, ప్రకృతి వనరులు, మొత్తంగా ఉత్పత్తి సాధనాలపై ఈ దేశంలోని మూలవాసులకు, దళితులకు, అట్టడుగు శ్రామిక వర్గాల ప్రజలకు హక్కు లేదని ప్రకటించే ఘటనలే ఈ రెండూ. అయితే నూతన ప్రజాస్వామిక విప్లవ కలలను నిజం చేస్తూ, నాలుగు దశాబ్దాలకు పైగా వ్యక్తమౌతున్న, విస్తరిస్తున్న విప్లవాకాంక్షలను నిజం చేస్తూ, పురోగమిస్తున్న విప్లవ జనతన సర్కార్లు ప్రత్యామ్నాయ సమాజాన్ని ఆవిష్కరిస్తున్నాయి. వెలుగులు పంచుతున్నాయి. వాటిని చిదిమేసే దుర్మార్గాలను ఎదుర్కోవడంలోనే మన సమాజ భవిష్యత్తు వికసిస్తుంది.

ఈ సంచికలో...

సంపాదకీయం (5 - 6)
బాసగూడా - లక్షింపేట - **పాణి**

పాటలు / కవిత్వం (7 - 14)
భూమి పోతోందిర..- **ఉప్పెన**; వందనాలు గుండేటి శంకరన్నా - **దామరపల్లి నర్సింహ్మారెడ్డి**; ప్రజాపోరు సేనాని - **రాంరెడ్డి**; శివసాగర్ యాదిలో - లెనిన్! నా లెనిన్!; సలుపుతున్న గాయం - **శాఖమూరి రవి**; పొలుతున్న పొద్దు - **మేడక యుగంధరరావు**; కొలిమి పువ్వు - **ఈస్ట్‌విండ్**; **రాంరెడ్డి కవితలు రెండు** - కలం వీరుడు శేషన్న - శేషన్న యాదిలో; బయట పడేసిన నిజాలు - **అనిత**; విప్లవానికి మీ జ్ఞాపకాలు ముఖ్యం - **దశరథం**; పాలకులను ఢీకొట్టావు' - **లహర్**; కవితా సాగరుడు - **చలసాని ప్రసాద్**;

కథ (15 - 23)
ప్రవాహం తిరోగమించదు - **నల్లూరి రుక్మిణి**

కథ (24 - 29)
పురుగులు - **చైతన్య ప్రకాశ్**

వ్యాసం (30 - 38)
శివసాగర్ కవిత్వం - సత్యమూర్తి సిద్ధాంతం - **వి. చెంచయ్య**

వ్యాసం (39 - 45)
శివసాగర్ - సత్యమూర్తి - చరిత్రలో ఏం జరిగింది? - **ఆరికె కోరన్న**

వ్యాసం (45 - 52)
సత్యమూర్తి దళితోద్యమ ప్రయాణం - **పాణి**

వ్యాసం (53 - 55)
అట్టడుగు వర్గాల ఆహారపు అలవాట్లను పరిరక్షిస్తున్న విప్లవోద్యమం - **మిడ్కో**

వ్యాసం (55 - 59)
కర్నూలు మహాసభల ప్రసంగపాఠం- దండకారణ్య అభివృద్ధి నమూనా ప్రగతి భావన - **పాణి**

పుస్తక పరిచయం (59 - 60) - 7వ భాగం
గతితార్కిక భౌతిక వాదం - **ఐరా గొలోబిన్**
స్వేచ్ఛానువాదం : **కొడవటిగంటి రోహిణీ ప్రసాద్**

సీరియల్ (61 - 63) - 3వ భాగం
సూర్యుడు - **కె.వి. కూర్మనాథ్**

కరపత్రం (64 - 65)
తెలంగాణ కోసం పోరాడడం, గ్రీన్‌హంట్ యుద్ధాన్ని వ్యతిరేకించడం చట్ట వ్యతిరేకమా? కాశీం, గంటి ప్రసాదం, భారతి, ఆకుల భూమయ్యలపై అక్రమంగా పెట్టిన ఉపా (UAPA) కేసులు ఎత్తివేయాలి.

లేఖలు (65 - 66)

పెరిగిన ధరల వలన అరుణతార ఖర్చు కూడా చాలా పెరిగిపోయింది. తప్పని పరిస్థితుల్లో అరుణతార విడి ప్రతి ధర, అలాగే సంవత్సర చందా, దశాబ్ది చందాల ధరలు పెంచక తప్పడం లేదు. ఎప్పటిలానే మీ హార్దిక, ఆర్థిక సహకారాలు మాకు అందిస్తారని ఆశిస్తున్నాం.

విడి సంచిక వెల : రు. 15; సంవత్సర చందా : రు. 160; దశాబ్ది చందా : రు. 1500

అరుణతార చదవండి!
చదివించండి!
చందాదారులు కండి!

చందాలు, బకాయిలు మనియార్డర్, డి.డి.ల రూపంలో మేనేజర్‌కు పంపించండి.
డి.డి.లను ఎస్. రవికుమార్, ప్రొద్దుటూరు పేర తీయండి.

విడి సంచిక వెల	:	రు. 15
సంవత్సర చందా	:	రు. 160
జీవితచందా	:	రు. 1500

మేనేజర్ : ఎస్. రవికుమార్
5-1307, దొరసానిపల్లె రోడ్, ప్రొద్దుటూరు, కడప జిల్లా - 516360, సెల్ : 9866021257
email : arunatara1977@gmail.com

2వ, 3వ కవర్‌ల డిజైన్ - ఆర్. భాగ్యలక్ష్మి

సంపాదకీయం

బాసగూడా - లక్ష్మింపేట

- పాణి

'దేని కోసం మీటింగు పెట్టుకున్నారు?'

భూములు ఉన్నోళ్లు, లేనోళ్లు ఉంటరు గదా.. అందుకని..

'భూములు కొందరికి ఎందుకు లేవు'

జుడుం దాడులు చేసినప్పుడు కొందరు ఇక్కడ ఉండలేక వెళ్ళిపోయారు. ఇప్పుడు వాళ్ళు తిరిగివచ్చారు. వాళ్ళకు భూములు పంచాలి గదా? అందుకని మీటింగు పెట్టుకున్నాం.

రాజుపెంట, కొత్తగూడెం, సర్కిగూడెం గ్రామాల మధ్య జూన్ 28వ తేదీ రాత్రి సిఆర్‌పిఎఫ్ దాడిలో అక్కడికక్కడే 15 మంది చనిపోయిన ఆ మైదానంలో ఒక ఆదివాసీ యువకుడితో జరిగిన సంభాషణ ఇది.

ఆ రాత్రి 8 గంటలప్పుడు భూముల పంపకాల కోసం సమావేశమైన ఆదివాసులను 10 గంటలప్పుడు వందలాది సిఆర్‌పిఎఫ్ బలగాలు చుట్టుముట్టి కాల్పులు జరిపాయి. గాయపడి తప్పించుకుంటున్నవాళ్ళను కూడా వెంటాడి చంపేశారు. ఐదుగురు అబ్బాయిలు, ఒక అమ్మాయి కూడా చనిపోయారు. ఆ తెల్లారి ఇంట్లో ఉన్న ఓ యువకుడ్ని సిఆర్‌పిఎఫ్ జవాన్లు బైటికి లాక్కొచ్చి కాల్చేశారు. అప్పటికీ చనిపోలేదని వాళ్ళ ఇంట్లో నుంచే గొడ్డలి తెచ్చి నరికి చంపేశారు. ఇక్కడే.. ఇక్కడే నా కొడుకును చంపేశారు.. అని అతడి తండ్రి చూపించాడు. రాత్రి జరిగిన కాల్పుల్లో గాయపడ్డ మరో వ్యక్తి హాస్పటల్లో చనిపోయాడు. అట్లా పదిహేడు మంది ఆదివాసులు మృతి చెందారు.

ఒక్క సాయుధ మావోయిస్టు కూడా లేని ఆ ఆదివాసీ సమావేశంపై సిఆర్‌పిఎఫ్ బలగాలు జరిపిన కాల్పుల్లో చుట్టూ ఉన్న చెట్లకు తూటాలు తగిలిన గుర్తులు ఉన్నాయి. చీకట్లో నాలుగు వైపుల నుంచి కాల్పులు జరపడం వల్ల వాళ్ళ తూటాలు వాళ్ళకే తగిలి పోలీసులు గాయపడ్డారని కూడా ఆదివాసులు చెప్పారు.

దేశవ్యాప్తంగా పాలక రాజకీయాల్లో కూడా చర్చనీయాంశమైన ఈ దుర్మార్గ ఘటనను ఎలా అర్థం చేసుకోవాలి? ఇంతకూ ప్రభుత్వ బలగాలు ఇంత దుర్మార్గానికి ఎందుకు ఒడిగట్టాయి? సుమారు దశాబ్దకాలంగా ఛత్తీస్‌గడ్ పరిణామాలు చాలా మందిని ఆలోచింపజేస్తున్నాయి, ఆందోళనకు గురి చేస్తున్నాయి. నిజానికి ఛత్తీస్‌గడ్‌లోనైనా, మొత్తంగా దండకారణ్యంలోనైనా ఇలాంటి మానవహననం ఈ ఘటనతోనే మొదలు కాలేదు. గతంలో చాలా జరిగాయి. ఆపరేషన్ గ్రీన్‌హంట్ మొదలయ్యాక జరిగిన దాడుల్లో కూడా ఈ ఘటనకు చాలా ప్రత్యేకత ఉంది.

పాలక రాజకీయాల్లో కూడా కదలిక తెచ్చిన బాసగూడ హత్యాకాండలో అందరూ ఆదివాసులే బలైపోవడం, వాళ్ళు నిరాయుధులు కావడం ఒక ప్రత్యేకత. సాల్వాజుడుం కాలం నుంచీ ఇట్లా ఆదివాసులను ఎందరినో మూకుమ్మడిగా చంపేశారు. సాల్వాజుడుం, సిఆర్‌పిఎఫ్ కలిసి ఆ మారణహోమం చేశాయి. ఇప్పుడు పూర్తిగా సిఆర్‌పిఎఫ్ జవాన్లు వందలాదిగా చుట్టుముట్టి ఈ దారుణానికి ఒడిగట్టడం వల్ల, మృతుల్లో అందరూ నిరాయుధ ఆదివాసులు ఉన్నందువల్ల గతం కంటే కొంచెం చర్చనీయాంశమవుతున్నది.

కానీ ఇదంతా అమాయక ఆదివాసులను బలి తీసుకున్నారనే కోణంలో సాగుతున్నది. తెలుగు సాహిత్యకారుల్లా జడంగా లేకుండా, పుస్తకాలు అచ్చేసుకొని పోటీలకు పంపుకొని, పురస్కారాలు పొంది.. ఒకరికి ఒకరు దుప్పట్లు కప్పుకొని మురిసిపోవడం కాకుండా మానవతా స్పందన వినిపించడం చాలా మంచిదే. కానీ ఈ అమాయక వాదనలో చాలా ఇబ్బందులు ఉన్నాయి. చనిపోయినవాళ్ళంతా అమాయకులు అయినందువల్ల, ఆయుధాలు లేనివాళ్ళ మీద కాల్పులు జరిపినందువల్ల ఈ అమాయక వాదన సరిపోతున్నది. కానీ, ఇందులో వినిపించకుండా వినిపించేది ఏమంటే - ఒకవేళ వాళ్ళు అమాయకులు కాకుండా మావోయిస్టుల నాయకత్వంలోని జనతన సర్కార్‌లో భాగమై ఉంటే ఈ వాదన ఏమవుతుంది? అట్లాంటి సమావేశం సాయుధ మావోయిస్టులే నిర్వహించుకుంటూ ఉంటే, వాళ్ళంతా సామాజికంగా ఆదివాసులే అయివుంటే అప్పుడు ఈ వాదన ఏమవుతుంది? తుపాకులు ఉన్నా, లేదా వాళ్ళకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నా, నేరుగా మావోయిస్టులే అయినా కాల్చేయడం సబబే అనే దుస్వరం ఇందులో వినిపించడం లేదా?

ఒక దుర్మార్గాన్ని ఇన్ని ప్రత్యేకతలు ఉంటేగాని ఖండించలేమా? మన సానుభూతి, సంఘీభావం, ఓదార్పు అందివ్వాలంటే అవతలి వాళ్ళు అమాయకులై ఉండాలనుకోవడం మంచిది కాదు. వాళ్ళు మనం విశ్వసించే రాజకీయ పరిధిలోనే మెలగాలనిగాని, మనం కోరుకునే పోరాట రూపాలనే అనుసరించాలని మనకు తెలియకుండానే అంతరాంతరాల్లో పనిచేస్తే అది ఎన్నటికీ ప్రజాస్వామిక వైఖరి కాజాలదు. ఈ ఘటనలో చనిపోయినవాళ్ళు అమాయక ఆదివాసులు, లేదా సాధారణ ప్రజల ప్రాతిపదిక మీద మన ఖండన మండనలు ఉండేటట్లయితే వాళ్ళు అమాయకులు కారని, సాయుధ మావోయిస్టులని నిరూపించడం ప్రభుత్వానికి ఎంత పని? అప్పుడు మనం వాళ్ళు మావోయిస్టులా? అమాయక ఆదివాసులా? అనే తర్క మీమాంసలో కూరుకుపోతాం. నిజానికి ఇప్పుడు చర్చించవలసిందీ, నిగ్గుతేల్చవలసిందీ ఇదా? ఎందుకు పనికి వస్తుంది ఇది?

మావోయిస్టుల దాకా, వాళ్ళ ప్రత్యామ్నాయం దాకా

వెళ్ళనవసరం లేదు, చుండూరులాంటి ఘటనల్లో దళితులను చంపేశారని, అమాయకులను పొట్టనపెట్టుకున్నారని అనగానే.. అవతలి నుంచి ఆ ఊళ్ళో దళితులు అగ్రకుల మహిళలను వేధించారని, ఇంకా ఏమేమో అన్యాయాలు చేశారని ఎంత దుర్మార్గ వాదనలు ముందుకు తేలేదు! బాధితులు అమాయకులు కారని, మంచివాళ్ళు కాదని చెప్పడానికి ఎన్ని ఆరోపణలైనా చేస్తారు. వాటిని నిరూపించడం కూడా వాళ్ళకు క్షణాల్లో పని. అందుకే చిదంబరం చాలా జాగ్రత్తగా చనిపోయినవాళ్ళలో సాధారణ ప్రజలు ఉంటే క్షమాపణ చెప్పడానికి సిద్ధమని అన్నాడు.

ఇక్కడ సాధారణ అనే పదం, ప్రజలు అనే పదం ఉన్నాయి. ఈ రెండు పదాల పరిధిలోకి మావోయిస్టులు రాకుండా ఉండడానికి ఎంత జాగ్రత్త తీసుకొని ఈ మాట అన్నాడో చూడండి! ఈ వివాదమే లేకుండా ఆరుగురు పిల్లలు చనిపోయినందుకు క్షమాపణ చెప్తున్నానని ఒక మాట అనవచ్చు. అట్లా సకల దుర్మార్గాలు చేశాక ఒక క్షమాపణ చెప్పడం ఏమంత కష్టం? కానీ చిదంబరం దానికి కూడా సిద్ధం కాలేదు. పిల్లలను కూడా మావోయిస్టులని తేల్చడానికి ఆయన వెనుకాడలేదు. ఇక సాధారణ ప్రజలు అనే మాట పరిధిలోకి ఎవరైనా వస్తారా? పాలకవర్గం ఇట్లాంటి విషయాల్లో చాలా అప్రమత్తంగా ఉండి తమ దుర్మార్గాలను సమర్థించుకోగా, ప్రజల తరపున నిలబడాల్సిన వాళ్ళు మాత్రం అమాయకులనే ఒక కండీషన్ మీద స్పందిస్తూపోతే ఎంత నష్టం! బాసగూడ విషయంలో వచ్చిన స్పందన వెనుక తెలియకుండానే ఈ కండీషన్ ఉన్నదా? అని సందేహం.

ఎందుకంటే రాజ్యానికి, ఆధిపత్య వ్యవస్థలకు ఉండే స్వభావాన్ని సారాంశంలో తెలుసుకోనంత వరకు ఈ సమస్య వెంటాడుతూనే ఉంటుంది. బాసగూడ, లక్షింపేట ఘటనలు సుమారుగా ఒకే కాలంలో జరిగాయి. ఇవి మన సమాజంలోని ఆధిపత్యశక్తుల స్వభావాన్ని, రాజ్య వ్యవస్థను, సాంఘిక వ్యవస్థల దుర్మార్గాన్ని తేటతెల్లం చేశాయి.

చత్తీస్‌గడ్‌లో వ్యవస్థకు ప్రత్యామ్నాయాన్ని నిర్మించే పనిలో ఆదివాసులు ఉన్నందుకు నేరుగా రాజ్యం తన సైనిక విభాగాలను ఉసిగొల్పి చేస్తున్న అతి పెద్ద యుద్ధంలో భాగంగా పదిహేడు మందిని హత్య చేసింది. ప్రత్యామ్నాయ సామాజిక, రాజకీయార్థిక వ్యవస్థపై జరిగిన దాడి అది. లక్షంపేటలో దళితులు తమకు భూమి కావాలని, తాము సాగు చేసుకుంటున్న భూములు తమకే చెందాలని కోరుకున్నందుకు కుల వ్యవస్థ దాడిచేసి ఐదుగురిని హత్య చేసింది. రాజ్యాన్ని, మన సమాజంలోని ప్రాచీన సాంఘిక వ్యవస్థలను మనచుట్టూ నానాటికి బలోపేతమవుతున్న బూర్జువా వ్యవస్థతో ముడిపెట్టి చూడాలి. లేకపోతే ఇన్ని రకాల హింసలు, అణచివేతలు అర్థం కావడం కష్టం. హింస అర్థం కావడమేకాదు, దానిమీద మనం ఎందుకు? ఏ వైఖరి తీసుకోవాలి? అనేది అంతకంటే పెద్ద సమస్య. లేకుంటే తెలుగు రచయితల్లా తేలిపోయే ప్రమాదం ఉంది. కనీసం ఇరవై, ముప్పై ఏళ్ళుగా అనేక వ్యక్తావ్యక్త హింసా రూపాలను, అణచివేతలను, సున్నిత సంవేదనలు కథల్లో, కవిత్వంలో రాసిన మనవాళ్ళకు ఒక పెద్ద యుద్ధమే కంటికి ఆనలేదంటే, కలాలు కదలడం లేదంటే, గొంతులు పెగలడం లేదంటే ఏమనుకోవాలి? బహుశా సమాజమనే మొత్తాన్ని చూడడానికి, అందులో పలు వ్యవస్థల మధ్య, వాటి ప్రభావం వల్ల జరిగిపోతున్న దారుణ హింసపట్ల ఒక వైఖరి తీసుకోడానికి పనిముట్లేవీ లేకపోవడమే అసలు సమస్య. ఫీలింగ్స్‌ను, అనుభవాలను గొప్పగా భాషలోకి తర్జుమా చేయగల మాధ్యమం ద్వారా తప్ప మరో రకంగా సమాజాన్ని తెలుసుకోడానికి ఏ సాధనమూ లేనప్పుడు పరిస్థితి ఇలాగే ఉంటుంది.

కానీ తప్పదు. చాలా భీకరంగా సమాజంలో విభిన్న శక్తులు తలపడుతున్నప్పుడు, సంక్లిష్టంగా పరిస్థితులు మారిపోతున్నప్పుడు మన ఆలోచనలు వాటికి తగినట్లు శక్తివంతం చేసుకోవాలి. లేకపోతే లక్షింపేట, బాసగూడా పూర్తిగా సంబంధం లేని వేర్వేరు విషయాలైపోతాయి. వాటికి చాలా తేడాలు ఉన్నాయి. ప్రత్యేకతలున్నాయి. వాటిని పరిగణనలోకి తీసుకుంటూనే వ్యవస్థల స్వభావం గుర్తించాలి. అది సాధ్యం కానప్పుడు రాజకీయంగానో, సామాజికంగానో దేనికి దగ్గరిగా ఉన్నవాళ్ళు దానికి సంబంధించిన పని చేసుకుంటూ పోతారు. ఇవేవీ పట్టకుండా అయోమయ కవిత్వం రాసుకునే పనిలో మరికొందరు ఉండిపోతారు. ఇదొక ప్రమాదకర ధోరణి. ప్రగతిశీల శిబిరంలో కూడా ఈ ధోరణి ఉంటే చాలా కష్టం. మౌలికంగా సమాజంలోని మార్పు క్రమాన్ని, ప్రజాస్వామికీకరణను, ప్రగతిదాయకమైన పరివర్తనను ఎలా అర్థం చేసుకోవాలి? వీటిని అడ్డుకొనే ప్రతీఘాతుక శక్తులను, వాటి హింసోన్మాదాన్ని ఎలా స్పష్టం చేసుకోవాలి? అనే ప్రశ్నలకు మనం చెప్పుకునే సమాధానాన్ని బట్టి బాసగూడాలో ఆదివాసులు నిర్మిస్తున్న ప్రత్యామ్నాయం, జనతన సర్కార్ గురించి, వాటిమీద జరుగుతున్న ఈ యుద్ధం గురించి ఒక వైఖరి తీసుకోగలం. లక్షింపేట వంటి సాంఘిక వ్యవస్థా హింసా రూపాలను కలిపి విశ్లేషించుకోగలం. ☆



మార్క్సిజం లెనినిజం మావోయిజం
స్టడీ నోట్స్
వెల : రు. 50/-
న్యూ విస్టాస్ పబ్లికేషన్స్
ప్రతులకు :
మైత్రి బుక్ హౌజ్ విజయవాడ,
దిశ పుస్తక కేంద్రం, హైదరాబాద్, నవోదయ పబ్లిషింగ్ హౌస్,
కాచిగూడ, హైదరాబాద్, సహచర బుక్‌మార్క్, హైదరాబాద్,

పాటలు / కవిత్వం

భూమి పోతోందిర.. రైతన్న

- ఉప్పెన

భూమి పోతోందిర... రైతన్న
మన బువ్వ పోతోందిర... రైతన్న
బత్కు పోతోందిర... రైతన్న
మన మెత్కు పోతోందిర... రైతన్న ॥భూమి॥

పోలవరము జల సమాధి చేస్తుంది
చింతలపూడి కాలువ కాటు వేస్తున్నాది
చేతులున్న భూమి... రైతన్న
చెయ్యిజారిపోయె... రైతన్న
॥భూమి॥

కాళ్ల ముందు నుండి కాలువ పోతున్న
చుక్క నీటి బొట్టు పక్క చేలోకి రాదు
నువ్వు భూమి త్యాగం చేస్తె... రైతన్న
తరలి వెల్లె నీళ్ళు... రైతన్న
నీ గుండెల్లో దుఃఖం రైతన్న
ఆ కండ్లెంట కారెన... రైతన్న ॥భూమి॥

దున్నుకున్న భూమి పెంచుకున్న చెట్లు
పుట్టి పెరిగిన ఊరు ఆడి పాడిన నేల
ఇల్లు పోతుందిర... రైతన్న
వాకిలి పోతుంది... రైతన్న
గూడు చెదిరిపోయి... రైతన్న
గుండె చెరువు ఆయె... రైతన్న ॥భూమి॥

ఆ భూమి చూసుకొనే ఇన్నేండ్లు ధైర్యంగ
పండిన ఎండిన బతుకును నెట్టాం
ఆ భరోస పోయింది... రైతన్న
బతుకు భారం ఆయె... రైతన్న
అవ్వయిన బువ్వయిన... రైతన్న
ఈ భూమె కదరమనకు... రైతన్న ॥భూమి॥

ప్యాకేజీ పైసలు ఎన్నాండ్లు ఉండేను
కట్టించినా ఇండ్లు ఎన్నేండ్లు నిలిచేను
మన ఎకరానికి వాళ్ళు... రైతన్న
ఇచ్చేటి దబ్బుకు... రైతన్న
సెంటు భూమి రాదు... రైతన్న
ఏ పంచన బతికేవు... రైతన్న ॥భూమి॥

ప్రాజెక్టు కాల్వల్లో భూములు పోతున్న
రైతులంతా కలిసి ఉద్యమించి లేచి
భూమికి భూమి... రైతన్న
ఇచ్చే వరకు పోరి... రైతన్న
సాధించుకోవాలి... రైతన్న ॥భూమి॥

వందనాలు గుండేటి శంకరన్నా

- దామరపల్లి నర్సింహ్మారెడ్డి

అందుకో - విప్లవాభి వందనాలు గుండేటి శంకరన్న
అందుకో విప్లవాల జోహార్లు గుండేటి శంకరన్న

పోరు నగరు గోదావరి ఖని బొగ్గు గని
కష్ట జీవుల ఇంటిలో పుట్టినావు
శ్రీకాకుళ నక్సల్‌బరి వారసత్వం స్వీకరించి
దోపిడిని నిర్మూలించ
జగిత్యాల జైత్రయాత్ర చేసినావ్ ॥అందుకో॥

విద్యార్థి యువజన ఉద్యమానికి వెన్నుదన్నుగ నిలిచి
రణం చేయా రాడికల్స్‌లో చేరితివా
రైతాంగ ఉద్యమం - రగల్ జెండోద్యమం
అడవి ఉద్యమం ఆటుపోట్లను మధించుకుని
విప్లవాల బాటలో ముందుకు నడిస్తివా గుండేటి శంకరన్న
॥అందుకో॥

కరీంనగర్ ఆదిలాబాద్
సింగరేణి గోదావరి ఖని నుంచి
దండ కారణ్యం దాకా పోరుయాత్ర
కార్మికోద్యమాన్ని నిప్పులాగా రగిలించి
పోరుదారులు చూపితివా గుండేటి శంకరన్న
॥అందుకో॥

ప్రజా కవి పాణిగ్రహికి వారసుడివై
షంషేర్ పేరిట కథలు కవితలల్లీ
సాహిత్యంలో చెరగిపోని ఆణిముత్యానివే
ప్రజా విప్లవ కవిగా పేరు తెచ్చుకున్నావే
అడవి బిడ్డలకు అండగా నిలిచావే గుండేటి శంకరన్న
॥అందుకో॥

దోపిడి రాజ్యం విష నాగులై కాటేసిందా
పాము కరిచినా ఎలుక కరిచిందని అశ్రద్ధ చేస్తివా
నీ త్యాగం మీదికి తెచ్చుకుంటివా మాయన్న
పోరాట యోధుని మరణవార్త విని
కన్నీళ్లు పెట్టరే ఓయన్న
దోపిడిని కూల్చనికి సాయుధులవుతారు
గుండేటి శంకరన్న
॥అందుకో॥

నిప్పులు చెరిగే నిర్బంధంలో - కల్లోలిత తెలంగాణలో
మావోయిస్టు పార్టీకి అగ్ర నేతవై
ఉత్తర తెలంగాణ కమిటీ బాధ్యునివై
జగన్ పేరిట ప్రకటనలిచ్చి -
జన నేతగా నిలిచినవన్న గుండేటి శంకరన్న
॥అందుకో॥

ఆదిలాబాద్ అడవి తల్లీ శేషన్నగా
విప్లవ కవి షంషేర్‌గా
గోదావరి ఖని బొగ్గు గని
కార్మిక నేత గుండేటి శంకరన్నగా

త్యాగ ధనుడవైతివా గుండేటి శంకరన్న
ఆదర్శ కమ్యూనిస్టు వైతివా గుండేటి శంకరన్న
॥అందుకో॥

ప్రజాస్వామ్య తెలంగాణ కోసం
పోరుబాటే శరణ్యమని
తెలంగాణ ప్రజలను ఏకం చెయ్య పోరుసల్పి
రాజకీయ రంగులను బయటపెట్టినవన్నా
తెలంగాణ కోసం పోరాడమని
పిలుపునిచ్చినవన్న గుండేటి శంకరన్న
॥అందుకో॥

కన్న కొడుకు మరణవార్త విన్నతల్లి
కొడుకింక లేదని కంటతడి పెట్టింది
కడసారి చూపుకై కన్నతల్లి నోచుకోకపాయే
అంతిమ శవయాత్ర అడవి తల్లీ ఒడిలో
పీడిత తాడిత ప్రజలు, గెరిల్లాల మధ్యన
ఘనంగా జరిపిరా గుండేటి శంకరన్న
విప్లవం ఎన్నటికి చావబోదు గుండేటి శంకరన్న
విప్లవాల సృష్టికర్తవే గుండేటి శంకరన్న

ప్రజాపోరు సేనాని

- రాంరెడ్డి

విప్లవాల యుగం మనది
విప్లవిస్తే జయం మనది
పల్లెలె మన పాఠశాలలు
ప్రజలే మన గురువులనీ
పల్లె పల్లె దిర్గినావు - పేద ప్రజల కలిసినావు
రైతు కూలి సంఘం బెట్టి - రణంలోన ముందునిల్చి
భూస్వాముల షావుకార్ల
మెడలు వంచి కూలి పెంచె
ప్రజాపోరు లేపిండో అన్నా కోటేశ్వరన్న
పోరుబాట నడిసిండో అన్నా కోటేశ్వరన్న

1. నీ మరణం వృథా కాదు
నీ పోరు ఆగిపోదు
నీ రక్తం వట్టిపోదు
నీ త్యాగం నిల్చిపోదు
నువ్వెత్తిన ఎర్రజెండ తుది వరకు దించబోము
నీ ఆశయాల సాధనకై అన్నా కోటేశ్వరన్న
తుదిదాక పోరుతాం అన్నా కోటేశ్వరన్న
ఈ దోపిడి పాలకులా అన్నా కోటేశ్వరన్న
తన్ని తరిమి కొడతమే అన్నా కోటేశ్వరన్న
విప్లవాన్ని సాధించి అన్నా కోటేశ్వరన్న
ప్రజల విముక్తి జేస్తమే అన్నా కోటేశ్వరన్న

2. జగిత్యాల సిరిసిల్లా మెట్టుపల్లి కోరుట్లా
చుట్ట పక్కల ప్రజలనంత కూడకట్టి సంఘంబెట్టి
దొరల భూస్వాముల మెడలువంచి వనికించి
జగిత్యాల తాలుకాలో అన్నా కోటేశ్వరన్న
జనం యాత్ర నడిపెనో అన్నా కోటేశ్వరన్న

3. విద్యార్థి ఉద్యమాల ఊపిరివై నిల్చినావు
ఉస్మానియా కళాశాలలో న్యాయ శాస్త్ర విద్యనొదిలి
నక్సల్బరీ శ్రీకాకుళం పోరు పాఠాలు చదివి
నక్సలైట్ల చేరిండో అన్నా కోటేశ్వరన్న
నడుముకట్టి పోరెనో అన్నా కోటేశ్వరన్న
దండకారణ్యంలో దగాపడ్డ గిరిజనులను
దాదాలుగ పరిచయమై దండుగట్టించినాడు
రాంజీ దాదా పేరుతోని లడాయి నేర్పించినాడు
జంగల్ మహల్ పోరు నడిపి
జనంనంత కూడగట్టె
నక్సల్బరీ పోరుకు అన్నా కోటేశ్వరన్న
నాయకుడై నిల్సెనే అన్నా కోటేశ్వరన్న
దొంగ ఎదురుకాల్పుల్లో నిన్ను చంపి మురిసెటోళ్ళ
కడుదాకా మరువబోము - కసితీర్చుకుంటామన్న

శివసాగర్ యాదిలో

లెనిన్! నా లెనిన్!

లెనిన్! ఓ లెనిన్!
నా లెనిన్! కామ్రేడ్ లెనిన్!
నీ పేరిట ఎంత అపచారం రగులుతోంది
నీ పేరుకు ఎంతటి అవమానం జరుగుతోంది.

'సృజనాత్మక' స్టూడియోలో
'మార్క్సిస్ట్' మేకప్‌మన్‌లు
నీకు విగ్గు తగిలించి
సరికొత్త మీసాలు అంటించి
జరీ బుర్ఖా తొడిగి
కాళ్ళకు పాంకోళ్ళు పెట్టి
నెత్తికి పాగాచుట్టి
నిన్ను 'స్వామీజీ లెనిన్'ను చేయాలని
ఎంతటి సాహసానికి తలపడ్డారు!

ప్రపంచ దోపిడీ వ్యవస్థనే గజగజలాడించిన
రివల్యూషనరీని 'జంటిల్మన్' చేసేందుకు
ఎంత ఘాతుకానికి తల ఒగ్గేరు!
సాయుధ విప్లవం, కార్మిక వర్గ నియంతృత్వమనే
నీ ఎర్రని గుండెకాయను కోసి
కాకులకూ గద్దలకూ వేయడానికి
ఆషాఢభూతులు ఎంతటి కుట్రకు సాహసించారు!

నీ శత జయంతిని ఒక ఫార్సుగా చేసి
కోటప్పకొండ తిరణాలగా మార్చి
నీ పేరు చెప్పుకొని కాయలూ
కాగితాలూ అమ్ముకొనే భ్రష్టజనం
ఎంతగా పతనమయ్యారు!

నీ విప్లవభావనా సంపత్తికి సలాంకొట్టి
లంచాలకు మంచాలు వేసే
నీ 'శిష్యగణం' సుఖాన్ని కామిస్తే
నీవు వెలిగించిన విప్లవజ్యోతిని ఆర్పి
శ్రామిక జనాల్ని చీకటి కాటుకు బలిచేయ యత్నిస్తే
ఎన్నికల మూర్ మార్కెట్‌లో నిన్ను సెకండ్ హేండ్ సరుకుగా
అమ్మజూప ప్రయత్నిస్తే
మాలో ఉప్పొంగిన శోకం ఎంత క్రోధంగా ఘూర్ణిల్లింది.

నీ శిష్యకోటి
వాషింగ్‌టన్ వేశ్యాంగనకు
రాయల్ బ్రోకర్లుగా మారినప్పుడు
డాలర్ భూతం తొత్తులకు
బడి తొత్తులుగా దిగజారినప్పుడు
నీ 'శిష్యపరమాణు సంతతి'
అలహాబాద్ మహారాణి ఆస్థాన ప్రాంగణాన
మేజువాణి చేస్తోంటే
ఎంత కుమిలిపోయాం
ఎన్నెన్ని రాత్రులు నిద్రకు వెలియై
తాత్కాలిక నిరుత్సాహానికి బలియై
విలవిలలాడామయ్యా! విలపించామయ్యా!

క్రెమ్లిన్‌పై నీ అంతర్జాతీయ విప్లవ పతాక
ఎన్నడో చివికి చిరిగిపోయింది
ప్రేగ్ నడివీథుల్లో
రష్యన్ టాంకు కాల్పులకు
'ప్రపంచ కార్మికులారా ఏకంకండు'
అన్న రణన్నినాదం
రక్తం కక్కుతూ నేలకొరిగింది

వైట్‌హౌస్ నీడల్లో
కోడెత్రాచుతో స్నేహం
విశ్వశాంతి స్తన్యాన్ని
విషపుకాటు వేసింది
నీ చేతులతో పెంచిన
సామ్యవాద నందనవనం
స్టాలిన్ మరణంతో
నక్కల పాలయింది.

నీవాదేశించిన
ప్రపంచ కార్మిక కళ్యాణానికి
తద్దినం పెట్టిన పురోహితులు
నీవు పూరించిన
ప్రపంచ విప్లవ శంఖారావం
గొంతు నులిమే
ఖూనీకోరులు, దగుల్బాజీలు
నీ ఎర్రజెండాను కైవసం చేసుకునేందుకు
నిన్ను తలకిందులుగా నిలబెట్టేందుకు
ఎంత విఫలయత్నం చేస్తున్నారు
ఎంతెంత విషపుగాలి ఊదుతున్నారు
అయినా కామ్రేడ్ లెనిన్, నిన్ను, చిరంజీవిని
ఘనంగా, సజీవంగా భూస్థాపితం చేయాలనే
ఈ కుట్ర విఫలంకాక తప్పదు.

జారు ప్రభుత్వాన్ని కూల్చిన
అరోరా ఫిరంగిధ్వని
ఇంకా మా చెవుల్లో
మార్మోగుతూనే ఉంది
వింటర్ ప్యాలస్‌పై
నీవు నడిపించిన మెరుపుదాడి
మమ్మల్ని ఇంకా
ఉత్తేజితుల్ని చేస్తూనే ఉంది
యుద్ధాన్ని అంతర్యుద్ధంగా
మార్చిన నీ విజ్ఞత
మమ్మల్ని ప్రభావితం చేస్తున్నది.

అధర్మ యుద్ధాన్ని
ధర్మ యుద్ధంతో కూల్చాలని
తుపాకీ రాజ్యాన్ని
తుపాకీతోనే తుదముట్టించాలని
నీవు పలికిన అమరవాక్కు
మా మార్గం నిర్దేశిస్తున్నది

రంగు మార్చకుండా
దిక్కుమార్చే రెనగెడ్ కాటస్కీలు
నీ ఎర్రజెండాకు
వ్యతిరేకంగా
నకిలీ ఎర్రజెండాను ప్రయోగించే పంచమాంగ దళాలు
కార్మికవర్గ విప్లవ శ్రేణుల్లో
పీఠం వేసుకునే అన్యవర్గ ముఠాలూ
విప్లవం పేరుతో
విప్లవాన్ని అరికట్టే విద్రోహకూటాలూ
ప్రపంచ కార్మిక విప్లవాగ్నిలో
పేలాలు వేయించుకుతినే తిండిపోతులూ
గాలికిపోయే పేలపిండి
లెనిన్ అర్పణం చేసే వదరుబోతులూ
ఇంకెందరెందరో మహానుభావులు

ప్రపంచ రాజకీయ సంరంభంలో
బఫూన్ పాత్ర చేపట్టినవాళ్ళూ
వాల్‌స్ట్రీట్‌కు పక్కతాళం కొట్టేవాళ్ళూ
భయంతో మట్టికాళ్ళ మహారాక్షసి
పాదాలు పట్టేవాళ్ళూ
పదవుల పదుపుకూటికై
దొమ్మరిసాని పల్టీలుకొట్టేవాళ్ళూ
రక్తం ఉడిగిన వాళ్ళూ
రిక్తహస్తాల వాళ్ళూ
విప్లవాన్ని డిన్నర్‌గా
వాడి కలంపోటుగా
లోక్‌సభ సీటుగా
గంభీరోపన్యాసంగా
వాదించే వాజమ్మలు, పోజమ్మలు
పోరాడే కోరాడే
రాజకీయ రంగంలో
కామ్రేడ్ లెనిన్! ఓ లెనిన్!
నా లెనిన్! మేం దృఢంగానే ఉన్నాం.
కోటి తుపానులను
శతకోటి భూకంపాలను
ఎదుర్కొన్న సాహసిస్తాం
లెనిన్ అంటే పోరాటం
లెనిన్ అంటే విప్లవం
కార్మిక నియంతృత్వం లెనిన్ ప్రతీక
అజేయం లెనినిజం, లెనినిజం అభేద్యం
అని విశ్వసించి నిశ్వసించే
నీ వారసులం
కోట్లాది కార్మికులం
కష్టించే కర్షకులం
యువజనులం, నవజనులం

దృఢంగానే ఉన్నాం
కోటి తుపానులు
శతకోటి భూకంపాలు
మమ్మల్ని కదల్చలేవు
శత్రువు బుల్లెట్లతో
కారే రక్తాన్ని తుడుచుకొని
'మిత్రుని' ద్రోహంతో మిగిలిన
గాయాన్ని తడుముకొని
నేలకొరిగిన వీరుణ్ణి
ఒక్కసారి మనసా తలచుకొని
రక్తసిక్త మార్గంలో
లెనిన్! నా లెనిన్!
నీవందించిన జ్యోతిని రక్షించుకుంటూ
నీవు చూపించిన
మార్గంలో పయనిస్తూ
నీ నేతృత్వం కింద
సుదీర్ఘ కష్టయాత్రచేసే
నీ వారసులం
ఇంకా బతికే ఉన్నాం

కడలి కడుపు మీటినవాడా!
కెరటాలపై లేచినవాడా!
జనతను మేల్కొల్పినవాడా!
జగత్తును కంపించినవాడా!
నీ శతజయంతి సమయంలో
ఇది మా ప్రతిజ్ఞ ఇదే మా పోరాటం.
నీ అరుణ పతాకాన్ని
భువన భవన గోపురంపై
ప్రాణప్రతిష్ఠ చేసేవరకు
ఈ పోరాటం ఆగదు
నీవు కలలుగన్న
సామ్యవాద లోకాన్ని
మా రక్తంతో సృష్టించే వరకు
రణరంగం విడిచిరాము.

లెనిన్! ఓ లెనిన్! నా లెనిన్!
అందుకో
ఇదే మా రెడ్ శెల్యూట్
శత్రువు గుండెలపై గురిచూసి
రివాల్వర్ కాలుస్తూ
నీ ఆదేశం పాటిస్తూ
అందించే రెడ్ శెల్యూట్
వింటి నుండి దూసుకొచ్చు
విప్లవాభి నందన

ఏప్రిల్ 1970

సలుపుతున్న గాయం

- శాఖమూరి రవి

అర్ధశతాబ్దపు స్వాతంత్ర్యం
అతనికక్షరాలు నేర్పలేకపోయింది
బతుకు కింత భరోసా ఇవ్వలేకపోయింది
కాయకష్టం చేసి కడుపు నిండని సమయం
శ్రమజీవుల చమట చుక్కల వాసనకై
సరిహద్దులు దాటిన చూపుతో
మారోజు వీరన్న పాటనెంటేసుకొని
దళిత బహుజన శ్రామిక విముక్తే-దేశ విముక్తని
విప్లవానికి పయనమైనవాడా!

నిర్బంధం నిప్పులై కారడివి అంటుకున్న వేళ
తట్టుకోలేని తోటోళ్ళు ఇంటిదారి పట్టిన
క్రమశిక్షణ లేని కమ్యూనిస్టులు
నీటి మీద బుడగలాంటోళ్ళని

విప్లవ ఐక్య గీతాలాపనలో
నిఖార్సుగా నిలబడి
మావో విత్తనాలను వెదజల్లినవాడా!

నులి వెచ్చటి
నీ అమరత్వంలో తడిసిన నేల
గాయాలైన మా పాదాలను తాకుతూ
శాస్త్రీయత లేని చదువుల వెంటసాగే
మొద్దుబారిన మా మెదళ్ళను తట్టిలేపి
ఎన్ని ప్రశ్నలుదయింపచేసిందో..?

పొద్దుపొడిసే లేలేత కిరణాలంటి ప్రశ్నలు
ఆయశదీపాలను వెలిగించి
ఆయుధాలకు దారిచూపించలేకపోతాయా..!
సింగన్నా నీ త్యాగానికి సలామ్
సుతారి పాపన్నా నీ అమరత్వానికి లాల్ సలామ్..!

వాలుతున్న పొద్దు

- మేడక యుగంధరరావు

చిటారు కొమ్మలు
ఒకప్పటి మిఠాయి పొట్లాలు
తల్లివేరుకే నిప్పంటిస్తున్న
నిర్దయ నైరాశ్య నిశాచర
విధ్వంసకర ప్రాతికుల్యంలో
చలికాచుకోమంటూ వృద్ధ వృక్షాలు
మౌనంగా దగ్ధమవుతుంటే
ఆత్మీయ స్పర్శలు మరీచికలవుతున్నాయ్

కొడుకు కోడళ్ళ చీదరింపుల చర్నకోలా విరుపులకు
గుండెకుద్యం కుప్పకూలిపోగా
తెగిన కన్నీటి కట్టకు
మధ్యరాత్రులు, బాత్రూంలే వేదికలవుతుంటాయ్

గోరు ముద్దల కోసం చందమామనే బంధించి
ముక్కు తుడిచి, ముడ్డి కడిగిన చేతులు
నేడు నాల్గురోడ్ల కూడలిలో
విల్లు బద్దె వణుకుతూ చేతులు చాస్తుండే
బైక్ మీది శవం ఆబగా
నోట్ల సిగ్నల్ కోసం ఎదురు చూస్తుంటుంది

పేగునిచ్చిన మమకారం
వర్షం ముందర ఎగసిన ధూళిలో
సుళ్ళు తిరుగుతూ
కొడుకుల కంట్లో పడి నిరంతరం సలపరిస్తూనే ఉంటుంది.
ఇంకుతున్న ఆయుష్షుపై తీతువు పిట్టలు
నిశీథిలో వెర్రికూతలు కూస్తుంటాయ్

ముదతలు పడ్డ చర్మపు రహదారులపై
దారి దొరక్క, త్యాగాల గతం
తీవ్రంగా పెనుగులాడుతుంటుంది

గడియబెట్టె బిర్ర బిగుసుక్కూర్చున్న
బంధాల వాకిట్లో
ఎందుకర్రా! పిసరంత
పలకరింపు పరిష్వంగనల కోసం ఎదురు చూపు?

* * *

ఆకులు రాల్చే కాలంలో
అనుభవాల జ్వలన శిఖల్ని రేపటి నెగళ్ళకు తాపించి
మలి సంధ్యకు ప్రణమిల్లే వారేరి?

కొలిమి పువ్వు

- ఈస్ట్‌విండ్

అతడు
నిప్పుల కొలిమిలో పూసిన పువ్వు
ఇనుపకంచెలతో బంధించిన హిమశిఖరం
అగ్ని గుండంలో పుట్టిన జలధార
నడిరాతిరి మహాసముద్రాలపై నడిచి,
చందమామను ముద్దాడిన వాడు
సూర్యునిపై తలవాల్చి,
ఓ కునుకు తీసినవాడు
శాస్త్ర పరిజ్ఞానాన్ని 'చిప్'లా చేసి
నాలుకపై చప్పరించినవాడు
అనుకున్నారు కాని...
అతనికి మరణం లేదు
ఇప్పుడైతే నల్లని ఆకాశంలో నిర్మలంగా
మినుకు మినుకుమంటున్నాడు
రేపటి సుడిగాలిలో
'క్యుములో నింబస్'లా చుట్టుకుంటాడు.

రాంరెడ్డి కవితలు రెండు

కలం వీరుడు శేషన్న

కడలి కడుపు మీటినవాడు
కెరటాలపై లేచినవాడు
జనతను మేల్కొల్పినవాడు
జగత్తును కంపించినవాడు-ఇకలేడు
తుపాకి పట్టి జగతి విముక్తికి
రహస్య ఉద్యమాన్ని నిర్మించినవాడు
కలం పట్టి సాహితి కథన రంగంలో దుమికినవాడు
వెళ్ళిపోయాడు షంషేర్‌ఖాన్

నా తియ్యని కలలే నిజమై
నిఖిలలోకమే హసించునంటు
ప్రపంచం నుంచి సెలవు తీసుకున్నాడు
ఇప్ప పువ్వులో నిప్పురవ్వల్ని రగిలించి
కొడవళ్ళకు తిరుగుబాటు పాఠాలు నేర్పి
నాగేటి చాళ్ళలో నక్షత్రాలను కనుగొని
జీవితాన్ని జీవించమని
జీవితాన్ని ప్రేమించమని శాసించి వెళ్ళిపోయాడు
బెల్లంపెల్లి రైల్వే పోలీసులపై దాడిచేసి
గుంజుకున్న తుపాకులను ఒక భుజంతో
ఆ దాడిలో అమరుడైన వీరున్ని ఒక భుజంతో మోస్తూ
సహచరులకు రైఫిలందించిన గెల్లా వీరుడు
పోరాటంలో అంతులేని కన్నీళ్ళకు ఆస్కారం లేదంటూ
బాధ్యతలు భుజాన మోసి పాముకాటుతో కనుమరుగైపోయాడు
కార్మిక పోరాట యోధుడే కాదు రైతాంగ పోరుకు
గిరిజన విముక్తి పోరుకెరటమైన వీరగెరిల్లా శేషన్న
భారత విప్లవోద్యమ ధృవతారై వెలుగుతుండు
అమరుడు షంషేర్‌కు విప్లవ జోహార్లు ...

గుండేటి శంకర్‌కు విప్లవ జోహార్లు
భారత విముక్తి పోరులో
వీరుడుగా మలచబడ్డ సేనాని
పాఠశాల విద్యనొదిలి
పేద ప్రజల బాధలు మార్చ
వీర గెరిల్లాగ మారి
విప్లవ పాఠాలు నేర్చి
ప్రజల బాధలను జూసీ
కారకులపై కత్తి గట్టి
భూస్వాముల సావుకార్ల
మెదలు వంచె పోరుజేసి
సామ్రాజ్యవాదులపై
సమరము సాగించినోడు
దోపిడి పాలకులపైన
దండుకట్టి పోరుజేసి
పెట్టుబడిదారుల దోపిడి
దౌర్జన్యాలెదిరించిన
వీరుడురా శేషన్నా
ఆయుధాన్ని చేతబట్టి
అదరగొట్టే దోపిడి దొంగల
కలమును చేతబట్టి
కవితలు కథలను రాసిన
కలం పేరు షంషేరు
కవుల మన్ననలు పొందిన
యోధుడురా ప్రజలబిడ్డ
ఎత్తిన ఆయుధం దించని
గెరిల్లా వీరుడురా శేషన్న
అమరజీవి గుండేటి
శంకరన్న జోహార్లు
నీ రక్తం నీ త్యాగం
వృథా కాదు ఎన్నటికీ
నీ ఆశయ సిద్ధి కొరకు
తుది దాకా పోరుతాం!

శేషన్న యాదిలో

రామచిలుక రాగమెందుకు ఆగిపోయెనే
శంకరన్న రాదనీ దిగులు చెందెనే
కోయిలమ్మ గొంతుకెందుకు మూగపోయెనే
శేషన్న లేదనీ శోక సంద్రమాయెనే
పుట్టినాడు పేదలల్ల పెరిగినాడు పెదలల్ల
పెద్ద చదువు చదవకున్న - పేదల బాధల నెరిగినాడురా
పల్లె పల్లె తిరిగి ప్రజల కూడగట్టెనే
దళంలోన నాయకుడై దండునడిపెనే
అడవినంత అగ్గిలాగ మండించి
ఎర్రపూల రణం చేసి ఎర్రజెండనెత్తి
ఒకచేత గన్ను పట్టి పోరుకు పురుడుపోసి
ఇంకోచేత పెన్ను పట్టి పేదల పక్షాన రాతలు రాసినోడు
వీరుడు ధీరుడు యోధుడు మడమతిప్పని శూరుడు
దండకారణ్యంలో దండు నడిపిండు
కార్మిక క్షేత్రంలో పోరుకెరటమై
సింగరేణి ఉద్యమానికి చుక్కానై
కార్మిక రాజ్యస్థాపనకై కలలు కన్నోడు శేషన్న
రైతాంగ పోరాటాలు నడిపిన పోరుబిడ్డ
గిరిజనుల బతుకుల్ల వెలుగు నింపడానికి
అహర్నిశలు కలలు గన్నోడు
కలల సాకారం కోసం పోరు సల్పినోడు
మడమ తిప్పని పోరాట యోధుడు శేషన్న
యుద్ధ తంత్రాన్ని నడుపుతూ
బొందిలో ప్రాణమున్నంత వరకు
పీడిత ప్రజల విముక్తికై
ప్రజారాజ్య స్థాపనకై సాయుధుడై
ప్రజల పక్షాన నిల్చినోడు శేషన్న
ప్రజావిముక్తి గెరిల్లాగానే
తుది శ్వాస వరకు
దీక్షతో పోరులో నిల్చినోడు శేషన్న
ధైర్యానికి త్యాగానికి లక్ష్యసిద్ధికీ
చిరునామా శేషన్న

బయట పడేసిన నిజాలు

- అనిత

అమరుని అమరత్వమే
వెలికి తీసిన నిజాలు

విప్లవానికి మీ జ్ఞాపకాలు ముఖ్యం

- దశరథం

తరతరాల భూస్వామ్య పీడన నుండి పీడించబడుతున్న
ప్రజల విముక్తికై ఉప్పెనలా ఉదయించిన కిరణాలు మీరు
ఉద్యమాల వెలుగుల్ని రాహువులు మింగేస్తున్న
గ్రహణ ఘడియల్లో సంకెళ్ళను తెంచుకొని
దూసుకవచ్చిన నక్షత్రాలు మీరు.

ఉద్యమానికి రాజ్యం క్లిష్టమైన పరిస్థితుల్ని కలిపిస్తున్నా
కష్టాలు తప్పవని
మార్క్సిస్టు రాజకీయాలను బోధించిన
మావోయిస్టు గైడ్‌లైన్ మీరు

కోటి ఆశలు ఉన్న హృదయాలు మీరై
వెలుగుతున్నారు వేదనై
అక్షరాల గురుతుల్లో అల్లుకున్నారు మీ జ్ఞాపకాలను
నూతన సమాజ వెలుగులు మీరై
చూడలేని మీ నేత్రాలు

ఆకాశంలో గ్రహాలన్ని కలసి
వెలుతురు పంచినట్లు
మానవ సమాజంలో
నవ సమాజం నిర్మాణానికి
నడక నేర్పిన గురువులు మీరై
కూడులేని ప్రజల కూడగట్టి ఉప్పెనోలె ఉద్యమాల సృష్టించి
మిమ్ముల అంతమొందించాలని ఆరాటపడిన శత్రువు
సూర్య కిరణాలు భూ మండలంపై విస్తరించినట్లు
విప్లవాన్ని విస్తరించాలని ఆశించిన ఆశ జీవులు మీరు
సమసమాజం నిర్మించడానికి ఐక్య సంఘటన ఒకరై
ప్రజాసైన్య మరొకరై సూర్య చంద్రులు వికసించినట్లు
విప్లవాన్ని విస్తరించారు మీరు
సామ్రాజ్యవాద దోపిడి నుండి పీడిత ప్రజల విముక్తికై
పోరాడుతున్న మిమ్ములను ద్రోహులచె దొరకబట్టి
చిత్రహింసలు పెట్టి రక్తం పారించారు మూర్ఖులు

విప్లవానికి ఆరంభం మీరేనని భావించిన రాజ్యం
మిమ్ములను అంతమొందించాలని ఎన్ని ఎత్తులు ఏసినా
వాడి ఎత్తులు చిత్తుచేస్తూ దేశవ్యాప్తంగా విప్లవాన్ని సృష్టించి
ప్రజల హృదయాలలో చిరకాలం గురువులుగా మీరై
విప్లవాన్ని దిద్దించినది ఒకరు... దిద్దిన అక్షరాలను
ఆయుధంగా మలిచి చేసింది మరొకరు
దోపిడి అంతానికి దూరదర్శన మీరై
నలుమూలలకు విస్తరించిన
ఎర్ర సైన్యాలై

చిత్ర గీతలు గీసె మమతాజీ
చిత్రహింసలతో చీల్చేసిన మామ్మారి బెనర్జీ
చిరు దివ్వెల నవ్వులతో
మమతలొలికిన ఆ ఎర్ర యోధున్ని
చిదిమేసింది మమతాజీ
ఎందుకో?...
మనిషికి మనిషిని దోయలేని
సమాజంలో నూతన విలువలు
చాటాలన్న ఎర్రయోధుడిపై అంత కసి
సింగూర్ నందిగాం లాల్‌గడ్ నమూనా
ఎర్రవీరుల రుచి చూపినందుకేనా?...
సమాజం నాది ప్రకృతి నాది ఈ జగత్ నాది
అంటూ... మానవత్వాన్ని ఎరిగిన ఆ పొద్దు పువ్వు
కదులుతున్న కాలానికి అనుగుణంగా
తిరుగుతున్న సూర్యోదయం
తూర్పు ఉత్తర దక్షిణ పశ్చిమ
దిశల కలియ తిరిగి
భూమధ్య రేఖ అంచుల చేర
కదులుతుంటే
నీవు రేపిన జగిత్యాల నిప్పు రవ్వ
దావానలంగ జగతికి విస్తరించి
విముక్తి కోట నుండి విసిరిన విల్లు బాణం
లాల్‌గడ్ సోన్‌పుడి జంగల్ మాల్ కెగిసింది
రివిజనిస్టుల కోటలో నిప్పులు రాజేసావ్
మమతాజీలో మంటలు లేపావు
ఎర్ర దొరల మని చెప్పుకొనేవాళ్ళ
నోట్లో నుండి ఊడిపడ్డ మాట
ఎన్నటికి మరువలేనిది
మమ్ముల చంపినోళ్లతో కలువము మేము అని
ఇది జాతీయ కమ్యూనిస్టులమని
చెప్పుకునేటోళ్ళ నోటి మాట
పశ్చిమ రాజ్యాలకే చెందింది
మట్టిలోని మాణిక్యాలను వెలికితీసినట్టు
మనిషిలోని భావాలను బయట పడేసావు
నడుస్తున్న సమాజంలో రాబోయే నాయకత్వం ఎవరని
నాలుగు వర్గాల ఐక్యతతో వచ్చే కార్మిక వర్గమని
లోకానికి చాటిచెప్పి ప్రపంచ కమ్యూనిస్టుల
ఐక్యతకు బాట చూపిన ధ్యేయానివి నీవు
ప్రపంచ మహానాయకుల్లాగా
నడిరేయి రాత్రియైన నడిచివెళ్ళిన ప్రహ్లాదుగా
నవలోక నిర్మాతగా నిలిపిన కోటన్నగా
లాల్‌గడ్ నమూన చూపిన కిషన్‌జీగా
ఉద్యమ నెలబాలుడిగా చరిత్రకెక్కిన యోధ
నీ కలలే పండిస్తాం నీ ఆశయం సాధిస్తాం

సృష్టికి చలనం ఎంత ముఖ్యమో
విప్లవానికి మీ జ్ఞాపకాలు అంతే ముఖ్యం

(సిపిఐ మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులైన కా. ఆజాద్, కా. కిషన్‌జీల స్మృతిలో....)

పాలకులను ఢీకొట్టావు'

- లహర్

దళారీ పాలకులు ప్రకృతి వనరులను
బడా కార్పొరేట్ దోపిడీ దొంగలకు
ధారాదత్తం చేసేందుకు
బరితెగించిన దోపిడి రాజ్యం
ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాడులు
టోహి విమానాల నిఘా నేత్రాలు
ఆధునిక ఆయుధాలు - కమాండో ఫోర్సులు
కవాతులు, కసరత్తులు చేస్తున్నవేళ

చల్లని పున్నమి చంద్రుడిలా
సేద తీర్చి - మా మార్గాన్ని నిర్దేశిస్తున్నావు

ప్రజా యుద్ధంపై ఎనలేని విశ్వాసం ఉంది
పాలకుల బూటకపు పథకాలు
ప్రజలను చీల్చే కుట్రలు
నేటి ఆర్థిక సంక్షోభపు సుడిగుండంలో
ప్రజా పోరాటాలు సునామిలా రాబోతున్నాయని
హెచ్చరించావు
ప్రజలు చరిత్ర నుండి పాఠాలు నేర్చుకుంటారు
గతం వర్తమానపు అనుభవాలను
విప్లవోద్యమంపై ఆటుపోటులను
మావోయిస్టు సిద్ధాంతపు వెలుగులో
సంశ్లేషణ అవుతున్నాయి
నక్సలైట్ రహిత రాష్ట్రంగా
ప్రకటిస్తామని ప్రగల్భాలు పలికే
ఆంధ్ర దోపిడి పాలకులకు పెనుసవాల్ విసురుతూ

గోదావరి, ప్రాణహిత, ఇంద్రావతి,
శబరి తరమంతా
ఎగిసిపడే ప్రజా పోరాటపు తరంగాలను
చూడమన్నావు!
మంగి కొండల నుండి పాపి కొండల వరకు
తన పాద ముద్రల ఆనవాలుతో
ప్రజల హృదయాలలో దాగి ఉన్నావు
విప్లవోద్యమ నిర్మాణంలో కొత్త అనుభవాలను
అందించావు!

అమరుల త్యాగాలను, శ్రామికుల కడగండ్లను
'షంషేర్' పేరుతో అక్షర బద్ధం చేసి
భావితరాలను చైతన్యం చేస్తూ
'షేర్' దిల్‌తో పాలకులను ఢీకొన్నావు!
అవధుల్లేని ఆకాశంతో
ఎర్ర నక్షత్రమై ఎల్లప్పుడూ
వెలుగు జిమ్ముతూ
మాకు పోరాట దిక్సూచి అయినావు

(2012 మార్చి 18న పాము కాటుతో ప్రమాదవ శాత్తు అమరుడైన కా. శేషన్న స్మృతిలో)

కవితా సాగరుడు

- చలసాని ప్రసాద్

గుండె గుండెలో ఎర్ర జెండాని
నిట్టనిలువుగా నిలబెట్టినవాడు
మనసులో మావో మహనీయుని
మరీ మరీ మననం చేసినవాడు
నడినెత్తిన సూరీడుని
నకనకలాడించిన వాడు
నడిరాతిరి నడి రేవున
నావని నడిపినవాడు
సూర్యుని అరచేతబట్టి
దుక్కి దున్నించినవాడు
ఫ్యాక్టరీలో చందమామతో
మరచక్రం తిప్పించినవాడు
జీవన సంగ్రామాన
నరులంతా భాస్కరులేనన్నవాడు
మృత్యు నిశ్శబ్దాన
మృదు జీవ రవళిని విన్నవాడు
చీకట్ల తోటలో
కన్నీటి లోయని కనుగొన్నవాడు
దానవతా లోకంపై
కాలం తెరదించినవాడు
మానవతా హిమగిరిపై
ఎర్రజెండా ఎగిరించిన వాడు
ప్రతి ఓటమి గర్భంలో
విజయాన్నే వీక్షించిన వాడు
కాశిరెడ్డిని ఖతం చేసినందుకు
చెల్లీ చంద్రమ్మకి నెత్తుటి బొట్టెట్టినవాడు
సిలిగురిలో జ్వలించిన నక్సల్బరీ
సిక్కోలులో వెల్లువెత్తిన సవరలు
సిరిసిల్లలో కదం తొక్కిన రైతాంగం
శివసాగరుని కవితా ప్రేరణలు

కథ

ప్రవాహం తిరోగమించదు

- నల్లూరి రుక్మిణి

తన ఛాంబర్‌లో కూర్చొని అంతక్రితం కాకినాడ పోయివచ్చిన రిపోర్టు ఫైనల్ చేస్తోంది. ఆ వారం 'ప్రజాపక్షం'లో చూపించాల్సిన ఫోటోలు, వీడియో క్లిప్పింగ్స్ సరిచూసుకుంటూ... కాకినాడ రైతులతో సంభాషణ గుర్తు చేసుకుంటోంది. 'ఎంత కోపం. ఎంత దుఃఖం... భూములు అన్యాయంగా లాక్కున్నారని ఎంత బాధ; రైతుల మాటలు, వాళ్ళ మొహాలు తలచుకుంటోంది.

ఇంతలో ఛాంబర్ దగ్గరకొచ్చి 'మేడమ్, సార్ పిలుస్తున్నార'ని అటెండెర్ చెప్పాడు. 'మళ్ళీ ఏం పని వచ్చిందో! అనుకుంటూ, బరువుగా లేచి అటుకదిలింది.

సుజాత కొద్దిగా లావుగా ఉండడంతో పొట్టిగా అన్పిస్తుంది. చామన ఛాయగా ఉండి చాలా సాదాసీదాగా అనిపిస్తుంది. టి.వి. యాంకర్స్‌కుండాల్సిన ఫిగర్ కాకపోవడంతో ఆమె 'ప్రజాపక్షం' వీక్లీ రివ్యూకి ఇన్‌చార్జ్‌గా ఉంది. అయితే ఆమె తెలివి, చురుకుదనం, వార్తలను 'కాచ్' చేయడంలో ఉండే నైపుణ్యం ఇదంతా ఆమెకో ప్రత్యేక గౌరవాన్ని తెచ్చాయి.

సుజాతకు ముప్పై ఐదేళ్ళు, కానీ నలభై పై బడ్డట్టుంటుంది. తండ్రి వామపక్ష రాజకీయాలకు చెందిన ప్రజాసంఘంలో పని చేసేవాడు. ఎమర్జెన్సీనాటికి చిన్నపిల్ల కావడంతో తండ్రి జైలు జీవితం ఆమెకంతగా తెలియలేదు గానీ... తరువాత నిర్బంధాలను చవిచూసిన కుటుంబాలలో వాళ్ళదీ ఒకటి. అనుకోకుండా తండ్రి అర్ధాంతరంగా చనిపోవడంతో చదువుకంటే ఉద్యోగం ముఖ్యమైంది కుటుంబానికి.

తండ్రి ఉన్న రోజుల్లో వామపక్ష అభిమానులు ఇంటికి రావడం, సాహిత్య చర్చలు, పుస్తకాలు ఆమెకు చిన్నప్పటి నుండే ప్రజల మీద ఆసక్తి పెంచాయి. తెలిసీ తెలియకుండానే తను కూడా ఆ భావజాలానికి చెందిన మనిషిననే ముద్ర మనసులో పడిపోయింది. అందుకు వాళ్ళ కుటుంబ పరిస్థితులూ దోహదపడ్డాయి.

అందువల్ల కూడా కావచ్చు 'ప్రజాపక్షం' వీక్లీ రివ్యూలో వైవిధ్యం చూపిస్తుందనే మంచి టాక్ వచ్చింది.

అప్పటికి నాలుగు రోజులుగా చర్ల నుండి లోకల్ రిపోర్టర్ రాజు న్యూస్ పంపిస్తున్నాడు. అవి చూస్తున్న మోహన్‌రావుకు అక్కడి పరిస్థితులు మామూలుగానే టెన్షన్‌గా ఉంటాయి, ఇప్పుడింక మరింత అలజడిగా ఉండవచ్చుననిపించి, న్యూస్ స్పెషల్‌గా కవర్ చెయ్యమని ఒక జనరల్ ఇన్‌స్ట్రక్షన్ ఇచ్చాడు. కానీ దానిమీద స్పెషల్ బులిటెన్‌కి పనికి వచ్చేటట్టు లాగాలంటే సెంటర్ నుండి వెళ్ళాల్సిందేనని అనిపించింది. అట్లా అనుకోగానే అతని దృష్టికి సుజాత వచ్చింది.

'కాకినాడ నుండి మొన్ననే వచ్చారు గదా, వెంటనే ఇటు పంపుతున్నానని అనుకోరు గదా! అంటూనే... మీతో ఇక్బాల్‌ని కూడా తీసుకుపోండి. అతనైతే మీకు కొంత హెల్పింగ్‌గా కూడా ఉంటాడు'.

ఇక్బాల్‌కు పాతికేళ్ళు. చురుగ్గా ఉండటమే కాదు, నమ్రతగానూ, మర్యాదగానూ కూడా ఉంటాడు.

ఇక్బాల్ రాగానే విషయం చెప్పి, 'మేడమ్‌తో వెళ్ళు, మంచిగా కవర్ చేసి మనకు స్పెషల్ అయిటమ్‌గా తేవాలి'.

అంతే! ప్రోగ్రాం ఫిక్స్ అయిపోయింది. లోకల్ రిపోర్టరుకు లాడ్జి చూడమని పురమాయించి, మరుసటి రోజు ఉదయానికి భద్రాచలంలో దిగి ఫ్రెష్ అయి వెహికిల్ మాట్లాడుకుని 'చర్ల' వైపు సాగారు.

భద్రాచలంలోనే చర్ల ఎలా ఉండబోతోందో అర్థమయింది. శ్రీరామ నవమి వెళ్ళి వారం పదిరోజులైనా ఊరినిండా జాతరలాగా పోలీసు జీపులు మాటిమాటికీ తిరుగుతునన్నయ్యి. ఇంక మూడు రోజులే గదా సభలు.... టెన్షన్ పెరిగినట్లు అర్థమవుతోంది. 'గ్రీన్‌హంట్ వ్యతిరేక సభ' అంటే మాటలా! ఆదివాసీలతో... అందునా చత్తీస్‌గడ్ అంచున...

దారి పొడవునా పోస్టర్లు చూస్తూ బాగానే ప్రచారం చేసినట్టున్నారే అనుకుంది. 'వీళ్ళకెంత ధైర్యం! ఇంతకూ పర్మిషన్ ఇచ్చారో లేదో ఈ మీటింగుకు'.

చర్ల వెళ్ళేటప్పటికి పదిగంటలైంది. అప్పటికే కమిటీ కార్యకర్తలు మూడు జీపుల్లో మూడు టీంలు, మూడు వైపులా, వెళ్ళడానికి సిద్ధమై బయలుదేరుతున్నారు.

లోకల్ రిపోర్టర్ రాజు ఆ కమిటీ బాధ్యుడు శేఖర్‌కి వీళ్ళను పరిచయం చేశాడు.

'మేడమ్! మీరు ఇక్కడ కవర్ చేసినా సరే! లేదా ఈ టీముల్లో ఏదో ఒక దానితో ఆదివాసీ గూడేలకి వెళ్ళినాసరే! మీ ఇష్టం' అన్నాడు.

సుజాతకు అక్కడికి వచ్చేటప్పటికి ఏ ఆలోచనా నిర్దిష్టంగా లేదు. శేఖర్ మాటలతో ఆదివాసీ ప్రాంతాలకు వెళ్ళాలని అప్పటికప్పుడు నిర్ణయించుకుంది.

'ఇదిగో ఈ కొండలే హద్దు! అవతల చత్తీస్‌గఢ్డే! అటు నుండి ఇటు ఆదివాసీలు కూలి పనులకూ, మిరపకోతలకు వస్తూనే ఉంటారు'.

సుజాతకు థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఎదుటే నిలబడి ఉన్నట్టు ఉన్న ఈ కొండలు రెండు రాష్ట్రాల సరిహద్దులా! ఎమేజింగ్... తాను తరచుగా వార్తలలో చూసేది ఈ చత్తీస్‌గఢ్డే! ఓహ్! మావోయిస్టుల రాజ్యం!... ఏవేవో వార్తలు మనసులోకి వచ్చాయి.

ముందు పోతున్న జీపుననుసరించి పోనిస్తున్నాడు డ్రైవర్.

అన్నీ చిన్న చిన్న గూడేలు. జనం కనబడిన దగ్గరల్లా ఆగి నాలుగు పాటలు పాడి, రెండు మాటలు చెప్పి, కరపత్రాలు ఇచ్చి సభకు రమ్మని చెప్తున్నారు. ఆ ఆదివాసీలకు తెలుగు అర్థమయినట్టుగా చూస్తున్నారు. గానీ తిరిగి జవాబు చెప్పడం లేదు. అయితే ప్రతి టీంలోనూ వాళ్ళభాష తెలిసిన వాళ్ళు ఉన్నారు. ఆశ్చర్యంగా వాళ్ళంతా, తమకు ఈ విషయం తెలుసని... మీటింగుకు వస్తున్నామనీ చెప్పారు.

ఇక్బాల్ ఆదివాసీలనూ, వాళ్ళ మాటలనూ రికార్డు చేస్తున్నాడు. ఆయా గూడేల పోలీసుల అరాచకాల గురించి, సాల్వాజుడుం గురించి అడిగి వివరాలు రాసుకుంటున్నారు కార్యకర్తలు.

సుజాత కూడా ఆ వివరాలు విడిగా తన నోట్సులో ఎక్కించుకుంటోంది.

అట్లా ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఎనిమిది దాకా

తిరుగుతూ ఉన్నారు. కార్యకర్తలకు తిండి తిప్పలు కూడా లేవు. పొద్దుట తినివచ్చిన టిఫిన్. రెండు, మూడు బిస్కెట్ పాకెట్లు తెచ్చుకున్నారు. వస్తూ కూడా ఓ వాటర్ కాన్ జీపులో వేసుకొచ్చుకున్నారు.

ఆ బిస్కెట్లే సుజాతకూ రెండిచ్చారు. ఓ చోట చిన్న టిక్కీ కొట్టు కనబడితే ఎప్పటివో కారపు చుట్టలూ, బిళ్ళలూ కనబడితే అవే కొని తిన్నారు. అంతే!

ఆ కార్యకర్తలల్లో చిన్న పిల్లలు కూడా ఎంత ఉత్సాహంగానో ఉన్నారు. తిండి తిప్పలూ అనుకోవడం లేదు! 'వీళ్ళకు ఎందుకింత ఆసక్తి! ఇంత శ్రమకోర్చి వారం రోజులుగా ఈ ఎండకు ఈ అడవిలో ఎందుకు తిరుగుతున్నట్లు ఆశ్చర్యంగా అనిపించిందామెకు.

సుజాతకు ఇదో కొత్త అనుభవం... తను వెళ్ళిన ఎసైన్‌మెంట్లన్నీ దార టౌనుకు దగ్గరున్న ప్రాంతాలే... ఇట్లా అడవి లోపలికి ఎన్నడూ వెళ్ళలేదు. పైగా ఆ ఆదివాసీల అనుభవాలు వినడానికి కూడా కష్టంగా, మనసును కలిచివేస్తూ ఉన్నాయి.

అత్యాచారాలు, సామూహిక గృహ దహనాలు, గొర్రెలను, కోళ్ళను ఎత్తుకుపోడం. ఇక కొట్టడం అంటే మామూలేనన్నట్టుగా ఉన్నాయి. కాలిపోయిన ఇళ్ళు ఇంకా అలాగే మొండిగా ఉండిపోయాయి.

సీతారాంపురం తండాలో లక్ష్మి అనే అమ్మాయి స్నానానికి పోతే, ఆ అమ్మాయిని రేప్ చేసి చంపారని.. ఆమె భర్త పుల్లయ్య అడ్డుకోబోతే అతన్ని కూడా చంపారని ఆ గూడెం వాళ్ళు ఆ కథంతా చెప్తుంటే సుజాతకు కళ్ళనీళ్ళు తిరిగాయి.

'మొన్ననే ఐదు రోజులైంది... ఇప్పపూలకు పోతే పోలీసులు కొట్టారండీ... ఇదిగో చెయ్యి ఎట్లా విరిచారో! చూడండి' అని వాచిపోయిన చెయ్యి దిగులుగా చూపించాడు 'కొయ్య' అనే ఆదివాసీ. అతని గొంతులో విచారం సుజాతలోకి ప్రవహించినట్టయింది... 'పాపం' అనుకుంది.

వారి అనుభవాలన్నీ బరువుగా మోసుకుంటూ చర్ల చేరేటప్పటికి పొద్దుపోయింది. కార్యకర్తలు అక్కడే ఆగిపోగా సుజాత వాళ్ళు భద్రాచలం వెళ్ళారు.

రెండో రోజు భద్రాచలం నుండి బయలుదేరుతూనే ఆ రోజు రాత్రి చర్లలోనే ఉండాలనుకుంది. తరవాత రోజు 'సభ' కనుక ఆ రోజు కార్యకర్తలు దొరకడం కష్టం. తను ఈ రోజే వాళ్ళతో ఇంటర్వ్యూలు తీసుకోవాలనుకుంది.

మేడమ్ అక్కడ లాడ్జీలు కూడా లేవండీ! ఎలా ఉంటారూ? అని ఇక్బాల్ వద్దన్నట్టు గొణిగాడు.

'ఫరవాలేదులే! పాతిక మంది ఆడపిల్లలు వారం రోజులుగా ఆ ఇరుకు లాడ్జిలో సర్దుకోవడం లేదూ? ఒక్క రోజుకు ఏం కాదులే ఇక్బాల్! ఉండగలను'.

'అసలు అది లాడ్జా? చిన్న గోడౌన్‌లో మడత మంచాలు వేసిన గది. అదేమన్నా పట్టిందా వాళ్ళకు?... సుజాతకు చాలా రోజుల తరవాత తనసొంత మనుషుల దగ్గరకొచ్చినట్టుగా అనిపించింది.

తండ్రి అర్థాంతరంగా చనిపోవడం... చేతిలో డబ్బుల్లేవు... వెనక ఆస్తులూ లేవు! తల్లివేరే కులమని బంధువులంతా దూరం. అంతంత మాత్రంగా ఉన్న కుటుంబం వీధిన బడ్డట్టయింది. ఆ కష్టకాలంలో ఏం చేసి తామిద్దర్నీ బతికించిందో అమ్మకు మాత్రమే తెలిసిన సంగతులు!

ప్రైవేటు స్కూల్లో నూటయాభై రూపాయలకు టీచరు ఉద్యోగం చిన్న పాక ఇరవై రూపాయల అద్దె... అదీ కూలీ, నాలీ చేసుకునే వాళ్ళుండే వాడ. స్నానం చెయ్యడానికి తడికెల గది. లెట్రిన్‌కి నీళ్ళు తీసుకుని తుప్పల్లోకి పోవడం. సుజాతకు తన చిన్నతనం కళ్ళల్లో కదిలింది.

బహుశ ఆ జీవితమే నాలో ఇంకా జీవ చైతన్యాన్ని నింపి ఉంచిందేమో! కడుపు నిండిన జీవితం కాకపోవడం వల్ల చుట్టుపక్కల వారిపట్ల పట్టింపు, ఇప్పటికీ మిగిలి ఉంది. అందువల్లే ఈ ఆదివాసీల జీవితాలు నన్నింతగా కలవరపెడుతున్నాయి కావచ్చు.

ఆలోచనలతో సుజాత భద్రాచలం నుండి చర్లకు వచ్చింది కూడా తెలియలేదు.

సుజాతను చూడడంతోనే చిన్న పిల్లలు హుషారుగా ముందుకు వచ్చి ఈ రోజు అందరం గూడేలకు వెళ్ళడం లేదాంటీ. ఒక్క 'టీం' మాత్రమే అటు చింతూరు వెళ్తోంది. మిగిలిన వాళ్ళమంతా ఇక్కడే ఉంటున్నాం. ఈ రోజు చర్లలో సంత. ఈ సంతకు... చత్తీస్‌గడ్ లోతట్టు ప్రాంతాల నుండి కనీసం పదివేల మంది వస్తారంట. అందుకే ఇక్కడే ఉండి ప్రచారం చేస్తే అన్ని గ్రామాలకూ మెసేజ్ వెళ్ళిపోద్దనుకుంటున్నారు.

సుజాత ముందు రోజంతా వాళ్ళతో ఉండడంతో ఆ పిల్లలు సుజాతను కూడా వాళ్ళ మనిషి కిందనే లెక్క వేశారు.

సుజాత ఆలోచనల్లో పడింది-చింతూరు వెళ్ళడమా? లోకల్‌గా సంతని కవర్ చెయ్యడమా? అని. పైగా నిన్నలేని చారలచారల డ్రస్సులతో పారా మిలటరీ వాళ్ళు ఊరంతా దిగినట్టుగా కూడా గమనంలోకి వచ్చింది. వాతావరణంలో మార్పేదో కనబడింది. పోలీసు వ్యాన్లూ, ట్రక్కులూ హడావిడిగా తిరుగుతున్నయ్యి.

అక్కడి నుండి కదలివెళ్ళిపోయారు.

దానితో ఆ అంగడామె 'ఎవరమ్మా మీరూ? పొద్దున్నే మా బేరాలు చెడగొట్టడానికా! ఫో! ఫో' కసిరింది. సుజాతకు ఓ క్షణం చివుక్కుమనిపించింది. అక్కడి నుండి కదిలి ఓ పక్కగా నిలబడ్డారు వాళ్ళు.

ఆ అంగడామె ఆడవాళ్ళను భాషలో ఒకటే అరిచిపిలిచి చివరికి తిరిగి రప్పించింది. సుజాత నేరభావంతో అట్లా చూస్తూ ఉండిపోయింది.

తిరిగి వచ్చిన ఆ ఆదివాసీ మహిళ అదే చీరను చేత్తో పట్టుకుని 'ఏక్ సౌ' అన్నది. సుజాత దిమ్మెర పోయింది. ఎక్కడ ఐదొందలు, ఎక్కడి వంద ఆదివాసీలు?

బాగా ఎట్లా అడగ్గలిగారూ?

'తీన్ సౌ'

'నా'

'ఏక్ సౌ దస్'... వెళ్ళడానికి సిద్ధమయిందామె.

'అచ్చా! రిచ్చా... పకడో, పకడో! ఏక్ సౌ బీస్ రూపియా'

బేరం కట్ ఆఫ్ అయిపోయింది. గుంజులాటలు లేవు. రెండేమాట ఇంతలో ఇంకో ఆమె మరో చీర బేరం చేసింది. ఆ చీర రంగు బాగానే ఉంది. కానీ మరీ పాత చీరనిపించింది. అది కూడా అరవై రూపాయలకు కొన్నారు.

అదంతా చూస్తున్న సుజాతకు ఓ పక్క వాళ్ళు కనబరచిన తెలివికి ముచ్చటగానే ఉన్నా దానిలో కూడా వాళ్ళు మోసపోతున్న వైనం బాధనిపించింది.

అక్కడున్న చీరలన్నీ బాగా వాడినవి... ఫాల్స్ కుట్టి ఉన్నాయి. ఉతికి ఇస్త్రీ చేశారు. అవి తమ బోటి వాళ్ళ ఇళ్ళల్లో స్టీలు సామాను కోసం పదికో ఇరవైకో వేసేస్తారు. అలాంటివి వంద రూపాయలకా? ఎంత దగా! ఆ వంద రూపాయలు ఆదివాసీలు ఎంత కష్టపడితే వస్తాయి?. వరసగా ఆడవాళ్ళు వస్తూనే ఉన్నారు... చీరల బేరాలు సాగుతూనే ఉన్నాయి.

మెల్లిగా అక్కడి నుండి ముందుకు కదిలారు. నలుగురైదుగురు ఆదివాసీ స్త్రీలు బుట్టల్లో చింతపండు పెట్టుకుని కూర్చోనున్నారు. బహుశ లోకల్ వాళ్ళు కావచ్చు.. కట్టూ బొట్టూ మధ్య తరగతి స్త్రీలనిపించారు. చింతపండు ముద్దని పది రూపాయలకు బేరం చేస్తున్నారు. అది అరకిలో తేలిగ్గా ఉంటుందనుకుంది సుజాత.

'అవును కొనే దగ్గరా, అమ్మే దగ్గరా రెండు చోట్లా దగానే'.

ఇక్బాల్ ఆమె మాటలు వింటూ 'మీరు ప్రతిదానికీ కదలిపోతే కష్టం మేడమ్! ఇంత మోసం సమాజంలో ఉంది కనకనే! వాళ్ళు ఆ మావోయిస్టులను తప్ప ఎవర్నీ నమ్మడం లేదు. మీరు గంటపై నుండి ఇంత మందిని కదిలించారు... ఒక్కరితో పేరు చెప్పించుకోగలిగారా?

'సరేలే! పద అటువేపు కూడా తిరుగుదాం'.

అక్కడి నుండి మెల్లిగా నడుస్తూ ఒక్కొక్కళ్ళు ఏమి కొంటున్నారో గమనించసాగారు. తిను బండారాల జోలికి పెద్దగా పోవడం లేదు. ఆడవాళ్ళ గుంపు గాజుల మల్లారం దగ్గరుంది. చేతికి గాజులున్నా మరికొన్ని గాజులు వేయించుకుంటున్నారు. పక్క పిన్నులు, రబ్బరు బాండ్లు, రంగురంగుల బొట్టు బిళ్ళల దగ్గర పడుచు పిల్లలు ఎగబడుతున్నారు.

మొగవాళ్ళు చొక్కాలు, లుంగీలు తీసుకున్నారు. ఒకతను కత్తెర బేరం చేస్తున్నాడు.

'ఏమిటో! అంతా హడావిడి ఎక్కువగా ఉందే'... అన్నది పైకే!.. ముప్పై మంది... ఇప్పుడేమిటి మేడమ్! రాత్రి నుండే! నిన్న రాత్రి పది గంటలకు ఓ ఇరవై ముప్పై మంది ఇదిగో ఆ మూల మలుపు నుండి మార్చింగ్ చేసుకుంటూ ఇటు గుండా అటు సెంటరు వేపుకు వెళ్ళారు' అని, 'మమ్మల్ని భయపెట్టాలనీ' అని నవ్విందో చిన్నపిల్ల.

సుజాత లోకల్లోనే ఉండిపోవాలనుకుంది. వీలయినప్పుడు అమరుల బంధువులతో ఇంటర్వ్యూలు తీసుకోపోవచ్చుననుకుంది. పైగా సంత కూడా చూడవచ్చు.

పదకొండు గంటలయితేగానీ సంత మొదలు కాదు... అప్పటిలోపు స్నానాలు చేద్దామనుకుంటూ ఆడ పిల్లలు బాత్‌రూమ్‌ల వైపు వెళ్ళగా... కళాకార్లులు నృత్య నాటికేదో ప్రాక్టీసు చెయ్యడంలో పడ్డారు.

సుజాత వాళ్ళే కాక, మరో టీవీ ఛానల్ వాళ్ళు కూడా వచ్చారు. ఇక్బాల్‌ని తీసుకుని వీళ్ళు వచ్చేలోపు మనం సంతలో ఎవరన్నా దొరికితే మాట్లాడిద్దాం అనుకుంటూ సంతవైపు దారితీసిందామె.

ఎండ చిటచిటలాడుతోంది అప్పటికే.

చర్ల సంత అంత పెద్దదేం కాదు. ఎంట్రన్స్ ఒక చిన్న సందులాగా ఉండి లోపల విశాలంగా ఉండే ఖాళీ స్థలం. సందుబారు ఎలకల మందు అమ్మేవాళ్ళు ఎక్కువగా ఉన్నారు. ఆ చుట్టు పక్కల రోడ్ల మీద ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, పొగాకు, తినుబండారాలు, బట్టలు, తెల్ల సామాన్లు ఒకటేమిటి అన్నీ ఉన్నాయ్యి. ఖాళీ స్థలమంతా టెంట్లు వేసుకుని రకరకాల సామాన్లు అమ్ముతున్నారు. ఎక్కువ బట్టల షాపులే కనిపిస్తున్నాయి.

నిజానికి సంతలో దొరికే ఏ వస్తువయినా చర్లలో ఏ రోజయినా దొరికేటివే!. కానీ సంత ఒక ప్రాచీన సాంప్రదాయం... ఆ రోజు అన్నీ ఒకేచోట ఉండటం వల్ల ఆదివాసీలు ఒక చోటే కొనడానికి ఇష్టపడతారు. బజారంతా ఏ కొట్టులో ఏవి దొరుకుతాయో తిరిగి బేరాలాడి కొనగలిగిన లోకజ్ఞానం వాళ్ళింకా సంతరించుకోలేదు. పైగా వేల మంది ఒకేసారి తమవాళ్ళు సామూహికంగా బయటి ప్రపంచంలోకి రావడం వాళ్ళకు నైతిక బలాన్నిస్తుందేమో కూడా. బహుశ అడవి జంతువుల నుండి రక్షణగా కూడా ఉండవచ్చు.

నంతలో కెమెరాలు, బ్యాగులు భుజాన తగిలించుకుని తిరుగుతున్న సుజాతను, ఇక్బాల్‌ను వింతగా చూడసాగారు.

సుజాత చీరలు కొంటున్న ఆడవాళ్ళ దగ్గర నించుంది. వీళ్ళు ఏం మాట్లాడకుండా అట్లా గమనిస్తున్నట్టుగా ఉండడంతో ఆ గుడ్డల అంగడామెకు ఇబ్బందిగా ఉంది. ఆమె తెలుగు భాష, మరాఠీ భాష కలగలిసిన తెలుగులో!, 'ఏం కావాలి?' అని అడిగింది.

'ఏం లేదు! వీళ్ళు ఏమేమి వస్తువులు కొంటున్నారో చూస్తున్నా'మంది. ఆ ఆదివాసీలకు నిజమైన అవసరాలేమిటో, సంతలో వాళ్ళు దేనికి ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారో గమనించాలనుకుందామె!.

బ్లూ రంగుకు, తెల్లటి చమ్కీకుట్లు ఉన్న చీరను బేరం చేస్తోంది.

'పాంచ్ సౌ అచ్ఛా శాడీ అచ్ఛా డిజైన్' చీర గొప్పదనం గురించి చెప్తోంది అంగడి మనిషి.

ఆదివాసీ మహిళల మొహంలో ఏ భావమూ కనబడలేదు. అసలు సుజాతకు వాళ్ళ మొహాలల్లో భావాలు చదవాలన్నా చేతకావడం లేదు. తానొక మనిషినక్కడ ఉన్నానన్నట్టుగా తన ఉనికినే గుర్తించలేదు వాళ్ళు... ఇటు తిరిగి చూడనైనా చూడనే లేదు.'తుమారా నామ్ క్యా? కహాఁసే ఆయా? తనను పట్టించుకుంటారేమోనన్నట్టుగా. దానికీ వాళ్ళు పట్టించుకోలేదు. 'కత్తెరెందుకూ' అంది సుజాత ఆసక్తిగా!.

సడన్‌గా మాట వినబడి తత్తరపడ్డాడతను. అయినా వెంటనే తమాయించుకుని చేతితో తలమీద చూపిస్తూ క్షవరానికని సైగ చేశాడు.

నిజమే! అడవిలో క్షవరం ఓ తీరని అవసరం.

వాళ్ళకు అడవిలో దొరకనివీ అవసరమయినవి... ఉప్పు, ఉల్లిపాయలు వంటివి కొద్దికొద్దిగా కొంటున్నారు.

సుజాత అవన్నీ తన అబ్జర్వేషన్ కింద నోట్ చేసుకుంది.

అప్పటికి పన్నెండు దాటింది. ఎండకంటే వేడిగాలి చర్మాన్ని కాలుస్తున్నట్టుగా ఉంది. 'అబ్బా! నిన్నటికంటే ఈ రోజు ఎండ ఎక్కువగా ఉంది. నోరు ఎండిపోతోంది. ఏదైనా తాగితే బావుండు'... అప్పటికీ బాటిల్‌లో తెచ్చుకున్న నీళ్ళు తాగుతూనే ఉంది.

'పదండి... అట్లా రోడ్డు మీదకు పోయి ఏమైనా తాగుదాం!' ఇక్బాల్ సంత బయటకు దారి తీశాడు.

ఎండ తళ తళమంటోంది. 'ఇది కొండల ప్రాంతం గదా! మేడమ్! కొత్తగూడెం దగ్గరే ఇక్కడకు' అని!., 'అయినా నిన్న అడవిలో చెట్ల నీడన మనకు తెలియలేదు' అన్నాడు.

అసలే వళ్ళు కలిగినామె! పైగా రోజంతా ఎసి రూమ్‌లో ఉండే ఉద్యోగం 'ఏమో! అబ్బా! ఉఫ్' అనుకుంటూ జీపు ఎక్కింది.

జీపు రెండు మూడు ఫర్లాంగులు పోయి మెయిన్ రోడ్డు ఎక్కింది. సెంటర్‌లో తప్ప కొబ్బరి బొండాలు ఎక్కడా లేవు. బొండాలు కొట్టించుకుని చింతచెట్టుకింద ప్రశాంతంగా తాగుతున్నారు. చెమట పట్టిన శరీరాలకి చెట్ల నీడన వేడిగాలి కూడా చల్లగా హాయిగా ఉందనిపించింది. వాళ్ళతో పాటు మరో ఆటో ఆగింది. చిన్న పిల్లల్ని స్కూలు నుండి తీసుకుపోతున్న తండ్రి బండి ఆపి కొబ్బరి బోండా కొంటున్నాడు. మరో పక్క దూరం నుండి వచ్చాడేమో లారీ ఆపి డ్రైవర్ బోండా నీళ్ళు తాగుతున్నాడు.

ఇంతలో దడదడలాడుతూ రెండు పోలీసు మోటారు సైకిళ్ళు వచ్చి ఆగాయి. ఆ వెను వెంటనే జీపు నిండా పారా మిలటరీ వాళ్ళు స్టెన్‌గన్స్ పట్టుకుని బిలబిలా దిగారు. ప్రశాంతంగా, హాయిగా ఉన్న వాతావరణం నిమిషంలో వేడెక్కిపోయింది.

ఏమిటీ గుంపులు? ఎందుకు నిల్చున్నారు? అసలు మీరెవ్వరూ! అని ఆటోవాడినీ, లారీల వాళ్ళను అందర్నీ బండి కాగితాలు, డ్రైవింగ్

లైసెన్సులూ చూపమని దౌర్జన్యస్వరంతో, అరుస్తూన్నారు.

అసలు వాళ్ళు వచ్చిన తీరు, దూకుడుగా ప్రవర్తిస్తున్న వైనం చూడగానే అందరికీ నోళ్ళు మూతలు పడిపోయాయి. బోండాల కొట్టతను గబగబా వరస వెంబడి కొబ్బరి కాయలు కొట్టి పంపుతున్నాడు. అవి తాగుతూనే అటూ, ఇటూ పోతున్న వాళ్ళను కేకలేస్తున్నారు.

అదంతా చూస్తూ 'పాపం! కొట్టువాడికి ఈ రోజు లాభం గూబకు అంటినట్టే' ఇక్బాలన్నాడు.

'పోదాం పదా'! అన్నట్టు జీపు డ్రైవర్‌కి సైగ చేసిందామె.

'ఆగండి! వెళ్దా'మన్నట్టు అక్కడి నుండే సైగ చేశాడు.

'ఇక్కడ మనం వీళ్ళ రాజ్యంలో ఉన్నాం మేడమ్! జర్నలిస్టులమంటే చెల్లదు. సుజాతకు చికాగ్గా ఉంది. అయినా మరో అరగంట దాకా అక్కడేనిలబడి పోవాల్సి వచ్చింది. వచ్చేపోయే వాహనాలు ఆపి చెక్‌చేసి గుబగుబలాడించారు.

మరి వాళ్ళ చేతుల్లో తుపాకులు మామూలుని కాదు. వాళ్ళ అరుపులు సహజమైనవీ కావు. ఆ దారంట బండ్ల రాకపోకలు ఆగిపోయాయి.

వీళ్ళ దెబ్బకు ఆ సెంటరులో అలికిడి తగ్గిపోయాక... ఇక చాలన్నట్టుగా జీపు మోటారు సైకిళ్ళూ ఎక్కి వెళ్ళిపోయారు.

బిగదీసుకుపోయిన గాలి తిరిగి వీచడం ప్రారంభించింది.

జనమంతా ఒక్కసారిగా బూతులతో సహా తిట్లకు లంఘించారు.

సుజాతకు ఆ వాతావరణం పట్టించినట్టయింది. తనకే ఇలా ఉంటే నోరు లేని మామూలు జనం ఎలా ఉంటారూ? ఏమిటీ పోలీసుల రాజ్యం. ఏం జరిగిందని, ఇంత సేపూ ఈ కర్ఫ్యూ వాతావరణం... రేపుజరగబోయే మీటింగుకు జనం రాకుండా చెయ్యాలనేగా ఈ కవాతులూ!

గబగబా అక్కడున్న జనాన్ని మాట్లాడించింది... ఇక్బాల్ రెడీ అయిపోయాడు. వాళ్ళు టి.వి. వాళ్ళని అర్థమయ్యేటప్పటికి జనం ఉత్సాహపడ్డారు.

'రోజూ ఇలా ఉండదు లెండి... రేపు మావోల మీటింగు కదా అందువల్ల మరింత చేస్తున్నారు. అయినా ఇది మాకు తరచుగానే ఉంటది లెండి. చత్తీస్‌గఢ్ పక్కనే! అదిగో, ఆ కొండలవతలే కదండీ! దాదాలు ఇటు వస్తారని మాకు ఎప్పుడూ ఈ పోలీసుల బాధ తప్పదు లెండి'.

పైగా పది రోజుల నుండి ఈ పాటలు పాడే వాళ్ళు ప్రచారం కోసమని వచ్చి కరపత్రాలు, పోస్టర్లు వేస్తున్నారు కదండీ... దానితో మిలట్రీ దిగిపోయి మరింత చేస్తున్నారు... ఎట్లాగయినా! మీటింగు చెదరగొట్టాలనీ పోలీసుల ప్రయత్నం... తలో మాట చెప్పసాగారు.

సుజాతకు వాళ్ళు చెప్పింది వింటుంటే భయం కలిగింది.. మరోసారి ఆదివాసీలు మూల్యం చెల్లించరు కదా! అప్పుడూ ఇదే నెల.. ఇప్పుడూ అదే నెల... ఓహ్! సుజాతకు చిన్న జడుపు కలిగింది.

తనప్పుడు చిన్నది. పెద్దగా తెలియదు. కానీ తరవాత చరిత్రలో ఆ ఘటన అలా మిగిలిపోయింది. మరో 'జలియన్ వాలాబాగ్' మర్చిపోయేదా? కాలం మిగిల్చిన గాయం. ఆలోచనలతో తలకిందులయింది.

అప్పటికే చాలా టైం అయిపోయింది. హోటల్ కూడా ఎదురుగా ఉండడంతో భోజనం చెయ్యడానికి సిద్ధమయ్యారు. అక్కడి నుండి లాడ్జి దగ్గరకు వెళ్ళేటప్పటికి సంతకు వెళ్ళివచ్చిన కళాకారుల టీం చెమటలు కారిపోతుండగా అలసిపోయి తలోవైపు జారగిల పడిపోయారు. తెల్ల పంచలన్నీ మట్టిగొట్టుకుని తడిసి ముద్దయ్యాయి. 'సౌమ్య' వాళ్ళమ్మ భుజం పట్టుకుని వేళ్ళాడుతోంది.

'మాకు కనబడలేదే మీరూ!' అడిగింది.

'మేం! ఇటు ఎడమ వైపు నుండి వెళ్ళాం మేడమ్! అటు అడవి నుంచి వచ్చేదారి... అక్కడైతే ఎక్కువ జనం ఉంటారనీ!... ఎండ దంచుతోంది... అందుకే ఎక్కువ సేపు ప్రోగ్రాం చెయ్యలేకపోయాం!' పాటలు పాడే కుమారి అంది.

'మేం ఊరికే నడవటానికే ఇబ్బంది పడుతున్నాం! మీరు ఈ ఎండలో పాడీ, ఆడటం మాటలా!... చూడు ఈ పిల్ల ఎలా కందిపోయిందో! సౌమ్యను బుగ్గ పట్టుకుని ముద్దు చేసింది.

చల్లబడినాక నాలుగ్గంటలకు తిరిగి ప్రచారానికి వెళ్దామన్న మాటవిని సుజాత వాళ్ళు అక్కడే పందిరి కింద కూర్చుండి పోయారు.

'ఈ ఊళ్ళో ఈ మహత్తరమైన లాడ్జి తప్ప మరొక్కటి లేకపోవడం ఆశ్చర్యం... భద్రాచలం పోయి రావడం అయ్యే పనికాదు! అబ్బా!' అనుకుంది. జీపులోనే ఎసి వేయించుకుని కొద్దిసేపు సీటు మీద వాలిపోయింది. రెండు రోజులు ఎండకు తిరగడంతో అలిసిపోయి కళ్ళు మూతలు పడిపోయాయి.

కళాకారులు, కార్యకర్తలు ఎప్పుడు వెళ్ళారో తెలియనేలేదు. ఇక్బాల్‌ని అడిగింది. 'ఓ అరగంట అయింది. మేడమ్! మీరు బాగా అలిసిపోయారనీ'... నాన్చేశాడు మాట. 'అయితే మనం వచ్చినపని చేయాలి గదా! అని లాడ్జ్ వెనుకవైపు మళ్ళి బాత్‌రూమ్‌కెళ్ళి మొహం మీద నీళ్ళు జల్లుకుని వచ్చింది.

వీళ్ళు వెళ్ళేటప్పటికి సంతలో నాలుగు బజార్ల సెంటర్లో పాటలు పాడుతున్నారు. చుట్టూ జనం ఉన్నారు. నించున్న జనానికి కార్యకర్తలు కరపత్రాలు ఇస్తూన్నారు.

ఇక్బాల్ తన కెమెరాకు చకచకా పనిపెట్టాడు.

'చెయ్యర చెయ్యి లడాయి - ఆదివాసీ లడాయి
చెయ్యర చెయ్యి లడాయి
భూమి కోసం లడాయి
భుక్తి కోసం లడాయి'... అట్లా పాడుతూ ప్రచారం చేస్తూ నడుస్తుంటే సుజాత మైమరచిపోయింది. అప్రయత్నంగా

'పోదామురో - జనసేనలో కలిసి
ప్రజా సేనలో కలిసి - ఎర్రసేవలో కలిసి ॥

చరణాలు వెలువడ్డాయి. సుజాతకు బాల్యం ఆవహించినట్టయింది.

తన తండ్రితో ఊరేగింపుల్లో నడుస్తూ అప్పటి సంజీవ్, సుదర్శన్, దివాకర్, ఏసులు పాడిన పాటలు, ఆడిన నాటకాలు ఒక్కొక్కటీ కళ్ళముందు పురాగాథగా ముందుకు వచ్చాయి.

ఎప్పటి సుజాత... ఇప్పుడీ సుజాత... పోలికేదీ?... అయినా మర్చిపోయేవేనా అవన్నీ? రైతు కూలీ సభలనాటికి ఎంత చిన్నపిల్ల... ఇదిగో ఈ సౌమ్యను చూసినట్లే చూసేవాళ్ళు తననందరూ!.

ఆ ప్రదర్శనంతా ఎంతో మమేకంతో చూడసాగింది.

ఇక్బాల్‌కు అవేం తెలియదు. తనపై ఆఫీసర్ ఆనందంగా చూడడం అతనికీ ఆశ్చర్యంగానే ఉంది. తను ఆమెతో ఎన్నో ఎసైన్‌మెంట్లకు వెళ్ళాడు!... గానీ పనిపట్ల ఎంతో ఖచ్చితంగా సమన్వయంగా ఉండేది. అట్లాంటిది ఇక్కడేదో చిన్న పిల్లలాగా ఆనందపడిపోవడం అతనికి వింతగా ఉంది. అందుకే జరుగుతున్న ప్రోగ్రాంతోపాటు మధ్యమధ్యలో ఆమెనూ వీడియోలో బంధిస్తున్నాడు.

అప్పటికి చీకటి ముసురుకుంది. దారంతా పోలీసులు పహరా కాయడం గమనిస్తూనే ఉన్నారు. ఆ దృశ్యాలూ వీడియోలోకి ఎక్కాయి.

అప్పటికి చర్ల చుట్టుపక్కలంతా పారామిలటరీ దిగిందనే వార్తలు అందుతున్నాయి. మరోపక్క ఆదివాసీలు చత్తీస్‌గఢ్ లోతట్టు ప్రాంతాల

నుండి రెండు మూడు రోజుల క్రితమే బయలుదేరారనే సమాచారమూ తెలుస్తోంది.

రేపటి రోజు ఎలా ఉండబోతోంది? సుజాత తన తండ్రిని తలచుకుంది. తనిప్పుడు బయటి వ్యక్తిగా వచ్చింది. తనకేం సమస్య లేదు... కానీ ముప్పైఏళ్ళనాడు తన తండ్రి కార్యకర్తగా వెళ్ళి అందులో భాగమవడం వల్ల ఆయనకు పదే పదే ఆ ఘటన కళ్ళముందు కదిలాడేది కాబోలు... తెరమీద దృశ్యం చూస్తున్నట్టు ఎప్పుడూ ఎట్లా చెప్పేవాడూ!.

'పాపం! ఆదివాసీలకు ఎలా తెలుస్తుంది ఈ చట్టాలూ, ఈ పోలీసుల గురించీ? సోమవారం సంత కలిసి వస్తుందనుకున్నారు. సభకు రావాలని తుడుం మోగింది. ఉదయానికల్లా అన్ని ప్రాంతాల నుండి అటు ఉట్నూరు, పాటిగూడ, కౌస్లాపూర్‌లపై నుండి గూడా ఎడ్లబండ్ల మీదా, బస్సుల్లో, కాలినడకనా లోయలు దాటి ఆదివాసీలంతా ఇంద్రవెల్లి ఎట్లా చేరుకున్నారు... 'కానీ ఈ ప్రభుత్వం వాళ్ళకేం బహుమతినిచ్చిందీ?' 'మరణ మృదంగం' వినిపించింది.

తమకు అన్యాయం జరుగుతుందని చెప్పుకోవడానికి ఏర్పాటు చేసుకున్న ఆ సభపై కాల్పులు జరిపి... ఆదివాసీలను చంపి, జైళ్ళలో వేసి... వడ్డీ వ్యాపారుల, కాంట్రాక్టర్ల కొమ్ము కాసింది. ఆ అడవి జీవుల జీవితాన్ని కకావికలు చేసింది'... మనసు చెదిరినట్టుగా ఎప్పటికీ తలచుకునేవాడు.

'అవును రేపటికెలా ఉండబోతోందో?'

ఈ రాత్రికే ఈ అమరుల బంధువుల్లో కొందరినైనా ఇంటర్వ్యూ చెయ్యాలి... రేపు వీలు కాదు... తరవాత దొరకరు.

అసలు పొద్దుట పేపరు చూసి... రజిత, దమయంతి, నిర్మలా వాళ్ళ రియాక్షన్ చూసి తనకెంత గొప్ప ఫీలింగు కలిగిందీ? ఎన్‌కౌంటర్లలో చనిపోయిన కామ్రేడ్స్ వారి తల్లిదండ్రుల ఫోటోలు వేసి హృదయ విదారక వార్తా కథనాలు రాశారు.

ఈ ప్రచార దళాలలో వచ్చిన వాళ్ళలో ఐదారుగురు భర్తలను కోల్పోయినవాళ్ళు, తండ్రులను కోల్పోయిన చిన్న పిల్లలూ ఉన్నారు. ఈ రెండు మూడు రోజులుగా చూస్తుంటే వాళ్ళనెవరూ బలవంతంగా తెచ్చినట్టు లేకపోగా, అందరూ ఎంత ధైర్యంగానో ఉన్నారు! ఇది ఈ తరంలో మార్పు కదా! అనిపించిందామెకు.

తనకు తెలిసిన ఈ ముప్పై ఏళ్ళలో ఎంతో మంది ఉద్యమంలో పనిచేసిన స్త్రీలు భర్తలు చనిపోగానే తిరిగి మామూలు జీవితంలోకి వెళ్ళిపోయారు. వాళ్ళు అట్లా వెళ్ళి ఈ మామూలు సమాజంలో ఎట్లా బతకగలుగుతున్నారూ? అయినా భర్తతోపాటు వాళ్ళ చైతన్యం కూడ సమాధి అయిందా? లేక అసలు ఉద్యమమే వాళ్ళకేమీ చైతన్యాన్నివ్వలేకపోయిందా?... ఎన్నోఏళ్ళు ఈ ప్రశ్నలకు సమాధానం లేనట్టుగానే ఉండిపోయింది.

కానీ ఈ పిల్లలు, ఈ తరం అలా లేరు. మొగవాళ్ళకంటే ఎంతో ధైర్యంగా చైతన్యంగా ప్రవర్తిస్తున్నారు. అందుకే ఖచ్చితంగా వీళ్ళను లోకానికి చూపించాలి. సెన్సేషన్ కోసం హృదయ విదారక వార్తలు సబ్ స్టాండర్డ్ జర్నలిజం'

'తల్లిదండ్రులను ఆస్తి కోసం చంపిన బిడ్డలు అందరూ, అన్నీ ఉండి పట్టించుకోక శరణాలయాల్లో వదిలివేయబడుతున్న తల్లిదండ్రులు చావుకు ముందే శ్మశానాల్లో పారేయబడ్డ ముసలి వాళ్ళూ వీళ్ళందరూ మనుషులు కాదా?... వీళ్ళనేం చూస్తున్నారు అని ఈ 'కన్న బిడ్డలు?' దయమంతి ఆవేశంగానూ కోపంగానూ అంది'.

'మనిషన్నవాడు చెయ్యగలిగినన్నాళ్ళు తన కోసం తను చేసుకోవడంలో తప్పేముంది? అది మానవ ధర్మం కాదా!... తమ బిడ్డలు జనం కోసం చనిపోతే ఆ జనం తరపునే ఎవరో చూడక మానరు గదా!'.

'నిజమే! వీళ్ళంతా తిరిగి ఉద్యమంలో ఎట్లా పని చేస్తున్నారూ? ఉద్యమం వీళ్ళకేమిటిచ్చిందీ? వాళ్ళ చైతన్యం, ప్రజల పట్ల వాళ్ళ ప్రేమ వాళ్ళను నిలిపిందిగానీ!' వీళ్ళు ఎవరి జీవనం వాళ్ళు చూసుకుంటున్నారు గదా!

'మీరు కింద పడుకోలేరండీ! ఇదిగో ఈ కాంప్ కాట్ మీదపడుకోండి' అని పిల్లలు మంచం తెచ్చి డాబా మీద వేశారు.

రాత్రి పది గంటలు దాటాక మూడు 'టీం'లు వచ్చాయి. అంతమందీ అలసిపోయారు. తినీ తినక అన్నాలు తిన్నామనిపించి డాబాపైన ఆ మట్టి మీదనే గుడ్డలు పరుచుకుని పక్క పక్కనే ఆ యాభై, అరవై మంది వరసలుగా పడుకుని అలాగే నిద్రలోకి జారిగిపోయారు. అరగంటలో ఆదమరచి గురకలు కూడా మొదలయ్యాయి.

'ఇంకెక్కడి ఇంటర్వ్యూలు!... పాపం'... అనుకుంది సుజాత.

తను భద్రాచలం పోకుండా ఆగిపోయినందుకు పని కాలేదనిపించినా బాధ మాత్రం కలగలేదు.

సుజాత పడుకుందేగానీ చాలాసేపు నిద్రపట్టలేదు.

తను ఈ ఎసైన్‌మెంట్‌కు వచ్చి మంచిపనే చేసింది. జ్ఞాపకాల్లో మిగిలిపోయి ఏవో పొరలు విచ్చుకుంటూ కళ్ళ ముందుకొస్తున్నాయి. బాల్యమే గదా బంగారు జీవితం! నాన్న, అమ్మా, తనూ, కామ్రేడ్స్, కార్యకర్తలు... ఎందరో, తన జ్ఞాపకాల్లో మరుగున పడిపోయారు. అదో జరిగిపోయిన జీవితమే అయింది తనకి.

వెన్నెల ఆరబోసిన ఆకాశం ప్రశాంతంగా ఉన్న రాత్రి కొండల మీద నుండి చల్లగాలి అందరి అలసటనూ సేద తీరుస్తూ తల్లిలాగా సృజిస్తోంది. ప్రకృతి మాత లాలిపాట వింటూ సుజాత నిద్రలోకి ఎప్పుడు జారిపోయిందో!.

రెండు గంటల జామున కొండలు ప్రతిధ్వనిస్తూ ఏదో పెద్ద ఎత్తున పేలుడు శబ్దంతో ఒక్కసారిగా ఆ ప్రాంతం ఉలిక్కిపడింది.

'కాల్పులు... కాల్పులు'... అంటూ నిద్రలో నుండి కంగారుగా లేచారు కొందరు.

ఏదో పేలిపోయింది... లేదా పేల్చారు... మొత్తం మీద ఏదో జరగరానిది జరిగిందనే అందరి మనసులో పడింది. అందరిలోనూ ఆందోళన చోటు చేసుకుంది.

బహుశ ఇది పోలీసుల పని కావచ్చు... ఇప్పటికే ఆదివాసీలు లోతట్టు ప్రాంతాల నుండి బయలుదేరినట్లు తెలుస్తోంది... ఈ పేలుడు శబ్దం చుట్టుపక్కల ఐదారు కిలో మీటర్ల దాకా వినబడి... ఎక్కడి వాళ్ళక్కడ ఆగిపోవాలనీ అయి ఉండవచ్చు... సుజాత మనసులో ఏవో ఆలోచనలు సాగాయి... నిజమే రక్షణ వ్యవస్థ మీద ఎవరికీ నమ్మకం లేకుండా పోయింది.

ఓ గంట రకరకాల ఊహాగానాలు సాగి... 'ఆc కానివ్వండి, ఏదైతే అది అవుతుందను'కుంటూ మళ్ళీ అంతా నిద్రల్లోకి పడ్డారు.

సుజాతకు ఆలస్యంగా నిద్ర పట్టడం వల్ల కిందికి దిగి వచ్చేటప్పటికే కార్యకర్తలంతా నిద్రలు లేచి పోవడమేగాక అంతా ఏదో విచారంగానూ, ఆందోళనగానూ కూడా ఉన్నట్టనిపించింది.

రాత్రి పొద్దుపోయాక 'సిటీ' నుండి వర్తమానం వచ్చిందదీ హైకోర్టు కూడా మీటింగుకు పర్మిషన్ ఇవ్వలేదనీను.

ఆ వార్త విని సుజాత 'అయ్యో' అనుకుంది. కార్యకర్తల మొహాలు చూస్తే 'పాపం' అనిపించింది. ఆమెకూ నీరసమనిపించింది.

ఇంతలో పోలీసులు జీపుల్లో వచ్చి చర్లలో 144 సెక్షన్ అమల్లో

ఉందని... ఇద్దరికంటే ఎక్కువ గుమిగూడరాదని చెప్పారు. లాడ్జి ముందు జీపు నిలిపి మరీ మరీ చెప్పారు.

కార్యకర్తలవేమీ వినిపించుకున్నట్టే లేరు... 'ఇప్పుడేం చెయ్యాలి' అన్న తర్క వితర్కాలలో మునిగిపోయారు.

వాళ్ళ మాటలను బట్టి పర్మిషన్ లేకపోయినా, వీళ్ళు ఏదో ఒకటి చేస్తారు!, పోలీసులు అడ్డుకోకా మానరు... బహుశ గొడవ జరగవచ్చనుకుంది. ఆ ఆలోచన కలగగానే వెంటనే ఫ్రెష్ అవడం కోసం వెళ్ళిపోయింది.

పేపర్లలో ఈ వార్త కూడా రావడంతో ఇక్బాల్ భద్రాచలం నుండి ఎనిమిది గంటలకల్లా వచ్చేశాడు. ఇద్దరూ కలిసి ఆ రోజు ఎలర్టుగా ఉండాలనీ ప్రతిదీ మిస్ అవకుండా చిత్రీకరించాలనుకున్నారు. పూర్తిగా జర్నలిస్టుల స్థితిలోకి వచ్చేశారు.

ముఖ్యమైన వాళ్ళు లాడ్జి హాలులో గుమికూడడాన్ని గమనించి, టిఫిన్ చేసిరావడానికి వెళ్ళిపోయారు.

వాళ్ళు లాడ్జి నుండి హోటల్‌కు వచ్చేటప్పటికి ఆ సెంటరంతా పోలీసుల వలయంలో ఉన్నట్టుగా ఉంది. స్టెన్‌గన్స్, ఎ.కె. 47లు పట్టుకుని పారా మిలటరీ వాళ్ళు అటూ ఇటూ తిరుగుతూ రోడ్డు మీద పోతున్న వాళ్ళను భయపెట్టేస్తున్నారు.

ఆ వాతావరణం ఏదో యుద్ధం జరగబోతోందనే భావన కలిగిస్తోంది.

సుజాతా వాళ్ళు తిరిగి లాడ్జికి వచ్చేటప్పటికి కార్యక్రమమేదో నిర్ణయమై శేఖర్‌తోపాటు నలుగురైదుగురు కూర్చుని మెమోరాండం తయారుచేస్తున్నారు.

ఆడపిల్లలు వ్యూహాత్మకంగా 'కానివ్వండి, కానివ్వండ'ంటూ బాత్‌రూమ్‌ల వైపు పరుగులు తీస్తున్నారు.

అప్పటికే రెండు మూడు ఛానళ్ల వాళ్లు, పేపర్లవాళ్ళ లాడ్జి దగ్గరకు చేరి ఉన్నారు.

పది గంటలకు ఎం.ఆర్.ఓ ఆఫీసుకు ప్రదర్శనగా వెళ్ళి మెమోరాండం ఇవ్వాలనుకున్నట్టుగా అర్థమయింది. అప్పటికే తొమ్మిది దాటడంతో హడావిడి పడుతున్నారు. కళాకారులు డ్రస్సులతోనే బయలుదేరాలనుకున్నారు.

ఇంతలో పోలీసులు వచ్చారు. 'మీరంతా వెళ్ళిపోవాలి. మీకు పర్మిషన్ లేదు. పైగా 144 సెక్షన్ అమలులో ఉంది కనక మీరు వెంటనే చర్ల వదిలి పోవాల'న్నారు. పారా మిలటరీ వాళ్ళు కూడా వచ్చి లాడ్జి దగ్గర బారులు తీరి నించున్నారు. అరెస్టులు చేస్తారా లేదా? అన్న సందేహం అందరిలోనూ తారాడుతోంది.

'మాకూ ఆ విషయం తెలుస్సార్... పర్మిషన్ లేకపోయినా మేమేం సభ జరుపుతామనడం లేదుగా! కానీ ప్రభుత్వం మీద నిరసన తెలియజేసే హక్కు మాకుంది గదా!. ఆ విషయం ఎం.ఆర్.ఓకు తెలియజేసి వెళ్ళిపోతాం!' లక్ష్మణ్ నింపాదిగా సమాధానం చెప్పాడు.

పది గంటలు దాటింది. ఎండ అప్పటికే తీక్షణంగా ఉంది. ఉక్కపోతతో చెమటలు కారుతున్నయ్యి.

పోలీసులు అక్కడే ఉండి... 'సరే మీరు చేసేదేదో చేసి వెళ్ళిపోండి, అని మెడల మీద నించున్నట్టుగా ఉన్నారు. పారా మిలటరీ పహారాలో.

ఇక్బాల్ కెమెరా రెడీగా పెట్టుకున్నాడు, ఒక సెకను కూడా మిస్ కాకుండా.

ఇంతలో 'ఇద్దరు ఫ్రెంచ్ జర్నలిస్టులు టయోటాలో దిగారు. వారివెంట ట్రాన్సిలేటరు కూడా వచ్చాడు.

వచ్చీరావడంతోనే... 'వేరే ఈజ్ ది ఆదివాసీస్ మీటింగ్ ప్లేస్... వేర్ ఈజ్ మిస్టర్ లక్ష్మణ్' అంటూ అక్కడికి చేరారు. వాళ్ళను చూడగానే జనమంతా చుట్టుముట్టినట్టు దగ్గరగా మూగిపోయారు.

ఆ జర్నలిస్టులు అటూ, ఇటూ చూసి 'వాట్ ఈజ్ దిస్, వై దిస్ పారామిలటరీ కేమ్ హియర్' అడిగారు.

అసలు ఆ జర్నలిస్టులను చూడగానే పోలీసుల్లో చలనం కలిగింది. ఎవరు వీళ్ళు! ఎందుకొచ్చారు! ఇక్కడేదన్నా చిన్న అవాంతరమొచ్చినా ఇది అంతర్జాతీయ వార్త అవుతుందనే భయం కలిగింది వాళ్ళల్లో!. పైగా మిలటరీ ఇక్కడెందుకుందన్న ప్రశ్న వాళ్ళలో కంగారు పుట్టించింది.

అప్పటిదాకా లాడ్జి పందిరికిందే నించున్న వాళ్ళు నాలుగడుగులు వెనక్కి వేసి రోడ్డు మీదకు పోయారు.

ఆ ఫ్రెంచ్ జర్నలిస్టులను చూడగానే కార్యకర్తలకు మరింత ఉత్సాహం కలిగింది.

ఇంతలో బానర్ పట్టుకుని నలుగురైదుగురు కార్యకర్తలు ముందు రోడ్డు మీదకు వచ్చి నించున్నారు. పదిమంది కళాకారులు గోచీ గొంగళ్ళతో ముందు నడిచారు. మిగిలిన సంఘాల వాళ్ళంతా దాదాపు అరవై మందిదాకా బ్యానర్ వెనక నిలబడి నినాదాలివ్వసాగారు.

టి.విల వాళ్ళు, ఫ్రెంచ్ జర్నలిస్టుల బృందంతో కలిసి సుజాత, ఇక్బాల్ ముందు పోతూ షూట్ చేస్తున్నారు.

'ఆదివాసీలపై పారా మిలటరీ దమనకాండ నశించాలి'

'అడవిపై హక్కు ఆదివాసీలదే'

'ఆదివాసీలే ఈ దేశపు మూలవాసులు'.... నినాదాలిస్తూ నాలుగడుగులు నడవగానే పోలీసులు వచ్చి దడికట్టినట్టుగా అడ్డు నిల్చున్నారు. మీరింతమంది ఇలా వెళ్ళడానికి వీల్లేదు. పది మందిని మాత్రమే అనుమతిస్తాం'.

'మేం! అందరం వెళ్ళాల్సిందే! మా నలభై ఆరు సంఘాల వాళ్ళం నలభై ఆరుగురం రిప్రజెంటేషన్ ఉండాల్సిందే!'.

వాదన జరుగుతూనే ఉంది... కళాకారులు ప్రదర్శనగా పాడుతూ సాగుతున్నారు... కార్యకర్తలు నినాదాలిస్తూ పోతూనే ఉన్నారు.

పోలీసులకేం చెయ్యాలో అర్థంకాక... ఓ పక్కకు చేరి వాకీ, టాకీలకు పని పెట్టారు.

'అవునూ! ఇంతకీ ఈ పారా మిలట్రీ వాళ్ళేరీ? వాళ్ళుంటే మన్నలింత ఈజీగా పోనివ్వరే!'... దమయంతికి అనుమానం వచ్చింది.

అప్పుడు చుట్టూ చూస్తే ఎక్కడా వాళ్ళు కనబడలేదు... కార్యకర్తలకు అర్థం కాలేదు... 'ఈ ఫ్రెంచ్ జర్నలిస్టులను చూసిగాని పోయారా ఏమిటీ?' దానితో కార్యకర్తలు, కళాకారులూ మరింత ఉత్సాహంతో పాడుతూ, నినాదాలిస్తూ సాగారు.

అట్లా సాగుతున్న ప్రదర్శన నదీ ప్రవాహానికి పిల్లవాగుకు చేరి ప్రవాహం పెద్దదయినట్లు... ప్రదర్శన చూడడానికి వచ్చిన జనంతో ఓ ఊరేగింపుగా మారింది.

ఆ ఊరేగింపు బస్టాండు దాటి, సెంటరు దాటి... ఎం.ఆర్.ఓ ఆఫీసు క్రాస్‌రోడ్డుదాకా వచ్చేటప్పటికి పోలీసు వాళ్ళు సహించలేకపోయారు.

'సభ జరగొద్దని కోర్టే ఆర్డరు వేస్తే... వీళ్ళు ఏకంగా ఊరేగింపు తీస్తున్నారని,... మళ్ళీ మరోసారి ఆపడానికి అడ్డు వచ్చారు. ఈసారి మరికొంత మంది సివిల్ పోలీసులు చేరారు.

'వీల్లేదు ఇంతమంది... పదిమందే వెళ్ళాలి! అంతే' అని గట్టిగా నిలబడ్డారు.

కార్యకర్తలకూ, పోలీసులకూ ఘర్షణ జరుగుతూనే ఉంది... పోలీసులు పదిమంది ముఖ్యులను వ్యానులో వేసుకుని... సందుల్లో

గుండా, గొందుల్లో గుండా స్టేషన్‌కు తీసుకుపోయారు.

దానితో మిగిలిన కార్యకర్తలు పెద్ద లొల్లిచేసి... అక్కడే ఆ నడిరోడ్డు మీదే కూర్చుండిపోయారు!. 'మా వాళ్ళను విడిచిపెట్టేదాకా మేం ఇక్కడే కూర్చుంటామని,!' మొండికేశారు!. పోలీసులు లేపాలని చూస్తున్నారుగానీ సాధ్యపడడం లేదు.

పోలీసులకు తోచడం లేదు... ఇదంతా ఎక్కడ ట్రోలింగ్ వస్తుందో! పైవాళ్ళతో ఏం తిట్లు తినాలోనని పీక్కుంటున్నారు. టి.విల వాళ్ళను చూస్తుంటే కంపరంగా ఉంది వాళ్ళకు. ముఖ్యంగా ఆ ఇంగ్లిషు జర్నలిస్టులు పరిగెత్తి, పరిగెత్తి వీడియో తీయడం మండుతోంది.

ఈ గొడవ సద్దుమణిగేది కాదనుకున్నారో... అప్పటికే అరెస్టులన్న వార్తలు టి.విలల్లో రానే వచ్చాయని కంగారు పడ్డారోగానీ! తీసికెళ్ళిన పది మందినీ ఎం.ఆర్.ఓ దగ్గరకు తీసికెళ్ళి అరగంటలో పని పూర్తి చేయించి కార్యకర్తలున్న రోడ్డు మీదకు తెచ్చి దింపేశారు తిరిగి.

అప్పటి దాకా అక్కడ పెద్ద సీను జరుగుతూనే ఉంది.

సుజాతకు అదంతా పెద్ద సంబరంగా ఉంది. ఆ మొత్తం జరిగిన ఎపిసోడ్‌లో ఆడ పిల్లలు చూపిన ధైర్యం, చొరవ ఎంతో అబ్బురపరిచాయామెను. 'జీవితం వీళ్ళకింత ధైర్యాన్ని ఎట్లా నేర్పిందీ?

'ఆ తార చూడు ఎలా పోట్లాడుతుందో! 'తన భర్తను తన కళ్ళముందే తీసికెళ్ళారనీ తనీ విషయం మీడియాకు, హక్కుల సంఘానికీ తెలిపేలోపే ఎన్‌కౌంటర్ చేశారనీ! చెప్పింది. తన భర్త యువజన సంఘంలో పని చేసేవాడు. కళ్ళముందే భర్తను కోల్పోయిన సంఘటన కల్లోలపరిచింది నిజమే!... కానీ అది మానని గాయం కాలేదు... మానసికంగా కృంగదీసింది కావచ్చు... కానీ మనిషి దెబ్బతిని పోలేదు. చైతన్యయుతంగా తిరిగి జనంలోకి వచ్చింది. అదే ఆమెను నిలబెట్టిందేమో!

తప్పకుండా దీనినంతా రికార్డు చెయ్యాల. కానీ ఎప్పుడు? ప్రశ్నార్థకం ముందు నిలబడింది. ఈ రోజు ఎలా ముగియనుందో!.

ఇక చాల్లెండి! అనుకున్నది సాధించారు కదా! ఇక పదండంటూ రెండు వ్యానుల్లో అటూ, ఇటూ తిప్పి కార్యకర్తలనందరినీ లాడ్జికి చేర్చారు.

'ఇప్పటిదాకా మీకు సహకరించాం. ఏ గొడవలూ లేవు... వీలయినంత తొందరగా మీరు 'చర్ల' నుండి పోతే మేం ఊపిరి పీల్చుకుంటాం'...

'మేం చర్లలో ఉండాలో వద్దో మీరెవరూ చెప్పడానికి'... అని ఆడపిల్లలు పోలీసుల మీద ఎగిరిపడుతూనే సామాను సర్దుకునే పనిలో పడ్డారు.

సుజాత వాళ్ళు కూడా భద్రాచలం వెళ్ళి ఫ్రెష్ అయి... అక్కడే భోంచేద్దామనుకున్నారు. 'వీళ్ళు బయలుదేరాక మనం వాళ్ళతోపాటు బయలుదేరుదామని... ఓ పక్కగా కుర్చీ లాక్కుని కూర్చింది.

ఆమెకూ అలసటగానే ఉంది. మూడు రోజులుగా వాళ్ళ వెనక ఎంత ఉత్సాహంగా పరిగెత్తినా... శరీరం దాని కంట్రోలు అది చేస్తుంది గదా! మనసుకూ, తనువుకూ సమన్వయం లేని పనులంటే ఇవేనేమో!.... నవ్వు వచ్చింది.

సుజాత అట్లా ఆలోచిస్తూ పరధ్యానంగా ఆడపిల్లలు చేసే హడావిడి గమనిస్తోంది. ఇంత క్రితం దాకా పోలీసుల మీద ఎంత ఎగబడ్డారో! ఇప్పుడంతగా ఆడపిల్లలైపోయి... జడలు వేసుకోవడం... ఆరేసిన బట్టలు సర్దుకోవడం... నేను ముందంటే నేను ముందని బాత్‌రూమ్‌లకు పరిగెత్తడం చూస్తుంటే గమ్మత్తుగా అనిపించింది.

అట్లా చూస్తున్న సుజాత దృష్టిలో తుడుం దెబ్బ కార్యకర్తలు, లక్ష్మణ్ ఇంకా ముఖ్యులు కొందరు ఆందోళనగా ఉన్నట్టనిపించింది.

ఇది ఇక్బాల్‌తో చెప్పి ఏమిటో మెల్లిగా కనుక్కోమంది.

ఇక్బాల్ అటువెళ్ళి వచ్చి 'మేడమ్! ఇప్పుడే కబురు తెలిసిందంట ఆదివాసీలు చర్లకు నాలుగు కిలో మీటర్ల దాకా వచ్చి చుట్టు పక్కల ఆగివున్నారంట. ఏమవుతుందో! ఎలా? అని ఆందోళనతో ఉన్నారు... దాదాపు ఐదువేల మంది ఉన్నారంట అక్కడ.

ఆ వార్త విని సుజాత దిగ్భ్రాంతికి లోనయ్యింది.

చరిత్ర మళ్ళీ పునరావృతం అవుతుందా! సభ లేదని తెలియదు, కబురు అందే వేళకే వాళ్ళు బయలుదేరి వచ్చి ఉండొచ్చు. కళ్ళ ముందు 'ఇంద్రవెల్లి' కదలాడింది. విచక్షణారహితంగా కాల్పులు జరిపి అరవై మంది ప్రాణాలు తీసారు వందలమంది క్షతగాత్రులయ్యారు. ఇంద్రవెల్లి ఓ మానని గాయంగా మిగిలిపోయింది.

ఇది ఇప్పుడెట్లా పరిణమించబోతోందీ?

అయినా ఇంత నిర్బంధంలో... ఎంత ధైర్యంగా చత్తీస్‌గఢ్ నుండి అంతమంది ఆదివాసీలు ఎట్లా రాగలిగారూ! వాళ్ళ మీద జరిగే హత్యలు, హననాలు వింటుంటే ఒళ్ళు జలదరిస్తోంది గదా! ఇదెలా సాధ్యమయిందీ?. పైగా నాలుగు రోజుల ముందు నుండి లోతట్టు ప్రాంతాల నుండి నడిచి మరీ?...

అప్పటిదాకా తిరిగి 'సిటీ' వెళ్ళిపోతున్నామన్న ఆలోచన; కలిగించిన 'రిలాక్స్డ్' మూడ్ నుండి బయటపడి వెంటనే ఎలర్ట్ అయింది.

మెల్లిగా లేచింది. ఇక్బాల్‌కు చెప్పి బండి తీయమంది. నెమ్మదిగా లాడ్జి నుండి ఎడమవేపుకు జీపును తిప్పుతుండగా వెనక్కి తిరిగిచూసిన సుజాతకు అటు వచ్చిన దమయంతి కనిపించింది.

మెల్లిగా ఆమెకు సైగచేసి... 'ఇక్కడికే, ఇప్పుడే వద్దాం! రా' అంటే దమయంతి కూడా ఏమీ అడక్కుండా జీపు ఎక్కి కూర్చుంది.

జీపు ఎడమ వైపుకు దారితీసి... మూల మలుపు దాటాక కొద్ది దూరం పోనిచ్చి మట్టిరోడ్డుకు మళ్ళించాడు డ్రైవర్.

దమయంతికి అర్థం కాలేదు. అయినా ఏమీ అడగలేదు.

రోడ్డు దాటి మట్టిబాట పట్టి ఓ కిలో మీటరు లోపలికి పోయింది జీపు. అక్కడి నుండి వరస వరసలుగా... నలుగురైదుగురు గుంపుగా, అక్కడక్కడా చెట్ల కింద... తుప్పల చాటున... ఇళ్ళ చూరుల కింద కూర్చోనున్నారు. జీపు లోపలికి పోయే కొద్ది ఆదివాసీలు గుంపులుగా కనబడుతున్నారు.

అప్పటికిగానీ దమయంతికి తామెందుకు ఇటు వస్తున్నామో అర్థం కాలేదు.

వాళ్ళను చూస్తుంటే ఆమెకు నోట మాట రాలేదు... 'ఏమిటండీ' అంది.

'అందుకే నిన్ను తీసుకువచ్చింది... మాకు ఇప్పుడే ఈ సమాచారం తెలిసింది'.

ఇంతలో తుడుం దెబ్బ నాయకుడు హనుమంతరావు ఎవరినో ఎక్కించుకుని బండి మీద అటు నుండి వస్తూ... వీళ్ళ జీపును చూసి ఆగాడు.

'మేడమ్! అటు మామిడి తోటలో రెండు వేల మంది ఉన్నారు... రండి, చూపిస్తా'నని... తిరిగి తన బండిని వెనక్కి తిప్పాడు. తోటకు వెళ్ళేదారంతా మూటలతో, కావిళ్ళతో, నెత్తిమీద తపాళాలతో వందలుగా ఆదివాసీలు నడిచి వస్తూనే ఉన్నారు.

అదంతా చూస్తుంటే సుజాతకూ ఉద్వేగంగానే ఉంది.

మీటింగుకు పర్మిషన్ లేదు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వాళ్ళను చర్ల నుండి పంపించే యత్నంలో పోలీసులున్నారు. మరి వీళ్ళకెవరు మాటామంతీ చెప్పాలి.

సభ ఉంది రమ్మని చెప్పిన వాళ్ళు... తిరిగి వీళ్ళకు జవాబు చెప్పాలి గదా! వాళ్ళేరీ? రకరకాల ప్రశ్నలు ఆమెను తొలుస్తున్నాయి.

దమయంతి కూడా! అంతమంది చత్తీస్‌గడ్ ఆదివాసీలు... చక్కగా తలలు దువ్వుకుని... ఉతికిన గుడ్డలతో ఎంత శుభ్రంగా సభకు తయారయ్యారూ!... అంతా ఒకే రకంగా, ఒకే ఎత్తు, ఒకే పోలికలన్నట్టుగా... నడి వయసు వాళ్లు... రివటల్లా ఎలా ఉన్నారూ!... వాళ్ళను ఏదో మహత్తరమైన మనుషులను చూస్తున్నట్టుగా! కళ్ళు అప్పగించి... చేతులు ఆశ్చర్యమేసి గుండెల మీదకు పోగా! 'మేడమ్! వీళ్ళంతా ఎట్లా వచ్చారు! ఎక్కడి నుండి వచ్చారు... పోలీసులు వీళ్ళనేం చేస్తారో! ఎట్లా?' పొంతనలేని ధోరణిలో ఆ పిల్ల మాట్లాడుతోంది. 'వీళ్ళకు రక్షణ ఎట్లా?'

మామిడి తోటలోకి జీపును తిప్పారు. తోట నిండా ప్రతి చెట్టు కిందా... చెట్టు మీదా వందలకొద్ది ఆదివాసీలు... దమయంతి నిర్విణ్ణ అయింది. ఉద్వేగం వల్ల ఒళ్ళంతా వొణికింది. అన్ని వందల వేల మంది ఆదివాసీలను ఒక్క చోటగా ఆమె జీవితంలో చూడలేదు. శరీరం స్తంభించిపోయింది.

సుజాత కూడా అయోమయ స్థితికి గురైంది... తండ్రి పదే పదే తలపుకొస్తున్నాడు. అమ్మో ఆ దుర్మార్గులు ఎలా పొట్టన పెట్టుకున్నారనీ! చెట్టు మీదున్న వాళ్ళను చెట్టు మీదనే పిట్టలను కాల్చినట్లు - విచక్షణా రహితంగా... కనీసం హెచ్చరికలైనా లేకుండా! వెళ్ళిపోతున్న వాళ్ళను సహితం ఎటుబడితే అటు పిచ్చి బట్టినట్లు... ఎన్ని శవాలు! అక్కడికక్కడ ఆ 'ఇంద్రవెల్లి' నేల మీద వొరిగిపోయారు తల్లీ!'... ఆ ఘటన నుండి చనిపోయే వరకు తన తండ్రి తేరుకోనే లేదు.

పోలీసులు ఇక్కడికి వస్తారా! వస్తే చూడాలీ? అప్పుడంత అమాయకంగా ఇప్పటి జనం ఉంటారా? చూద్దాం! ఇప్పటికైతే వాళ్ళు లేరుగా? తన ఆలోచనలను పక్కకు నెట్టేసింది. అనుభవ మిచ్చిన స్పృహలో దమయంతి 'మాట్లాడు దమయంతీ' మాట్లాడు వాళ్ళతో!, దగ్గరకు పిలువు' ప్రోత్సహించింది.

ఏం మాట్లాడాలో తోచలేదామెకు.

ఇక్బాల్‌కి సైగ చేసి... ఆదివాసీలను హిందీలో 'దగ్గరకు రండి' అని కేకలు వేశారు. 'మీ కోసం వచ్చాం' అని చెప్పారు.

ఆ మాటలకు తోట నలువైపులనున్న ఆదివాసీలు కదిలి వీళ్ళున్న చోటకు వచ్చారు! 'మాట్లాడు దమయంతీ... నువ్వక్కడ ఆ బజార్లో జనం ముందు చెప్పిందే! వీళ్ళకూ చెప్పు' అంది.

అనుకోని ఓ గొప్ప మహోద్వేగ పూరితమైన అద్భుతం ఆమె కళ్ళముందు సాక్షాత్కారమవగా మాటలురాని దమయంతి 'లాల్‌సలామ్, లాల్‌సలామ్' అని నినాదాలిచ్చింది. అవి స్లోగన్స్‌గా మారాయి.

అంతే! మళ్ళీ ఆగిపోయింది. మాటలు రాని మూగదయ్యింది.

'మాట్లాడు! దమయంతీ! మాట్లాడవే! వాళ్ళకు అర్థంకాకపోయినా ఫరవాలేదు... నువ్వు చెప్పేది వాళ్ళకోసమేనని... నువ్వు వాళ్ళ మనిషివేనని అనుకోవడానికి పనికి వస్తుంది'... ఆమె దుస్థితిని గమనించి ప్రోద్బలం చేసింది సుజాత.

అప్పటి దయమంతి కొంత ఊపిరి పీల్చుకుని, నెమ్మదిగా! 'మేం మీ కోసమే ఉన్నాం! మీ మీద జరిగే నిర్బంధాన్ని ఎదుర్కోవడానికి, లోకానికి చెప్పడానికి ఇక్కడికి వచ్చాం! కానీ పోలీసులు, కోర్టులు మీ హక్కులను కాలరాయడానికే సిద్ధమయ్యాయి. మిమ్మల్ని అడవి నుండి తరిమివేసి.... మీ నేల నుండి దూరం చేసి.... మిమ్ములను నిర్వాసితులను చేసి... అమెరికాకు మీ అడవిని ఖనిజాల కోసం అప్పచెప్పాలనుకుంటున్నారు. దానిని మనం సాగనివ్వరాదు. అందుకోసం మన ప్రాణాలనయినా అర్పిద్దాం'... అని ముగించింది.

'అడవిపై హక్కు ఆదివాసీలదే'

'అమర వీరులకు జోహార్'

'కిషన్ జీ అమర్ హై'

'ఆజాద్ అమర్ హై'... నినాదాలిచ్చింది.

ఆ క్షణం చప్పున ఆదివాసీ అమరుల పేర్లు తన్నుకున్నా స్ఫురణకు రాలేదు.

ఆమె చెప్పింది వాళ్ళకు ఎంత వరకు అర్థమయిందో గానీ! రెండు వేల మంది ఆదివాసీలు పిడికిళ్ళు బిగించి 'జోహార్, జోహార్' అని ప్రతిధ్వనించారు.

అప్పుడింక నిదానంగా సుజాత వాళ్ళను మాట్లాడించి నోట్సు తీసుకోసాగింది. చత్తీస్‌గడ్‌లో తామంతా తలో ఊరి నుండి వచ్చామని చెప్పారు. ఊళ్ళపల్లి, భీమారం, చినవుట్ల పల్లి, రాంపిల్లి, పూజారి కాంకొర్, కస్తూరిపాలెంల నుండి వచ్చినవాళ్ళు తమ గ్రామాల్లో జరుగుతున్న పోలీసుల, పారామిలటరీ ఆకృత్యాలు చెప్పారు. బాసగూడెంలో ఐదుగురు మహిళలను చెరిచారని, కస్తూరిపాలెంలో సోమ్లని అరెస్టు చేశారని వివరాలు చెప్పారు.

'కూసుబాస' నుండి వచ్చిన ఓ ముసలి ఆదివాసీ తన మేకను కోసుకు తిన్నారని లబ్బుమని మొత్తుకున్నాడు. 'చీపురు బట్టి' నుండి వచ్చిన 'వేకు' అనే ఆదివాసీ, 'మొన్ననేనమ్మా, మా ఊరు మీద బడి అందర్నీ తెగకొట్టారు. ఇదిగో ఈ చెయ్యి చూడమ్మా' అని జారిపోయిన భుజం గూడు చూపించాడు. అతనికి యాభైఏళ్ళపైబడే ఉండొచ్చు.

బీజాపూర్ జిల్లా కోరసగూడెం నుండి వచ్చిన శ్యామల అయితు, భీమయ్యతోపాటు మా సంగతులు రాసుకోండంటూ ఒకరి తర్వాత ఒకరు మిగిలినవాళ్ళు ముందుకొచ్చి ఆ ప్రాంతంలో పోలీసుల చేస్తున్న హింసాకాండను వివరించారు.

దమయంతి అందరినీ వరసగా వివరాలు కనుక్కుని సుజాతకు చెప్తూ సహాయపడుతోంది.

ఇక్బాల్ అదంతా వీడియోలో చకచకా రికార్డు చేస్తున్నాడు.

ఇది జరుగుతుండగానే ఎలా వార్త తెలిసిందో లక్ష్మణ్ తుడుందెబ్బ వాళ్ళు కొంతమంది అటుగా వచ్చారు. వాళ్ళు కూడా ఆదివాసీలతో మాట్లాడాలని ప్రయత్నం చేస్తుండగానే... పోలీసులు అలికిడి ఎలా కనిపెట్టారోగానీ... వీళ్ళతో పాటు రానేవచ్చారు.

పోలీసుల జీపు రావడంతో అప్పటిదాకా నిశ్శబ్దంగా క్రమశిక్షణ గలిగిన సైనికుల్లాగా కూర్చున్న ఆదివాసీలు... బిలబిలమని లేచి నిలబడి... తోటలోకి తిరిగి వెళ్ళిపోయారు.

వాళ్ళను భయపడవద్దని చెప్పి... లక్ష్మణ్, హనుమంతరావు పోలీసులకు ఎదురు వెళ్ళారు. దమయంతి, సుజాత కూడా ఎలర్టయి వీళ్ళూ వెళ్ళారు.

ఇక్బాల్‌కు సైగచేసి పోలీసుల మీద కెమెరాను కాన్‌సెన్‌ట్రేషన్ చెయ్యమంది.

పోలీసులు ఈ సారి సౌమ్యంగా లేరు. 'మీరెందుకొచ్చారిక్కడికి! మీరు చర్ల నుంచి వెళ్ళిపోవాలి! జనాన్ని రెచ్చగొడుతున్నారు... ఇక్కడే ఉంటే గొడవలు జరుగుతయ్యి' అని పోలీసు గొంతుకను ప్రదర్శించ సాగారు.

దమయంతి ఇక ఊరుకోలేదు... 'మేం, వాళ్ళను మీటింగు ఉందని రమ్మని పిలిచాం. వాళ్ళు వచ్చారు. అందువల్ల మీటింగు లేదని వాళ్ళకు

చెప్పాల్సిన బాధ్యత మా మీద ఉంది. మీరు ఏం చేసినా ఆ పనిచేసి తీరుతాం! అది మా బాధ్యత'.

'ఆ పనికి మేం ఉన్నాం! మీది కాదు బాధ్యత'

'నో! మాదే ఆ బాధ్యత. మేం అటుపోగానే వాళ్ళను అరెస్టులు చెయ్యరని నమ్మకమేందీ? ఎక్కడి నుండి వచ్చారు ఎవరు రమ్మన్నారని ప్రశ్నలు వేసి వేధించరని ఏమిటి?'.

ఈ వాదులాటలు జరుగుతుండగానే మొత్తం మీడియా, ఆ ఫ్రెంచ్ జర్నలిస్టులూ మామిడి తోటకు చేరిపోయారు.

తిరిగి పోలీసుల తమ గొంతుకలను కంట్రోల్లోకి తెచ్చుకున్నారు.

మిగిలిన పోలీసులు అప్పటికే ఆదివాసీలను తోటకు పడమటి వైపు వెళ్ళిపోండని అడవిదారివైపు తరుముతూ తోట చివర లోయదాకా పోయారు.

'సరేసార్! మేమేం చెయ్యలేదుగదా వాళ్ళను! పంపించి వేశాంగదా! పదండి మీరింక!' అని అందరినీ వాహనాలు ఎక్కించి తోట బయటకు పంపించే పనిలో పడ్డారు.

సుజాత, ఇక్బాల్, దమయంతి ఇంకా... మిరుమిట్లు గొలిపిన అద్భుతం నుండి తేరుకోనట్లుగా నిశ్శబ్దంగా నించున్నారు. ఇప్పుడు జరుగుతున్న సీను తమకు సంబంధించి కాదన్నట్టుగా ఉండిపోయారు.

తోటంతా ఖాళీ అయింది.

'మీరు కూడా కదలండి... మేం గమనిస్తూనే ఉన్నాం! మూడు రోజుల నుండి వీళ్ళతోనే ఉండి... వీళ్ళకు సగం నేర్పుతున్నారు'... నిజంగా మీరు మీడియా వాళ్ళా! లేక వాళ్ళు పంపిన వాళ్ళా!'... సుజాతను హెచ్చరికగా మాట్లాడాడు డి.ఎస్.పి.

సుజాతకు కోపం వచ్చింది... 'ఏమనుకుంటున్నారు మీరు? ఎక్కడ ఏది జరిగినా రిపోర్టు చెయ్యడం మా డ్యూటీ! మేం చేసేదానిమీద మీ వ్యాఖ్యానాలు అక్కర లేదు... కావాలంటే మా గురించి ఎంక్వయిరీ చేసుకోండి' అంది.

'లేదులే! మేడమ్! అని' సరే రండి! అని అతను జీపు ఎక్కాడు. అప్పటికే అటు గట్టువైపు అయిదు వేల మందిపైగా ఆదివాసీలు ఉన్నారనీ, అటు పారామిలటరీ వెళ్ళి వాళ్ళని ఆపుతోందని వార్తలొస్తున్నాయి.

కానీ అందరూ వెళ్ళిపోయారు. అక్కడికి ఎలా వెళ్ళాలో తెలియలేదు.

'ఓహో! మన దగ్గర నుండి పోలీసులు పోయింది... అందుకేనన్నమాట... ఆ ఆదివాసీలను చుట్టుపక్కల అడవిలోనే ఆపివేయడానికి!'... అంది దమయంతి.

సుజాత ఇంక ముందుకు పోవడం కుదరదనుకుంది.

ఎక్కడ బడితే అక్కడ పొలాల నిండా, రోడ్లనిండా, తోటల నిండా ఆదివాసీలే!...

వీళ్ళు కూడా జీపు ఎక్కి తోట బయటకు వచ్చి రోడ్డు ఎక్కారు. ఆ ఆదివాసీలు ఎటు వెళ్ళారో, ఎట్లా వెళ్ళారో చూడాలనిపించింది. వాళ్ళను అర్థాంతరంగా వదిలేశామన్న భావనకు గురయ్యారు. దానితో జీపును వెనక్కి తిప్పమంది సుజాత.

జీపు వెనక్కి తిరిగి ఓ యాభై గజాలు ముందుకుపోయి ఆగింది.

కిందికి దిగిన ముగ్గురికీ కళ్ళముందు ఏదో వింత దృశ్యం చూస్తున్నట్టు కళ్ళు విప్పారాయి. మహాద్భుతమైనదేదో సాక్షాత్కరించినట్లు... ఆకాశం నుండి భూమి మీద దిగిన గ్రహాంతర మానవుల్లాగా ఆ దారంతా మిట్ట నుండి లోయదాకా ఆదివాసీలు అట్లా నిల్చోనున్నారు.

ఒకే ఎత్తు, కోడె వయస్సులో ఉన్న పిల్లలు. దృఢంగా, విశ్వాసంతో నిలబడి ఉన్న మరో ప్రపంచపు సుశిక్షితులైన సైనికులక్కడున్నారనిపించింది.

ఆదివాసీలకు వాళ్ళకూ మధ్య సన్నని లోయ. లోయ నుండి మిట్టకు ఎక్కే రోడ్డు. ఆ చివరి నుండి లోయ వరకు నించుని ఉన్న ఈ దేశపు భవిష్యత్తు మానవీయ శిల్పులు... ఇటు లోయకు ఈవల మాటలు రాని మౌన ప్రేక్షకులు.

సుజాతే ముందుగా తేరుకుని అప్పటికే అక్కడ ఫోటోలు తీస్తున్న జర్నలిస్టును, 'వాళ్ళు అట్లాగే నిల్చుండి ఇటుకేసే చూస్తున్నారేమిటీ? మీటింగు లేదని చెప్పారు గదా!' అంది.

'అంతే మేడమ్! వాళ్ళు మనం కాదు, పోలీసులు చెప్పినా వెళ్ళిపోరు. భయపెట్టినా ఎటోపోయి దాక్కుంటారు! అంతే! వాళ్ళకు సంబంధించిన వాళ్ళెవరో, వాళ్ళు నమ్మిన వాళ్ళెవరో, వచ్చి... మీటింగు లేదు వెళ్ళిపొమ్మని చెప్పాలి. లేదంటే చీకటపడేదాకా ఇక్కడే ఉండి ఆ సభ ఉందని చెప్పిన ప్రాంతానికి వెళ్ళి! లేదని తెల్సుకుని గానీ వెళ్ళిపోరు' చెప్పాడతను.

సుజాత దిమ్మెరపోయింది.

నాలుగు రోజుల నాడు బయలుదేరి వచ్చి జరగని మీటింగు కోసం రాత్రిదాకా ఇక్కడే ఉంటారా! 'అవతార్' సినిమాలోలాగా ఏ ప్రపంచపు మనుషులు వీళ్ళూ! ఎక్కడి ఉక్కు శిక్షణ!

దమయంతి అప్పటికి తేరుకుంది. జీపు ముందుకు వచ్చి పది గజాల దూరం లోయవైపు నడిచింది... పిడికిలి బిగించి చెయ్యి ఎత్తి 'లాల్‌సలామ్, లాల్‌సలామ్' అని మూడుసార్లు నినాదాలిచ్చింది.

ప్రతిగా ఆదివాసీల చేతులు సముద్రంలో అలలు లేచినట్టుగా ఆ చివరి నుంచి లోయ అంచుదాకా పిడికిలి బిగించి 'లాల్‌సలామ్' చెప్పారు.

దమయంతి మెల్లిగా పిడికిలి వదిలి... చేతిని తెరచి వీడ్కోలు చెప్తున్నట్లు అటూ, ఇటూ పదే పదే ఊపింది... ప్రతిగా రెండువేల మంది చేతులు వీడ్కోలు చెప్పాయి.

'ది లయన్ ఆఫ్ డెసర్ట్'... 'ఒమర్ ముక్తార్'లో నాయకుడికి వీడ్కోలు చెప్తున్న విప్లవకారుల్లా... చర్లవైపు తిరిగి ఉన్న ఆదివాసీలు... అడవివైపు తిరిగి నడక సాగించారు.

'చూశారా! మిమ్మల్ని వాళ్ళు తమ మనిషనుకున్నారు! ఇందాక మాట్లాడారు గదా అందువల్ల!... మీరు వెళ్ళిపొమ్మంటున్నారని తెలుసుకున్నారు.' ఆ జర్నలిస్టు అన్నాడు.

ఆ ఆదివాసీలకు జనతన సర్కారు ఇచ్చిన శిక్షణ ఎంత గొప్పదీ?

'అమరులారా! మీ త్యాగం వృథా పోదు'... ఈ దేశాన్ని కాపాడే రక్షకులను మాకు ఇచ్చి, మీ రక్తాన్ని ధారపోసినందుకు అమరులారా మీకు ఈ మట్టి రుణపడి ఉంది. రుణపడి ఉంది.

దమయంతి ఆనంద బాష్పాలో, కన్నీళ్ళో తెలియని ఉద్వేగంతో కదిలిపోయింది.

'ఇది నాకు జీవితంలో మీరిచ్చిన గొప్ప కానుక... ఇది మహోన్నతమైన మర్చిపోలేని ఘటన... థ్యాంక్యూ... థ్యాంక్యూ... మీకు రుణపడి ఉంటాను'... గద్గద స్వరంతో పదే పదే అంటోంది.

'ఇది నీకేనా!... నాక్కూడానూ!'... చెమ్మగిలిన కళ్ళతో దమయంతిని అక్కున చేర్చుకుంది సుజాత.

- 0 -

కథ

పురుగులు

- చైతన్య పక్రాశ్

కొత్త ఊరాయే, నేను గుడ్క ఈడికచ్చి మా అంటే మూన్నెల్లాయే. ఊర్లె గుడ్క కూడా ఎవ్వలకు పురాగ దెల్వది. అచ్చినంక కొన్నొద్దులకే ఆ ముండ కొడుకే దక్కనర్సుకునె. ఇజ్జత్ కరావ్, ఒగ పెండ్లాం ఉండనే ఉండె. పిల్లలు ఉండనే ఉండిరి. తాతలు ముత్తాతలు సంపాంచినయ్ బ్యాంకులల్ల ఉండనే ఉండె. ఇంకేం రోగం? భూములమ్ముకొని ఊరిడిసి పెట్టి వచ్చి బడి గట్టుకుంటే మంచిగనే నడువవట్టే... ఇంకేంగావాలె... ఏం పోగాలం?

అంతా మూడ్రోజులాయే ఈ ఓటల్ వెట్టి, కొత్తగనాయే ఏడికేయత్తది గిరాకి? మిర్పకాయ బజ్జీలు జేసిన, పకోడీలు జేసిన. కొన్ని వోయినయ్ కొన్ని మిగిలినయ్. మనస్సున వద్తలేదు. తినబుద్ధయిత లేదు. వోటలంతా ఊడ్సి బెంచి మీద కూకున్న. ఈడికచ్చిన్నుంచి పక్కింటి కవిత పోరి మంచి సోపతయింది. గిలగిలోలె ఉంటది. ఈ పోరి గుడ్క మూడొద్దులాయె పత్తకు లేదు.

ఆ పోరిదేందో ప్రేమకథనట. వాళ్ళ డాడి కాలేజి మాన్పించిండు. సదువుల మంచి వుషారుగుంది గని ఏం ఫాయిదా? ఏదో పురుగు తొలుత్తది. ఆడివోరగాండ్లకు బుద్ధివెరుగుడుతోటే కళ్ళెమేసుడు మొదలయితది. మూతికి బుట్టి. మెడకు తలుగు, చెప్పిన పని జెయ్యాలె. కిలుక్కున నవ్వద్దు. గట్టిగ ఏడ్వద్దు. తను జేసుకున్న గడ్డే అయినా మెయ్యిమన్నప్పుడే మెయ్యాలె. మెడ మీద కాని వెడ్తె ఎంత పాణం వశం గాకున్నా ఎఱ్ఱటి ఎండల గుడ మొయ్యాలె. పసురమోలె బతుకు.

ఏమన్నాయే పిలుత్తాం యాడికి వోయిందో వచ్చిందో రాలేదో తెలుత్తది. కొంచెం సేపు మాట్లాడితే ఉప్పోసనన్న తీర్తది "కవితా!.. ఓ కవితా!"

"ఆఁ అత్తున్న అత్తున్న!" అన్కుంట ఉరికచ్చింది. అచ్చిరాంగనే మిర్చిలెత్తుకపోతున్న కాకి నెల్లగొట్టింది.

ఎదురుంగ యాపశెట్టు మండల్ల కూకొని తన సోపతి కాకికి తిన్పిత్తుంది.

"సూత్త లెవ్వాక్క!! కాకులెత్తుకపోంగా!?"

ఆఁ సూత్తున్నగని, గింతరాంగ గవ్వి తింటేనే వోతాది? మనకంటే అవ్వేనయం. అవ్విటిది వెయ్యేండ్ల బతుకంటరు. పుట్టిన సుంది సచ్చేదాకా కలిసే ఉంటయ్. జత ఇడువయి. మళ్ళా అంతా కలిస్తే కాకి బలగమయితది. విడిగయితే జత కల్సి ఉంటయ్. ఒక జత తెర్వు మరోటి వోవు. తమాం మనిషిపుట్టుకనే అన్యాలం. ఆఁ ... అయితాయేగని మూడ్రోజుల సంది ఎటు వోయినవ్ పత్తకు గనవడక పోతివి అన్న.

"అక్క... ఈడుంటే... మంచిగుండదని అన్నే మనాదిల వెట్టుకుంటన్నని మా అమ్మగారింటికి పంపింద్రు.

"యాడున్నా మనాదెటువోతది?" సప్పుడ్జెయ్యలే కవిత.

"సత్తక్కా నిజం చెప్పు! నేనంత జెప్పిన గదా రమేశ్ నన్నిడిసి పెట్టి ఉంటడంటవా?" అడ్గింది.

ఉండేదాకా ఉంటడు. అతిలావు అళ్ళింట్ల లొల్లయితే వాళ్ళు జెప్పిందే జేస్కుంటడు. నిన్ను మరిచిపోకుండా ఉంచుకుంటడు. అన్న.

"ఏఁ... గంత అద్వాన్నం గాదు" నిమ్మలపడ్డట్టుగా అంది కవిత.

కవిత చేతిలో ఫోన్ మోగింది.

ఎత్తుకొని "ఆఁ వచ్చిన అంతా మంచిదే! నువ్వు మంచిగున్నవా?" అంటూ ఔట్ స్పీకర్ పెట్టింది.

"కవితా! నిన్ను మరిచిపోలేకపోతున్నా! ఎప్పుడు నువ్వే గుర్తొస్తున్నవ్! ఏం చేయాలో అర్థమయితలేదు" అవతలి గొంతు.

"నాకు మాత్రం ఎంతో దుఃఖమొస్తుంది..." అని ఇంకా ఏదో అనే లోపట్నే.

"సత్తక్కా! సత్తక్కా! మా కవిత వచ్చిందా ముందే ఆ పోరి ఆగంల ఉంది" అన్కుంట వాళ్ళమ్మొచ్చింది.

ఆఁ ఈన్నే ఉన్నదక్కా! నేను పిల్సిన అన్న.

"ఆఁ నీ దగ్గరుంటే యాడికి వోతది గని" అన్కుంట వెళ్ళిపోయింది.

రమేశ్ తియ్యటి గొంతును అడ్డుకున్న అమ్మప్రేమ ఏదీ మనస్సున వట్టని అతులాకుతలం.

"కవితా!" పిలువంగనే మళ్ళా ఈ లోకంలోకి వచ్చింది.

అవుగని అక్కా! అడ్గుడే మర్సిపోయిన. బడెందుకు బంజేసినవ్! ఈ ఓటలెప్పుడు వెట్టినవ్ జరూర్ గ చెప్పు! అయినంక ఈ ఊరెందుకు రావాల్సి వచ్చిందో ఎప్పుడు శెప్పకనే పోతివి ఇయ్యాల మొదటి నుంచి చెప్పాలె అక్కా!" అంది. ఈమెకు గూడా ఏమైనా ప్రేమ కథలున్నయేమో అన్పిచ్చి.

"ఎందుకు చెప్ప కవితా!?" నేను గూడ ఎప్పటి నుంచో అన్కుంటున్న. మనసు బరువు దించేసుకున్నట్టయితది. నీకు జెప్పితే. కనీ... కవితా! నా ఎతకత జెప్పితే పొద్దుగూకాలె తెల్లారాలె. ఎంత సెప్పినా ఒడ్వది. అయిన నువ్విన దలచుకుంటే, కొంచెం కమ్మిజేసి ఇయ్యాల శెప్పాలనే ఉన్నది. నాగ్గూడ నిమ్ములమయితది. నీగ్గూడా కొన్ని తెల్వాలె. అది గూడ నేన్జెప్పినయిన్ని మదిల వెట్టుకునెట్టయితేనే చెప్త. ఎందుకంటే ఉప్పోసకని చెప్పితే ఎటువెట్టి కరావయ్యేది మనది. ఒగప్పుడు బాధలు చెప్తే పోతయందురు. కాని ఇది శెడగొట్టు కాలం. సెప్పినా కొద్దీ ఇంకిన్ని పెర్గుతయ్. నూతిల వడ్డోని మీద నూఱ్రాల్లేసి చంపుతరు. ఇదంతా జెప్పినంక ఓటలెందుకు వెట్టిన్నో నీకే దెలుత్తది. అటెన్క ఏమయితదో ముందుంది.

ఇగ ఎట్లయితే గట్లాయని సుర్వుజేసిన.

* * *

పుట్టుడు పుట్టుడే దుక్కం, బతుకంతా దుక్కమే. బుద్ధి తెల్సిన్నుంచి

ఒక్కనాడు తుర్తిగున్నది లేదు. ఏదో ఒక పురుగు తొలుత్తనే ఉంది. ఏ సెరవోదు, ఏ బాయిల వడుదు. మనసు కుదార్తెంగాని మనాది. చెప్పితే మానం బోతది. చెప్పకపోతే పాణం బోతది.

మా ఊళ్లో ఉన్నప్పట్నుందే ఈ నరేశ్‌రెడ్డి గాడొకడు "నిన్ను సూడంది పాణం నిలుత్తలేదే" అంటడు. ఏం జేయత్తది. శానొద్దుల సంది ఎంటవడ్డడు, ఒంటిగ కనవడ్తే 'సత్తీ' అంటడు. మందిల గనవడ్తె 'సత్తవ్వ' అంటడు. మాదర్సోదు ముండకొడుకు –

అన్నలున్నప్పుడు వాళ్ళయ్య గిట్ల జేత్తేనే అయినంగ పుణికింద్రు. కాళ్ళిరగొట్టింద్రు. భూములల్ల ఎర్రజెండాలు వాతింద్రు. శానా ఏండ్లు భూములు పడావ్ వడ్డయ్. వీనిల్లు దయ్యాల కొంపయ్యింది. వీడప్పుడు పట్నంల సద్వుకుంటుండు. సద్వు అబ్బలే గాని సవాలచ్చ లంగతనాలు అలవడ్డయ్. అటువడి ఇటువడి పెండ్లి జేసుకుండు. పనేం శాతాగాదాయే. పెద్ద నౌకర్లకు తెల్వి పెద్ద గుండల్లాయే. ఆడ పొట్ట గడ్సుడు కట్టమయింది. ఊర్లల్ల మెల్లమెల్లగా అన్నలు కనుమరుగయింద్రు. ఊర్లె మాట నడిసెటోళ్ళ, పాత మిలిటెంట్ల కాళ్ళు గదువలు వట్టుకొని ఇల్లు అమ్ముకుండు. భూములమ్ముకుండు. ఇగ ఎప్పటికయిన ఊళ్ళుంటే మంచిది గాదనుకున్నడు. ఏ కాలమెట్లుంటదో అనుకున్నడు. సెంగలిచ్చి ఇగో ఈడికి మేమచ్చినకాడికే అచ్చిండు. ఒక జాగల పదెకరాలు గొన్నడు. పెద్దబడి గట్టిండు. ఒక బిల్డింగ్ కట్టుకున్నడు. బడి మంచిగ నడుత్తుంది. పెండ్లం పిల్లలు మంచిగనే ఉన్నరు. అయినా ఈనికి రోకుంది. అండ్ల పనిజేసే టీచరమ్మ బతుకు పాడు జేసిండు. ఎటువడితటు తింపిండు. బుదునాం బదునాం జేసిండు. టీచరమ్మను వాళ్ళాయన తిట్టిండు. కొట్టిండు. పిల్లలు కాకుండానే ఇడ్సిపెట్టిండు. వీడు ఆమెకో ఇల్లు కిరాయి దీసుకొని ఉంచిండు. ఆమెనే ఇప్పుడు ప్రిన్సిపాల్. వీని భార్యకు ప్రిన్సిపాల్‌కు భర్త పొత్తు ఆమ్దాని పొత్తుల ఇరుకుల వడ్డడు. దీంతోటి ఈన్తలకాయ కిరాయికయిందని ఈ నడుమ ఇన్న.

ఈడ్పుగాల్లోనికి మాద్సు మొకపోనికి ముగ్గురు పెళ్ళాలన్నట్టు, మళ్ళొగ దానికోసం లెంకుతున్నట్టున్నడు. ఏమైనా... నా తెర్వురాడనుకుంటున్నగని...

శెప్పలేం... అనుమానమే.

ఏమైనా మొగోడు మొగోడే గదా ఏమైనా జేత్తడు, అండదండ్ల ఈడు మంచిగనే మాట్లాడ్తడు గని మెత్తని శినాలి.

"ఆర్ యు ఫ్రీ?" మెసేజ్ చూస్కొని కవిత నాకు చెప్పింది. నాకు నవ్వొచ్చి నవ్విన.

"ఏందక్క నవ్వుతున్నవ్?" అంది కవిత.

అన్నట్టుగనే... వాకిట్లకేయ్ నరేశ్‌రెడ్డి రానే వస్తుండు. ఇంకా నవ్వొచ్చింది. నన్నే చిత్రంగా చూస్తుంది కవిత.

'చూసినవా కవితా! మనం మాట్లాడుకుంటుదంగనే ఎక్కడి పురుగులు అక్కడ తొలుత్తనే ఉన్నయ్. నీకో పురుగు, నాకో పురుగు. నువు అటువోయి ఇంటెన్క మాట్లాడుకో పో! నేను ఈయన తోటి మాట్లాడత' అన్న.

"ఉన్నవా సత్తవ్వా?" నరేశ్‌రెడ్డి.

కవిత ఇంటెన్కకు పోయింది.

కావాలనే "ఆc ఉన్న పటేలా! ఏమో రాక రాకచ్చింద్రు?" అన్న.

"ఏ సత్తీ!! నీకెన్నిసార్లు జెప్పిన్నే.. మందిలున్నప్పుడు నన్ను పటేలనద్దు, నేనేదో తప్పుజేసినట్టన్పిత్తది. మందేమనుకుంటరు.

నరేశ్‌రెడ్డి అనాలె, నరేశన్ననాలె. కాలం మారిపోయింది. నువు పదోది సద్వుకున్నవ్".

"నాకల వాటాయే గదా పటేలా!"

"మళ్ళా గదేమాట, ఎట్ల అలవాటు జేసుకుంటే గట్లుంటది.

"మరెట్లా?"

"నీకనబుద్దయితే సారు అను. అది అన్నిటికి వన్నత్తది. ఏ రోగానికయిన గొడ్తది. ఎవ్వలకిట్టమయినట్టు వాళ్ళు నడిపియ్యచ్చు." కొరికినట్టు చూసుకుంట అన్నడు.

పోను అయిపోయినంక ఇంటెన్కకేయి కవిత వచ్చింది.

నరేశ్‌రెడ్డి కుర్చీ మీద కూకుండు.

మనసులో ఏముందో వయి మాత్రం తెరిచింది. అండ్లనే ముఖం బెట్టింది కవిత.

ఇదువరకు ఇక్కడొగ ముచ్చట గూడ జరుగలేదన్నట్టు. మూడు కప్పులల్ల చాయ్ తీస్కచ్చిన.

"సత్తవ్వా! మా బల్లె పనిజేత్తవా?" చాయ చప్పరించుకుంట అడ్గిండు.

ఏం పని సారూ...?!

"ఏం పనా? నీకేద్దొత్తే అది, నిన్నడిగేటోడెవడు? బడే మనదాయే, ఎట్లనో రొండు మూడేండ్లల్ల దాన్నింక పెద్దగ జెయ్యాలె, చిన్న పనికైనా పెద్దపనికైనా ఎన్కంతల ఒగ ఆడి మనిషుండాలె, ఊడ్సుడు ఎత్తిపోసుడన్నా, ఏమన్న సామాన్లు గావాలన్నా, ఎవ్వలన్నా పెద్దోల్లచ్చినపుడు ఏదన్నా సగవెట్టాలన్నా ఎన్నో పనులుంటయ్, అరొక్కపని జెయ్యాలె. అండ్ల ఎన్నో ఇల్వయిన అస్తువులుంటయ్. నమ్మకమైనోళ్ళు దొర్కక లెంకి లెంకి సత్తున్న. నువ్వాదికచ్చి మంచిగుంటదని నీ దగ్గరికచ్చిన."

ఏం జెప్పాల్నో సముజయితలేదు. పొట్టకు తిప్పలయితుంది. నిజమే. ఏదో ఒగ పనిజెయ్యాలె. వీని దగ్గర పనిజేత్తే యాడికిపోయి యాడికత్తదో. ఇదువరకే మనసంతా పుండు పుండయ్యింది. పొట్టకు తుట్టిలేకుంట ఎట్లనో గడుపాలెగదా... ఆలోచించి చెప్తా సార్! అన్న.

"మరి బళ్ళు సురువయితయ్, నువ్వు గాదంటే నేనెవ్వలినన్న జూసుకోవాలె గదా! అదేదో యాళ్ళకు జెప్పు!" అన్కుంట మోటర్ షాల్ చేసి పోయిండు.

ఎట్ల జేసుడు ఏంజేసుడు... ఏంగాకపోతే మంచిదేగని ఇదువరకయినట్టు మళ్ళేమయితయో... మన అవసరాలకు వోతే వాళ్ళ అవసరాలు ముందటవెడ్తరు. సరే... ఎవ్వలకు దెలుత్తది అని ఒగసారి ఒప్పుకుంటే బతుకంతా తప్పుల కుప్పయితది. బగ్గ ఆలోశించిన. మనసంతా పింజం పింజం అయితుంది.

కవితకు మళ్ళేదో చెప్పుదామని మొదలు వెట్టిన మళ్ళొగ ఫోన్ రింగయితుంది.

"కవితా! ఫోన్ నీదా నాదా?" అన్న.

"నాదే అక్కా! నీ భాషలో ఇదో పురుగు" అని లేపి అవుట్‌సైడర్ పెట్టింది.

"హలో సార్! నమస్కారం సార్!" అంది.

"నమస్కారం కవితా! బాగున్నావా?"

"ఏదో మీ దయ సార్!"

"ఏమి క్లాస్ కస్తలేవు, నేను నిన్న అలా అన్నానని ఏమైనా అనుకున్నావా? నువ్వంటే ఏదో ఇష్టమై ఏదో యాదృచ్ఛికంగా అన్నానంతే, మరేం అనుకోకు, క్లాసుకు తప్పకుండారా! నువు రాకపోతే క్లాసు నాకదోలా అన్పిస్తుంది. ఉండనా మరి!'' సమాధానమాశించకుండానే ఫోన్ పెట్టేసిండు.

ఎవలు? రమేశ్ కాక మళ్ళొగలా అన్నట్టు చూసిన.

"అక్కా ప్రొ. రఘునాథమని ఈయన మా గురువు. గురువులు గూడా విద్యార్థుల పట్ల ఈ భాషలోకి వచ్చారు. ఈ కాలాన్కి స్టూడెంట్స్‌ని కూడా కోర్కెలు తీర్చుమని అడిగే బుద్ధిమంతులు. లొంగిపోతే కొన్ని డబ్బులు, మరికొన్ని దాబులూ దర్పాలు, మార్కులు, క్లాస్ ప్రమోట్లు, కాదంటే ఇజ్జత్ కరాబ్, మందిల వద్దది, లొల్లి లొల్లి, పోనీ కాంప్రమైజ్ అయినా కూడా ఎప్పుడో ఒగనాడు లొల్లి తప్పదు. పోనీ ఇట్ల అడుగడానికి సమవయస్కులు కూడా కాదు. తాతల నాటి బోడిగుండ్లు, బోడ మూతులు, రంగేసుకున్న ఎంటికలు, మా ఫాదర్స్‌కి మించిన వయసులు, రేపో మాపో రిటైర్మెంట్లు, ఈయనకూ ఆడవాసన అవసరమే. అందునా యవ్వనంలో ఉన్న నాలాంటి వాళ్ళే కావాలి. భార్య ఎప్పుడో చనిపోయింది. పిల్లలు అమెరికాలో సెటిలయింద్రు. ఒక్కడే ఏమ్మన్నున వట్టది. "ఎప్పుడైనా రావచ్చు. లేదా మిస్‌కాల్ చేస్తే నేనే వచ్చి తీసుకపోతానంటడు. అందుకే ఈయనకు చెప్పే క్లాసులన్నీ ఎగ్గొడ్తున్న" కొంత విచారంగా తన వయసుకు తానే మురిసిపోతూ మరికొంత ఆనందంగా...

"ఆఁ అయితాయేగని శెప్పక్కా!"

అబ్బో... ఈ పిల్లకూ ఇప్పుడే మొదలయినయన్నమాట, 'కవితా! నువ్వు నాకంటే ఎక్కువ సదువుకున్నదానివి. నువ్వు జెప్పు కవితా! గిట్ల ఆడోళ్ళంటే మొగోళ్ళకెందుకు అల్సయింది! కోర్కెలు తీర్చుకునేతందుకే పనికత్తరన్నట్టు ఎందుకు జూత్తుంద్రు? ఏందో నాకు మన్సున వడ్తలేదు'. జెర కొంచెం టెన్షన్ గనే అన్న.

"ఏమో అక్కా!" మూతిని ముడుచుకుంటూ అంది.

ఎండిపోయిన సెర్వుల్లేవు, తాగెతందుకు నీళ్లులేని మనంలేం, పండుగలు లేవు, పబ్బాలు లేవు, అమ్మనాన్నల ఆత్మీయతల్లేవు, ఎవ్వి గనడ్తలెవ్వు ఈ సిన్మాలల్ల పిచ్చి పిచ్చి రాగంలేని పాట, అర్థంగాని బాధ.. ఒక్కటే ఆడ మగ. పనేం జేత్తరో తెల్వది, తిండేం తింటరో తెల్వది. ఒక్క పేమించుకుంటరు, కార్లల్ల మీది మోటర్లల్ల పోతరు అదీ ఇద్దరే. అక్కడ మందెవలు ఉండరు. గ్రూప్ డాన్సప్పుడు దప్ప. గుట్టలల్ల చెట్లల్ల అలుముకుంట ఎగురుకుంట పాటలు దీత్తరు. ఇవి మనందరి మీద పడ్తున్నయ్. ఇవ్వెటిని ఆంధ్ర బలిసినోళ్ళు పెట్టుబడులు పెట్టి తీత్తరు-అండ్ల అక్కడి మందైనా ఇక్కడోళ్ళమైన ఎవ్వలం గనవడం. ఒక్క హీరో హీరోయిన్ మాత్రమే-ఒక్క వడునుదనం గడునుదనం తప్పితే సిన్మాలల్ల మనం నేర్సుకునేదేముండది. గవ్వే గీడికి దెత్తున్నయ్. ప్రేమ ప్రేమ అనుకుంట కత్తులతోటి బొండిగలు దీత్తున్నయ్. కొంచెం తిక్కతిక్కగా అన్న.

"ఊఁ పోనియ్యక్కా!" జెర జెప్పేటియి జెప్పు! నాకెంతో వినాలని ఉంది.

"సప్పుడ్జేయక ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టు మళ్ళెన్ని పురుగులు వడ్తయో"

అని అనంగనే మళ్ళొగ మెసేజ్ రానే వచ్చింది. అది చదివి కొంచెం నవ్వి స్విచ్చాఫ్ చేసింది.

ఎంతో శ్రద్ధగా చెప్పితి, ఎన్నో కాట గలిత్తి.

ఇగ... మా ఆయినె చెంద్రయ్య ఏం జెప్పినా ఇనడు. సరిగ్గ తినడు, ఆయినెను జూత్తే నాకెంతో బాధన్పిత్తది.

వద్దనంగ ఇనకుంట ఊరికెయి ఈడికి దోలు కచ్చిండు. "పిల్లలను సద్విపియ్యచ్చు, పదోద్దవినవ్ గదా నువ్వు గూడా చిన్నదో పెద్దదో ఏదన్న జూసుకోవచ్చు. నాకు తోసింది నేను జేసుకుంట, నా ఖర్చుల మందం నేన్జూసుకుంట నీకేం ఆశపడ, నువ్వేం జేత్తున్నవని ఉత్తరియ్య. ఒక లందు పన్లు జెయ్యకపోతే సరిపాయే ఊళ్ళె ఉంటే మంది కండ్లల్ల అన్ని నిందలే. గిసొంటి జాగలైతే ఒగోని కొగోడు పట్టించుకోడు" నిమ్ములం జేసిండు.

గప్పుడు గప్పుడే తెలంగాణ లొల్లి సురువయింది. అప్పట్నుంచి అప్పుడప్పుడు మీటింగులల్ల తిరుగుతున్న. పెద్ద పెద్దోళ్ళు తెలంగాణ గురించి చెప్తుంటే కండ్లు వెయిలు దిర్గుతున్నయ్. తాపకో పోరడు సత్తుంటే దుఃఖమెత్తేసుకస్తుంది. అంత నా ఎతసొంటి ఎతనే. కింద వడ్డోళ్ళను కిందకే యాడొత్తళ్ళనో గాడనే ఏండ్ల సంది గదే నడుత్తుంది.

"అమ్మా! ఆకలేస్తుందే!"

చిన్నోనికి పెట్టి నేనింత ఏసుకున్న.

కవితా! నువ్వు గూడా కొంచెం తిను, ఏస్కరావన్నా అన్న.

"ఎటువోతటే వోతదని మా అమ్మ కోపానికత్తది. నేను గూడ వోయి తినత్త! నేనేమడిగితే నువు ఏంజెప్తున్నవక్కా! నీ పుట్టు పూర్వోత్తరాల కాన్నుంచి చెప్పాలె. నేను తినచ్చే వరకు ఆలోచించి పెట్టుకో మొదటి కాన్నుంచి చెప్పాలె!" అన్కుంట పోయింది కవిత.

* * *

తర్వాయి వట్టి శెప్పాలంటే మతికి రాదు కవితా! యాది కచ్చిన తీరు చెప్పుకుంటత్త!

"సరే నీ ఇష్టం" అంది కవిత.

సూపుకు మా చెంద్రయ్య మంచోడు, మంచి మనిషి. ఏం జేయత్తది.

పెండ్లామని సోయుండది, పిల్లలని సోయుండది, పుల్లుగ తాగుతడు. ఆపాయే తిననన్న తింటడా అంటే అదీ లేదు –

ఇద్దరు పిల్లలయినంక కొన్నేండ్లు దేశం బోయిండు. ఏం కమాయించలే. ఆయనచ్చేవరకు ఎన్నో పుల్లందుల వడి అయిందో కాందో తోసిన పని జేస్కుంట పిల్లల్ని సాదుకున్న.

ఏం లేదు... ఎప్పుడో ఇడ్సిపెట్టిన సాకలి పని బట్టలుతుకుతడు, ఇస్త్రీ చేస్తడు.

నిండ తాగినంక "లలితా! లలితా" అన్కుంట ఏడుత్తడు. నాకేం చేయాల్నో తోసపడది. అది గున్న గున్నోలె తెల్లపందోలె నున్నగా ఉంటది. దాన్ని మన్సుల పెట్టుకొని దాని అన్నదమ్ములతోటి ఎన్నోసార్లు తన్నులు వడ్డడు. ఇంకా గూడా అదే మనాది. అది రాత్రో రాత్రి ఫోన్ జేత్తది. ఇగ ఈయన ఒకటే ఏడ్సుడు. అయింది, అయిపోయింది. తప్పో ఒప్పో అది వయసున్న కాలం. ఎవ్వలకైనా ఆ ముమ్మిరి మీద ఏదో జెయ్యాలనుంటది. ఎవ్వలైనా శేత్తరు గూడ. అదే యాది పట్టుకొని పని పాట మర్సి తిండీ తిప్పలు మర్సి సచ్చేదాక ఒక్కటే యావనా? ఇప్పుడేం జేత్తామని సోయుండాలె గదా! అది పిల్లల్ని గంట లేదా మొగన్ని జూత్త లేదా "చెంద్రయ్యా! నా చెంద్రయ్య" అని ఏడ్సుకుంటనే

కూకున్నదా? సూడ సక్కని బంగ్లాల తీరొక్క సినిమా జూసుకుంట కంటికింపైన బట్ట తొడుక్కుంట ఉబ్బుగప్పోలె ఉంట లేదా ఉంకో గన్నెవన్నైనా లెంకుకోలేదా, దాని మొగుడు సెరి సగం రాత్రి దాకా ఇంటికి రాడట. ఆయినెదేం కథో మనకవసరం లేదు గానీ...

ఎందుకు మన మన్సులే ఆడోళ్ళైనా మగోళ్ళైనా సచ్చేదాకా కట్టేసిన గోజలోలె మనాది వెట్టుకుంటరు, సంసారం తెర్లు జేస్కుంటరు-

నాకైతే అసొంటి దెబ్బలు మస్తుగ దల్గినయ్. చిన్న వయసులో తెల్సీ తెల్వక కొన్ని, ఇష్టమయినవి, కొన్ని బలవంతమైనవి, కొన్ని అవసరమైనవి, మరికొన్ని తప్పించుకోలేక బోలెడు జరిగినయ్ యాదికత్తే ప్రేమలైనా పగలైనా నిత్తె శోకమే. అట్ల ఏడిత్తే ఏం-ఫాయిదా? యాడిదాన్నే మరిసిపోయి నోట్ల మాట బయటవడకుంట ఎంత ఎల్ల దీస్కద్దామనుకున్నా.. నన్ను తొలచిన పురుగులే.. నన్నెన్నో సార్లు బజార్ల వారేసినయ్. పజీత దీసినయ్. గొప్పలు జెప్పుకున్నయ్.

అవి పురుగులు గదా!

"అక్కా నేనడిగింది మొదట్నుంచి చెప్పుకరమ్మని, తల్లిదండ్రి కాన్నుంచి" కవిత మళ్ళొగసారి గుర్తు చేసింది.

ఊఁ గదే మొదలు వెడ్త!

నేను పుట్టి పెద్దగయిన్నో లేదో గప్పుడు దుబాయ్ వోయిందు మా నాయిన. ఇగెప్పుడత్తడా ఎప్పుడు జూత్తనా అనుకున్నా. ఇగ రేపత్తున్న మాపత్తున్న అన్నడు. వచ్చి పోయేటోళ్ళతోటి సామాన్లు పంపేటోడు. వచ్చిన ఉత్తరాలను జూసి మురిసిపోయేదాన్ని. చదువు బాగా అచ్చినంక నేనే ఉత్తరాలు రాసేదాన్ని. ఫోన్లచ్చినంక "అమ్మీ! అన్కుంట ఎంతో మురిపెంగా మాట్లాడేటోడు "నీకివిదెత్తా అవి దెత్తా!" అని మురిపిచ్చేటోడు. తమ్మునితోటి ఫోన్ల మాట్లాడితే వాడు ఎగిరి సెంగలిచ్చేటోడు.

మా అవ్వ కైకిలి గంబడి జేసి మా ఇద్దర్ని సద్విపిచ్చింది. సెర్వు లెండినయ్, కుంటలెండినయ్, వానలు రాలె, బోర్లన్నోళ్ళకే పంటలు. అవి గూడా ఎటమటమే. పండేకాడికి పండుడు, ఎండేకాడికి ఎండుడు భూమికీ ఇత్తుకీ సంబంధం దెగిపోయింది.

ఇగ కాలమేమో దిట్లుంటే మనసులేమో అయిందానికి కానిదానికి కొట్లాడుడే-కలెవడి కొట్టుకునుడు. తిట్టుకునుడు. ఎక్కడో పన్నల్లవడి ఏడ్చుకుంటున్న పెండ్లాల తిట్టుడు. తెల్లారితే పంచాతులు, దద్వతులు, ఎంతకు ఒడ్వనియ్యక పోవుడు, పంచాతి నానవెట్టి రెండు దిక్కులోళ్ళు నువ్వెంత అంటే నువ్వెంత అన్కుంట తాగుడు మళ్ళొగ పంచాతి ముదిరిచ్చుకునుడు. ఇగో తెల్లందాక పొద్దుందాక గిదే అమ్దాని. ఆడోళ్ళేమో కట్టో పిడ్కో ఏర్కరావాలె. శాతనయిన కాడికి బీడీల్జెయ్యాలె. దినాం మొగనికిన్ని తలుగవెట్టాలె. కలె గంజో జేసుకొని పిల్లలకింత వెట్టి ఉప్పిడి ఉపాసం తోటి పండామంటే పండరాదు, లేద్దామంటే లెవ్వరాదు-పాణం మంచిగ లేదని ఎవ్వలకు జెప్పరాదు.

ఇగ పద్సుపోరగాండ్ల సంగతి... కాలేజి ఫీజుల పేరు మీద ఇంట్ల వసూలు జేయాలె, ఇంట్లేమన్నుంటే ఎత్తుకపోవాలె, సిన్మాలు షికార్లు జెయ్యాలె. మంచిగ్గనవడ్డ ఆడిపోరగాండ్లను సిడాంచాలె. ప్రేమా దోమా అన్కుంట పాణాల మీదికి దెచ్చుకోవాలె.

చదువుల ఫేలయి ఇంటికచ్చి మడిగెల పొంటి కూకొని ఇదిట్లా అదట్లా అని వాళ్ళు పుట్టక ముందటి కథలన్ని తవ్వుకుంట ఆనందించాలె. ఇండ్ల ఎవ్వి పాణాల మీదికచ్చినా పోలీసోల్లకు ఫాయిదా. ఏమన్నా అయితేగాని ఏమనరు, అయినంక గూడా ఏమంటరు? శాతనయినంత మందం గుంజుతరు గంతే-

సిన్మాపాటల్లేన ఇల్లుండది, ఆటో ఎక్కాలన్నా, ఏ తొవ్వ నడిసినా ఒక రాగం వినబడ్డది. మాట్లాడితే సినిమా డైలాగులే-

ఇండ్ల దిండ్ల నేను ఏ దిక్కులేని దాని లెక్క గనవడ్డ. ఇకిలిచ్చి ఎంబడవడుడు, కాదంటే బద్నాం చేసుడు ఎక్కువయింది. ఇగ కొన్ని చెప్పరాదు కవితా!" అన్నట్టు కవితా! టైమెంతయ్యిందో జూడు ఉంకోగంటల ఒడజెయ్యాలె ముచ్చట. ఇత్తునాలు వడే కాలం. పనిజేసి దూప దూప అన్కుంట అత్తరు మంది. అదువరకు చాయగిట్ల జేసి మరి తినేటియేమన్న వెడితే తింటరు. గిరాకి మంచిగయితది.

"అక్కాటైం చూడాలంటే మళ్ళీ ఫోనే గదా!" స్విచ్చాన్ చేసింది...

బల బల చప్పుడు... అన్నీ మెసేజ్‌ల పురుగులే

"రెండయితుందక్కా!"

"అవ్వన్ని పురుగుల చప్పుడేనా?"

"కొన్ని అవ్వి, మరికొన్ని వేరే" అంది

ఉంకో గంట రొండు గంటలల్ల ఒడజేత్తాం.

అవ్వుడు నాకు పదో తరగతి అయిపోతుంది. పదారేండ్లుంటయేమో...

ఎప్పుడత్తడా ఎప్పుడత్తడా అని ఎదిరిచూసిన నాయిన సచ్చిపోయి పెట్టెలచ్చిండు.

ఇగ ఆ ఏడ్పు ఒడ్వని దంగని కథ అయింది. మా అవ్వ శానా దినాలు గోల్కొలె.

ఇగ కొన్నొద్దులకు సాతనయిన పనికివోయి సోపతోళ్ళ తోటి మాట్లాడుకుంట మనసు నిమ్మలం జేసుకున్నది.

ఒగ పోరడు శానొద్దులాయే నన్నే ఏటేటో సూత్తుండు, మాటలు గూడా ఎట్లనో మీద వడ్డట్టే మాట్లాడ్తుండు. మా అవ్వకు జెప్తే ఎవ్వల పేరెత్తకుండా తీరొక్క శోకం దీసింది.

వాన్ని ఒగసారి మా అవ్వ "మా పిల్ల సోపతి పట్టద్దు, మమ్ముల ఇజ్జత్ మానం దియ్యద్దు, ఇప్పటికే మాది పిట్ట గోస. దండం బెడ్త మా ఇంటికి రావద్దు" అంది. అట్లనంగనే ముఖం మాడ్సుకొని ఎళ్ళిపోయిండు. ఎందుకో నాగ్గూడ కొంచెం మనసు బాధన్పిచ్చింది.

ఒగనాడు నన్ను ఒంటిగ జూసిండు, ఎంబడి వడ్డడు. ఇగ నిన్ను ఇడ్వ అంటడు, నువు లేకుంటే సత్త అంటడు. ఏడ్చిండు. ఇంత గీమాలంగ ఇండ్లేముంది తియ్యి అనుకున్న. ఆడ పుట్టుక గదా కరిగిపోయిన. ఏదో మిడకవెట్టిన. గిట్లనే సై మర్గిండు అందర్కి ఎర్కయేటట్టు జేసిండు.

అటిటు జేసి మావ్వకు ఎర్కనే అయ్యింది.

"గా ఎక్కువోళ్ళ పోరన్తోటి సోపతివద్దే నువు పాణాల్తోటి బతుకవ్ బిడ్డా! వాళ్ళయ్యవ్వకు దెలిత్తే మనింటికే అత్తరు. ఇదువరకే మనం నరడవిలున్నం-నడిబాయిలున్నం. కట్టమత్తే ఆదుకునేటోళ్ళు లేరు-మనకు కొత్త తాకులాటలు బనావు గావు" కోపంగా కొంతసేపు ప్రేమగా కొంతసేపు చెప్పింది.

ఇద్వరాదు, పట్టరాదు.

నాగ్గూడ ఒగోసారి పోన్తియ్యి అన్పిత్తది, అబ్బో ఆయినే లేకుంట

నేనుంటనా? శెటాన దెబ్బెయ్యకుంట సాదుకచ్చిన మా అవ్వ యాదికచ్చి చప్పున చల్లార్తది.

అనుకున్నట్టు వాళ్ళయ్యవ్వ మా ఇంటి మీదికి రానే వచ్చింఁడ్రు. లొల్లికి దిగింఁడ్రు. మా ఖాందానేంది? మీరేంది" అన్కుంట పుట్టెడు దిట్టింఁడ్రు. మా వోన్ని కరాబ్ జేత్తుంఁడ్రు. అన్కుంట మీది మీది కచ్చింఁడ్రు.

ఇజ్జత్ మానంబోయినంక పాణమెందుకని మా అవ్వ సెంచరిల్లింది.

ఎక్కువోళ్ళంతా ఒక్కటయింఁడ్రు. ఊళ్ళెకెయ్ మమ్ముల ఎలగొట్టాలని మొండి పట్టు పట్టింఁడ్రు. మొండి మాటలు తిట్టింఁడ్రు.

ఇదంత ఎర్కయి మా మేనత్త వాళ్ళింటికి దోల్కపోయింది. మా అవ్వను అదినోలె గాదు శెల్లోలె జూసింది. నన్ను కోడలోలె గాదు బిడ్డోలె జూసింది. తన కెర్కయినయన్ని కడుపుల దాచుకుంది. అన్నను తలచుకొని అల్సొంతసేపు ఏడ్చింది.

కొంచెం ఈడు ముదిరినంక ఇగో ఈయినె తోటి లగ్గమయింది. ఇది గూడా గిదే కత.

తిండిలేక కొందరు, తినలేక కొందరు అతులాకుతులం ఏడ్పులు.

లగ్గమయినంక అవ్వగారిల్లు అత్తగారిల్లు నాకు ఒక్క లెక్కనే ఉన్నది.

ఇంటి పెద్దలు కల్సిమెల్సి పన్జేసుకుంటున్నరు. ఎవ్వలం నువ్వు గిట్ల నేను గట్ల అని అసినీ అంటా ఒక్కమాట అనుకోలె. అర్గీజ్ ఒక్కమాట తిట్టుకోలే.

మమ్ములిద్దరిని శిన్న పిల్ల గాళ్ళలెక్కనే జూసింఁడ్రు.

ఇగ మా ఆయినె అప్పటికే ఆమె మనాదిలనే ఉన్నడు. మాట్లాడ్తే మాట్లాడ్తడు. పెడ్తే తింటడు. ఒంటిగ్గూకొని గంటలు గంటలు ఆలోసిస్తడు. ఆయినెను జూత్తే... ఏందో నాకు పిస్స లేత్తది.

ఎట్లయినా నా ఆగ్గెల దెచ్చుకోవాలె అనుకున్న. అయింది కాంది ఏదో ఒగటి గెలికిచ్చి మాట్లాడేదాన్ని. నవ్విచ్చి బుదగరిచ్చి నుచ్చుకొట్టుకుంట దగ్గెరికి చేసుకున్న. నా మనిషిని చేస్కున్న.

పత్తిచేను పురాగముంచింది. మా మామ పత్తిశేన్లనే మందు దాగిండు.

ఇల్లు ఎనగఱ్ర అంటుకు లేకుంట కూలిపోయినట్టయ్యింది.

అట్ల కొన్నొద్దులు మన్నులం గాలె.

మళ్ళా కోలుకునే వరకు నెలలు వట్టింది. మా అవ్వ అత్త కల్సి పని జేసుకుంట మా ఇద్దరిని పువ్వులోలె జూసుకుంఁడ్రు.

మా తమ్ముడు పట్నంల ఏదో డ్యూటి చేస్తానని బయెల్లి ఇప్పటిదాక గూడా పత్తకు దొర్కుతలేడు.

ఇగ నీకెర్కె మనం గూసున్నప్పుడే కదా.

"సత్తవ్వా! ఉన్నవా?" నరేశ్‌రెడ్డి.

"ఉన్న సార్!" కుర్చేసిన.

"పదోద్దదువు కున్నవ్ అన్ని పాతకాలం మాటలే మాట్లాడ్తవ్! తెలంగాణ పురాగ బుర్ర కెక్కిచ్చుకున్నట్టున్నవ్?"

"ఏదో మీ దయ" మాటలు పొడగించొద్దని

"ఏమని నిర్ణయించుకున్నవ్?"

"వద్దామనే అన్కుంటున్న!"

"నువు కోరిందానికంటే ఎక్కువ జీతమిస్తా! నీయంత నమ్మకం నాకెవలు దొర్కలే. బడంతా నువ్వే జూస్కోవాలె. ప్రిన్సిపాల్‌వు నువ్వే, అటెండర్‌వి నువ్వే, నీ మీద నమ్మి ఇడ్సి పెడ్తున్న! నేను రాన్నాడు ఎవలచ్చింఁడ్రో ఎవలు రాలేదో ఎట్లేం జరిగిందో బరిపూర్తి జెప్పేతందుకు నువ్వే దిక్కు" అన్నడు.

మురువాల్లో ఏడువాల్లో తెల్వక

"సరే మంచిది సార్!" అన్న. చాయ చేసిచ్చిన తాగిండు పోయిండు.

"ఆ పోనీ! శెప్పక్క!" కవితకు ఇవ్వన్ని వినాలని ఉంది.

ఏదో చెప్పుకుంటచ్చి మరిచిపోతి, నెత్తి గోక్కున్న.

"నరేశ్‌రెడ్డి ముచ్చట రాక ముందు మీ తమ్ముని ముచ్చట జెప్పినవ్!"

ఎట్లనన్న ఏదో ఒగ పని జేయాలె ఎట్లా ఈయనేమో ఇట్ల. ముసలోళ్ళేమో శాతగాకుంట గావట్టిరి.

అంతట్లకే అంగన్వాడి టీచర్లు వడ్డయ్. శెప్పరాని తిప్పలు వడ్డ శెయ్యరాని ప్రయత్నాలు జేసిన. ఎవ్వలతోటయితదంటే అళ్ళతోటి దిరిగిన. పోటీ మీద పోటీ, అప్లై చేసిన. తెలివితోటి పని లేకుంటయ్యింది. పైసతోటే పని. అది పైసలున్నోళ్ళ తొవ్వనే వట్టింది.

ఇగ మా ఆయినె ఇద్దరు పిల్లలు కాంగనే జెర మంచిగయ్యిండు. అప్పుసప్పు జేసి దేశం బోయిండు. ఇప్పటి కన్న ఒగ తొవ్వల వడ్డోడయిండని, ఇగ మా దెశ కొలాయిస్తదని మురిసిన.

ఎప్పట్సంది మన్సులున్నదో. ఇదే సందు జూసుకుండు లచ్మయ్య. తియ్యతియ్యగా మాటాముచ్చట గలిపి ఎప్పుడు వడితే అప్పుడు మా ఇంటి కచ్చుడు సుర్వు జేసిండు.

ఏమనత్తది?

ఆఖిరికి మా అత్త అననే అన్నది. "మొగదిక్కులేనోళ్ళంటికి ఊకె రావద్దు బిడ్డా! సూసెటోళ్ళు తప్పు వట్టుకుంటరు. మనమెంత మంచిగున్న బట్టగాల్సి మీదేత్తరు" నొయ్యకుంట జెప్పింది.

"తూ...గా అడ్డం దొడ్డ మోనికి భయపడ్తానే పెద్దవ్వా!" ఉత్తగానే దులిపిండు. అచ్చుడు మానలేదు.

చుట్టుపక్కలోళ్ళు ఇకిలిచ్చి సూసుడు మొదలువెట్టింఁడ్రు. ఏదన్న మొగోళ్ళతోటి అయ్యే పని అవసరముండి అడ్గితే ఎవ్వలత్తలేరు. మొకమ్మీదే అంటుంఁడ్రు మీ లచ్మయ్య లేడా అని.

ఇదెక్కడి గోసరా భగవంతుడా!

సాటు సాటుకు అంతా శెవులు గొరుక్కుంటుంఁడ్రు. పురాత బద్నామయింది.

మా అత్త బగ్గ కోపానికచ్చింది. "వాన్తోటి సనువు జేత్తే గట్లనే జేత్తడు. నల్లి నల్లి గుండి గుండ్లు వొడుత్తడు. ఎన్నో సంసారాలు జెడగొట్టిండు" అంది.

మా అవ్వ పురాగ శాతగాకుంటయి కూలవడ్డది.

"అవ్వక్కా! లచ్మయ్య మంచి శెడ్డ లేమన్న జూసుకునేటోడా? గదే ముఖం జూసుడేనా?"

మంచి శెడ్డలంటే?

"ఏమన్న సగవెట్టెటోడా? అనుమానం నిజం జేసేటోడా?"

తొప్ప తాశిలి ముండకొడుకు. దుర్జెట్ట ముండకొడుకు. ఇంక

వాన్తోటెందుకు మాట్లాడ్తున్నవ్? వీన్తోటెందుకు మాట్లాడ్తున్నవ్? సేసుకున్నోని లెక్క జాగీరు సూపెట్టుడు. నేను ఏమనక పోదుంటి. అదే అలుసైంది.

ఎట్లవడితట్ల జేసుడు మొదలు వెట్టిండు.

ఎటు వెట్టినా తిప్పలే. ఆడి పుట్టుక పుట్టుడు కన్న సచ్చింది నయమనిపిచ్చింది.

ఎటు జూసిన అడుగడుగున ఎదునయినట్టే...

ఈయనేమో దేశంబాయే, పోరగాండ్లేమో చిన్నోళ్ళయిరి. శాతగాని ముసలోళ్ళు ఇద్దరుండిరి, ఏం జేసుడు? ఎట్ల జేసుడు? సెంచరిల్లితే అయిదు గురి జిగునాల కత్తది. సెంచరిల్లకుంట ఎట్లనో గట్ల ఎల్లదియ్యాలె. అరొక్కపని ఎవ్వంపని, ఉప్పరిపని, ఏద్దొర్కితే అజ్జేసిన.

అగో అయిదేండ్లయినంక ఈయనె అచ్చిండు. తీసుకపోయిన అప్పు తేరింది గని ఏమి తేలె.

అంతల్లకే నవుశీ నవుశీ మా అవ్వ సచ్చిపోయింది.

మా అత్త పురాత శాత గాకుంటయ్యింది. దేశం నుంచి వచ్చిరాంగనే సారా దుకాన్ల వద్దడు. దినాం తాగుడు, తిట్టుడు, తెల్లందాక కొట్టకొట్టచ్చుడు. ఊరంతా తెలంగాణ లొల్లి ఉంటే మా బొబ్బ మాకయ్యింది.

ఉత్తుతగనే గెల్కిచ్చి లచ్మయ్యతో కయ్యం బెట్టుకుండట, గల్ల వట్టిండట.

తాగిన కాడ నా గురించి ఎవ్వలేమన్నరో...

అది జెప్పడు.

కోపమచ్చేది, దుకమచ్చేది, ఎంతో ఓపిక తెచ్చుకునే దాన్ని.

మా వూర్లె తెలంగాణ మీటింగయితే వేదిక మీదికి నన్ను పిలిచింద్రు. నేను మాట్లాడితే తెల్సినోళ్ళంతా మెచ్చుకున్నరు. దాంతోటి ఓర్వనోళ్ళు గూడా ఎక్కువయింద్రు. దీని మొకానికంక పసంగాలు. పేరు వెట్టకుంట తొవ్వొంట పోంగా. తీస్కాలు దీసింద్రు.

ఎందుకన్న ఇంతమంది కంట్లె వడ్తి గదా,

సప్పుడ్జేకూకుంటే ఎవ్వల మానాన వాళ్ళుందురు అన్కున్న.

నా మీద కోపం పెంచుకున్నోళ్ళు పెరుగుతనే ఉన్నరు.

మా ఆయినెకు ఇంకింత నూరి పోసింద్రు. ఒగనాడు సికెంటికలు వట్టి దిబా దిబా గుద్దిండు. తాగినోడాయే ఏమనత్తది. అండ్ల దండ్ల అవ్సరపూర్తి వచ్చిన మనిషి గాదాయే. సంత మొగడాయే ఏమనత్తది. ఎటంటే అటే వద్దుండు. నాకా అయ్యవ్వ లేకపోయిరి, పిల్లలు సిన్నోళ్ళుయిరి యాడికని పోవత్తది.

కొద్దె కొద్దివి తియ్యి అని మెల్లగా తీసుకపోయి మంచంల పండవెట్టిన. బుదగరిచ్చి తినవెట్టబోతే... బూతులు మొదలువెట్టిండు. నీ లం... ప్రేమలు నాకెర్కెనే, నేన్తిన ఇట్లనే పంట నా జోలికి రాకుమని నిండ దుప్పటి కప్పుకున్నడు.

ఎంతగనం ఏడ్సుకున్ననో ఆ దేవునికి మాల్యెం గావాలె.

ఇట్లనే ఊరంతా తాగినోళ్ళతోటి దినాం రాత్రి లొల్లులెక్కువయినయ్.

ఒక్కటే పరి ఆడోళ్ళమందరం జమై మీటింగు వెట్టినం. తాగెటోళ్ళను పోసెటోన్ని, పొర్క పొర్క సంపినం. దొర్కిన సారా పాకెట్లను కాలవెట్టినం. ఇగ అప్పట్సుంది ఇంకింతెక్కువ అందరి కంట్లె వడ్డ.

అప్పట్సుంది మా అత్త ఒకటే మొకన లొల్లి. ఎటన్న వోంద్రి బిడ్డా! పిల్లలు పెరుగనున్నరు, సదువు కోనున్నరు. నా కాలమయితే ఒడ్సిపోయింది. అతి లావు నాకు శాత గాకుంటయ్యిన్నాదు రాంద్రి.

మా ఆయినె కొంచెం నిమ్మలం అయినంక ఇగో గీడికచ్చినం. ఎంత సెప్పినా ఒడ్సిపోదు కవితా!

"సత్తీ! సత్తీ!" మా ఆయినె తూలుకుంట వచ్చి మంచంల పడిపోయిండు.

ఏడికి వోయినా ఏదే మల్కలాయే గదరా బతుకు.

ఆయెటి మూనింది.

బళ్ళు దెరిసింద్రు. మా బల్లెపిల్లలు మస్తుగయింద్రు.. నరేశ్‌రెడ్డి కుశాలు పడ్డడు. ఇండ్ల నీ కాలు వడంగనే ఎంత మహిమ అని మురిపిచ్చిండు. నాగ్గూడ ఎంతో సంతోషమన్పిచ్చింది. సంత చేతుల్తోటి సంపాంచుకొని తింటే, ఆ సంతోషమే ఏరుంటది. నేనెంత వద్దన్న నేనెంత మొహమాటపడ్డ ఒప్పుకున్న దానికంటే జీతమెక్కువిచ్చిండు.

ఏదో తప్పు జేస్తున్నట్టన్పించింది.

ఇష్టంతోని నా ముర్వత్తోని ఇత్తున్న నీకెందుకవన్ని అన్నడు. ఎంత వద్దన్నా కూడా ఇంట లేదు.

పొద్దుగల్ల బండి మీద బడికి తీసుకపోవుడు. బడి అయిపోంగనే ఇంటికాడ దిగవెట్టుడు.

పిచ్చి మొకానికి నాకెర్కలేక ఆయినె చెప్పినట్టు చేసుడు.

ఎంత వద్దనుకున్నా కథ మళ్ళా మొదటికచ్చింది.

ఇరుగూ పొరుగూ మళ్ళా చెవులు గొరుక్కుంట ముచ్చట్లు.

ఒక్కటే అనుభవం మరెన్నోసార్లు... మనసంతా సెంచరిల్లుతుంది కవితా! ఎవడన్నా మంచోడు దొరికితే ఎవలకు కనవడకుంట దెంక పోవాలన్పిత్తుంది. కానీ ఏ ఫాయిదా? పిల్లలాగం, దొర్కేవన్నీ గిసొంటి పెండల పురుగులే. తొల్సేకాడ్కి తొల్సి లగునంత పీల్చి అవ్విటి దారి అవ్విపోతయ్. మనమే ఆగంల వడ్తం. ఒక వయసు ఇది. కొంచెం ఈడు మీద వడ్డంక పోరగాండ్లు పెద్దగయినంక అమ్మలక్కలు చెప్పిన మాటలు విని, మళ్ళా ఆళ్ళు గూడా, మన కడుపున పుట్టి నోళ్ళే మనల హీనంగా జూత్తరు. కుక్కకంటే హీనం బతుకు, పెయ్యి మంచిగున్నంత సేపే వెలుగు. సోపతులన్ని అవసరాల కోసమే గని, ఎక్కడి ప్రేమలు? ప్రేమ లేని ఈ లోకంల మనసోంటల్లం ఉండత్తదా ఒక్కోసారి పాణమంతా సెంచరిల్లుతుంది కవితా!"

ఒగనాడు బడి అయిపోయినంక చాలా సేపటి దాకా ఆ మాటా ఈ మాట పొడగిచ్చుకుంటచ్చి, గింత షచారమయినంక ఏం చేద్దామన్నడు.

సప్పుడ్జేక ఊకుందామనుకున్న ఊకుండ బుద్ధిగాలె " మా ఇంటికి రాకు నన్ను బద్నాం చేయకు" అన్న.

రాను గనీ... గింతగనమయినంక నన్ను ఉత్తగనే ఊకుండుమంటవా అని మీదవడ్డడు.

(నన్ను ప్రభావితం చేసిన ఎందరో స్త్రీ మూర్తులకు)

వ్యాసం

శివసాగర్ కవిత్వం - సత్యమూర్తి సిద్ధాంతం

- వి. చెంచయ్య

'కసితో స్వార్థం శిరస్సు గండ్ర గొడ్డలితో
నరక గల్గినవాడే నేటి హీరో
ప్రజల గుండెల కొండల్లో మాటుకాసి
ట్రిగ్గర్ నొక్కగలిగినవాడే ద్రష్ట
ప్రజలను సాయుధం చేస్తున్న రివల్యూషనరీ నేడు కవి'

శివసాగర్ ఈ మాటలను 1970లో చెప్పినా, నాలుగు దశాబ్దాల తర్వాత ఇవాళ కూడా సమకాలీనతను కోల్పోకుండా విప్లవ చైతన్య స్ఫూర్తిని కలిగిస్తున్నాయి.

శివసాగర్ అన్నది కవిగా సత్యమూర్తి కలం పేరు.

కంభం జ్ఞాన సత్యమూర్తి కె.జి. సత్యమూర్తిగా విప్లవోద్యమ నాయకుడై, శివసాగర్‌గా విప్లవ కవిత్వోద్యమానికి నాయకుడయ్యాడు. 1930లలో మహాప్రస్థాన గీతాలతో శ్రీశ్రీ నిర్వర్తించిన చారిత్రక పాత్రకు ఎంత ప్రాధాన్యం ఉందో, 1970లో విప్లవ కవిగా శివసాగర్ నిర్వర్తించిన చారిత్రక పాత్రకూ అంత ప్రాధాన్యం ఉంది.

శివసాగర్ విప్లవ కవితా ప్రస్థానం 1968లోనే ప్రారంభమైంది.

'తూర్పు పవనం వీచెనోయ్
తూర్పు దిక్కెరుపెక్కెనోయ్
భారత భూమి కనులు తెరచి
వెలుగు రవ్వలు కురిసెనోయ్'

అన్నది ఆయన తొలి విప్లవ కవిత. అయితే ఇది అప్పటికే అలవాటుగా ఉన్న గేయ సంప్రదాయంలో వెలువడింది.

వచన కవిత కన్నా గేయం, గేయం కన్నా పాట బలంగా జనం హృదయాల్లోకి దూసుకెళుతుంది. శిష్టుల కోసం శిష్టులు రాసేది వచన కవిత. ప్రజలనుద్దేశించి శిష్టులు రాసేది గేయం. శిష్ట సంప్రదాయాన్ని వదిలించుకుని, ప్రజా సంప్రదాయాన్ని జీర్ణించుకుని ప్రజల కోసం రాసేది పాట. ప్రజల కోసం రాసేది అనేదానికన్నా, 'ప్రజల కోసం పాడేది పాట' అనడంలో మరింత వాస్తవం ఉంటుంది. వచన కవితనూ, గేయాన్నీ ఎవరు రాసినా ఎవరైనా చదువుకోవచ్చు. రచనతోనే వీటి రచన పూర్తవుతుంది. పాట అలా కాదు. పాడినప్పుడే పాట రచన పూర్తవుతుంది.

శివసాగర్ ఏకకాలంలో వచన కవితను, గేయాన్ని, పాటనూ రాయగల విప్లవ కవిగా తన కవితా ప్రస్థానాన్ని ప్రారంభించాడు. ముఖ్యంగా పాటకు జీవం పోసి విప్లవ సాహిత్యోద్యమానికి మార్గదర్శకుడయ్యాడు. 1970 సెప్టెంబర్‌లో విప్లవ రచయితల సంఘం తొలి మహా సభలు ఖమ్మంలో జరుగుతున్న సందర్భంగా విప్లవ కవిత్వం ఎలా ఉండాలని జరిగిన చర్చకు సమాధానంగా 'నరుడో భాస్కరుడా' పాటరాసి విప్లవ కవిత్వానికి దిక్సూచి అయ్యాడు.

చాగంటి భాస్కరరావు అమరత్వం గురించి -

'నర్రెంక సెట్టుకింద నరుడో! భాస్కరుడా!
కన్నెర్ర సేస్తివయ్య నరుడో! భాస్కరుడా
కన్నెర్ర సేసి నీవు నరుడో! భాస్కరుడా!
కదనాన దూకితివ నరుడో! భాస్కరుడా!'

అని సాగిన ఆ పాట విప్లవ కవిత్వానికి దిశానిర్దేశం చేసిందని విప్లవ రచయితల సంఘం భావించింది. 'నరుడో నారపరెడ్డి' అని మెదక్ జిల్లాలో ప్రచారంలో ఉన్న ఒక జానపద గేయం బాణీని తీసుకుని శివసాగర్ తన పాటకు ప్రాణం పోశాడు. 1971లో ఆదిలాబాద్ జిల్లాలో లంబాడీ తండాలో ఉండగా, అక్కడ ఒకమ్మాయి పాడిన జానపద గీతం బాణిలో చెల్లీ చెంద్రమ్మ పాట రాశాడు. ఆ చెల్లి శోకం ఏరులైపారి, వరదలై పొంగి, సంద్రమై లేచి, ఆకసం తాకిందని చెప్పడం ద్వారా, పేదల కోపం పెదవికి చేటు కాదని, అది విజృంభిస్తే భూస్వాముల దౌర్జన్యాలకు తగిన సమాధానంగా నిలుస్తుందని చాటి, ఆనాటి విప్లవోద్యమ స్ఫూర్తికి సాక్ష్యంగా నిలిచింది ఆ పాట.

శ్రీకాకుళ గిరిజనోద్యమ నాయకుడు చౌదరి తేజేశ్వరరావు 1971లో అరెస్టయిన తర్వాత ఉద్యమాన్ని ప్రారంభించి తప్పు చేశామని ప్రకటించినప్పుడు -

'వ్యక్తిగా పోరాటంలో మరణించినా
మహత్తర శక్తిగా ఉద్యమంలో సదా జీవిస్తాను
నీవు పోరాటం వదిలి, కన్నులొట్టపోయి
బతికి బట్ట కట్టినా
నీకన్నా శవం నయం'

అని ఆ ధోరణిని తీవ్రంగా ఖండించాడు శివసాగర్. అంతేకాదు -

'కాలం పురోగమిస్తుంది - ఆగదు
విప్లవం జ్వలిస్తోంది - చావదు
ఉద్యమం నెలబాలుడు
పెరిగి పెద్దవాడై
వినూత్న జీవిత మహాకావ్యాన్ని రచిస్తాడు - తప్పదు'

అని చరిత్ర పురోగమన సత్యాన్ని ప్రకటించాడు. భూమయ్య, కిష్టాగౌడ్‌లకు 1972లో ఉరిశిక్ష వేసినపుడు -

'ఉరికంబం మీద నిలచి ఊహాగానం చేసెద
నా ఊహల ఉయ్యాలలోన మరో జగతి ఊసులాడు
ఉరికంబం మీద నిలచి తియ్యని కలలే కందును
నా తియ్యని కలలే నిజమై నిఖిలలోకమే హసించు'

అని 'ఉరిపాట' రాశాడు. ఉరికంబం మీద కూడా తియ్యని కలలు కనగలవాడు విప్లవకారుడేననే చారిత్రక సత్యాన్ని మరోసారి

చాటాడు. ఒకనాడు భావకవులు విరహగీతాలు పాడుకోడానికి ప్రేరణగా నిలిచిన కోయిలమ్మ కూడా శివసాగర్‌ను విప్లవ పాటలే పాడమని ఆదేశించింది.

'కొమ్మల్లో కోయిలమ్మ ఏమిటన్నది?

నెత్తురొలుకు పాటలనే పాడమన్నది' - 'కీచకవధ' 1972లో అరెస్టయిన తర్వాత -

'శత్రు చే చిక్కితినని, వెక్కిరించకు నన్ను
శత్రు శిబిరమునైన, ఉగ్ర నరసింహునే
శత్రు శిబిరమునైన, వైప్లవ్య గీతినే
చందమామా! చందమామా!'

అని జైలు గది కిటికీలోంచి కనిపించే చందమామతో చెప్పుకున్నాడు. శ్రీశ్రీ వంటి మహాకవి అయినా సరే తప్పుగా ఆలోచిస్తే వదల్లేదు. నెహ్రూ బతికుంటే నక్సలైటయ్యేవాడని 1972లో 'నెహ్రూ జ్ఞాపకాలు' పేరుతో రాసిన కవితలో శ్రీశ్రీ చేసిన ఊహను నిర్మొహమాటంగా తప్పుబట్టాడు.

'శ్రీశ్రీ మా మహాకవీ!
నిదురించే శవాలను వీపు తట్టి లేపకు
దిష్టిబొమ్మ ఊహలను నీ కవితలో మోయకు

- - - - - - - - - -

సామాన్యుని కన్నీళ్ళకు జవహారుడూ కారకుడే' అన్నాడు. ఈ దోపిడీ దౌర్జన్యాలను చూసి నెహ్రూలో కదలిక వస్తే

'సూర్యుడు రాత్రిళ్ళు వెలుగు
సరీసృపం పలుకు తెలుగు
దొరకును కుందేటి కొమ్ము'

అని అసాధ్యాలు సాధ్యాలవుతాయన్నాడు.

1970 జూలై 10న వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసంలను బూటకపు ఎన్‌కౌంటర్‌లో చంపడంతో శ్రీకాకుళ పోరాటం తాత్కాలికంగా వెనకపట్టు పట్టింది. శ్రీకాకుళ ఉద్యమంలో చీలికలు వచ్చాయి. మొత్తం ఉద్యమాన్ని ఒకతాటి పై నడిపించగల నాయకుడు లేడు. ఆ అయోమయ స్థితిలో శివసాగర్ -

'చుక్కాని చేపట్టరా! ఓ! జాలరన్నా!
నిక్కముగ దరి చేర్చరా! ఓ! జాలరన్నా!'

అని కొండపల్లి సీతారామయ్యనుద్దేశించి 'ఏటికి ఎదురీదువాళ్ళమురా' అనే పాట రాశాడు. అప్పట్లో తీరూ తెన్నూ కనిపించని శ్రీకాకుళ ఉద్యమానికి కొండపల్లి చుక్కాని కాగలడని సరిగ్గా ఊహించాడు. ఆ పాటలో ఇంకా ఇలా అన్నాడు -

'మొనగాడు తమ్ముణ్ణి మొసలి మింగేసింది
ఎదిగిన అమ్మణ్ణి ఏరు కాటేసింది
గుండె జారిన దండు గంగాకు మొక్కింది
చేతిలో తెడ్లను ఏటిలో విసిరింది
నీ కంటె సిన వాళ్ళమురా! ఓ జాలరన్నా!
నీతి తప్పని వాళ్ళమురా! ఓ జాలరన్నా!
నీతోనే ఉంటామురా!'

'మొనగాడు తమ్ముడు' వెంపటాపు సత్యం. పేద రైతు కుటుంబంలో పుట్టి, స్కూలు టీచరై, 1960లో కమ్యూనిస్టు పార్టీ శ్రీకాకుళం జిల్లా కమిటీ సభ్యుడై, గిరిజన రైతు మహా సభల్ని విజయవంతంగా నిర్వహించి, సాయుధ విముక్తి పోరాటానికి పిలుపునిచ్చినవాడు. 'ఎదిగిన అమ్మడు' పంచాది నిర్మల. 19 ఏళ్ళ వయసులో పంచాది కృష్ణమూర్తిని పెళ్ళి చేసుకుని, ఆయన చెప్పిన కొద్దిపాటి చదువుతో రాజకీయ పరిజ్ఞానాన్ని పెంచుకుని, రైతాంగ మహిళలకు రాజకీయ చైతన్యం కలిగించింది. కృష్ణమూర్తిని పోలీసులు కాల్చేశాక దళానికి నాయకత్వం వహించింది. సుబ్బారావు పాణిగ్రాహితోపాటు 1969 డిసెంబర్ 22న కాల్చి చంపారు. ఇక 'గుండె జారిన దండు' తేజేశ్వరరావు, అతని అనుచరులు. ఉద్యమానికి నాయకత్వం వహించగలిగిన శక్తియుక్తులున్న కొండపల్లి సీతారామయ్య. విప్లవనావను ఒడ్డుకు చేర్చగల జాలరన్న. శివసాగర్ ఊహించినట్టుగానే ఈ జాలరన్న నావను ఒడ్డుకు చేర్చే ప్రయత్నాన్ని కొనసాగించాడు. విప్లవ విద్యార్థి, యువజన, రైతుకూలీ సంఘాన్ని ప్రారంభించాడు. రాడికల్ విద్యార్థి సంఘం, రాడికల్ యువజన సంఘం సభ్యులు రాడికల్స్ పేరుతో గ్రామాలకు వెళ్ళారు. జనంతో కలిశారు. జనంల్లో చైతన్యాన్ని తీసుకొచ్చారు. విప్లవోద్యమానికి ఈ ప్రజా సంఘాలే కళ్ళు, చెవులు, కాళ్ళు, చేతులుగా పని చేశాయి. నక్సల్బరీ, శ్రీకాకుళాలు ప్రారంభించిన ఉద్యమం ఉత్తర తెలంగాణ జిల్లాలలో ఊపందుకుంది. 1982లో ఈ 'జాలరన్న' అరెస్టయ్యాక, విప్లవ నావను ఒడ్డుకు చేర్చే బాధ్యత శివసాగర్‌పై... కాదు... కె.జి. సత్యమూర్తిపై పడింది. ఇంత వరకు శివసాగర్, సత్యమూర్తి, ఒకరే. ఇక్కడి నుండి శివసాగర్, సత్యమూర్తి వేరువేరు.

1984-86 మధ్య కాలంలో పీపుల్స్‌వార్ పార్టీలో రెండు పంథాల మధ్య పోరాటం జరిగినట్టు సత్యమూర్తి స్వయంగా చెప్పుకున్నాడు. 1984లో 'కడలి జాగ్రత్త' అనే కవిత రాశాడు. రెండు పంథాల మధ్య పోరాటంలో భాగంగా తాను రాసిన ఒక డాక్యుమెంటులో చివరన ఈ కవితలోని కొన్ని పంక్తుల్ని చేర్చాడు. ఆ పంక్తులివి -

'పాట జాగ్రత్త! బాట జాగ్రత్త!
నడక జాగ్రత్త! నడత జాగ్రత్త!
చుక్కాని జాగ్రత్త! పడవ జాగ్రత్త!
కడలి జాగ్రత్త! కనుచూపు జాగ్రత్త!'

ఉద్యమం తప్పుదారిలో పోతుందనుకున్నప్పుడు ఒక కవిగా ఉద్యమంపై ప్రేమతో హెచ్చరించే విధానం ఈ కవితలో కనిపిస్తుంది. ఆ కవితలో ఇంకా ఇలా అన్నాడు -

'మన సుదీర్ఘ యాత్రా పథంలో
శత్రు చక్రబంధనాలు!
చెదిరిన అనుబంధాలు!'

శత్రు చక్రబంధనాలు సరే. చెదిరిన అనుబంధాలు విప్లవోద్యమ నాయకుల మధ్య అనేది స్పష్టం.

1988లో 'నెలవంక' పేరుతో శివసాగర్ కవితల సంపుటిని విరసం సిటీ యూనిట్ ప్రచురించింది. ఈ 'నెలవంక' నేపథ్యం గురించి 2004లో రాసిన 'శివసాగర్ మాట'లో ఈ కింది మాటలున్నాయి -

'పీపుల్స్ వార్ ఉద్యమం జీవితంలోని అన్ని రంగాలలో ఆర్థిక,

రాజకీయ, సామాజిక, తాత్విక రంగంలో విప్లవం నిర్వహించాలని 80వ దశకంలో ప్రతిపాదించాను. అదే సందర్భంలో విప్లవ సాహిత్యం కూడా జీవితంలోని అన్ని రంగాలను తాకాలని సూచించాను. ఈ సూచనను దృష్టిలో ఉంచుకుని 'నెలవంక'లో కవితలు రాశాను..... 'కడలి జాగ్రత్త', 'డాక్టర్ కామ్రేడ్', 'నెలవంక' కవితలు పీపుల్స్‌వార్ ఉద్యమంపై నేను చేసిన నర్మగర్భమైన విమర్శ'. ఉద్యమం గురించి హెచ్చరిక చేయదల్చుకున్నపుడు కవి ఇలా నర్మగర్భమైన విమర్శే చేస్తాడు. ఈ నర్మగర్భమైన విమర్శ రెండు రకాలుగా ఉంటుంది. నిర్మాణాత్మక దృష్టితో సూచన చెయ్యడం ఒకటయితే, వ్యతిరేక దృక్పథంతో వెటకారం చెయ్యడం మరొకటి. శివసాగర్ మొదటి పద్ధతినే అనుసరించాడు. అయితే అక్కడక్కడా రెండో పద్ధతికి చెందిన సున్నితమైన ఛాయలుకూడా కనిపిస్తాయి.

డాక్టర్ రామనాథం స్మృతికి 1987లో శివసాగర్ రాసిన కవిత 'కామ్రేడ్ డాక్టర్'. అందులో -

'కామ్రేడ్ డాక్టర్‌ను
రక్షించే డాక్టర్
అక్కడ ఎవ్వరూ లేరు'

అంటాడు. డాక్టర్‌ను రక్షించుకోలేకపోయిన ఉద్యమ వైఫల్యాన్ని సూచిస్తున్నట్టుగా ఉంది. డాక్టర్ విషయంలోనే కాదు, ఉద్యమంలో అమరులయ్యే ప్రతి ఒక్కరి విషయంలోనూ ఈ 'వైఫల్యం' ఉంటుంది మరి. ఒక్క అమరుడు కూడా లేకుండా విప్లవోద్యమం విజయవంతం అయితే, అంతకంటే కావలసింది ఉండదు.

1972లో పోలీసుల చిత్రహింసలకు మరణించిన విప్లవోద్యమ నాయకుడు కొల్లిపర రామనరసింహారావు స్మృతికి శివసాగర్ 1987లో రాసిన కవిత 'ఏక్‌తార్'. కొల్లిపర సినిమా రంగం నుంచి నక్సలైట్ రాజకీయాలలోకి వచ్చి, మార్క్సిస్ట్ - లెనినిస్ట్ పార్టీ నిర్మాణంలో చురుగ్గా పాల్గొన్నవాడు. 1972 మేలో పోలీసులు పట్టుకొని - కాళ్ళు కోసి, వేళ్ళు నరికి, కళ్ళు పీకి చివరకు కాల్చి చంపారు. ఈ స్మృతి కవితలో శివసాగర్ కొల్లిపరకు ఇలా విన్నవించుకుంటున్నాడు -

'కాలం
కన్నీటి బొట్లుగా
బొట బొటా రాలుతోంది.
ఇక్కడ ఏకాంతంలో
నీ కోసం నిశ్శబ్దంగా విలపిస్తాను...
ఏక్‌తార్! నిన్ను వేడుకుంటున్నాను
నా విషాదాన్ని వెక్కిరిస్తూ
జీవన సంగీతాన్ని వినిపించు'.

ఇందులోని ఏకాంతం, నిశ్శబ్దంగా విలపించడం, విషాదం మొదలైన మాటలన్నీ ఉద్యమానికి దూరమై ఒంటరిగా బాధపడుతున్న సత్యమూర్తి, విషాద స్థితిని తెలియజేస్తున్నాయి. ఈ స్మృతి కవిత కొల్లిపర కోసం రాసినట్టుగా కంటే, తనకోసం రాసుకున్నట్టుంది. తనను తాను ఓదార్చుకున్నట్టుంది. సత్యమూర్తి, ఆవేదనను శివసాగర్ కవిత్వీకరించినట్టుంది.

1987లోనే కన్యాశుల్కం నాటకాన్ని వర్తమాన భవిష్యత్తులకు అన్వయిస్తూ 'డామిట్ గురజాడా' అనే కవిత రాశాడు.

'అగ్ని హోత్రావధానులుంగారి
గేదెను కాసిన అసిరిగాడు
ఒక తొలిపొద్దు వేళ
గుండెకు ఎర్రజెండాను హత్తుకున్నాడు.
నీ నాటకంలో లేని అసిరిగాడి అన్న
దళిత సంఘాన్ని భుజాల మీదకు
ఎత్తుకున్నాడు'.

శివసాగర్ కవిత్వంలో తొలిసారిగా దళిత శబ్దం కనిపించిన సందర్భం ఇది. గురజాడ కన్యాశుల్కంలో దళిత సమస్యను పట్టించుకోలేదన్న ఎత్తి పొడుపు సున్నితంగానే అయినా కనిపిస్తుంది. 1988లో రాసిన 'శ్రీశ్రీ' అనే కవితలో 'శ్రీశ్రీ చనిపోయాడని అనకండి, ఒక మహాకవి అమరత్వం అతనిది' అంటూనే, ఆ తర్వాత దానికింద రాసుకున్న పాద సూచికలో 'శ్రీశ్రీ (ఒకనాటి) నా అభిమాన కవి' అన్నాడు. అంటే తర్వాతి కాలంలో అభిమాన కవి కాదన్న మాట. సత్యమూర్తి విప్లవోద్యమానికి దూరం కావడానికి, శివసాగర్ కవిత్వంలో వచ్చిన ఈ పరిణామానికీ సంబంధం లేకపోలేదు. 1988లోనే రాసిన 'నా కోసం ఎదురు చూడు' అనే కవితలో -

'నేను చనిపోను
ఏ తాడూ నన్ను ఉరితీయలేదు
సగర్వమైన నీ కన్నీళ్ళ నుండి తిరిగి లేస్తాను
సూర్యనేత్రం నుండి లేచి వస్తాను
ప్రాణ వాయువు ఊది విల్లన్ గ్రోవిని పలికిస్తాను
- - - - - - -
నా కోసం ఎదురు చూడు
నా కోసం వేచి చూడు'

అన్న మాటలలో తన భవిష్యత్ కార్యక్రమానికి సంబంధించి ఒక స్పష్టమైన నిర్ణయం ఉన్నట్టు అర్థమవుతుంది. అది 1990 జనవరిలో హైదరాబాద్‌లో జరిగిన 20 ఏళ్ళ విరసం మహాసభల సందర్భంగా అజ్ఞాతం నుండి హఠాత్తుగా 'జన జీవన స్రవంతి'లోకి వచ్చినప్పుడు స్పష్టమైంది. అప్పటి వరకూ విప్లవోద్యమంతో ఆయనకున్న విభేదాలు, వాటి ఫలితంగా ఆయన ఉద్యమానికి దూరం కావడం మొదలయిన విషయాలు బయటి ప్రపంచానికి తెలియవు. ఉద్యమం తనను గెంటి వేసిందని చెప్పుకోవడమే బాహ్య ప్రపంచానికి తెలుసు. అజ్ఞాతంలో ఉన్నప్పుడు ఆయనపై ఎన్నో కేసులున్నాయి. ఇన్ని కేసులుండగా, ఎవరికీ చెప్పా పెట్టకుండా ఇలా విరసం సభల్లో ప్రత్యక్షమయ్యాడేమిటని ఆశ్చర్యపోవడం విరసం సభ్యుల వంతయింది. ఆ సభల సందర్భంగా జరిగిన విరసం సర్వ సభ్యసమావేశానికి కూడా ఆయన హాజరయ్యాడు. విప్లవోద్యమానికీ, ఆయనకూ మధ్య ఏర్పడిన వైరుధ్యాల సంగతి మర్చిపోయి ఇకముందు విరసానికి పెద్ద దిక్కుగా ఉంటే బాగుండునని చాలా మంది విరసం సభ్యులకు అనిపించింది. సభల సందర్భంగా ఆయన అనుచిత ప్రవర్తన పట్ల ఎంత అసంతృప్తి ఉన్నా, విరసం ఆయనకివ్వదల్చుకున్న గౌరవానికి పాత్రుడు కాలేకపోయాడు. సంస్థగా విరసానికి, వ్యక్తిగా శివసాగర్‌కు ఇరువురికీ అదొక విషాదకర సంఘటన. ఆ తర్వాత ఆయన అనేక

సభలలో మాట్లాడుతూ విప్లవోద్యమంపై, విరసంపై నిప్పులు గక్కడం ప్రారంభించాడు. చివరకు విరసంలో అకవులూ, కుకవులూ ఉన్నారని, విరసం మరణించిందనీ అన్నాడు. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగదని విరసం గట్టిగా సమాధానం ఇచ్చిందేగాని, విరసంపై ఎన్ని విమర్శలు చేసినా రెండేళ్ళ పాటు ఆయన పట్ల సహనాన్ని ప్రదర్శించింది విరసం. 1992 జనవరిలో గుంటూరులో విరసం సభల సందర్భంగా జరిగిన సర్వసభ్య సమావేశం ఆ రెండేళ్ళపాటు ఆయన చేసిన విమర్శలకు వివరణ అడిగింది. వివరణ ఇవ్వకుండా విరసం సర్వసభ్య సమావేశం నుంచి వాకౌట్ చేసి వెళ్ళిపోయాడు. ఆయన నిర్లక్ష్య ధోరణికి విరసం ఆయనను బహిష్కరించవలసి వచ్చింది. విప్లవోద్యమంతోనేగాక, విరసంతో కూడా ఆయనకు సంబంధం తెగిపోయింది. అప్పట్నుండి దళిత ఉద్యమనాయకునిగా తన కార్యకలాపాలను కొనసాగించాడు.

1994లో 'నడుస్తున్న చరిత్ర' అనే పేరుతో ఒక కవిత రాశాడు. 17 చరణాల ఆ కవిత ఇది -

'శంభూకుడు పెదాల మీద చిరు నవ్వుతో
రాముణ్ణి వధిస్తున్నాడు.
ఏకలవ్యుడు ద్రోణుని బొటన వేలును
గొడ్డలితో నరుకుతున్నాడు.
బలి తన చిరు పాదాలతో వామనుణ్ణి
పాతాళానికి తొక్కేస్తున్నాడు.
మనువు కళ్ళలో సూదులు గుచ్చుకొని
నాలిక తెగ్గోసుకుని
చెవిలో సీసం పోసుకుని
శ్మశానంలో దొర్లుతున్నాడు.
కాలం కసాయి కత్తిమీద నిలబడి
గర్జిస్తున్న ఛండాలుడు
ఆదిశంకరునిపై నాలుగు వేట కుక్కల్ని
ఉసి గొల్పుతున్నాడు.
ఓహో !
ఇప్పుడు నడుస్తున్న చరిత్ర
పరమ ఛండాల చరిత్ర'.

ఈ కవిత కింద ఇది 'దళిత మానిఫెస్టో' అనీ, ఉద్యమం నెలబాలుడు కొనసాగింపేననీ నోట్ రాశాడు. ఇది శివసాగర్ తొలిసారిగా రాసిన పూర్తిస్థాయి దళిత కవిత. దీన్ని శ్రీశ్రీ 'అవతారం' కవిత పద్ధతిలో రాశాడు. 'యముని మహిషపు లోహ ఘంటలు మబ్బు చాటున ఖణేల్మన్నాయి' అని మొదలయిన కవితకు శ్రీశ్రీ 'పుడమితల్లికి పురుటి నొప్పులు కొత్త సృష్టిని స్ఫురింపించాయి' అని ముగింపునిచ్చాడు. శివసాగర్ కవితలో అటువంటి ముగింపు లేకపోయినా ఇన్నాళ్ళూ అణచివేతకు గురైన దళితులు తిరగబడుతున్నారన్న విషయాన్ని బలంగానే చెప్పాడు. అయితే ఈ 'నడుస్తున్న చరిత్ర' కవిత్వం 'ఉద్యమం నెలబాలుడు' కవిత్వానికి కొనసాగింపని చెప్పడంలో ఔచిత్యం కనిపించదు.

'నడుస్తున్న చరిత్ర' కవితా సంపుటికి శివసాగర్ రాసుకున్న 'మరోమాట'లో ఇప్పుడు నడుస్తున్న చరిత్ర దళిత ఉద్యమ సాహిత్యం నుండి ప్రపంచీకరణ సాహిత్యం వరకు వ్యాపించిందనడంలో దళిత ఉద్యమానికే పరిమితమైనట్టు కనబడదు. ఈ అభిప్రాయానికి అనుగుణంగానే 2000-2004 మధ్య కాలంలో అల్లాహో అక్బర్, సద్దాంకు ప్రేమలేఖ, చిక్కదు దొరకదు, రండి! మమ్మల్ని రేప్ చెయ్యండి వంటి కవితలు రాశాడు. అమెరికా యుద్ధోన్మాదంతో పోరాడుతున్న ముస్లిం యోధుల్ని కీర్తిస్తూ రాసిన కవిత అల్లాహో అక్బర్. 'బగ్దాద్ వీధుల్నీ, ఇరాక్ ఇసుక రేణువుల్నీ ప్రేమించే నీ ప్రేమను ప్రేమిస్తున్నాను' అంటూ అమెరికా సామ్రాజ్యవాదిని ఎదిరించిన 'సద్దాంకు ప్రేమలేఖ' రాశాడు. పౌర విమానాలను యుద్ధ విమానాలుగా మార్చిన మహా మాంత్రికుడుగా వర్ణిస్తూ అమెరికా అధ్యక్షుణ్ణే పరిగెత్తించిన బిన్ లాడెన్ గురించి రాసిన కవిత 'చిక్కదు దొరకదు'. తీవ్రవాది పేరుతో మనోరమా దేవిని అరెస్టు చేసి, చిత్రహింసలు పెట్టి, లైంగిక అత్యాచారం చేసి, కాల్చిచంపిన దుర్మార్గానికి నిరసనగా అస్సాం రెజిమెంట్స్ బ్యారెక్‌కు ఎదురుగా మహిళలు చేసిన దిగంబర ప్రదర్శన దమ్ముంటే మమ్మల్ని రేప్ చెయ్యండని భారత సైనికులకు నగ్నంగా సవాల్ విసిరింది. ఆ సంఘటనకు స్పందించి 'రండి! మమ్మల్ని రేప్ చెయ్యండి' అనే కవిత రాశాడు. మొత్తం మీద విప్లవోద్యమానికి దూరమైనా కవిగా శివసాగర్ ఆరోగ్యంగానే కొనసాగాడు. చిక్కంతా సత్యమూర్తి సైద్ధాంతిక గందరగోళంలోనే.

విప్లవోద్యమం నుండి బయట పడి దళిత సమస్యను భుజానేసుకున్న తర్వాత తాను విప్లవ కవినా, దళిత కవినా అనే సందేహం వచ్చింది. అందుకే 'నడుస్తున్న చరిత్ర' కవిత కింద రాసుకున్న పాద సూచికలో 'ఇది కేవలం దళిత కవిత్వం కాదు. విప్లవ దళిత కవిత్వం, దళిత విప్లవ కవిత్వం' అంటూ మాటల గారడీ చేశాడు. మొత్తం సమాజ విముక్తిలో భాగంగా ఒక విప్లవ కవి దళిత సమస్య గురించి కవిత్వం రాసినంత మాత్రాన విప్లవ కవి కాకుండా పోడు. అంతమాత్రం చేత దళిత విప్లవ కవి, విప్లవ దళిత కవి అని మాటల సర్కస్ చెయ్యనక్కర లేదు. ఒక విప్లవ కవి స్త్రీ సమస్య గురించి రాస్తే విప్లవ స్త్రీ వాద కవి అని, మైనార్టీ సమస్య గురించి రాస్తే విప్లవ మైనార్టీ కవి అని అనక్కర లేదు. ఏ సమస్య గురించి రాసినా, విప్లవోద్యమంలో భాగంగా దాన్నెలా చూడాలో, ఎలా పరిష్కరించుకోవాలో మార్క్సిస్ట్ - లెనినిస్ట్ అవగాహనతో రాయడం ముఖ్యం.

అజ్ఞాతం నుండి బయటకు రావడానికి దళిత సమస్య పట్ల ఉన్న విభేదాలు కారణం కాకపోయినా, అజ్ఞాతం నుండి బయటికొచ్చాక సత్యమూర్తి దళిత ఉద్యమంతో మమేకం అయ్యాడన్నది నిజం. విప్లవోద్యమంలో రెండు పంథాల మధ్య పోరాటంలో దళిత సమస్య ప్రస్తావనే లేదు. కొండపల్లి, సత్యమూర్తి రాసిన డాక్యుమెంట్లలో మూడు ప్రపంచాల సిద్ధాంతం వంటి రాజకీయ సమస్యలున్నాయిగాని, దళిత సమస్య లేనేలేదు. తన కవిత్వంలో కూడా 1987 తర్వాతనే దళిత ప్రస్తావన కనిపిస్తుంది. అప్పటికే సత్యమూర్తి జీవితంలో విప్లవ యుగం ముగిసింది.

విప్లవోద్యమం పక్కదారి పట్టిందనో, విరసం మరణించిందనో అభిప్రాయాలు ఏర్పడ్డాక, వాటిని వదిలి బహిరంగ జీవితంలో ప్రవేశించాక అప్పటికే ఆంధ్రదేశంలో సిద్ధంగా ఉన్న దళిత ఉద్యమం

సత్యమూర్తికి ఆశ్రయం కల్పించింది. అయితే అక్కడా నిలకడలేక అనేక దారులలో అనేక రూపాలలో నడక సాగించవలసి వచ్చింది.

ఇంతకీ సత్యమూర్తిలో సిద్ధాంతపరంగా వచ్చిన మార్పు ఏమిటి? మార్క్సును పూర్తిగా వదలకపోయినా, అంబేద్కర్ ఆశాజ్యోతిగా ఎందుకు కనిపించాడు? అసలు అంబేద్కర్ ఫిలాసఫీ ఏమిటి? హిందూమతాన్ని వ్యతిరేకించిన అంబేద్కర్ బౌద్ధమతంలో ఎందుకు చేరాడు? భారత రాజ్యాంగ నిర్మాతగా పేరు తెచ్చుకున్న అంబేద్కర్ చివరకు ఆ రాజ్యాంగాన్నే తగలబెట్టాలని ఎందుకనుకున్నాడు? అంబేద్కర్‌నూ పూర్తిగా అంగీకరించకపోయినా సత్యమూర్తికి అంబేద్కర్ సూర్యుడెందుకయ్యాడు? 1990 తర్వాత సత్యమూర్తిని అర్థం చేసుకోడానికి ఈ విషయాల్ని చర్చించుకోవాలి.

దళిత సమస్య పరిష్కారానికి బుద్ధుడూ, అంబేద్కరూ చాలరనీ, మార్క్సు కావాలనీ రంగనాయకమ్మ రాసిన పుస్తకానికి సమాధానంగా సత్యమూర్తి 'అంబేద్కర్ సూర్యుడు' అనే పుస్తకం రాశాడు. రంగనాయకమ్మ అభిప్రాయాలూ వాటికి సత్యమూర్తి సమాధానాలూ ప్రస్తుతం చర్చనీయాంశాలు కావు కనక వాటిని పక్కన పెడుతున్నాను. ఈ పుస్తకంలో మార్క్సు, అంబేద్కర్‌ల గురించిన సత్యమూర్తి అవగాహనను అర్థం చేసుకోవడమే ప్రస్తుతం మన అవసరం.

'అంబేద్కర్ సూర్యుడు' అని తన పుస్తకానికి పేరు పెట్టడం ద్వారా దళిత సమస్య పరిష్కారానికి అంబేద్కర్ సిద్ధాంతమే ప్రధానం అన్న విషయాన్ని సత్యమూర్తి సూచించినట్టయింది. ఈ పుస్తకంలో ఇచ్చిన ఫోటోలలో అంబేద్కర్ ఫోటో కింద 'దళితుల విముక్తికి దారి చూపిన మేధావి' అని స్పష్టంగానే రాశాడు. చివరి ఫోటోలో బుద్ధుడు, మార్క్సు, అంబేద్కర్‌లున్నారు. ఈ ఫోటో కింద 'దోపిడీ పీడనల్లేని సమాజాన్ని కాంక్షించిన స్వాప్నికులు, తత్వ చింతనాపరులు ఈ త్రిమూర్తులు' అని రాశాడు. ఇక్కడ ముగ్గురినీ సమాన స్థాయిలో ఉంచాడు. బుద్ధుడు రెండున్నర వేల సంవత్సరాల క్రితంవాడు. మార్క్సు 19వ శతాబ్దం వాడయితే, అంబేద్కర్ 20వ శతాబ్దం వాడు. ఈ ముగ్గురూ దోపిడీ పీడనల్లేని సమాజాన్ని కాంక్షించిన మాట వాస్తవమే. ఇంకా చాలా మంది కాంక్షించారు. కాంక్షించడం ఒక్కటే చాలదు. ఆ కాంక్ష నెరవేరడానికి ఆచరణ సాధ్యమైన మార్గం చూపాలి. ఆ మార్గాన్ని బుద్ధుడూ, అంబేద్కర్ చూపలేదు. మార్క్సు చూపించాడు. క్రీస్తు పూర్వం నాటి బుద్ధుడు మార్గం చూపలేదనడం న్యాయం కాదు. అప్పటి పరిస్థితుల్లో అలా కాంక్షించడమే గొప్ప. ఇక మార్క్సు తర్వాత వచ్చిన అంబేద్కర్ ఆచరణ సాధ్యమయ్యే మార్గాన్ని చూపలేకపోవడం చర్చనీయాంశం.

మొదట బుద్ధుడివో, మార్క్సువో అంబేద్కర్ అంగీకరించిన అంశాలేమిటో చూద్దాం.

బౌద్ధాన్ని తొలి నుండి ఎవరికిష్టం వచ్చినట్టు వారు వ్యాఖ్యానించారు. ఒకరు మహాయానం అన్నారు. మరొకరు హీనయానం అన్నారు. ఇంకొకరు శూన్యవాదం అన్నారు. అంబేద్కర్ నవయాన బౌద్ధం అన్నాడు. బౌద్ధంలోని తర్క రహిత విషయాలను తొలగించడం, తర్కబద్ధ విషయాలను స్వీకరించడం అంబేద్కర్ నవయాన బౌద్ధం ప్రత్యేకత. పునర్జన్మ, కర్మసిద్ధాంతాలు తర్కబద్ధం కాదు కాబట్టి అంబేద్కర్ వాటిని తొలగించాడు. తర్క బద్ధంగా ఉన్న అంశాల్ని స్వీకరించాడు. అవి 1. బుద్ధుడు దేవుణ్ణిగాక మానవుణ్ణి పట్టించుకున్నాడు. 2. కుల భేదాల్ని తిరస్కరించి సమానత్వాన్ని కోరుకున్నాడు. 3. హింసకు దూరంగా ఉండి అహింసను ప్రచారం చేశాడు. 4. బౌద్ధ సంఘాలలో సమష్టి జీవితాన్ని ప్రవేశపెట్టాడు. 5. రైతులకు విత్తనాలు, వ్యాపారులకు పెట్టుబడి, శ్రమ జీవులకు పని సమకూరిస్తే నేరాలుండవని బౌద్ధ జాతక కథల్లో ఉంది.

అంబేద్కర్ దృష్టిలో మార్క్సిజంలో సజీవంగా ఉన్న అంశాలు కొన్ని ఉన్నాయి. అవి 1. తత్వశాస్త్రం కర్తవ్యం ప్రపంచాన్ని పునర్నిర్మించడం. 2. విభిన్న వర్గాల ప్రయోజనాల మధ్య సంఘర్షణ ఉండడం. 3. వ్యక్తిగత ఆస్తి హక్కు ఒకరికి అధికారాన్ని, మరొకరికి దుఃఖాన్ని కలిగించడం. 4. వ్యక్తిగత ఆస్తిని రద్దు చేయడం ద్వారా దోపిడిని తొలగించగలగడం.

బుద్ధుడిలోను, మార్క్సులోనూ అంబేద్కర్‌కు సహేతుకంగా కనిపించిన విషయాలు పైన పేర్కొన్నవి. బౌద్ధం, మార్క్సిజంలలోని ఈ 'సహేతుక' విషయాలను కలిపి అంబేద్కర్ ఒక సరికొత్త తాత్విక చింతనను, సిద్ధాంతాన్ని తయారుచేశాడా? ఆ తాత్విక చింతన వెలుగులో కార్యాచరణకు పూనుకున్నాడా? పోనీ తనకు అవకాశం లేదనుకుంటే మరొకరెవరైనా దాని ఆచరణకు సిద్ధపడ్డారా? బీజరూపంలోనైనా ఆ సిద్ధాంత ఫలితం ఎక్కడయినా కనిపించిందా? పై ప్రశ్నలన్నిటికీ 'లేదు' అనే సమాధానం చెప్పవలసి ఉంటుంది.

అంబేద్కర్‌కు బుద్ధుడి అహింసావాదం నచ్చింది. మార్క్సు వర్గ పోరాటం, వర్గ పోరాటంలోని హింస నచ్చలేదు. వ్యక్తిగత ఆస్తిని రద్దు చెయ్యడం ద్వారా దోపిడిని తొలగించవచ్చన్న విషయం నచ్చింది. అహింసాయుతంగా వ్యక్తిగత ఆస్తిని రద్దు చెయ్యగల రాజ్యాంగం ఎప్పుడయినా, ఎక్కడయినా పుట్టిందో లేదో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కూడా చెప్పలేదు. వ్యక్తిగత ఆస్తి హక్కును రద్దు చేస్తుంటే భూస్వాములు, పెట్టుబడిదారులూ ఊరకే చూస్తూ ఉంటారా? చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టమన్నారుగాని, కర్ర విరక్కుండా పాము చచ్చే పద్ధతిని ఎవరూ చెప్పలేదు. చెప్పినా నిరూపించ లేదు. బౌద్ధంలోనూ, మార్క్సిజంలోనూ అంబేద్కర్‌కు నచ్చిన విషయాలలో ఇలాంటి వైరుధ్యాలున్నాయి. వాటిని సత్యమూర్తి పరిష్కరించలేదు.

అంబేద్కర్ బౌద్ధం వైపు మళ్ళిన విషయం - 1990లలో సోవియట్ యూనియన్‌లో సోషలిస్టు వైఫల్యం నేపథ్యంలో ప్రాధాన్యాన్ని సంతరించుకుందని సత్యమూర్తి అభిప్రాయపడుతున్నాడు. తొలి సోషలిస్టు ప్రయోగం ప్యారిస్ కమ్యూన్ ఆరు వారాలలో విఫలమైంది. సోవియట్ యూనియన్ ప్రయోగం నాలుగు దశాబ్దాల తర్వాత 1950లలోనే విఫలమైంది. తరతరాల భూస్వామ్య వ్యవస్థ, శతాబ్దాల పెట్టుబడిదారీ వ్యవస్థ ఈ భూమ్మీద పాతుకుపోయి ఉండగా, సోషలిస్టు ప్రయోగం ఏ ఒడిదుడుకులూ లేకుండా, నూటికి నూరు పాళ్ళు సాఫీగా సాగిపోయే విధంగా చెయ్యడానికి మార్క్సు చేతిలో మంత్రదండం లాంటిదేదీ లేదు. మార్క్సిజం పుట్టిన కొన్ని దశాబ్దాలలోనే సోషలిస్టు ప్రయోగం ఆచరణలోకి రావడమే ఆ సిద్ధాంతానికి ఉన్న గొప్ప విజయం. రెండున్నర వేల సంవత్సరాల చరిత్ర కలిగిన బుద్ధుడి అహింస ఆచరణలో ఎందుకు సఫలం కాలేదు? నాలుగైదు శతాబ్దాల చరిత్ర కలిగిన 'ప్రజాస్వామ్యం' ఎందుకు

రాను రాను భ్రష్టు పడుతున్నది? అసలు అహింసగాని, నిజమైన ప్రజల స్వామ్యంగానీ ఎప్పుడయినా ఆచరణలో ఉన్నాయా? అవి పుట్టుకతోనే చచ్చిపోయిన ప్రయోగాలు. ఇంతవరకు ప్రపంచంలో అన్ని ప్రయోగాల కంటే ఒక్క సోషలిస్టు ప్రయోగమే ఆచరణలో సాధ్యమై కొంతకాలమైనా నిలిచింది. సోవియట్ యూనియన్ పతనంతో ఇక సోషలిజం శాశ్వతంగా సాధ్యం కాదని సత్యమూర్తి అనుకుంటున్నాడా? సామాజిక పరిణామం పట్ల సాధారణ అవగాహన ఉన్న వారెవరూ వెయ్యని అతి సాధారణ ప్రశ్నలు వేస్తున్నాడు సత్యమూర్తి. కమ్యూనిస్టు పెట్టుబడిదారీ వైపు ఎందుకు వెళ్ళారు? నూతన మానవుణ్ణి ఎందుకు సృష్టించలేకపోయారు? అని ప్రశ్నిస్తున్నాడు సత్యమూర్తి. పైగా బౌద్ధం నూతన మానవుణ్ణి సృష్టిస్తుందని, ఆ నూతన మానవుడు నూతన సమాజాన్ని సృష్టిస్తాడని, బౌద్ధ ధర్మంలో ఆ శక్తి ఉందనీ అంబేద్కర్‌తోపాటు సత్యమూర్తీ నమ్ముతున్నాడు. బౌద్ధ ధర్మంలో అంతటి మహోత్తరమైన శక్తి ఉంటే ఇక మార్క్సిజంతో పనే ఉండదు. పైగా అంతటి శక్తి ఉన్న బౌద్ధధర్మం రెండున్నర వేల సంవత్సరాలుగా నూతన మానవుణ్ణో, నూతన సమాజాన్నో సృష్టించలేదు మరి! రంగనాయకమ్మపై కోపం ఉంటే ఆమెను 'నమారమ్మ' (నకిలీ మార్క్సిస్టు మహమ్మారి రంగనాయకమ్మ) అని తిట్టారుగదా? ఆమెపై కోపంతో బుద్ధుణ్ణీ, అంబేద్కర్‌నూ ఆకాశానికెత్తేస్తే ఎలా? భూమ్మీద నిలబడి కవిత్వం చెప్పిన శివసాగర్‌కూ, ఆకాశంలో ఉండి సిద్ధాంత చర్చ చేసిన సత్యమూర్తికీ పోలిక కనిపించడం లేదు.

తర్వాతి కాలంలో హింస విషయంలో అంబేద్కర్ తన అభిప్రాయాన్ని కొద్దిగా మార్చుకున్నట్టు కనిపిస్తుంది. సమాజాన్ని మార్చే జనశక్తిగా హింసను ఆహ్వానిస్తానుగాని, ఒక వాదంగా దాన్ని తిరస్కరిస్తానంటాడు. దీన్ని ప్రస్తావిస్తూ 'ఇది ఒక అద్భుత సూత్రం' అన్నాడు సత్యమూర్తి. అంబేద్కర్ చెప్పిన మాటలను బట్టి మార్క్స్ హింసను ఒక వాదంగా చెప్పినట్టు అభిప్రాయం ఏర్పడుతుంది. హింసను హింసావాదంగా మార్క్స్ ఎక్కడా చెప్పలేదు. కమ్యూనిస్టు ప్రణాళికలో కమ్యూనిస్టులు తమ అభిప్రాయాలనూ, లక్ష్యాలనూ దాచుకోరని చెబుతూ 'సమస్త వర్తమాన సాంఘిక పరిస్థితులనూ బలవంతంగా కూలదోయడం ద్వారానే తమలక్ష్యాలు సిద్ధించగలవని వాళ్ళు బహిరంగంగానే ప్రకటిస్తారు' అని మార్క్స్, ఏంగెల్స్‌లు అంటారు. 'బలవంతంగా' అని చెప్పడం వల్ల ప్రస్తుతం ఉన్న స్థితిని మార్చడం కోసం హింస అనివార్యం అని అర్థమవుతోంది. ఇక్కడ మార్క్స్, ఏంగెల్స్‌లు హింసను సమాజాన్ని మార్చడానికి ఒక శక్తిగా భావించారేగాని, దాన్నొక వాదంగా చెప్పలేదు. అంబేద్కర్ పుట్టిన వాతావరణాన్నీ, పెరిగిన నేపథ్యాన్నీ, బౌద్ధంపై ఆయనకున్న విపరీతమైన విశ్వాసాన్నీ దృష్టిలో పెట్టుకుంటే 'హింస'ను అలా అపార్థం చేసుకున్నాడని అనుకున్నా, మార్క్సిజంలో పుట్టి, విప్లవోద్యమంలో పెరిగిన సత్యమూర్తి కూడా అలా అర్థం చేసుకోవడంలో నిజాయితీ ఉందా అనే సందేహం కలుగుతుంది.

అంబేద్కర్ హిందూమతాన్ని ఎంత తీవ్రంగా విమర్శించినా, మతం చట్రం నుండి బయటపడలేదు. ఆయన హిందూమత వ్యతిరేకేగాని, మత వ్యతిరేకి కాదు. అందుకే బౌద్ధమతంలో చేరి ఊరట పొందాడు. అందులో కూడా తనకు నచ్చని అంశాలను తొలగించి బౌద్ధాన్ని నవయాన బౌద్ధంగా మార్చి స్వీకరించాడు. మావో సాంస్కృతిక విప్లవం ద్వారా సాధించదల్చుకున్నదాన్ని అంబేద్కర్ మతం ద్వారానే సాధించదల్చుకున్నాడు. అందుకే భౌతిక బలాన్ని ఉపసంహరించిన తర్వాత కమ్యూనిస్టు రాజ్యాన్ని కాపాడగలిగేది మతం మాత్రమేనని, అది బౌద్ధమతమేననీ అంటాడు. బుద్ధుడిలాగా నిరంతర బోధనల ద్వారా మనిషి ప్రవృత్తిని సంస్కరించవచ్చునని అంబేద్కర్ కూడా నమ్మాడు. కార్మికవర్గ నియంతృత్వం కాదు, కార్మిక వర్గ ప్రజాస్వామ్యం కావాలంటాడు. కార్మికవర్గ నియంతృత్వం ఎలా వస్తుందో మార్క్స్ చెప్పాడు. దాన్ని సాధించి లెనిన్, మావోలు నిరూపించారు. కార్మికవర్గ ప్రజాస్వామ్యం రావడానికి అంబేద్కర్ చెప్పిన మార్గం ఏమిటి? సత్యమూర్తి దృష్టిలో అదే రాజ్యాధికార కైవసం. కార్మిక సమస్య పరిష్కారానికి మార్క్స్ సిద్ధాంతాన్నిస్తే, దళిత సమస్య పరిష్కారానికి అంబేద్కర్ సిద్ధాంతాన్నిచ్చాడని, అదే రాజ్యాధికార కైవసమని సత్యమూర్తి అభిప్రాయపడ్డాడు. అంబేద్కర్ ఇచ్చిన సిద్ధాంతం ఆచరణ సాధ్యమా కాదా అనే విషయాన్ని అలా ఉంచితే, ఆయన దళిత సమస్య పరిష్కారం కోసం ప్రయత్నించాడన్నది నిజం. కానీ మార్క్స్ చెప్పింది కేవలం కార్మిక సమస్య పరిష్కారం గురించే కాదు, మొత్తం సమాజాన్ని విముక్తి చెయ్యడం గురించి, ఈ మౌలికమైన తేడాను గుర్తించకుండా, సమాజంలో రెండే సమస్యలున్నాయనీ, ఒకదాని పరిష్కారం మార్క్స్ చెబితే, మరోదాని పరిష్కారం అంబేద్కర్ చెప్పాడని, అలా ఉన్న రెండు సమస్యలకు ఇద్దరూ పరిష్కారాలు సూచించారు కాబట్టి, ఆ ఇద్దరి సిద్ధాంతాల్ని కలిపితే అది దేశీయ మార్క్సిజం అవుతుందంటాడు సత్యమూర్తి. ఆయన అనేక సంస్థల్లో, పార్టీల్లో చేరడమేగాక, తాను సొంతంగా కొన్ని సంస్థల్ని, పార్టీల్ని స్థాపించాడుగాని, వాటిలో దేశీయ మార్క్సిస్టు పార్టీ లేదు.

మార్క్స్, అంబేద్కర్‌ల సిద్ధాంతాల సమన్వయంతో తయారయ్యే దేశీయ మార్క్సిజాన్ని సమర్థించుకోవడం కోసం మరీ అసంబద్ధమైన వాదన చెయ్యడానికి కూడా సిద్ధపడ్డాడు. హెగెలిజం, ఫ్యూర్ బాయిజంల కలయికను అంగీకరించినవారు, మార్క్స్ - ఫూలే అంబేద్కర్‌ల కలయికను కూడా అంగీకరించాలంటాడు సత్యమూర్తి. అంటే హెగెల్ గతితర్కాన్నీ, ఫ్యూర్‌బా భౌతికవాదాన్ని కలిపి మార్క్స్ తన సిద్ధాంతాన్ని తయారుచేసినట్టు సత్యమూర్తి భావిస్తున్నట్టుంది. ఆ రెండిటినీ కలిపితే అది మార్క్సిజం అయిపోతుందా! ఇదేమయినా వంకాయలు, బెండకాయలూ కలిపి కూర చెయ్యడమా!

నిజానికి మార్క్స్-హెగెలిజాన్నీ, ఫ్యూర్ బాయిజాన్నీ కలిపి మార్క్సిజాన్ని తయారు చెయ్యలేదు. అంత సింపుల్‌గా మార్క్సిజాన్ని తయారుచేసే అవకాశం ఉంటే, దాన్ని తయారు చెయ్యడానికి ఎందరో సత్యమూర్తులు పుట్టి ఉండేవాళ్ళు. మార్క్స్‌కు ఆ అవకాశం ఇచ్చేవాళ్ళే కాదు. ఒక సిద్ధాంతం పుట్టడానికి ఒక నేపథ్యం, ఒక క్రమం ఉంటాయి. హఠాత్తుగా ఏదీ పుట్టదు. సుదీర్ఘ సామాజిక పరిణామ క్రమంలో ఆయా నిర్దిష్ట పరిస్థితుల్లో ఆయా సిద్ధాంతాలు పుడతాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ వచ్చింతర్వాతే మార్క్సిజం పుట్టడానికి అవకాశం ఉంది. ఎంతమంది తత్వవేత్తలు ఎంత తలబద్దలు కొట్టుకున్నా

భూస్వామ్య వ్యవస్థలో మార్క్సిజాన్ని పుట్టించలేరు. బానిస, భూస్వామ్య వ్యవస్థల్లో కూడా దోపిడీ ఉన్నప్పటికీ, మార్క్సిజంలో కీలకమైన 'అదనపు విలువ'ను గుర్తించడానికి ఆ దోపిడీ స్వభావం అవకాశం ఇవ్వదు. పెట్టుబడిదారీ వ్యవస్థలోని దోపిడీ స్వభావం ఆ అవకాశాన్నిస్తుంది. అందుకే మార్క్స్ దాన్ని గుర్తించగలిగాడు. మార్క్స్ గొప్ప మేధావి కాబట్టి మార్క్సిజాన్ని చెప్పలేదు. ఆయన మేధావి కావడంతోబాటు, ఆ సిద్ధాంతం చెప్పడానికి అనుకూలమైన పరిస్థితులలో పుట్టాడు కాబట్టి చెప్పగలిగాడు.

హెగెల్, ఫ్యూయర్‌బాలు మార్క్స్‌కు కొద్దిగా ముందున్న గొప్ప జర్మన్ తత్వవేత్తలు. హెగెల్ చనిపోయేనాటికి మార్క్స్‌కు 13 సంవత్సరాలు. ఫ్యూయర్‌బా మార్క్స్‌కంటే 14 సంవత్సరాలు పెద్ద. హెగెల్ గతితర్కాన్ని అభివృద్ధి చేశాడు. ఫ్యూయర్‌బా గొప్ప భౌతికవాద తత్వవేత్త. అయితే వీరిద్దరి వాదాలకు పరిమితులున్నాయి. హెగెల్ గతితర్కాన్ని ఎంతగా అభివృద్ధి చేసినా ఈ భౌతిక ప్రపంచానికి ఒక అఖండ భావం అనేది ఆత్మగా ఉందనీ, అది ఎక్కడ ఉందో మానవులకు తెలియదనీ, అది అన్ని దశల గుండా అభివృద్ధి చెందుతుందనీ, దాని ప్రతిబింబమే ఈ భౌతిక ప్రపంచమనీ హెగెల్ అంటాడు. అసలు వాస్తవం ఏమిటంటే భావానికి భౌతిక ప్రపంచం ప్రతిబింబం కాదు. భౌతిక ప్రపంచానికే భావం ప్రతిబింబం. భౌతిక ప్రపంచం నుండి భావాలు పుడతాయిగాని, భావాల నుండి భౌతిక ప్రపంచం పుట్టదు. అందుకే హెగెల్‌ది భావవాద గతితర్కం. తల్లకిందులుగా ఉన్న ఈ గతితర్కాన్ని సరిగ్గా నిలబెట్టినవాడు మార్క్స్.

హెగెల్ కంటే ఫ్యూయర్‌బా గొప్ప భౌతికవాదిగా కనిపిస్తాడు. భావాల నుండి భౌతిక ప్రపంచం పుట్టలేదనీ, భౌతిక ప్రపంచం నుండే భావాలు పుడతాయనీ ఫ్యూయర్‌బా అంగీకరిస్తాడు. అయితే ఫ్యూయర్‌బా భౌతికవాదం అక్కడే ఆగిపోతుంది. మతం, నీతి శాస్త్రాలు మొదలయిన విషయాలలో ఇతనిది భావవాద దృష్టేగాని, భౌతికవాద దృష్టి కాదు. మతాన్ని రద్దు చెయ్యడానికి అతనంగీకరించాడు. అతని ప్రయత్నమంతా మతంలోని లోపాలను సవరించడమే. మానవుల మధ్య ఉన్న పరస్పర సంబంధాలను, ప్రేమ, దయ, స్నేహం, త్యాగం మొదలయిన వాటిని మతంతో ముడిపెట్టి చూస్తాడు. మతపరమైన ముద్ర వేస్తే తప్ప వాటికి పూర్తి విలువరాదని అతని అభిప్రాయం. అతను మనిషి గురించి మాట్లాడతాడు. కానీ అతని మనిషి ఊహా ప్రపంచానికి చెందినవాడు. అతను నిజమయిన మనిషి దగ్గరకు రావాలంటే మనిషిని చరిత్రలో భాగస్వామిగా చూడాలి. అలా చూడడానికి ఫ్యూయర్‌బా నిరాకరిస్తాడు. ఒక దశలో ఆగిపోయిన ఇతని భౌతికవాదాన్ని ముందుకు తీసుకుపోయే కర్తవ్యాన్ని మార్క్స్ ప్రారంభించాడని ఏంగెల్స్ అంటాడు. కాబట్టి సత్యమూర్తి అన్నట్టు హెగెల్‌నూ, ఫ్యూయర్‌బానూ కలిపితే మార్క్సిజం పుట్టలేదు. ఎంత పనికిమాలిన సిద్ధాంతమైనా రెండిటిని కలిపితే పుట్టదు. దానికీ ఒక నేపథ్యం, క్రమం ఉంటాయి. రెండు సిద్ధాంతాలను కలిపి కొత్త సిద్ధాంతాలను తయారుచేసిన సిద్ధాంతవేత్తలెవరూ చరిత్రలో లేరు.

ఇంతకూ సత్యమూర్తి అంబేద్కర్ అభిప్రాయాలన్నిటినీ సమర్థించలేదు.

'అంబేద్కర్ మానవుడు ఉత్పత్తి శక్తులతోనూ, ఉత్పత్తి సంబంధాలతోనూ సంబంధం లేని మానవుడు. ఈ కారణంగా అంబేద్కర్ భౌతికవాదేగానీ యాంత్రిక భౌతికవాది. చారిత్రక భౌతికవాది కాదు. అంబేద్కర్ చారిత్రక దృక్పథంలోని ఈ లోపం. అతని రచనల్లో ప్రతిఫలించింది'.

(అంబేద్కర్ సూర్యుడు - పేజి. 164)

'మార్క్సిజంతో అంబేద్కర్‌కు సిద్ధాంతపరమైన, ఉద్యమపరమైన సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అంబేద్కర్ క్యాపిటలిజం కాదు, సోషలిజం కావాలనుకున్నాడు. మార్క్సియన్ సోషలిజాన్ని గాక స్టేట్ సోషలిజాన్ని స్వీకరించాడు... అయితే సమగ్రమైన నూతన ఆర్థిక సిద్ధాంతాన్ని రూపకల్పన చేయడానికి అంబేద్కర్ ప్రయత్నించలేదు'.

(అంబేద్కర్ సూర్యుడు - పేజి. 101)

ఆ తర్వాతి పేజీలలోనే - స్టేట్ సోషలిజం అగ్రకుల బ్రాహ్మణీయం దోపిడి వర్గాల 'సోషలిజం' తప్ప మరింకేమీ కాదని మనం గుర్తించాలని సత్యమూర్తి అన్నాడు. సామ్రాజ్యవాదాన్ని అవగాహన చేసుకునేందుకు అంబేద్కర్ ఆర్థిక శాస్త్రం సరిపోదని కూడా సత్యమూర్తి ప్రకటించాడు. అలాగే అంటరాని వాళ్ళ రక్షణకు ప్రత్యేక గ్రామాలు ఏర్పాటు చెయ్యాలనే అంబేద్కర్ కోరిక పేలవంగా ఉందని కూడా అన్నాడు.

అంబేద్కర్‌ను ఇన్ని విషయాలలో వ్యతిరేకించిన సత్యమూర్తి ఒక విషయంలో బలంగా సమర్థించాడు. అంబేద్కర్ భారత సమాజాన్ని వర్గకుల సమాజంగా చిత్రించిన విషయాన్ని ప్రస్తావిస్తూ-

'ఈ సమాజం వర్గ-కుల సమాజమన్న నిర్వచనం, ఏ సమాజాన్ని మనం మార్చాలనుకుంటున్నామో ఆ సమాజం యొక్క నిజ రూపాన్ని మనకు బహిర్గతం చేస్తుంది. వ్యాధిని నిర్ధారణ చేస్తుంది. చికిత్సకు మార్గం సుగమం చేస్తుంది. అందుకే అది విప్లవోద్యమ నిర్మాణానికి గొప్ప వెలుగు బాట' అన్నాడు.

(అంబేద్కర్ సూర్యుడు - పేజి. 146-147)

ఇది వర్గ సమాజమా, లేక వర్గకుల సమాజమా అన్నది ఇవాళ ఒక చర్చనీయాంశంగా ఉంది. నిజానికి ఇది చర్చనీయాంశం కానక్కర లేదు. వర్గ సమాజం అంటే కులాన్ని గుర్తించనట్టూ, వర్గకుల సమాజం అంటేనే కులాన్ని పరిగణనలోకి తీసుకున్నట్టూ ఒక అభిప్రాయం ప్రచారంలోకి వచ్చింది. భారతదేశంలో కుల వ్యవస్థకున్న ప్రత్యేకత దృష్ట్యా ఈ అభిప్రాయం బలంగా ముందుకొచ్చిన మాట వాస్తవమే. ఇక్కడ కులం ఒక బలమైన అస్తిత్వం. శతాబ్దాలుగా సమాజంలో వేళ్ళూనుకొని ఉన్న అస్తిత్వం. కులం ప్రాచీనమైనదయితే, జెండర్ అస్తిత్వం మరింత ప్రాచీనమైనది. మానవ జాతి పుట్టుకతో ప్రారంభమైనది. మానవ పునరుత్పత్తికి జెండర్ అస్తిత్వం కుల అస్తిత్వం కన్నా తక్కువ ప్రాధాన్యత కలిగింది కాదు. జెండర్ అస్తిత్వం ప్రపంచవ్యాప్తంగా ఉన్నది. దాన్ని సూచిస్తూ వర్గ పురుషాధిపత్య సమాజం అని అనడం లేదు. వర్గ సమాజం అనే అంటున్నాం. వర్గ సమాజంలో జెండర్ అస్తిత్వం ప్రపంచానికంతటికీ సంబంధించినదయితే, కుల అస్తిత్వం భారతదేశానికి సంబంధించినది. భారతదేశంలో కుల బేధాలున్నట్టే, ఇతర దేశాలలో మరో రకమైన భేదాలుండొచ్చు. వాటన్నిటినీ వర్గ సమాజం అనే

మాటలోనే చేర్చనక్కర లేదు.

అంటరాని కులాలూ, నిమ్న కులాలూ భూమిలేని కులాలుగా ఉన్నచోట అవి దాడులకూ, అణచివేతకూ గురవుతున్నాయి. ఆర్థికంగా, సామాజిక హోదాపరంగా పైకి ఎదిగిన చోట దాడులూ, అణచివేతలూ అంత సులభంగా జరగవు. కాబట్టి ప్రధాన సమస్య కుల అసమానతల్ని రూపుమాపడం. భూమిలేని శ్రామిక కుటుంబాలకు భూమి దక్కేటట్టు చెయ్యడం. ఉపాధి లేనివారికి ఉపాధి కల్పించడం, వ్యక్తిగత ఆస్తి విషయంలో తీవ్ర అసమానతల్ని తగ్గించడం. ఒక ప్రణాళిక ప్రకారం ఇవన్నీ చెయ్యగలిగేది సోషలిస్టు వ్యవస్థలోని ప్రభుత్వం మాత్రమే. నిమ్న కులాలకు సామాజికంగా గౌరవం లభించడానికి ఇది తప్ప వేరే మార్గం లేదు.

'కుల వ్యవస్థ శ్రమ విభజనే కాదు, శ్రామికుల విభజన కూడా' అని అంబేద్కర్ అన్నమాట అక్షరాలా సత్యం. ఈ క్రమంలోనే అంబేద్కర్ ఇలా అంటున్నాడు –

'శ్రమ జీవుల్లో ఐక్యత సాధించడం ఎలా? కార్మికుల మధ్య కులం, జాతి, మతం అనే అడ్డుగోడలే వైషమ్యాల్ని కలిగిస్తున్నాయి. కార్మికులలో ఐక్యతను సాధించాలంటే ముందు ఆ అడ్డుగోడల్ని తొలగించాలి'.

సరిగ్గా కమ్యూనిస్టులకు, దళితవాదులకూ మధ్య జరిగే చర్చలో కీలకమైన అంశం ఇదే. కులమతాల అడ్డుగోడలు ముందుగా తొలగిస్తేనే కార్మికులలో ఐక్యత వచ్చి, విప్లవాన్ని విజయవంతం చేస్తారని దళితవాదుల అభిప్రాయం. ఈ అడ్డుగోడల్ని తొలగించడానికి అంబేద్కర్ సూచించే మార్గాలేమిటి? కులాంతర వివాహాలు జరగడం ఆయన సూచించిన ప్రధానమైన పరిష్కార మార్గం. కులాంతర వివాహాలు ఎలా జరుగుతాయి? ఎవరయినా వాటిని ప్రోత్సహించగలరేగాని, బలవంతంగా చెయ్యలేరు. ప్రోత్సాహం కూడా పెద్దగా పని చెయ్యదు. పెళ్ళి చేసుకోదల్చుకున్న యువతీ యువకుల మధ్య ప్రేమ ముఖ్యం. ఇక పెద్దలు నిర్ణయించే పెళ్ళిళ్ళ విషయంలో కులాలు, మతాలు, ఆచార్య వ్యవహారాలు, కట్నకానుకలు, అంతస్తులూ అన్నీ వస్తాయి. ఇవి చట్టాల ద్వారా రద్దయ్యే అడ్డుగోడలు కావు. కులమతాలను వ్యతిరేకించేవాళ్ళ మధ్య కూడా బోలెడు సమస్యలు ఎదురౌతాయి. సాంస్కృతిక భేదాలు, ఆర్థిక అసమానతలు, వీటన్నిటికీ మించి ఇష్టాయిష్టాలు ప్రధాన పాత్ర వహిస్తాయి. క్రమక్రమంగా పెరిగే చైతన్యం వల్ల సుదీర్ఘ కాలంలో మాత్రమే ఈ అడ్డుగోడల్ని తొలగించగలం. మార్క్స్ ఆశించిన ఉన్నతమైన కమ్యూనిస్టు వ్యవస్థ రావడానికి ఎంతకాలం పడుతుందో, కులమతాలు పోవడానికి అంతకంటే ఎక్కువ కాలమే పట్టొచ్చు. అప్పటిదాకా కమ్యూనిస్టులు విప్లవాన్ని తీసుకొచ్చే కార్యక్రమాన్ని ఆపుకోనవసరం లేదు. విప్లవం విజయవంతం అయ్యేదాకా కులమతాల నిర్మూలన కార్యక్రమాన్నీ వాయిదా వెయ్యాల్సిన అవసరమూ లేదు. విప్లవానికి ముందూ, తర్వాతా నిరంతరం కొనసాగించాల్సిన కార్యక్రమం ఇది. పరిస్థితులు అనుకూలించినప్పుడు ఒక్కసారిగా విప్లవం విజయవంతం కావచ్చు. కాని సాంస్కృతిక చైతన్యం అలా రాదు.

వ్యక్తిగత ఆస్తి హక్కును రద్దు చెయ్యడం అనేది కమ్యూనిస్టు ప్రభుత్వం చట్టం ద్వారానే చేస్తుంది. అనుకుంటే ప్రజాస్వామ్య ప్రభుత్వం కూడా ఆ పని చెయ్యొచ్చు. కానీ అది అనుకోదు, ఎందుకంటే ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఉండేది భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాలే. పేరుకు ప్రజాస్వామ్యమేగాని నిజంగా ప్రజలకున్న స్వామ్యం ఏమీ లేదు. అంతా దోపిడీదారుల స్వామ్యమే. కాని కులమత భేదాల్ని కమ్యూనిస్టు ప్రభుత్వం కూడా చట్టం ద్వారా తొలగించలేదు. ఇది మనం గుర్తించవలసిన ప్రధానమైన విషయం.

ఎప్పటికయినా కులాంతర వివాహాలు జరిగితేనే కుల వ్యవస్థ అంతరిస్తుంది. అందులో సందేహం లేదు. అయితే కులాంతర వివాహాలు జరగాలని మనం కోరుకున్నంత మాత్రాన అవి జరగవు. ఇందులోనూ సందేహం లేదు. కాకుంటే కులాంతర వివాహాలు జరగడానికి ఆటంకాలేమిటో గుర్తించాలి. గుర్తించి వాటిని తొలగించడం ద్వారా కులాంతర వివాహాలకు మార్గం సుగమం చెయ్యాలి.

ఇప్పుడు జరుగుతున్న కులాంతర వివాహాలు నిజమైన అర్థంలో కులాంతర వివాహాలు కావు. చదువులోగాని, ఆర్థిక స్థితిలోగాని, సామాజిక స్థాయిలోగాని దాదాపు సమానత్వం ఉన్నప్పుడే – అంటే ఇరువురి సామాజిక హోదా సమానంగా ఉన్నప్పుడే – కులాంతర వివాహాలు జరుగుతున్నాయి. అవి లేకుండా జరిగే వివాహాలు దాదాపు మృగ్యం. ఉన్నత కులంలోని పురుషుడు నిమ్నకులంలోని చదువులేని, ఆర్థిక స్థితిలేని, సామాజిక స్థాయి లేని యువతిని పెళ్ళి చేసుకుంటే అది నిజమైన అర్థంలో కులాంతర వివాహం. ఆ వివాహంలో ఆదర్శం ఉంటుంది. ఇలాంటి ఆదర్శం ఉన్నవాళ్ళు నూటికి కాదు, కోటికి ఒకరుంటే గొప్ప విషయమే. దీన్నిబట్టి అర్థమయ్యేదేమిటంటే నిమ్నకులాలకు చెందినవారి ఆర్థిక, సాంస్కృతిక స్థాయిని పెంచాలి. ఆర్థికస్థాయి పెరిగే క్రమంలో సామాజిక, రాజకీయ, సాంస్కృతిక స్థాయి కూడా పెరగడానికి అవకాశం ఉంటుంది. విప్లవం విజయవంతం అయితే భూమిలేని రైతు కూలీలకు భూమి రావడం, ఉపాధి లేనివారికి ఉపాధి అవకాశాలు దొరకడం జరుగుతాయి. ఇలా సమాజంలో అన్ని వర్గాల ప్రజల స్థాయి పెరిగే క్రమంలో కులాంతర వివాహాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. కులాంతర వివాహాలు ఎంత ఎక్కువగా జరితే అంత త్వరగా కులభేదాలు తొలగిపోతాయి.

ఇక మతం గురించి అంబేద్కర్ ఆలోచనలు ఎలా ఉన్నాయి? మతాన్ని పూర్తిగా నిర్మూలించడం అంబేద్కర్ లక్ష్యం కాదు. మతంలో అసమానతలు లేకుండా దాన్ని సంస్కరించడమే ఆయన లక్ష్యం. హిందువులందరూ అంగీకరించే గుర్తించే ఒకేఒక హిందూమత గ్రంథాన్ని రూపొందించాలంటాడు. చివరకు హిందూమతంలో సంస్కరణలు తేవడం అసాధ్యం అని భావించి బౌద్ధాన్ని స్వీకరించాడు. అంబేద్కర్ ఈ నిర్ణయం తీసుకోడానికి గల నేపథ్యాన్ని గురించి ఇక్కడ కొంత చెప్పుకోవాలి. దళితుల ఉద్ధరణ కోసం అంబేద్కర్ తీవ్రంగా ప్రయత్నించింది రెండు విషయాలలో. ఒకటి హిందూమతాన్ని మౌలికంగా సంస్కరించడం. రెండోది రాజ్యాంగంలో దళితుల హక్కులకు సంబంధించి అనేక అంశాల్ని చేర్చడం. అటు హిందూమత పెద్దల్నిగానీ, ఇటు రాజ్యాంగ నిర్మాణ కమిటీలలోని కాంగ్రెస్ అగ్రవర్ణ పెద్దల్నిగానీ ఒప్పించడం అంత తేలికయిన పని కాదని అంబేద్కర్‌కు

అర్థమైపోయింది. రాజ్యాంగ నిర్మాణ కమిటీకి తాను ఛైర్మన్‌గా ఉన్నా, రాజ్యాంగ రచనలో ఎంతో అసంతృప్తికి గురయ్యాడు. చాలా వరకు తన అభిప్రాయాల్ని పక్కనపెట్టి, కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాల్నే రాజ్యాంగంలో చేర్చవలసి వచ్చింది. నిజానికి అంబేద్కర్ ఆ కమిటీ ఛైర్మన్‌గా రాజీనామా చేసి ఉండవలసింది. రిజర్వేషన్‌ల వంటి ఒకటీ అరా విషయాలలోనైనా దళితులకు ప్రయోజనం నెరవేరుతుందేమోనన్న ఆశతోనే, గత్యంతరం లేని స్థితిలో ఛైర్మన్‌గా కొనసాగాడు. అప్పట్లో అంబేద్కర్‌కున్న రెండు మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది కాంగ్రెస్‌తో చేయి కలిపి, ఒక మంత్రి పదవిని పొందడం. ఈ అవకాశం పుష్కలంగా ఉన్నప్పటికీ అందుకు సిద్ధపడకపోవడం తన ఆశయం పట్ల అంబేద్కర్‌కున్న నిబద్ధత మాత్రమే కారణం.

ఈ నేపథ్యంలో అంబేద్కర్ బౌద్ధాన్ని నవయాన బౌద్ధంగా మార్పులు చేర్పులు చేసుకొని అనుసరించాడు. రక్తపాతం లేకుండా ప్రజల ఆర్థిక, సామాజిక జీవితంలో విప్లవాత్మకమైన మార్పులు సాధించగల ప్రభుత్వమే రూపంలోనూ, సారాంశంలోనూ ప్రజాస్వామ్య ప్రభుత్వం అవుతుందనీ, అటువంటి ప్రభుత్వమే సరైన పరిష్కారమార్గమనీ భావించాడు. అందుకోసం ఎడ్యుకేట్, ఏజిటేట్, ఆర్గనైజ్ అని మూడు నినాదాలిచ్చాడు.

కమ్యూనిజం లోని కొన్ని అంశాలపట్ల మాత్రమే సదభిప్రాయం ఉండి, మొత్తం కమ్యూనిజం పట్ల, దాని సాధన మార్గం పట్ల వ్యతిరేకత ఉన్న, ఒక చిత్తశుద్ధి కలిగిన అంబేద్కర్ వంటి దళిత మేధావికి ఇంత కంటే మరోమార్గం ఉండదు. ఆయన చెప్పిన మార్గం ఆచరణ సాధ్యం కాకపోయినా, బూర్జువా పాలకవర్గంలో భాగస్వామి కాకుండా, హిందూమతంలో కొనసాగకుండా, నవయాన బౌద్ధుడిగా మిగిలిపోవడం అనివార్యంగా ఆయనకు లభించిన ఏకైక మార్గం.

ఒకానొక చారిత్రక పరిస్థితిలో ఇది అంబేద్కర్‌కున్న పరిమితి. అయితే సత్యమూర్తి ఆ పరిమిత పరిస్థితుల్లో లేడు. సత్యమూర్తి రాజకీయ జీవితం, ఆయన ఆచరణ, విప్లవోద్యమ నాయకుడైన విధానం మొదలైనవన్నీ అంబేద్కర్ మార్గాన్ని అనుసరించవలసిన గత్యంతరం లేని స్థితి కాదు. ఏది ఆచరణ సాధ్యమో, ఏది ఆచరణ సాధ్యం కాదో తేల్చుకోడానికి తన కళ్ళ ముందున్న సమాజమే ఒక గీటు రాయి. పారిస్ కమ్యూన్, రష్యా చైనాల అనుభవాలు ఉన్నా, భారతదేశంలో అలాంటి సమాజాన్ని నిర్మించడానికి ఒక బలమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం అంబేద్కర్‌కు కనిపించకపోవడం ఆయనకేర్పడిన పరిమితికి కారణం కావచ్చు. కాని సత్యమూర్తి పరిస్థితి అలాంటిది కాదు. నక్సల్బరీ శ్రీకాకుళ పోరాట అనుభవాలున్నాయి. కొద్ది విరామం తర్వాత ఉత్తర తెలంగాణలో ప్రారంభమైన విప్లవోద్యమంలో తాను స్వయంగా భాగస్వామి. ఈ విప్లవోద్యమం వెనుకపట్టు పట్టకుండా ముందుకు దూసుకెళుతున్న సమయంలో అంబేద్కర్ తనకు ఆశాజ్యోతిగా కనిపించడం వింతగానే కనిపిస్తుంది.

ఆంధ్రజ్యోతిలో 25-06-2012న అచ్చయిన ఇంటర్వ్యూలో సత్యమూర్తి ఇలా అన్నాడు -

'1989 వరకు నేను కూడ వర్గవాదిగానే ఉన్నాను. 1989లో మొదటిసారి అంబేద్కర్ రచన కుల నిర్మూలన చదివాను. ఆశ్చర్యపోయాను. సోషలిస్టులను ఆయన అడిగిన పది ప్రశ్నలు నన్ను ఆలోచింపజేశాయి'.

చివరకు సత్యమూర్తికి ఇలా జ్ఞానోదయమైంది! 1989లో అంబేద్కర్‌ను చదివిన తర్వాత ఆయన ఆలోచించడం ప్రారంభించాడు! 2004లో అంబేద్కర్ సూర్యుడిలా కనిపించాడు! మార్క్స్ చంద్రుడిలాగానో, కనీసం నక్షత్రంలాగానో కూడా కనిపించినట్టు లేదు. ఏం చేయగలం!

శివసాగర్‌ను ఆశ్రయించడమే మిగిలిన ఏకైక మార్గం -
'కాలం పురోగమిస్తుంది - ఆగదు.
విప్లవం జ్వలిస్తోంది - చావదు.
ఉద్యమం నెలబాలుడు
పెరిగి పెద్దవాడై
వినూత్న జీవిత మహా కావ్యాన్ని రచిస్తాడు - తప్పదు'.

- 0 -



చదవండి!
చదివించండి!

వెల : రు. 50

మార్క్సిస్టు తత్వశాస్త్రం
ఒక పరిచయం

న్యూ విస్టాస్ పబ్లికేషన్స్

ప్రతులకు :

మైత్రీ బుక్ హౌస్, విజయవాడ,
దిశ పుస్తక కేంద్రం, హైదరాబాద్
ప్రజాశక్తి బుక్ హౌస్, హైదరాబాద్,
నవోదయ బుక్‌హౌస్, హైదరాబాద్
సహచర బుక్‌మార్ట్, హైదరాబాద్

వ్యాసం

శివసాగర్ - సత్యమూర్తి - చరిత్రలో ఏం జరిగింది?

- ఆరికె కోరన్న

'...తప్పులకూ ఒప్పులకూ మధ్య, విజయాలకూ లోపాలకూ మధ్య స్పష్టమైన తేడా చూడడం అవసరం. వాటిలో ఏది ప్రధానమైనదో, ఏది అప్రధానమైనదో స్పష్టం చేసుకోవడం ముఖ్యం. ఉదాహరణకు, మొత్తం పనిలో విజయాలు 30 శాతం ఆక్రమిస్తున్నాయా, 70 శాతం ఆక్రమిస్తున్నాయా? తగ్గించి చూడడమూ మంచిది కాదు, హెచ్చవేసి చూడడమూ మంచిది కాదు. ఒక వ్యక్తి పని గురించి మనకు మౌలికమైన అంచనా ఉండాలి. అతని విజయాలు 30 శాతం, పొరపాట్లు 70 శాతం ఉన్నాయా, లేక విజయాలే ఎక్కువ, పొరపాట్లు తక్కువగా ఉన్నాయా నిర్ధారించుకోవాలి. మొత్తం మీద విజయాలే 70 శాతం ఉంటే ప్రధానంగా అతని పనిని ఆమోదించాలి. విజయాలు ప్రాథమికంగా ఉన్న పనిని, తప్పులు ప్రాథమికంగా ఉన్నపనిగా అభివర్ణించడం పూర్తిగా తప్పు. సమస్యల పట్ల మన వైఖరిలో, విప్లవానికీ విప్లవ ప్రతీఘాతుకత్వానికీ, విజయాలకూ తప్పులకూ మధ్య విభజనరేఖలు గీయడం ఎప్పుడూ మరచిపోగూడదు. ఈ విభజనలను మనసులో పెట్టుకున్నప్పుడే మనం సరిగా వ్యవహరించగలం. లేకపోతే సమస్యల స్వభావం గురించి గందరగోళపడతాం. ఈ విభజనరేఖలను సరిగా గీయాలంటే జాగ్రత్తతో కూడిన అధ్యయనం, విశ్లేషణ అవసరం. ప్రతి వ్యక్తి గురించీ, ప్రతి విషయం గురించీ మన వైఖరి ఇటువంటి అధ్యయనం, విశ్లేషణలతో ఉండాలి'. - మావో సే టుంగ్ (పార్టీ కమిటీల పని పద్ధతులు, 1949)

విప్లవ కవి శివసాగర్, ఒకప్పటి విప్లవోద్యమ నాయకుడు, ఆ తర్వాత దళిత ఉద్యమ నాయకుడు కె జి సత్యమూర్తి ఎనభై ఒకటవ ఏట, 2012 ఏప్రిల్ 17న మరణించారు. మూడు దశాబ్దాల తర్వాత కూడ అద్భుతమైన ప్రేరణను అందించే శక్తిగల విప్లవ కాల్పనిక కవిత్వం రాసి, ఒక తరం విప్లవకారులను, విప్లవ సానుభూతిపరులను తన కవిత్వంతో ఉర్రూతలూగించిన శివసాగర్ కు నివాళి తెల్పాలని విప్లవోద్యమంలో కొందరైనా అనుకోవడం సహజమే.

కాని ఆ విప్లవోద్యమం నుంచి వేరయినాక కె జి సత్యమూర్తి గడిపిన ఇరవై ఐదు సంవత్సరాల జీవితం ఉంది. ఆ జీవితంలో చాల భాగం విప్లవ వ్యతిరేక, విప్లవేతర ఆలోచనలు, వ్యక్తీకరణలు, ఆచరణ ఉన్నాయి. విప్లవోద్యమం మీద ఆయన ప్రకటించిన ద్వేషం, ఆయన ఆడిన అబద్ధాలు, వేసిన అభాండాలు, చెప్పిన అసంగతాలు, అంతకు ముందరి తన మాటలను తానే ఖండించుకున్న స్వవచో వ్యాఘాతాలు ఎన్నో ఉన్నాయి. అంతకుముందరి ఇరవై సంవత్సరాల జీవితం ఆయన పట్ల ఎంతటి గౌరవాన్ని కలిగించడానికి అవకాశం ఉందో, ఆ తర్వాతి ఇరవై ఐదు సంవత్సరాల జీవితం ఆయన పట్ల అంతటి నిరసనను, అసంతృప్తిని కలిగించడానికి అవకాశం ఉంది. మరోమాటల్లో చెప్పాలంటే శివసాగర్ - సత్యమూర్తి ఒకే వ్యక్తి కాదు, ఆయనలో అనేకమంది వ్యక్తులున్నారు. అనేక వ్యక్తీకరణలు ఉన్నాయి. కనీసం మూడు ప్రధాన దశల జీవితం - ఒకదానికొకటి సంబంధం లేని, వ్యతిరేకమైన దశల జీవితం - ఉంది. వాటిలో అన్ని దశలనూ, అన్ని వ్యక్తీకరణలనూ ఒకేస్థాయిలో గౌరవించడం సాధ్యంకాదు. మొత్తానికి మొత్తంగా తిరస్కరించడం కూడ సాధ్యం కాదు.

సత్యమూర్తి జీవితంలో మొదటి దశ నక్సల్బరీ పూర్వ, విప్లవజీవిత పూర్వదశ. 1931లో పుట్టి 1940ల చివరికి బుద్ధిజీవిగా ఎదిగి 1960ల మధ్యదాకా సాగిన ఆ దశలో ఆయన స్థూలమైన కమ్యూనిస్టు అభిమాని, ప్రభావశీలమైన కవి, రచయిత.

రెండవదశ నక్సల్బరీ అనంతర, విప్లవ జీవిత దశ. 1960ల మధ్య నుంచి 1980ల మధ్య దాకా సాగిన ఆ దశలో ఆయన విప్లవోద్యమ నాయకుడు, విప్లవాన్నీ, కవిత్వాన్నీ అద్భుతంగా మేళవించి, వేలాది మందిని ఉర్రూతలూగించి, ఉత్తేజాన్నిచ్చిన సాంస్కృతిక యోధుడు. అజ్ఞాతజీవితంలో (1969-73), జైలు జీవితంలో (1973-78), విడుదల తర్వాత కొంతకాలం బహిరంగ జీవితంలో (1978-79), ఆ తర్వాత మళ్లీ అజ్ఞాత జీవితంలో (1979-1987), భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) (పీపుల్స్ వార్) కేంద్ర కమిటీ కార్యదర్శిగా (1982-85) ఆయన ఆ నాటికి అంచెలంచెలుగా పురోగమిస్తున్న విప్లవోద్యమంతో కలిసి నడిచారు, నాయకత్వం వహించారు, శ్రేణులకు ఉత్సాహాన్నందించారు. కాని ఆ దశ చివరిలో విప్లవోద్యమంలో జరిగిన పొరపాట్లకు తనవంతు బాధ్యత తీసుకోవడానికి సిద్ధపడక పోవడంతో, తన అసమర్థతకు, వైఫల్యానికి మరెవరో కారణమని నిందించడంతో, రాజకీయ, నిర్మాణ సంప్రదాయాలకు భిన్నంగా ముఠాలు కట్టడానికి ప్రయత్నించడంతో ఆయన జీవితంలో మూడో దశ మొదలయింది. రెండో దశ చివరిరోజుల్లో ఆయనలో ప్రారంభమైన వ్యక్తిగత, రాజకీయ పెడధోరణులు 1987 నాటికి ఆయనలో మూడో దశను ప్రారంభించాయి.

ఆ మూడో దశలో ఆయన తన రెండో దశ జీవితాన్ని తానే రద్దుచేసుకునే ప్రక్రియను కొనసాగించారు. తాను ఏ విప్లవోద్యమంలో భాగమయ్యారో, ఏ విప్లవోద్యమం వైపు వేలాది కవితాభిమానులను, ప్రజలను ఆకర్షించారో ఆ విప్లవోద్యమాన్ని నానా దుర్భాషలాడారు. రెండు పంథాల మధ్య పోరాటం పేరుతో అవకాశవాద కుట్రలకు పాల్పడ్డారు. విప్లవ నిర్మాణాలను చీల్చడానికి ప్రయత్నించారు. తన సహచరుల మీద దుర్మార్గమైన వ్యాఖ్యలు చేశారు. విషం చిమ్మారు. విప్లవ కవిత్వాన్ని గేలి చేశారు. విప్లవ సాహిత్యోద్యమం మరణించిందని శాపనార్థాలు పెట్టారు. పీపుల్స్ వార్ పార్టీ ఆర్థికవాదంలో పడిందని,

సిద్ధాంతబలం లేదని, సైన్యాన్ని ఏర్పరచలేదని, అగ్రకుల ప్రభావంలో ఉందని ఎప్పుడు ఏది తోస్తే అది అర్థంలేని, ఆధారంలేని నిందారోపణలు చేశారు. తానే నిజమైన మార్క్సిస్టునని, మావోయిస్టునని, ఏటికి ఎదురీదుతున్నానని కొంతకాలం వాదించారు. కనీసమైన రాజకీయ అవగాహన, నిర్మాణ సూత్రాల అవగాహన లేనట్టు మాట్లాడారు. ఈ క్రమంలో దళితవాదానికి, పార్లమెంటరీ ఎన్నికల రాజకీయాలకు దగ్గరయ్యారు. వాటిలో కూడ ఇమడలేకపోయారు. నాలుగున్నర దశాబ్దాల పాటు అనేక ప్రజా ఉద్యమాలతో సంబంధంలో ఉండి కూడ ఎక్కువకాలం ఎవరితోనూ కలిసి నడవలేకపోవడం, కవిత్వంతో వేలాది మందిని ప్రభావితం చేసినప్పటికీ రాజకీయంగా ఒక్కరిని కూడ ప్రభావితం చేయలేకపోవడం, ఇతరుల పట్ల విమర్శలో అత్యంత పదునైన, ప్రతిభావంతమైన వ్యక్తీకరణ ఉన్నప్పటికీ, తన తప్పుల పట్ల చిన్నమెత్తు ఆత్మవిమర్శ కూడ లేకపోవడం ఆయన జీవితంలోని విషాదాలు.

విప్లవ రాజకీయాలను వదిలేసినాక ఇరవై ఐదు సంవత్సరాలలో సత్యమూర్తి జీవితం ఎక్కువకాలం విభిన్న వేదికల దళిత రాజకీయాలలో గడిచింది గాని ఏ వేదిక మీద కూడ ఆయనకూ సహచరులకూ సామరస్యం కుదరలేదు. ఈ ఇరవై ఐదు సంవత్సరాలలో ఆయన కనీసం రెండు సంవత్సరాలు వరుసగా, నిలకడగా, క్రమబద్ధంగా ప్రకటించిన ఆలోచన, పాల్గొన్న ఆచరణ లేదు. బహుశా ఈ కాలమంతా ఆయనలో ఎడతెగకుండా సాగినది పీపుల్స్ వార్ మీద, మావోయిస్టు పార్టీ మీద, విప్లవ రచయితల సంఘం మీద, విరసం నాయకుల మీద నిందలు, విమర్శలు, అభాండాలు, అబద్ధాలు, శాపనార్థాలు మాత్రమే. 1987లో ఉదయం దినపత్రికలో పది రోజుల పాటు సాగిన సుదీర్ఘ ఇంటర్వ్యూ నుంచి 2007లో కా. మాధవ్ ఎన్‌కౌంటర్ హత్యకు కులం రంగు పులిమిన పత్రికావ్యాఖ్యల వరకూ ఆయనలో విప్లవ వ్యతిరేకత, విరసం వ్యతిరేకత మాత్రమే నిరంతరంగా కొనసాగింది.

ఇటువంటి వ్యక్తి గురించి విప్లవోద్యమ సానుభూతిపరులు సానుకూలమైన నివాళి అర్పించడం సాధ్యమేనా, అయితే ఈ ఇరవై ఐదు సంవత్సరాల ప్రవర్తనను, మాటలను ఏం చేయాలి అనే విచికిత్స కొందరికైనా కలిగి ఉంటుంది. ఒకదశ రచనకూ ఆచరణకూ ఇవ్వవలసిన గౌరవానికీ, ఆ తర్వాతి దశ రచనకూ ఆచరణకూ అందవలసిన నిరసనకూ మధ్య కొంత గందరగోళం కలిగే ఉంటుంది. ఇవాళ నివాళి అర్పిస్తున్న, అర్పించదలచుకున్న వారికి ఈ చరిత్ర అంతా తెలిసి ఉండే అవకాశం లేదు. అలా చరిత్ర తెలియకుండా మాట్లాడవలసిన స్థితివల్ల, చుట్టూ మితిమీరిన అబద్ధాల నివాళుల వాతావరణం కొనసాగుతుండడం వల్ల గందరగోళం ఇంకా పెరిగింది.

ఆ గందరగోళాన్ని మరింత పెంచినది తెలుగు సమాజంలో అలవాటయిన ఒక సంప్రదాయం. మరణానంతరం వ్యక్తులు వారికే తెలియనంత ఎత్తుకు ఎదిగిపోవడం, వారి గురించి వారికే తెలియని మహావిశేషాలెన్నో బయటపడడం తెలుగువారికి అలవాటే. నిజానికి అది మరణించినవారి గొడవకాదు, పాపం వారు చచ్చి జవాబు చెప్పలేని, తమపేరు మీద సాగుతున్న అబద్ధాలను సరిచేయలేని స్థితిలో ఉంటారు. కాని వారి పేరు మీద తమ అక్కసులు తీర్చుకోదలచినవాళ్లు, తమ గొప్పలు చెప్పుకోదలచినవాళ్లు, తమ మాటలు మృతుల నోట పెట్టేవాళ్లు, జరిగినది జరగనట్టుగా జరగనిది జరిగినట్టుగా ఊహలతో చరిత్రను సృష్టించేవాళ్లు, పచ్చి అబద్ధాలను, సాక్ష్యాధారాలు లేని సొంతకవిత్వాలను ప్రకటించేవాళ్లు చెలరేగుతుంటారు. శివసాగరే తన అజరామరమైన 'లెనిన్! నా లెనిన్!' కవితలో చెప్పినట్టు కామ్రేడ్ లెనిన్ ను స్వామీజీ లెనిన్ చేసేవాళ్లు, స్వామీజీని కూడ కామ్రేడ్ గా మార్చేవాళ్లు ఉంటారు. ఇది మిగిలిపోయిన వారి గొడవ. తెలుగు పత్రికలలో ఇటువంటివారి గొడవ సత్యమూర్తి మరణించిన క్షణం నుంచీ మొదలై ఇంకా సాగుతూనే ఉంది.

ఒక మనిషిని అంచనా కట్టేటప్పుడు ఆయన ఇవాళ ఉన్న స్థితిని ఆధారం చేసుకోవాలా, ఆయన ఒకప్పుడు ఉన్న స్థితిని ఆధారం చేసుకోవాలా, చనిపోయిన మనిషి చివరి దశలో ఎట్లా ఉన్నాడో అదే నిర్ణాయకమవుతుందా, లేక ఆ ముందరి జీవితాన్ని సమగ్రంగా చూడాలా, ఆయన ఆచరణనంతా సమతూకంతో బేరీజు వేయాలా, మనకు నచ్చిన భాగాలను మాత్రం తీసుకుని పొగడడమో, తెగడడమో చేయాలా, అటుకొనసకో ఇటుకొనసకో పోక తప్పదా... బహుశా ఈ ప్రశ్నలకు ఇంకా స్పష్టమైన, నిర్ద్వంద్వమైన సమాధానాలు ఎవరిదగ్గరా లేవు. ఎవరికి తోచిన పద్ధతిలో వారు అంచనాలు కడుతున్నారు. కాని, ప్రజాఉద్యమ కార్యకర్తల విషయంలో వారు ఆ ప్రజాఉద్యమానికి చేసిన సేవలను, అందించిన కానుకలను, అవి ఎంత చిన్నవైనా గుర్తించవలసిందే. గౌరవించవలసిందే. కాని వారు ఆ ప్రజాఉద్యమానికి ద్రోహం చేసిన, వ్యతిరేకంగా పనిచేసిన సందర్భాలు ఉంటే వాటిని మూసిపెట్టడమో, లేనట్టు ప్రవర్తించడమో కూడ చేయగూడదు. సత్యమూర్తికీ శివసాగర్ కూ భేదం చూడడం సరైనది కాదేమో గాని, వాస్తవంగా రాజకీయ కార్యకర్త, నాయకుడు అయిన వ్యక్తికీ కవి అయిన వ్యక్తికీ మధ్య కొంత అంతరం ఉంది. ఆయా పాత్రలకు దక్కవలసిన గౌరవాన్ని, విమర్శను, తప్పొప్పుల బేరీజును అదే స్థాయిలో, చారిత్రక ఆధారాల సహాయంతో ఇవ్వడం సముచితం.

ఇవాళ సత్యమూర్తి – శివసాగర్ గురించి ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నా, ఎవరు తమ పాత అభిప్రాయాలను ఎలా మార్చుకోదలచుకున్నా, ఆధారాలు లేవు గదా అని, అడిగేవాళ్లు లేరు గదా అని ఎవరు ఏ అబద్ధాలు చెప్పదలచుకున్నా, చరిత్రలో ఆయా కాలాలలో నమోదయిన, అచ్చయిన అభిప్రాయాలు ఉన్నాయి. ఆయన పట్ల సహచరులు, అభిమానులు, సంస్థలు ప్రకటించిన ప్రశంసలూ, విమర్శలూ ఉన్నాయి. వాదవివాదాలు ఉన్నాయి. అలాగే ఆయా కాలాలలో ఆయన స్వయంగా ఇచ్చిన ఇంటర్వ్యూలు, రాసిన వ్యాసాలు, రచనలు ఆయా పత్రికలలో అచ్చయి ఉన్నాయి. కనుక ఇవాళ్టి అభిప్రాయ, దురభిప్రాయాల కళ్లద్దాలలోంచి ఆయనను కొత్తగా చూడనక్కరలేదు. సమకాలిక ఆధారాలనుంచే, స్వయంగా ఆయన మాటల నుంచే ఆయనను అంచనా కట్టవచ్చు. మరణించారు కాబట్టి ఆయన మాటలలో, పనులలో మనం ఆమోదించని, మనకు సానుకూలంగా లేనివాటిని తుడిచేసి 'చచ్చినవాడి కళ్లు చారెడంత'

అనడానికి వీలులేదు.

ముందే చెప్పినట్టు సత్యమూర్తి జీవితంలో స్థూలంగా మూడు దశలున్నాయి. విప్లవ జీవితానికి ముందు సత్యమూర్తి గురించి పెద్దగా చెప్పవలసింది లేదు. కృష్ణా జిల్లా దళిత కుటుంబంలో పుట్టి ఎంఎ దాకా చదువుకుని, విద్యార్థి దశలో కమ్యూనిస్టు రాజకీయాల ప్రభావంలోకి వచ్చారు. అప్పటికే సాహిత్య అభిరుచి ఉండడంతో పార్టీ దినపత్రిక విశాలాంధ్ర, విద్యార్థి యువజనోద్యమ పత్రిక 'యువజన'లలో పనిచేశారు. కమ్యూనిస్టు పార్టీ సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్నారు. పాటలు రాశారు. ఈ దేశంలో విప్లవోద్యమం లోకి రావలసిన మౌలిక వర్గం నుంచి వచ్చిన వ్యక్తిగా, ఇతరులకు ప్రేరణనిచ్చే శక్తిసామర్థ్యాలున్న వ్యక్తిగా ఈ దశలో ఆయన కృషిని తప్పకుండా గౌరవించవలసిందే.

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు - లెనినిస్టు) (పీపుల్స్ వార్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తన 13వ రాష్ట్ర మహాసభలలో 1986 సెప్టెంబర్ లో ఆమోదించిన 'నిర్మాణ సమస్యలపై తీర్మానం'లో ఆ దశ సత్యమూర్తిని అంచనా కడుతూ ఇలా రాశారు:

'...మన పార్టీ రాజకీయాల్తో పరిచయంలోకి వచ్చేనాటికే యించుమించు 25 సంవత్సరాలు రాజకీయ జీవితం వున్నప్పటికీ ఆ పీరియడ్ మొత్తంలో ఆయన ఎన్నడూ యే స్థాయిలోనూ పార్టీ ఆర్గనైజర్ గా లేడు. ఆ కామ్రేడ్ కి జూనియర్స్ గా వున్నవారు చాలామంది పార్టీ నిర్మాణంలో ఏదో ఒక స్థాయిలో ఆర్గనైజర్లుగా తయారయారు. అందుకు నిర్దిష్టమైన కారణాలేమిటో ఈనాటి మన పార్టీలోని ముఖ్యులతో సహా ఎవ్వరికీ తెలియదు. రివిజనిస్టు పార్టీలో వుండగా ఆయన పాటలు వగైరా చక్కగా రాయగలడనీ, అందుకే దినపత్రికలోకి పంపారని అనుకునేవారు. సహజంగానే ప్రతిఒక్కరికి అన్నిరకాలైన సమర్ధతలు వుండకపోవచ్చు. కొంతమంది ఆర్గనైజర్లుగా, కొంతమంది ప్రాపగాండిస్టులుగా, మరికొంతమంది రచయితలుగా రాణించవచ్చు. ఆ కారణంగానే ఈ మిత్రుడు ఆర్గనైజర్ గా రాణించలేదోయేమో స్పష్టంగా తెలియదు గానీ మన పార్టీలో చేరేనాటికి గత 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ స్థాయిలోనూ పార్టీ ఆర్గనైజర్ గా లేడు అనేది వాస్తవం. బహుశ, ఆ కారణంగానే ఆజన్మ అనుమాన రోగపీడితుడిగా ఉండడం ఆయనకు క్యారెక్టరిస్టిక్ గా తయారైందేమో!'

ఇది ఒక సంక్షోభం ఏర్పడి, ఆయనను 'అవకాశవాద కుట్రదారుడు'గా భావిస్తున్న సందర్భంలోని అంతర్గత డాక్యుమెంటులోని భాగం గనుక, అతిగా రాసినట్టుగా కూడ అనిపించవచ్చు. కాని 1967కు ముందరి స్థితి గురించి 1986లో అచ్చుకెక్కిన అంచనా అది. ఆయనలో ఆ తర్వాత పొడసూపిన ధోరణులకు మూలాలు వెతకడానికి చేసిన ప్రయత్నం అది.

అది ఎలా ఉన్నా, రెండవ దశలో సత్యమూర్తి పోషించిన పాత్ర, విప్లవోద్యమానికి, ప్రజా ఉద్యమాలకు అందించిన కానుకలు చాల విలువైనవి. కాజీపేటలోని సెంట్ గాబ్రియెల్స్ హైస్కూల్ లో ఉపాధ్యాయుడుగా చేరి, వరంగల్ లో విద్యార్థి, ఉపాధ్యాయ, కార్మిక ఉద్యమాలలో సత్యమూర్తి నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమైనది. రీజినల్ ఇంజనీరింగ్ కాలేజి, కాకతీయ మెడికల్ కాలేజి విద్యార్థులకు, ఉపాధ్యాయ ఉద్యమ కార్యకర్తలకు, ఆజంజాహి మిల్లు, ఆర్.టి.సి, రైల్వే కార్మికులకు విప్లవ రాజకీయాలు బోధించడంలో, వారిలో విప్లవోత్తేజం నింపడంలో సత్యమూర్తి ఆ కాలంలో కొండపల్లి సీతారామయ్యతో పాటు కలిసి పనిచేశారు. ఆ కల్లోల దశాబ్దంలో చాల మంది యువకుల వలెనే ఆయన కూడ నక్సల్బరీ రాజకీయాల వైపు ప్రయాణించి కవిత్వ రచన పునరుద్ధరించారు. క్రమంగా ఆయన కవిత్వం పదును దేరడం మొదలయింది. అదే సమయంలో ఆయన కొండపల్లి సీతారామయ్య కొడుకు చంద్రశేఖర్‌తో కలిసి గుత్తికొండ బిలం సమావేశంలో పాల్గొని చారుమజుందార్‌ను కలుసుకున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అప్పటినుంచి మూడు సంవత్సరాల పాటు ఆయన అజ్ఞాత జీవితంలో ఏయే పనులు చేశారో తెలియదు గాని, విప్లవ కవిత్వం మాత్రం విరివిగా రాశారు. 1972 మేలో బూటకపు ఎన్‌కౌంటర్‌లో కొల్లిపర రామనరసింహారావును కాల్చిచంపినప్పుడు, మరణించినది సత్యమూర్తేనని, కుటుంబసభ్యులు కూడ నిర్ధారించారని పోలీసులు ప్రకటించారు. కాని ఆయన చనిపోలేదని, 1972 నవంబర్ లో ఖమ్మంలో అరెస్టుతో స్పష్టమయింది.

అంతకుముందే పార్వతీపురం కుట్రకేసులోనూ, ఇతర కేసులలోనూ, 1974మేలో పెట్టిన సికిందరాబాదు కుట్రకేసులోనూ ముద్దాయి కావడం వల్ల, ఈ లోగా 1975 జూన్ లో ఎమర్జెన్సీ విధించడం వల్ల ఆయన 1978 దాకా విడుదల కాలేదు. విడుదలయ్యాక 1979 చివరకల్లా మళ్లీ అజ్ఞాత జీవితానికి వెళ్లిపోయారు. అప్పటికే ఉవ్వెత్తున సాగుతున్న కరీంనగర్ ఆదిలాబాద్ రైతాంగ పోరాటాలతో ఆంధ్రప్రదేశ్ విప్లవోద్యమం ఇతర రాష్ట్రాల విప్లవకారులను ఆకర్షించడంతో 1980 ఏప్రిల్ 22న ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర విప్లవకారులతో కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ లెనినిస్ట్) (పీపుల్స్ వార్) ఏర్పడినప్పుడు సత్యమూర్తి దాని కేంద్రకమిటీ సభ్యుడయ్యారు. కేంద్రకమిటీ కార్యదర్శి కొండపల్లి సీతారామయ్య 1982 జనవరి 2న అరెస్ట్ కావడంతో సత్యమూర్తి కేంద్రకమిటీ కార్యదర్శి అయ్యారు. 1984 జనవరి 2న హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రి నుంచి సీతారామయ్య తప్పించుకుని తిరిగి అజ్ఞాత జీవితానికి వచ్చేనాటికి సత్యమూర్తి మహారాష్ట్ర, తమిళనాడు కేంద్ర కమిటీ సభ్యులతో కలిసి ఉద్యమం మీద, సైద్ధాంతిక అవగాహనల మీద తీవ్రమైన భిన్నాభిప్రాయాలతో చర్చ ప్రారంభించారు. ఆ చర్చలో సత్యమూర్తి నాయకత్వాన కేంద్ర కమిటీలోని నలుగురు సభ్యులు లేవనెత్తిన ప్రధాన చర్చనీయాంశాలు అంతర్జాతీయ పంథా, మూడు ప్రపంచాల సిద్ధాంతం, ఎన్ టి ఆర్ బర్తరఫ్ పై తీర్మానం, వ్యూహం-ఎత్తుగడలు, పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం. ఆ చర్చంతా 1984-86 మధ్య విస్తృతంగా జరిగింది. దాదాపు వెయ్యి పేజీలు అచ్చయి పార్టీ సభ్యులకు, సానుభూతిపరులకు అందింది. ఆ చర్చకు ముగింపుగా సత్యమూర్తి కేంద్రకమిటీ నుంచి వెనక్కి వచ్చి రాష్ట్ర కమిటీ నాయకత్వంలో పని చేయాలని, ఆరునెలలపాటు ఆయన ఆచరణను, ఆత్మవిమర్శను పరిశీలించిన

తర్వాత నిర్ణయం తీసుకోవాలని 1986 లో రాష్ట్ర మహాసభ తీర్మానించింది. ఆ తీర్మానాన్ని, సూచనను సత్యమూర్తి అంగీకరించక పోవడంతో 1987 లో ఆయన సభ్యత్వాన్ని పార్టీ రద్దు చేసింది.

ఆ తర్వాత దాదాపు రెండు సంవత్సరాలు ఆయన రాష్ట్రంలో తన వాదనలు అంగీకరించి తనతో వచ్చే వారెవరైనా ఉంటారేమోనని తీవ్ర ప్రయత్నం చేసి విఫలమయ్యారు. అంతకు ముందరి చర్చల్లో ఆయనతో పాటు ఉండిన మహారాష్ట్ర, తమిళనాడు కేంద్రకమిటీ సభ్యులు కూడ తర్వాతి కాలంలో ఆయనతో కొనసాగలేదు.

ఆ తర్వాత 1989 ఏప్రిల్ లో ఉదయం దినపత్రికలో వరుసగా పదిరోజులపాటు అచ్చయిన ఇంటర్వ్యూతో ఆయన అభిప్రాయాల బహిరంగ వ్యక్తీకరణ మొదలయింది. ఆ ఇంటర్వ్యూకు ప్రతిస్పందనగా భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్ లెనినిస్ట్) (పీపుల్స్ వార్) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ 'అవకాశవాద కుట్రదారుడు కె జి సత్యమూర్తి కుటిల రాజకీయాలను త్రిప్పికొట్టండి' అనే పుస్తకాన్ని 1989 ఆగస్ట్ లో ప్రచురించింది. 'ఇంటర్వ్యూలో సత్యమూర్తి సుమారు 130 ప్రశ్నలకు పైగా సమాధానాలిచ్చారు. ఈ మొత్తంలో తన ప్రత్యామ్నాయ రాజకీయ పంథా ఏమిటో, తాము తలపెట్టిన 'విప్లవ కార్యాచరణ' ఏమిటో వివరించడానికి కేవలం అయిదారు పొట్టి పొట్టి సమాధానాలు మాత్రం చెప్పారు. జనరల్ విషయాలకు చెందిన జవాబులు మరో పదిహేను వరకు ఉంటాయి. మిగతా నూటపది సుదీర్ఘ వివరణలూ చెణుకులూ మా పార్టీనీ, ఉద్యమాన్నీ దుమ్మెత్తిపోయడమూ, కా. కె ఎస్ పై కడుపుమంటను వెళ్లబోసుకునే విషప్రచారమే. ఈ నూటపది జవాబుల్లో కూడా కేవలం పాతిక ముప్పై జవాబులు మాత్రమే సోకాల్డు రాజకీయ ఎత్తుగడల 'విభేదాలకు' సంబంధించినవి కాగా మిగిలిన 80కి పైగా సాగిన దీర్ఘ ప్రసంగాలన్నీ 1985 నాటికి పార్టీలో ఆయన సృష్టించిన సంక్షోభానికి సంబంధించిన మొత్తుకోళ్లే' అనీ, 'చేతకానితనంతో చేసిన తప్పుల్ని అంగీకరించే నిజాయితీ లేక - దాన్నుంచి తప్పించుకోవటాన్కి కుట్రలకు కుహకాలకూ పాల్పడి - దానికి రెండు పంథాల మధ్య పోరాటం అనే ముసుగువేసి - దాని కోసం రివిజనిస్టు - అవకాశవాద రాజకీయ పంథాను కౌగలించుకొని - వర్గపోరాటానికి గుడ్ బై చెప్పేయడాన్కి ప్రయత్నిస్తున్న అబద్ధాలకోరు - కుట్రదారుడు - రివిజనిస్టు సత్యమూర్తి...' అనీ ఆ పుస్తకంలో రాశారు.

ఆ తర్వాత నాలుగు నెలలకు విరసం ద్విదశాబ్ది సభల సందర్భంగా బహిరంగ జీవితంలోకి వచ్చిన సత్యమూర్తి, అంతకు కొద్దికాలం ముందే యుసిసిఆర్ ఐ (ఎం ఎల్) నుంచి బయటికి వచ్చిన ఉ.సా. రవి మారుత్ మొదలైన వాళ్లతో కలిసి మార్క్సిస్ట్ లెనినిస్ట్ సెంటర్, సామాజిక విప్లవ వేదిక ఏర్పాటు చేసి ఎదురీత పత్రిక ప్రారంభించారు. 1991 నవంబర్ లో ఎదురీత ప్రచురణలుగా 'పీపుల్స్‌వార్‌ను చీల్చినదెవరు?' 'కొండపల్లి వ్యవసాయ విప్లవం: ఒక మార్క్సిస్ట్ లెనినిస్ట్ పరిశీలన' 'పీపుల్స్‌వార్‌కు పది ప్రశ్నలు' వగైరా రచనలను పుస్తకాలుగా ప్రచురించారు. ఎదురీత పత్రిక కాలంలో భారతదేశం అర్ధభూస్వామ్య, అర్ధవలస కాదని, నయావలస అయిపోయిందని సిద్ధాంతాన్ని ప్రచారం చేశారు. కొద్దికాలానికే ఆ సహచరులతో బహిరంగ ఘర్షణకు దిగి పరస్పర ఆరోపణలతో వారి నుంచి విడిపోయి సమతా వలంటీర్ ఫోర్స్ స్థాపించారు. ఏకలవ్య పత్రిక, ఏకలవ్య కళామండలి స్థాపించారు. చిలకలూరిపేట దళిత యువకుల ఉరిశిక్ష రద్దు ఉద్యమం వంటి ఉద్యమాలలో పాల్గొన్నారు. 1994లో పార్లమెంటరీ రాజకీయాలలో, బహుజన సమాజ్ పార్టీలో చేరారు. కాని కొద్దికాలంలోనే కాన్షీరామ్ ఆధిపత్యధోరణికి వ్యతిరేకంగా దానిలోంచి బైటికి వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా ముదినేపల్లి నుంచి పోటీ చేశారు. తర్వాత కొంతకాలానికి బహుజన్ రిపబ్లికన్ పార్టీని స్థాపించారు. కాని త్వరలోనే అక్కడకూడ చీలికలు తలెత్తి పరస్పర బహిష్కరణలు జరిగాయి.

తర్వాత కొంతకాలానికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు లెనినిస్టు) ప్రజాప్రతిఘటన రాష్ట్ర కార్యదర్శి పురుషోత్తమరాజు మరణించగా సత్యమూర్తి ఆ పార్టీలో చేరి రాష్ట్ర కార్యదర్శి అయి కొంతకాలం అజ్ఞాతవాసంలో ఉన్నారు. నయావలస సిద్ధాంతాన్ని వదులుకుని మళ్లీ అర్ధభూస్వామ్య, అర్ధవలస సిద్ధాంతాన్ని నమ్ముతున్నట్టు ఎక్కడా రాయలేదు గాని ఒక మార్క్సిస్టు లెనినిస్టు పార్టీకి నాయకత్వం వహించడమంటే అర్థం అదే. మరొకవైపు ఈ కాలమంతా కూడ అంబేద్కర్, పూలే, మార్క్స్ లను కలపాలనే ఆలోచన ప్రకటిస్తూ వచ్చారు. ఆ దిశలో కూడ ప్రకటనలు తప్ప, ఆయన నిర్దిష్టంగా, వివరంగా చేసిన రచనగానీ, ఆచరణగానీ ఏమీ లేదు. ప్రజాప్రతిఘటన నుంచి బైటికి వచ్చాక మళ్లీ పూర్తి దళిత సిద్ధాంతకర్తగా మారి రంగనాయకమ్మ రాసిన 'దళిత సమస్య పరిష్కారానికి బుద్ధుడు చాలడు, అంబేద్కర్ చాలడు, మార్క్స్ కావాలి' పుస్తకానికి ఖండనగా 'అంబేద్కర్ సూర్యుడు' పుస్తకం రాశారు. ఈ దశలో ఆయన దళిత కవిత్వం అని చెప్పుకున్న కవితలు కొన్ని, సామ్రాజ్యవాద వ్యతిరేక కవితలు కొన్ని రాశారు. వాటిలో ఒకటి రెండు దళిత కవితలలో ఆయన పాత కవితాశక్తి కనబడుతుంది గాని మిగతావి అంత శక్తిమంతంగా రాలేదు.

అప్పుడే ఆయన అభిమానులు కొందరు శివసాగర్ సమగ్ర కవితా సంకలనం (1968-2004) తేవడానికి ప్రయత్నించినపుడు ఆయన చాల కవితలకు కొత్తగా నోట్స్ రాశారు. ఆ నోట్స్, ఆ పుస్తకం తయారయిన తీరు చూస్తే కనీసం రెండు డజన్ల చారిత్రక అవాస్తవాలు, తేదీల, పేర్ల తప్పులతో ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియని స్థితికి, తన ఊహలనే, అపోహలనే, భ్రమలనే నిజాలుగా నమ్మే స్థితికి చేరుకున్నారని అర్థమవుతుంది.

అప్పటికే ఆయన నోట తమ మాటలు పెట్టి, ఆయన అపోహలను, భ్రమలను నిజాలని నమ్మిస్తూ తద్వారా విప్లవోద్యమం మీద విషం చల్లదలచుకున్న రచయితలు, దళితవాదనాయకులు, సంచలనాల కోసం ఎంతకైనా దిగజారగల పాత్రికేయులు ఆయనను తమ ఆయుధంగా వాడుకుంటున్నారు. ఆ క్రమంలోనే ఆయననుంచి ఎన్నో హాస్యాస్పదమైన, విప్లవవ్యతిరేకమైన, విరసం మీద ద్వేషం కక్కే ప్రకటనలు వెలువడ్డాయి. ప్రభుత్వంతో విప్లవకారుల చర్చల చరిత్రాత్మకమైన పరిణామం నేపథ్యంలో మొగిలిచర్లలో అపూర్వమైన బహిరంగసభ జరుగుతుండగా సరిగ్గా అదే సమయానికి ఒక

పాలకవర్గ టివి ఛానల్ ఆయనను కూచోబెట్టి విప్లవోద్యమం మీద దుర్మార్గమైన విషప్రచారపు నిందలు ప్రసారం చేసింది. చర్చల ప్రాతిపదికగా కుదిరిన ఒప్పందంలో ఒక అంశానికి వక్రభాష్యం చెపుతూ పార్టీ రివిజనిజంలోకి వెళ్లిందని, సాయుధపోరాటం వదిలేసిందనీ ఆయన ఆరోపించారు. తాను కేంద్ర కమిటీ కార్యదర్శిగా పనిచేసిన పీపుల్స్ వార్ - మావోయిస్టు పార్టీలో పూర్తికాలం విప్లవకారులకు, అజ్ఞాతజీవితంలో ఉన్నవారికి మాత్రమే నాయకత్వ కమిటీలలో ప్రవేశం ఉంటుందనే చిన్న విషయం కూడ తెలియనట్టుగా, మరచిపోయినట్టుగా బయటి జీవితంలోని వ్యక్తులకు కేంద్ర కమిటీ సభ్యత్వం ఇవ్వబోతుంటే మరెవరో అడ్డుపడ్డారని హాస్యాస్పదమైన వ్యాఖ్యలు చేశారు. 2005లో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్ పై దాడిలో ప్రమాదవశాత్తూ సబ్ ఇనస్పెక్టర్ తల్లి చనిపోయినప్పుడు అసలు మావోయిస్టు పార్టీ విప్లవపార్టీయే కాదనీ, టెర్రరిస్టులని రుజువైందనీ అన్నారు. ఎవరైనా ఇల్లు వదిలేసి వచ్చి తుపాకి పట్టుకోదలచుకుంటే చాలు వారిని చేర్చుకుంటున్నారనీ, నాయకులకే సిద్ధాంతం తెలియదనీ అన్నారు. చివరికి 2006లో రాష్ట్ర కమిటీ కార్యదర్శి కా. మాధవ్ ఎన్ కౌంటర్ సమయంలో కా. రామకృష్ణ నల్లమలలో లేకపోవడం బ్రాహ్మణ కుట్ర అని, కావాలనే దళిత బహుజన నాయకులను ముందుకు తోసి అగ్రవర్ణ నాయకులు పక్కకు తప్పుకుంటున్నారని అన్నారు.

విరసం - శివసాగర్ సంబంధం

శివసాగర్ రచనల గురించి, విరసంతో ఆయన సంబంధం గురించి కూడ ఇష్టారాజ్యంగా అబద్ధాలు, అర్ధసత్యాలు, ఊహలు చలామణీలోకి వస్తున్నాయి గనుక ఆ చరిత్రను ఉన్నది ఉన్నట్టుగా చెప్పవలసి ఉంది.

విప్లవ రచయితల సంఘం ఏర్పడిన 1970 జూలై 4 నాటికి 'విప్లవకవులు' పేరుతో, పి. కిషన్ రావు ప్రచురణకర్తగా వెలువడిన మార్చ్ కవితాసంకలనం ముఖచిత్రం పైననే 'ప్రజను సాయుధం చేస్తున్న రివల్యూషనరీ నేడు కవి' అనే వాక్యాలతో వెలువడింది. అవి శివసాగర్ వాక్యాలే. మార్చ్ లో కవులెవరి పేర్లు లేవు గాని శివసాగర్ రాసిన రెండు కవితలు (మైక్రోస్కోపిక్, లెనిన్! నా లెనిన్!) అందులో ఉన్నాయి.

ఆ తర్వాత విరసం మొదటి మహాసభలకు విరసం తొలి ప్రచురణగా కె వి రమణారెడ్డి సంపాదకత్వంలో వెలువడిన ఝంఝ కవితా సంకలనంలో నరుడో! భాస్కరుడా! అచ్చయింది. ఆ పుస్తకం ప్రూఫులు దిద్దడం దగ్గరినుంచి అచ్చుపని అంతా మద్రాసులో శ్రీశ్రీ నిర్వహించాడని, ఆయన ఆ పుస్తకాల కట్టలు పట్టుకుని వస్తూ ఖమ్మం రైల్వే స్టేషన్ లో నరుడో! భాస్కరుడా! పాడుతూనే దిగాడని, అది విప్లవకవిత్వం అనుసరించవలసిన పాటకు ట్రెండ్ సెట్టర్ అయిందని ఇప్పటికే చాలచోట్ల చాలమంది రాసి ఉన్నారు. (నిజానికి ఇది కూడ ఒక అతిశయోక్తే. విప్లవ సందేశాన్ని అందించడంలో పాట ప్రాముఖ్యత తెలంగాణ సాయుధ పోరాటంలోనే తెలిసి వచ్చింది. శ్రీకాకుళ విప్లవోద్యమంలో వెంపటాపు సత్యం, సుబ్బారావు పాణిగ్రాహి మాత్రమే కాక కనీసం మరొక డజను మంది పాటలు రాసినవారున్నారని శంఖారావం వంటి సంకలనాలు చూస్తే తెలుస్తుంది. అయినా ప్రతిభావంతమైన పాటల రచయితగా సత్యమూర్తికి ట్రెండ్ సెట్టర్ అనే మాట వస్తే తప్పు పట్టవలసిందేమీ లేదు).

ఆ తర్వాత ఆయన కవితలు, గేయాలు సృజనలో దాదాపు ప్రతినెలా అచ్చవుతూ వచ్చాయి. 1972 అక్టోబర్ లో గుంటూరులో జరిగిన విరసం మూడవ మహాసభల నాటికి ఆయన కవితా సంపుటం గెరిల్లా సృజన ప్రచురణగా వెలువడింది. ఇవాళ చాలమంది శివసాగరే సత్యమూర్తి అని తమకు అప్పటికి తెలియదని, 1978 దాకా తెలియదని రాస్తున్నారు గాని, 1971 నాటికే రెంజిం, శివుడు, శివసాగర్, నటరాజమూర్తి, గంగాధర్, పార్వతి వంటి అనేక పేర్లతో వెలువడిన కవితలన్నీ సత్యమూర్తి రచనలని విప్లవాభిమానులందరికీ బహిరంగ రహస్యమే. గెరిల్లా ముందుమాటలో ఆ మాటనే వరవరరావు 'ఇవన్నీ ఒక్కరే రాసారన్నంత విప్లవ సత్యమూర్తిత్వం ఏకసూత్రతను సాధిస్తున్నది' అని సత్యమూర్తి అని తెలిసేట్టుగా రాశారు. గెరిల్లాలో కవితలు దాదాపు పది పేర్లతో అచ్చయినప్పటికీ అవన్నీ ఒక్కరివే అని అందరికీ తెలుసు గనుకనే శివసాగర్ కు గౌరవ సభ్యత్వం ఇవ్వాలని గుంటూరు/తెనాలి సర్వ సభ్య సమావేశంలో శ్రీశ్రీ ప్రతిపాదిస్తే ఏకగ్రీవ ఆమోదం దొరికింది.

కొద్ది నెలలలోనే ఆయన మిత్రద్రోహం చేత శత్రు చేజిక్కగా ఖైదునుంచి రాసి, సృజనలో అచ్చయిన కవితలు, పాటలతో ఆయన రెండో సంపుటం 'జనం ఊపిరితో....' సృజన ప్రచురణగా 1974 జనవరిలో (విరసం కర్నూలు సభలకు) వెలువడింది. ఎమర్జెన్సీ అనంతరం విడుదలయ్యాక ఆయన షరతులతో కూడిన బెయిల్ వల్ల చీరాల మహాసభలకు (1978 ఏప్రిల్ 29-మే1) రాలేక పోతున్నానని సందేశం పంపారు. ఆ సందేశం అరుణతారలో అచ్చయింది. 1979 జనవరిలో వరంగల్ లో జరిగిన విరసం సాహిత్య పాఠశాలకు హాజరయి, సర్వసభ్య సమావేశంలో కూడ పాల్గొని గౌరవ సభ్యత్వం అనేది వద్దని తనను సభ్యుడిగా చూడాలని కోరారు. ఆ సంవత్సరమే తిరుపతిలో జరిగిన విరసం మహాసభలలో పాల్గొన్నారు.

ఆ తర్వాత కొంతకాలానికే ఆయన మళ్లీ అజ్ఞాతజీవితానికి వెళ్లిపోయారు. 1980లో విరసం దశాబ్ది సభల నాటికి పది వసంతాలు పేరుతో కవితాసంపుటం రావాలని కోరుకున్నారు గాని అది జరగలేదు. 1983లో విజయవాడ విరసం సాహిత్య పాఠశాల సందర్భంగా సృజన ప్రచురణగా అప్పటివరకూ వెలువడిన రెండు సంపుటాలు, వెలువడకుండా ఉండిపోయిన పది వసంతాలు కలిపి సమగ్రంగా 'ఉద్యమం నెలబాలుడు' అచ్చయింది. 1985లో గద్వాల విరసం సాహిత్య పాఠశాల సందర్భంగా శివసాగర్ జైలు డైరీ (1976-77లలో విశాఖపట్నం, ముషీరాబాద్, వరంగల్ జైళ్లలో శివసాగర్ రాసుకున్న ఆరునెలల జైలు డైరీ) సృజన ప్రచురణగా వెలువడింది. అప్పటికే ఆయనకు పార్టీతో ఘర్షణ ప్రారంభమైనప్పటికీ విరసం రచయితలతో సంబంధాలు కొనసాగాయి. 1990 జనవరిలో హైదరాబాదులో జరిగిన విరసం మహాసభలకు ఏ ముందస్తు సమాచారం లేకుండా హఠాత్తుగా వచ్చారు. అప్పటికింకా అజ్ఞాత

జీవితంలోనే ఉన్నందువల్ల, సభల ప్రాంగణంలో పత్రికాసమావేశం ఏర్పాటు చేసి విరసంకు సంబంధంలేని విషయాలు, వివాదాలు చర్చిస్తున్నందువల్ల సభ్యులలో అసహనం పెల్లుబికింది. అప్పటికే ఆయన ఉదయం ఇంటర్వ్యూలో విప్లవోద్యమం మీద దుమ్మెత్తిపోసి ఉన్నందువల్ల విప్లవ సానుభూతిపరులు ఆయనపై ఆగ్రహంతో ఉన్నారు. విప్లవోద్యమం మీద 1985-89 తీవ్ర నిర్బంధం నుంచి బయటపడి సభలకు వచ్చిన విప్లవాభిమానులు ఆయన ఉద్యమం నెలబాలుడు కవితనే ఆయనకు వినిపించారు. ఆయన ఏ ద్రోహం గురించి రాశాడో అదే ద్రోహానికి ఆయన పాల్పడ్డాడని విమర్శించారు. తాము దారుణనిర్బంధాన్ని అనుభవిస్తున్న సమయంలో ఆయన ఉద్యమంలో నిర్వహించినపాత్ర మీద ఆగ్రహంతో ఆ విమర్శలు పరుషంగా కూడ సాగాయి. కాని ఆ విమర్శకులను అక్కడినుంచి విరసం సభ్యులే దూరం పంపారని ఆయనే అప్పుడే ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ఇవన్నీ చాల వివరంగా 1990 ఫిబ్రవరి అరుణతార సంచికలో వి. చెంచయ్య రాశారు.

ఆ తర్వాత ఆయనతో ఇంటర్వ్యూలు చేయడం, తమకు విరసం పట్ల, విప్లవోద్యమం పట్ల ఉన్న వ్యతిరేకతను ఆయన నోట పెట్టడం కొంతమంది పత్రికా విలేకరులకు, రచయితలకు అలవాటయింది. విప్లవోద్యమంతో, విరసంతో పేచీలు, ఘర్షణలు ఉన్నవారందరికీ సత్యమూర్తి ఒక ఆయుధంగా అందుబాటులోకి వచ్చారు.

విరసం సభల తర్వాత నెల తిరగకుండానే ఆంధ్రజ్యోతి వారపత్రికలో ఆయన ఇంటర్వ్యూ మొదలై ఆరువారాల పాటు అచ్చయింది. ఆ ఇంటర్వ్యూలో ఆయన విరసం మీద, విప్లవ కవిత్వం మీద, విరసం నాయకుల మీద అబద్ధాలతో, అభాండాలతో తన అక్కసు వెళ్లగక్కారు. ఆ ఇంటర్వ్యూ చివరి విడతలోనే 'ప్రతి అక్షరమూ అసత్యమో, అర్ధసత్యమో నిండిన సత్యమూర్తి ప్రవచనాలను వివరంగా ఖండించాలంటే పెద్ద గ్రంథమే అవుతుంది... ఈ ఇంటర్వ్యూ ద్వారా సత్యమూర్తి తాను అసత్యమూర్తినని సర్టిఫికెట్ ఇచ్చుకుంటున్నాడు' అని ఎన్ వేణుగోపాల్ (విజయవాడ), '...శివసాగర్ ఇంటర్వ్యూ నాలుగు వారాలు గడిచేసరికి ఆయన నుంచి అటువంటి నిర్మాణాత్మక విమర్శ ఆశించగూడదని స్పష్టం అయింది. ఆయనది విలువల పోరాటం కాదనీ, వ్యక్తిగత పోరాటమనీ బలంగా అనిపిస్తున్నది. విరసం విలువలకూ, శివసాగర్ విలువలకూ ఏమీ తేడా కనిపించడం లేదు... విరసం సంస్థాగత వ్యవహారాలతో సహా అన్నీ చెప్పేస్తుంటే, నిర్నిబంధంగా మాట్లాడే స్వేచ్ఛను ప్రబోధిస్తున్నాడనుకొన్నాను కానీ ఆ స్వేచ్ఛ ఇంత బాధ్యతారహితంగా ఉంటుందనుకోలేదు...' అని కె. శ్రీనివాస్ (హైదరాబాద్) ప్రతిస్పందించారు.

ఆయన అలా విరసం వ్యతిరేకతను, విప్లవ వ్యతిరేకతను బహిరంగంగా ప్రకటిస్తున్నప్పటికీ విరసం ఆయనతో చర్చా పద్ధతిని, స్నేహసంబంధాన్ని కొనసాగించింది. ఇన్ని గొడవల తర్వాతనే 1990 సెప్టెంబర్ లో ఆయన నాలుగో కవితాసంపుటం నెలవంక విరసం సిటీయూనిట్ ప్రచురణగా వచ్చింది. 1991లో గుడివాడలో జరిగిన విరసం సాహిత్య పాఠశాలకు ఆయన హాజరు కాలేదు గాని, 1992లో గుంటూరు మహాసభల ప్రారంభదినానే దినపత్రికలకు 'విరసం ఆలయంలో ఈ అంటరానివానికి ప్రవేశం ఉందో లేదో' అనే రెచ్చగొట్టే వ్యాఖ్యతో ఇంటర్వ్యూ ఇచ్చారు. అయినప్పటికీ ఆయన నిరాటంకంగానే ఆ సభలకు హాజరయ్యారు. ఒక పుస్తకావిష్కరణ కూడ చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు. వేదిక మీదినుంచి నరుడో! భాస్కరుడా! పాడారు. ఆ తర్వాత సర్వసభ్య సమావేశంలో తనపై వచ్చిన విమర్శలకు, ప్రశ్నలకు జవాబివ్వలేక 'మీరేమైనా చేసుకోండి' అని వెళ్లిపోయారు. అయినా సర్వసభ్య సమావేశం ఆయనకు ఓపికగా ఉత్తరాలు రాసింది. చివరికి 1992 మే లో 'విరసానికి శివసాగర్ బహిరంగ రాజీనామా' అని ఆయన పత్రికాముఖంగా ప్రకటించారు. 'విరసం మరణించింది' అన్నారు.

1995 మే22న ఆంధ్రజ్యోతిలో అచ్చయిన ఇంటర్వ్యూలో 'ఉద్యమాన్ని సమీక్షించుకుని, ఉద్యమం నుంచి గుణపాఠాలు నేర్చుకుని, పురోగమించడానికి కావలసిన వ్యూహరచనను విరసం రూపొందించుకోలేకపోయింది. విరసం ఏ ఉద్యమాన్నయితే కీర్తించిందో ఆ ఉద్యమం బలహీనపడటంతో విరసం కూడ బలహీనపడింది... చివరకు విరసం మరణించింది' అన్నారు.

అంటే చాల మంది అనుకుంటున్నట్టు విప్లవపార్టీ చర్య తీసుకోగానే విరసం కూడ చర్య తీసుకోలేదు, పార్టీ చర్య తర్వాత కనీసం ఐదు సంవత్సరాలు ఆయన విరసంలో కొనసాగారు. ఆయన సభ్యుడుగా ఉన్నప్పుడూ, బైటికి వెళ్లాక కూడ ఆయనతో విరసం స్నేహపూర్వక సంబంధాన్నే కొనసాగించింది. ఆయన ఎన్ని నిందలూ దుర్భాషలూ ఆరోపణలూ విషప్రచారాలూ గుప్పించినా, సంస్థ ఓపికగా, నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తూ వచ్చింది. ఆ తర్వాత రెండు సంవత్సరాలకు గద్దర్ మీద హత్యాప్రయత్నం జరిగినప్పుడు కూడ ఇతర సంస్థలతో పాటు విరసం చొరవతో ఏర్పడిన గద్దర్ పై హత్యాప్రయత్న వ్యతిరేక పోరాట కమిటీకి సత్యమూర్తే అధ్యక్షుడయారు.

ఈ కాలమంతటిలోనూ సత్యమూర్తి ప్రకటనలకు విరసం నాయకత్వం ఎప్పటికప్పుడు జవాబులు చెపుతూవచ్చింది. ఇవాళ ఎవరూ ఏమీ కొత్తగా కల్పించనక్కరలేదు. ఉన్నవాటిని మూసిపెట్టనక్కరలేదు. ఉదయం, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, సుప్రభాతం వంటి పత్రికలలో అచ్చయిన సత్యమూర్తి ఇంటర్వ్యూలు, వాటి మీద విరసం సభ్యులో, అభిమానులో ఎప్పటికప్పుడు రాసిన విమర్శలు ఉన్నాయి. అరుణతార ఫిబ్రవరి 1990, ఆగస్ట్ 1990, జూన్ 1992, జూలై 1992, మార్చ్ 1993, ఆగస్ట్ 1995 సంచికలలో అచ్చయిన వ్యాసాలు, నివేదికలు, ప్రకటనలు చదివితే సత్యమూర్తి సాగించిన విరసం వ్యతిరేక దూకుడు నిందాప్రచారం, దానిపట్ల విరసం వ్యవహరించిన ప్రజాస్వామిక, మర్యాదపూర్వక పద్ధతి తేటతెల్లమవుతుంది.

ఇప్పుడు కొందరు రాస్తున్నట్టు ఆయన తన మీద పార్టీలో, విరసంలో కుల వివక్ష అమలయిందనే మాట కనీసం 1992 కు ముందు ఒక్క చోట కూడ అనలేదు. 1984-86 మధ్య పార్టీలో ఆయన సాగించిన అంతర్గత చర్చ కూడ కులం మీద అని కొందరు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కాని ఆనాటి వందలాది పేజీల డాక్యుమెంట్లలో ఆయన ఒక్కచోట కూడ ఆ ప్రస్తావన తేలేదు. కులం

వ్యాసం

సత్యమూర్తి దళితోద్యమ ప్రయాణం

- పాణి

నేను కవిత్వం, కథలు రాస్తుంటానని తెలుసుకొని 1991లో పీపుల్స్‌వార్ రాయలసీమ నాయకుడు లింగమూర్తి నన్ను వెతుక్కుంటూ మా ఇంటికి వచ్చాడు. అప్పట్లో నేను రాస్తుండిన వెర్రిమొర్రి కవిత్వం చదివి బాగుంది.. బాగుంది.. అని మెచ్చుకున్నాడు. నా దగ్గర ఉద్యమం నెలబాలుడు పుస్తకాన్ని చూసి శివసాగర్ కవిత్వం గురించి చాలా గొప్పగా మాట్లాడాడు. కవిత్వం అంటే ఇలా ఉండాలని, ఇలా రాయాలని ఆయన పరోక్షంగా చెప్పాడని నాకు అర్థమైంది. (అలా రాయడం అందరి వల్లా అయ్యే పని కాదని తెలియడమేగాక, అప్పటిదాకా రాస్తుండిన పద్ధతిలో రాయకూడదని కూడా నిర్ణయించుకున్నాను)

ఆ రోజు కాసేపు నాతో మాట్లాడేసి, ఆ తర్వాత ఆయన ఓ అరగంటపాటు ఉద్యమం నెలబాలుడి పేజీలు అలా తిప్పేస్తుండిపోయాడు. అప్పుడు ఆయన కళ్ళలో మెరుపు నాకు అట్లాగే గుర్తుండిపోయింది.

ఆ తర్వాత ఎప్పుడో నల్లమలలో ఓ వెన్నెల రాత్రి కలిసి నడుస్తూ అలసటతో మధ్యలో ఆగాం. వెన్నెల్లోకి చిన్నగా గొంతు విప్పి వెన్నెలా.. వెన్నెలా.. శత్రు శిబిరమునైన.. అనే శివసాగర్ పాట పాడాడు. ఆ గొంతులోని శివసాగర్ కవితా లాలనత నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

అవి పార్టీలో కెవిఎస్ సంక్షోభం నడుస్తున్న రోజులు. కాబట్టి సత్యమూర్తి ప్రస్తావన కూడా వచ్చింది. 'ఎస్ఎం ద్రోహి. పార్టీలో ముఠాలు కట్టి చీల్చాలని చూసిండు. అందుకే మనం బైటికి తోసినం..' అని శివసాగర్ కవితాభిమాని అయిన లింగమూర్తి ఎస్ఎం గురించి నికచ్చిగా, కఠినంగా అన్నాడు. శివసాగర్ కవిత్వం గురించి మాట్లాడేటప్పుడు ఎస్ఎం గురించి ప్రస్తావన కూడా ఆయన తీసుకొని వచ్చేవాడు కాదు. అందువల్లనే కావచ్చు. నేను గుంటూరు సభల్లో విరసంలో చేరినప్పుడు తొలిసారి శివసాగర్‌ను చూడడం, సభలయ్యాక సర్వసభ్య సమావేశంలో ఆయన గురించి తెల్లారేదాకా చర్చ జరగడం, ఆయన సమావేశాన్ని వాకౌట్ చేసి వెళ్లిపోవడం, ఆ తర్వాత విరసం ఆయన్ను బహిష్కరిస్తూ తీర్మానం చేయడం.. ఇలాంటివి ఎన్ని జరిగినా ఆయన కవిత్వం అంటే మోజు తీరలేదు. అప్పటికీ ఇప్పటికీ శివసాగర్ కవిత్వం అనేక మందిలాగే గొప్ప విప్లవ కవిత్వ సౌందర్యానుభవం. కవిగా ఆయన స్థానం విప్లవ కవిత్వంలోనేగాక మొత్తంగా ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలోనే అజరామరం.

శివసాగర్ కవిత్వం గురించి ఎంతయినా రాయవచ్చు. ఇప్పటికి చాలా మంది రాసినా సమగ్ర అంచనాలు వచ్చాయని చెప్పడం కష్టమే. శివసాగర్ కంటే ముందే శ్రీకాకుళ పోరాటంలో విప్లవ కవిత్వం, ప్రత్యేకంగా పాట రూపుదిద్దుకున్నాయనే మాట ఎంత వాస్తవమో, ఆయన చేతిలోనే అవి ప్రామాణికంగా తయారయ్యాయనే మాట కూడా అంతే వాస్తవం. నిజానికి ఆయన తర్వాత విప్లవ పాటను ఎందరో వాగ్గేయకారులు చాలా ముందుకు తీసుకపోయారు. అయితే శివసాగర్ లేకుంటే ఈ ప్రయాణం ఇట్లా ఉండేదా? అనే ప్రశ్న చారిత్రక దృష్టి ఉన్నవారు ఎవరికైనా కలిగేదే. అట్లాగే ఆయన తర్వాత విప్లవ వచన కవిత్వం..' మొత్తంగానే తెలుగు కవిత్వం కూడా చాలా

గురించి గాని, తాను దళితుడు కావడం వల్లనే తనను తీసేశారని గాని ఆయన అప్పుడు మాత్రమే కాదు, 1991 దాకా కూడ అనలేదు. చివరికి 1991 నవంబర్ లో ఆయనే రాసి ప్రచురించిన వ్యవసాయ విప్లవంపై విమర్శ పుస్తకంలో ఎంతో అవకాశం ఉన్నప్పటికీ ఆయన కులం సమస్యను లేవనెత్తనేలేదు. 1992 తర్వాత ఒక వాతావరణంలో విప్లవ వ్యతిరేకుల పన్నాగాలలో పడి, ఈ ఆరోపణ తనకు ఎక్కువ మద్దతును ఇస్తుందని నమ్మి ఆయన ఆ అబద్ధాన్ని చెప్పడం ప్రారంభించారు. కొన్నాళ్లకు ఆయనే దాన్ని నమ్మడం కూడ ప్రారంభించారు.

శ్రీశ్రీ 1972లో 'నెహ్రూ జ్ఞాపకాలు' రాస్తే దానిమీద స్పందిస్తూ శివసాగర్ 'శ్రీశ్రీ జ్ఞాపకాలు' అని రాశారు. 'నిదురించే శవాలను/ వీపుతట్టి లేపకు/దిష్టిబొమ్మ ఊహలను/నీకవితలో మోయకు/.../కాలం కన్నెర్రజేసి/తోసేసిన వ్య(శ)క్తులపై/జాలి జాలి కన్నీళ్లతో/కాలు జారి తూలకు' అని ఆ కవితలో ఆయన రాసిన మాటలను ఇవాళ గుర్తు చేసుకోవలసి ఉంది.

మన కాలపు గొప్పకవి, ఈ దేశంలో విప్లవం ఏ మౌలికవర్గాలకు అవసరమో ఆ వర్గంలో పుట్టి, ఈ దేశ విప్లవపార్టీకి అత్యున్నత నాయకుడుగా ఎదిగిన విప్లవకారుడు రాజకీయ, సైద్ధాంతిక, తాత్విక దృక్పథంలో పొరపాట్ల వల్ల, విప్లవ వ్యతిరేక శక్తుల సహవాసం వల్ల ఎలా దిగజారిపోగలరో ఉదాహరణ శివసాగర్ – సత్యమూర్తి. ఆయన నిప్పులు చిమ్ముకుంటూ నింగికి ఎగిరారు. నెత్తురు కక్కుకుంటూ నేలకూ రాలిపోయారు. ఆయన నింగికి ఎగిరినప్పుడు అద్భుతంగా ప్రశంసించినదీ, తలకెత్తుకున్నది విప్లవశిబిరమే, నెత్తురు కక్కుకుంటూ ఆయన నేలకు రాలిపోతున్నప్పుడు బాధపడి, ఆయనను రక్షించడానికి ప్రయత్నించి, కన్నీళ్లు కార్చినదీ విప్లవశిబిరమే. ఆ రాలిపోవడం ఎప్పుడో ఇరవై ఏళ్ల కిందనే జరిగిపోయింది. ఆ రాలిపోవడాన్నే నింగికి ఎగరడంగా ఆయన చేత నమ్మించి, ఆయనను పక్కదారి పట్టించినవాళ్లు ఇవాళ ఏమి అంటున్నప్పటికీ, ఆయన విప్లవ జీవితాన్ని, విప్లవ కవిత్వాన్ని విప్లవోద్యమం మరచిపోదు. ఆయననుంచి మంచికీ చెడుకూ కూడ పాఠాలు తీసుకోవలసే ఉంది.

కొత్త పోకడలు పోయాయి. అంటే.. శివసాగర్ కూడా ఆధునిక తెలుగు కవిత్వ పరిణామంలో భాగంగా ఆవిర్భవించి, దాన్ని అతి ముఖ్యమైన మలుపు తిప్పారు. అది ఎలాంటిదంటే.. అలా తలెత్తి కవిత్వ ప్రపంచంలోకి చూస్తే శివసాగర్ అనే కవి శిఖరం నేటికీ జాజ్వల్యమానంగా కనిపిస్తుంటుంది. కవిగా ఆయన ముద్ర ఆయనదే అని చెప్పదగిన ప్రత్యేకత ఆయనది.

కానీ ఆలోచనాపరుడిగా సత్యమూర్తి గురించి మాట్లాడాల్సి ఉంది. ఆయన విప్లవోద్యమంలోఉన్న రోజుల్లో వ్యక్తిగా ఏం ఆలోచించారో చెప్పడానికి రాత రూపంలో ఆధారాలేమీ లేనట్టే. మొత్తంగా ఆనాటి ఉద్యమ ఆలోచనలన్నింటా ఆయన మేధ, ఆచరణ కలగలసి ఉంటాయి. ఆయన కవి కాబట్టి ఆ కాలంలోని ఆయన ఆలోచనలన్నీ కవిత్వంగా వ్యక్తమయ్యాయి. విప్లవోద్యమం నుంచి బైటికి వచ్చాక ఆయన రాసిన వ్యాసాల్లో వ్యక్తిగా ఆయన చేసిన కొత్త ఆలోచనలు కనిపిస్తాయి. అందులో కొన్ని విప్లవోద్యమం గురించి, మరికొన్ని ఆయన దళిత ఉద్యమ ప్రయాణాన్ని సూచిస్తాయి.

ముఖ్యంగా ఆయన ఆ కాలంలో ఎదురీత పత్రికలో చాలా వ్యాసాలు రాశారు. వాటిలో మూడు నాలుగు రకాలు కనిపిస్తాయి. మావో శతజయంతి సందర్భంగా మావో ఆలోచనా విధానం గురించి సీరియల్ వ్యాసాలు, భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రకు సంబంధించిన వ్యాసాల పరంపర, అంబేద్కర్, కుల వర్గ పోరాటాలపై కొన్ని వ్యాసాలు, తూర్పు యూరోప్ పరిణామాలపై విశ్లేషణ, హిందుత్వ, నూతన ఆర్థిక విధానాలు, సమకాలీన రాజకీయ పరిణామాల విశ్లేషణ, దళితులపై దాడులు-దళిత ఉద్యమాలపై నివేదికలు రాశారు. ఇవిగాక పదునైన వ్యంగ రచనలు గిరీశం పేరుతో రాశారు. అంటే సైద్ధాంతిక స్వభావం ఉన్న రచనలు కొన్ని, చరిత్రకు సంబంధించినవి కొన్ని, సమకాలీన పరిణామాలపై రాజకీయ రచనలు, నివేదికలు, వ్యంగ్య రచనలు అని స్థూలంగా విభజించుకోవచ్చు.

వీటిలో చాలా వరకు పత్రిక అవసరాల కోసం, కార్యకర్తలను ఎడ్యుకేట్ చేయడం కోసం, సమాచారం అందివ్వడం కోసం రాసినవే. ఉద్యమాలను రిపోర్టు చేస్తూ తద్వారా పాఠకులకు ప్రేరణ ఇవ్వడం కోసమే మరికొన్ని రాశాడు. ఇవన్నీ ప్రధానంగా తక్షణ అవసరం తీర్చగలిగేవి మాత్రమే. ఇప్పుడు పెద్దగా వాటి నుంచి నేర్చుకొనేది ఏమీ ఉండకపోవచ్చు. ఉద్యమాల్లో ఏ రచయితకైనా, నాయకుడికైనా ఈ పరిమితి తప్పదు. ఇట్లాంటివి పోను ఆయన దళిత ఉద్యమ ప్రస్థానాన్ని తెలియజేసే ముఖ్యమైన రచనలు రెండు మూడు ఉంటాయోమో. అంబేద్కర్ వ్యూహాత్మక దృక్పథం, విప్లవోద్యమం-కుల సమస్య అనే చిన్న వ్యాసాలు మాత్రమే ఇప్పటికీ చర్చకు పనికి వస్తాయి. వీటిలో కొంచెం సిద్ధాంత తలాన్ని స్పృశించారు. అంబేద్కర్ వ్యూహాత్మక దృక్పథం అనే వ్యాసం ఎంఎల్ సెంటర్ తరపున రాశారు. ఆ రకంగా దానికి ప్రాధాన్యత ఉంది. ఇప్పటికీ మార్క్సిజం వైపు నుంచి వర్గ కుల వాదన చేస్తున్న వాళ్ల ఆలోచనలు స్థూలంగా అందులో కనిపిస్తాయి. ఎదురీత నుంచి వెళ్లిపోయాక అంబేద్కర్ సూర్యుడు తప్ప ఇవ్వాళ్టికీ చర్చించుకోడానికి ఉపయోగపడేవి పెద్దగా రాసినట్టు లేదు.

2

ఎవరైనా మరణించినప్పుడు మంచి మాటలే చెప్పాలనుకోవడం సాంప్రదాయం. అయితే సామాజిక జీవి అయిన ఆ వ్యక్తికి సంబంధించిన మంచి చెడ్డలు, ఆలోచనలు, ఆచరణలు శాస్త్రీయంగా ఉన్నాయా లేదా అనే చర్చ అంతా సామాజికమే. అయినా మరణించినవారి గురించి మంచి మాత్రమే మాట్లాడుకోవాలనే సంప్రదాయం శృతి మీరి పొగడ్తలు మాత్రమే మాట్లాడుకోవడంగా మన వ్యవహారంలో మిగిలిపోయింది. ఈ మాట కూడా అందరి విషయంలో అన్ని సందర్భాల్లో పాటిస్తారనే నమ్మకం కూడా లేదు. ఎందుకంటే అది కేవలం సెంటిమెంట్ కాబట్టి. తమకు ఇష్టమైనవాళ్ళలోని ఇష్టమైన మంచినే మాట్లాడుకుంటూ ఉంటారు. మరి కొందరైతే పనిలో పనిగా చనిపోయిన వ్యక్తిని అడ్డం పెట్టుకొని తాము వ్యతిరేకించే.. ద్వేషించే, వాటికి సంబంధించిన పాత అకౌంట్స్ సెటిల్ చేసుకుంటారు. ఇందులో ఆరాధనకు తోడు గుడ్డి వ్యతిరేకత జమవుతుంది. కాబట్టి భక్తి తాలూకూ ఉద్వేగం, కవితాత్మక వర్ణన..; ద్వేషం ఉంటాయి. అందువల్ల చరిత్రతో, వాస్తవాలతో సంబంధం లేని ఆరోపణలు, అబద్ధాలు తారా స్థాయికి చేరుకుంటాయి. సరిగ్గా మరణానంతరం శివసాగర్‌ను, ఎస్ఎంను అడ్డం పెట్టుకొని ఆనాటి పీపుల్స్‌వార్‌ను, విరసంను, మొత్తంగా విప్లవోద్యమాన్ని చాలా మంది దుమ్మెత్తి పోశారు. కొంచెం సిద్ధాంత భాష వచ్చినవాళ్ళయితే మార్క్సిజం గురించి కూడా తోచిందంతా రాసేశారు.

శివసాగర్, ఎస్ఎం విప్లవోద్యమంలో, దళిత ఉద్యమంలో నిర్వహించిన సానుకూల పాత్రను, దాని గురించిన విశ్లేషణలను సదా స్వాగతించవలసిందే. ఆ పని చాలా లోతుగా చేయవలసి ఉంది. అట్లాగే వివాదాస్పద విషయాలను, చర్చనీయాంశాలను కూడా ఇది ఆయన మరణ సందర్భమే అయినా విస్పష్టంగా మాట్లాడుకోవాల్సిందే. వెనుకాడనవసరం లేదు. నిర్మొహమాటంగా అంచనా వేయవలసిందే.

అట్లాగాక, 'ఆయన కవిత్వం గురించే పులకించిపోదాం.. రాజకీయాల జోలి మనకెందుకు? అది వేరే తలానికి చెందినది గదా?' అనే సుద్దులుకూడా ఎవరైనా చెప్పవచ్చు. ఈ వాదన శివసాగర్‌కవితలోనిమౌలిక పునాదిని తిరస్కరిస్తుంది.. ఆయన విప్లవోద్యమ ఆచరణలో భాగంగా కవిత్వం రాశారు. దళిత కవిత్వం కూడా దళిత ఉద్యమ ఆచరణలోంచే రాశారు. కాబట్టి ఆయన కవిత్వానికే పరిమితం కావడమంటే ఆయనలోని కోర్‌ను వదిలేసి రూప సంబంధమైన చర్చ చేసినట్టవుతుంది. ఆయన కవిత్వమంతా రాజకీయ సంవాద కవిత్వం. విప్లవోద్యమంలోని వేర్వేరు పార్టీల మధ్య జరిగిన వాదనలు, ఆయన ఉన్న నిర్మాణంలో జరిగిన చర్చలు, మొత్తంగా విప్లవోద్యమ సంక్షోభాలు, వికాసాలు, విశ్వాసాలు ఆయన కవిత్వం. కాబట్టి అది రాజకీయ నిర్మాణ ఉద్యమ సంబంధమైనది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటూనే ఎస్ఎంను అంచనా వేయాల్సి ఉంటుంది. తెలుగు విప్లవోద్యమ, విప్లవ సాహిత్యోద్యమాలకు సంబంధించినంత వరకు ఈ పద్ధతి మొదటి నుంచీ ఉన్నదే. అది ఎస్ఎంకు కూడా వర్తించేదే.

పీపుల్స్‌వార్ నుంచి, విరసం నుంచి బైటికి వెళ్ళిపోయాక ఎస్ఎం

చేసిన ఆలోచనలు, సాగించిన ప్రయాణం ఆయన ఒక్కడికి సంబంధించినవే కావు. విప్లవోద్యమ నిర్మాణాల నుంచి బైటికి వచ్చిన అనేక మందికి, విప్లవోద్యమ ప్రభావం నుంచి పుట్టుకొచ్చిన దళిత ఉద్యమ చరిత్ర గమనానికి సంబంధించిన విషయమిది. తెలుగు నేతల మీద మొదటి నుంచీ దళిత ఉద్యమ స్రవంతి ఉన్నప్పటికీ 1980ల నుంచి విప్లవోద్యమ ప్రవాహం నుంచి, ప్రభావం నుంచి దళిత ఉద్యమపాయ ఒకటి రూపొందింది. అప్పటి దళిత ఉద్యమ నాయకుల్లో, ఆలోచనాపరుల్లో చాలామంది నేరుగా విప్లవోద్యమంలో పని చేసినవారో, లేదా ఆ ఉద్యమ ప్రభావం నుంచి వచ్చినవారో కావడం ఒక ప్రత్యేకత. ఈ విస్తృత ఆవరణలో, నేపథ్యంలో భాగంగా ఎస్ఎంను చూడాలి. ఆ మొత్తం చరిత్రకు ఆయన మంచి ప్రతినిధి. వ్యక్తిగా ఆయన ఆలోచనల్లోని, ఆచరణలోని ప్రత్యేకతలను విమర్శించాల్సిన విషయాలను నిర్దిష్టంగా చూడాలంటే ఈ ఆవరణను, నేపథ్యాన్ని జాగ్రత్తగా దృష్టిలో పెట్టుకోవాలి. అక్కడి నుంచే మాట్లాడాలి. అందువల్ల ఎస్ఎం గురించి మాట్లాడుకునే వాటిలో కొన్నయినా విప్లవోద్యమ నేపథ్యంలో మొదలై వేర్వేరు ధోరణులతో కొనసాగుతున్న దళిత ఉద్యమం మొత్తానికి వర్తించే అవకాశం ఉంది.

3

ఎస్ఎం మరణానంతరం ఆయన గురించి మాట్లాడుతున్న వారంతా ఆయన దళిత ఉద్యమ ప్రస్థానాన్ని పీపుల్స్‌వార్ నుంచి బయటికి రావడంలోనే ఉందని అంటున్నారు. అడవిని మనుధర్మం ఆక్రమించినందువల్ల ఎస్ఎం బైటికి రావాల్సి వచ్చిందని కవిత్వం కూడా రాశారు. అభిప్రాయాలదేముంది? ఎవరు ఏ అభిప్రాయాలైనా ప్రకటించవచ్చు. వాటి గురించి ఏం మాట్లాడతాం? కానీ వాస్తవాలను అభిప్రాయాల్లోకి, అభిరుచుల్లోకి కుదించడం ఎవరి తరం కాదు. పీపుల్స్‌వార్ నుంచి బైటికి రావడంలోనే ఆయన దళిత స్పృహ ఉందనుకోవడం నిజం కాదు. నడచిన చరిత్రకు ఆధారాలుగా నిలిచిపోయిన రచనలు, సంఘటనల ఆధారంగా ఈ చర్చ చేయవచ్చు.

ఎస్ఎం బైటికి వచ్చాక 1990లో మార్క్సిస్టు లెనినిస్టు అధ్యయన ప్రచార కేంద్రం నెల్లూరు వారు ప్రచురించిన మార్క్సిజం లెనినిజం, మావో ఆలోచనా విధానం అరుణపతాకను సమున్నతంగా ఎగరేద్దాం, కెవిఎస్‌ను మార్క్సిస్టులు అడిగే పది ప్రశ్నలు అనే పుస్తకంలో కాగడాపట్టి వెతికినా కుల సమస్య అనే పదం కనిపించదు. అందులో ఉన్న 12 శీర్షికల్లో కుల సమస్య లేనే లేదు. విప్లవ పార్టీలో ఆయన నిజంగానే కులం గురించి చర్చించి ఉంటే అది తప్పక ఈ పుస్తకంలో ఉండేదే. ఆ పుస్తకంలో విప్లవోద్యమం ఆర్థిక వాదానికి గురైందని, అతివాదానికి గురైందని, ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు బర్తరఫ్ సందర్భంగా పార్టీ వైఖరి తప్పనీ, ప్రధానంగా మూడు ప్రపంచాల సిద్ధాంతం.. మొదలైనవి ఆయన ఆ పుస్తకంలో చర్చించారు. కెవిఎస్ రివిజనిస్టు పెడ ధోరణికి గురయ్యాడని నిరూపించేందుకు ప్రయత్నించారు. విప్లవోద్యమం ఆర్థికవాదానికి గురైందని, రివిజనిస్టు పెడ ధోరణికి గురైందని, ప్రజాసైన్యాన్ని నిర్మించలేదనే ఆరోపణలే ప్రధానం.

నిజానికి ఇవే అయితే ఎంత కాలమైనా చర్చించుకోవచ్చు. 1980లో పీపుల్స్‌వార్ ఏర్పడితే 1985 నాటికే ఈ విషయాల మీద నిర్ధారణ చేయగల ఆచరణ, అనుభవం.. పునస్సమీక్షకు అది తగిన సమయం కాదు. పైగా ఆ కాలమంతా రాష్ట్రమంతా పెద్ద ఎత్తున ప్రజా సంచలనాలు జరుగుతున్నాయి. విప్లవోద్యమం కెరటాలు కెరటాలుగా ఆంధ్రరాష్ట్రమంతా విస్తరిస్తోంది. పీపుల్స్‌వార్‌ను తీవ్రంగా వ్యతిరేకించేవారు కూడా ఆ కాలంలో పెద్ద ఎత్తున ప్రజాపంథా అమలైందని అంగీకరిస్తారు. ఆర్థిక సమస్యలపైనేగాక సాంఘిక, సాంస్కృతిక రంగాల్లో పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి. సైనికంగా కూడా అంతకముందుకంటే గణనీయమైన అనుభవం గడిస్తున్న కాలం అది. కాబట్టి ఆయన లేవదీసిన విమర్శకు అప్పటి ఉద్యమ స్థితిగతుల్లో ఏ రకమైన ప్రాధాన్యతా లేదు. సహజంగానే కమ్యూనిస్టు ఉద్యమాల్లో ఉండే అంతర్జాతీయ చర్చ తప్ప ఆయన మన ఉద్యమ భవిష్యత్తు గురించి అంత లోతైన సిద్ధాంత విషయాలు ఏవీ లేవదీయ లేదు.

నిజానికి ఆ పుస్తకాన్ని గాని, అంతకముందు ఉద్యమంలో రెండు పంథాల పేరుతో సాగిన వివాదంలో ఆయన డాక్యుమెంట్లుగాని మరోసారి చూస్తే 1980లో పార్టీ ఏర్పడ్డప్పటి మౌలిక అవగాహనను పూర్వపక్షం చేయగల.. లేదా ప్రత్యామ్నాయ పంథా అనదగిన బలం వాటిలో ఏమీ లేదని ఎవరికైనా తెలుస్తుంది. 1980 నాటి పార్టీ పత్రాల్లో ఉన్న అవగాహనా సాంద్రత.. పైన ఉదహరించిన ఎస్ఎం రచనలో, ఆయన ప్రవేశపెట్టిన అంతర్గత డాక్యుమెంట్లలో కనిపించదు.

ఈ ధోరణికి ఎస్ఎంను మాత్రమే బాధ్యుడ్ని చేయలేం. మన కమ్యూనిస్టు, విప్లవోద్యమ చరిత్రలో మౌలికమైన పేచీ ఏదీ లేకుండానే, కొత్త ప్రతిపాదన ఏదీ లేకుండానే సైద్ధాంతిక పోరాటాల పేరుతో, పంథాల మధ్య సంఘర్షణల పేరుతో పెద్ద ఎత్తున గొడవలు జరుగుతూ వచ్చాయి. రివిజనిజం నుంచి తెగతెంపులు చేసుకున్నప్పటి సంఘర్షణ మినహా మిగతా గొడవలకు ఆ ఘట్టం ముగిశాక ఏ ప్రాసంగికత లేదని చెప్పడం పెద్ద కష్టమేం కాదు. ఇప్పటికీ నక్సల్బరీకి ముందు కాలంలో రివిజనిజం నుండి బైటికి రావడానికి విప్లవకారులు చేసిన సంవాదాలను చూస్తే గొప్ప విప్లవోత్తేజం కలుగుతుంది. కేవలం ఉత్తేజం మాత్రమే కాదు, ఆ తర్వాతి రాజకీయ ఉద్యమ చరిత్రకు దారిచూపి, నడుస్తున్న చరిత్రతోపాటు సాగుతున్న లక్షణం దానిలో కనిపిస్తుంది. మిగతా వివాదాలకు, ఘర్షణలకు ఇది లేదు. దీనికి కారణాలేమిటో అందరూ ఆలోచించాల్సి ఉంటుంది. ఎస్ఎం పార్టీ నుంచి బైటికి వచ్చే సమయంలో, ఆ తర్వాత కొద్దికాలంపాటు చేసిన చర్చ అంతా ఇలాంటిదే.

విప్లవకారులకు అంతర్జాతీయ పరిస్థితులపై వైఖరి చాలా ముఖ్యమే అయినా మౌలికంగా విప్లవ మార్గంలో ఉన్నప్పుడు మూడు ప్రపంచాల సిద్ధాంతంలాంటి వాటి మీద రెండు పంథాల పోరాటమనేదాకా పోయి బహిష్కరణకు దారి తీయనవసరం లేదు. మొత్తంగానే ఆనాటి చర్చలో పిసరంత థీరిటికల్ విగర్ ఉన్న అంశం ఒక్కటి కూడా లేదని.. ఇప్పుడు అనిపించడమే కాదు, ఆనాటి పరిస్థితుల్లో కూడా లేదని ఎవరికైనా తెలుస్తుంది. మన ఉద్యమాల్లో ఇలాంటి చర్చలే చీలికలు దాకా వెళ్ళాయని గుర్తించగలిగితే భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది.

అంటే... అసలు విషయం కుల సమస్య ఎలాగూ కాదు, అంతర్జాతీయ వైఖరి అసలే కాదు. వేరే కారణాలున్నాయన్న మాట. కెవెస్ అరెస్టు తర్వాత నాయకత్వ బాధ్యతలు చేపట్టిన ఎస్ఎంకు రాజకీయ, నిర్మాణ, ఉద్యమ సంబంధమైన విషయాల్లో నిజంగానే సమస్యలు ఎదురై ఉంటాయి. వాటిని పరిష్కరించలేకపోవడం వల్ల, ఉద్యమానికి మార్గదర్శకం వహించి ముందుకు తీసుకపోలేకపోవడం వల్ల సహజంగానే నిర్మాణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. దాంతో నిర్మాణంలో ముఠాలు లేవదీశారు. అయినా ఆయన వాదనల మీద నిర్మాణంలో కింది నుంచి పైదాకా రెండేళ్ళపాటు చర్చ జరిగింది. సమస్య పరిష్కారం కాకపోగా అది అనివార్యంగా బహిష్కరణకు దారి తీసింది. ఈ మొత్తంలో అవతలి పక్షం అవగాహనల్లో, ఈ ఆంతరంగిక సమస్య పరిష్కారానికి అనుసరించిన పద్ధతిలో దోషాలు ఉండవచ్చు. ఆనాటి ఇరుపక్షాల పత్రాలను ఇవాళ చదివితే ఎవరికైనా ఇదే అర్థమవుతుంది.

ఇవన్నీ చరిత్రలో భాగం. వాటికి ఇప్పుడు అంత ప్రాధాన్యత ఏమీ లేదు. అయితే ఎందుకు గుర్తుకు చేయాల్సిన అగత్యం వచ్చిందంటే - పార్టీలో ఆయన కుల సమస్యపై చర్చ లేవదీసినందుకే బహిష్కరించారని, అగ్రకుల నాయకత్వం ఉన్నందువల్లే ఒక దళితుడికి అన్యాయం జరిగిందని, అదే వరుసలో విరసం నుంచి కూడా బహిష్కరింపబడ్డారని ఇవాళ పెద్ద ఎత్తున దుష్ప్రచారం జరుగుతోంది. ఇవేవీ చరిత్రలో నిజం కాదనడానికి ఈ వివరాల్లోకి ఈ మాత్రమైనా వెళ్ళక తప్పడం లేదు.

మరో వివరం: ఎస్ఎం పీపుల్స్‌వార్‌లో కులం గురించి చర్చించలేదని కస్తూరి అంజయ్య అనే మాజీ పీపుల్స్‌వార్ కార్యకర్త 1986 జనవరి 22న మహారాష్ట్ర నుంచి రాసిన ఉత్తరం ఆధారంగా ఎదురీత పత్రిక సంపాదకుడు చాలా సోదాహరణంగా 1994 జనవరి సంచికలో ఒక వ్యాసం రాశారు. కుల సమస్య గురించి పీపుల్స్‌వార్‌లో చర్చ జరిగినా ఎస్ఎం పీపుల్స్‌వార్‌ది ఆర్థిక హింసావాదమని, మిలిటెంట్ ఎకనమిజం అనీ విమర్శ చేశాడేగాని దానికి ప్రత్యామ్నాయంగా రాజకీయ పోరాటాలు ఎలా నిర్మించాలో, స్పాంటేనియస్ క్రమానుగత ఎత్తుగడల స్థానంలో ప్రణాళికా బద్ధ ఎత్తుగడల విధానం ఎలా ఉండాలో నాలుగేళ్ళయినా ఇంత వరకు సృజనాత్మకంగా అభివృద్ధి చేయలేదని ఆయన రాశారు. ఆ లేఖ పీపుల్స్‌వార్ కేంద్ర కమిటీకి రాసింది కాబట్టి అప్పటి వారి అంతరంగిక చర్చ సంబంధించిన చాలా విషయాలు ఉన్నాయి. ఇందులో ఆయన ప్రస్తావించిన అనేక అంశాల సంగతి అలా ఉంచినా.ఎస్ఎం-కులం చర్చకు సంబంధించిన విషయాల కోసం ఆ రచనను సంప్రదించవచ్చు.

4

ఎస్ఎం బహిరంగ జీవితంలోకి వచ్చాక మార్క్సిస్టు లెనినిస్టు అధ్యయన ప్రచార కేంద్రం ఏర్పాటు చేశారు. తరిమెల నాగిరెడ్డి పార్టీ నుంచి కుల సమస్యపై చర్చలో భాగంగా బైటికి వచ్చిన ఉ. సాంబశివరావు బృందం నూతన ప్రజాస్వామ్య వేదిక ఏర్పాటు చేసింది. వాళ్ళు కుల నిర్మూలనా పోరాటం - మార్క్సిస్టు దృక్పథం తదితర పుస్తకాలు అప్పటికే ప్రచురించారు. ఆ తర్వాత అది మార్క్సిస్టు లెనినిస్టు సెంటర్‌గా ఏర్పడింది. అధ్యయన ప్రచార వేదిక దీనిలో కలిసిపోయింది.

నిజానికి ఎస్ఎం కుల సమస్య గురించి మాట్లాడడం మొదలు పెట్టింది ఎంఎల్‌సి సంబంధాల్లోకి వెళ్ళే క్రమంలోనే. అది కూడా ఎట్లా మొదలైందో తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. అంతదాకా అధ్యయన ప్రచార కేంద్రంలో అణగారిన కులాల కుల ప్రాతిపదికపై ఐక్యం కావడం కులతత్వమనీ, కుల పోరాటం వర్గ పోరాటాన్ని పక్కదారిపట్టిస్తుందని వాదించారని, ఐక్యతా చర్చల్లో అకస్మాత్తుగా స్టాండ్ మార్చి నూతన ప్రజాస్వామ్య వేదిక అభిప్రాయాల్ని అంగీకరించడంలో అవకాశవాదం ఉందని మార్క్సిస్టు లెనినిస్టు అధ్యయన ప్రచార కేంద్రం నాయకులు ఎస్ఎం పట్ల నిరసన తెలియజేసినట్లు కూడా ఆ పత్రికలో రాశారు.

అంటే - ఎస్ఎం మార్క్సిస్టు లెనినిస్టు సెంటర్‌లోకి వెళ్ళేదాకా ప్రత్యేకంగా కులం గురించి ఆలోచించలేదు. (ఆయన మరణానంతరం ఆంధ్రజ్యోతిలో అచ్చయిన సుదీర్ఘ ఇంటర్వ్యూలో తాను 1994లో అంబేద్కర్‌ను చదివానని చెప్పారు.) అయితే - పీపుల్స్‌వార్‌లో తాను కుల సమస్యపై చర్చ జరపడం వల్లే అగ్రకుల నాయకత్వం బహిష్కరించిందని ప్రచారం మొదలు పెట్టారు. ఇది కూడా బైటికి రాగానే మొదలు పెట్టలేదు. కులం గురించి మాట్లాడడం ప్రారంభించాక, నిజంగానే అది ఎంత శక్తివంతమైందో అర్థమయ్యాక, తన బహిష్కరణకు కులాన్ని కారణంగా చూపించడం ప్రారంభించారు.

ఎంఎల్‌సి మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానానికి కట్టుబడి ఒక కొత్త తరహా విప్లవ పార్టీ ఆవిర్భావానికి అవసరమైన సిద్ధాంత సన్నాహాలు చేయడం లక్ష్యమని చెప్పుకుంది. కులం, జండర్ వగైరా వాటిపట్ల ఇతర ఎంఎల్ పార్టీలు సంప్రదాయ వర్గ దృక్పథంతో ఉన్నాయని, దానికి భిన్నంగా సామాజిక విప్లవ దృక్పథాన్ని రూపొందిస్తానని ప్రకటించుకుంది. దీనితోపాటు భారతదేశం నయావలసగా మారిందనే అభిప్రాయానికి కూడా ఈ సంస్థ వచ్చింది. అంతక ముందు వీరంతా అర్ధ వలస - అర్ధ భూస్వామ్యం అనే అవగాహనతో ఉన్న విప్లవ పార్టీల్లో ఉంటూ నూతన విప్లవ పార్టీ గురించి ఆలోచించే క్రమంలో నయా వలస అనే అవగాహనకు వచ్చారు. అయితే సామాజిక విప్లవ దృక్పథం గురించి కొన్ని రచనలు చేశారుగాని, నయా వలస గురించి ఇతమిద్ధంగా ఎక్కడా ఏమీ రాయలేదు. నయా వలస ఆర్థిక వ్యవస్థకు - కుల వ్యవస్థకు మధ్య ఉన్న సంబంధం ఏమిటో విశ్లేషించడం చాలా ముఖ్యమైన వ్యవహారం. కానీ దాని గురించి ఆ సంస్థ నాయకుడిగా ఎస్ఎం ఏమీ మాట్లాడలేదు.

అయితే ఆ సంస్థలో ఉన్నంతకాలమే ఆయన మార్క్సిజం పట్ల కన్‌సర్న్‌గా ఉన్నారు. ఆ సంస్థ మార్క్సిజాన్ని ఎలా అర్థం చేసుకుంది? అనేది చాలా పెద్ద ప్రశ్న. ఇది కూడా ఆ ఒక్క సంస్థకు సంబంధించిందే కాదు. మన విప్లవోద్యమ చరిత్రలోనే మార్క్సిజాన్ని ఎలా అర్థం చేసుకుంటూ వచ్చాం? అనే ప్రశ్న తప్పించుకోలేనిది. మార్క్సిస్టు సంవిధానంలో సాంఘిక వ్యవస్థలను ఎలా అర్థం చేసుకోవచ్చు? అనే విషయంలో ఉన్న ఇబ్బందుల నుంచే కొందరు వర్గకుల

దృక్పథాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. ఏ సాంఘిక సాంస్కృతిక వ్యవస్థలనైనా ఉత్పత్తి వ్యవస్థలో భాగం చేసి విశ్లేషించే పద్ధతి మొదటి నుంచీ ఉంటూ వచ్చింది. సమాజమనే మొత్తంలో ఉత్పత్తి వ్యవస్థ, సాంఘిక వ్యవస్థలు ఉంటాయని, సాంఘిక వ్యవస్థలను కూడా మార్క్సిస్టు పద్ధతిలో విశ్లేషించవచ్చనే ప్రయత్నం జరగలేదు. దీంతో మార్క్సిజం వర్గాన్ని విశ్లేషిస్తుందిగాని, (అన్ని సమాజాల్లో ఉండే వర్గాన్ని) మన దేశంలోని కుల వ్యవస్థను విశ్లేషించలేదనే అభిప్రాయం పెచ్చరిల్లిపోయింది. ఇప్పుడది ఎంత జనాంతికమైపోయిందంటే, మార్క్సిజం గురించి, వర్గం గురించి, చివరికి కులం గురించి కూడా ఏమీ తెలియని అనుభవవాదులు, దాని నుంచి కవిత్వం రాసుకునే వాళ్ళు కూడా తమకు ప్రత్యేక శిక్షణ లేని మరో తలానికి చెందిన ఈ విషయాల మీద అలవోకగా రాసేస్తుంటారు. ఈ విషయంలో మౌనంగా ఉన్నా, వర్గకుల సిద్ధాంతం అనేదాన్ని తయారుచేయపోతే మార్క్సిజం సమగ్రం కాదని అన్నా సారాంశంలో మార్క్సిజానికి సాంఘిక వ్యవస్థలను విశ్లేషించే శక్తి లేదని అన్నట్లే. ఇది నిజమేనా?

ఎంఎల్ సెంటర్ 'సాంప్రదాయ' మార్క్సిస్టుల మీద కోపంతో కులం, జండర్ మొదలైనవాటిని అర్థం చేసుకోవడానికి మార్క్సిజాన్ని నూతన సామాజిక సిద్ధాంతంగా తయారుచేయాలనే కర్తవ్యం ప్రకటించుకుంది. ఏ కొత్త ప్రయత్నం, ప్రయోగం దానికదే ఎన్నటికీ తప్పుకాదు. మంచిది కూడా. కానీ ఆ సంస్థ కులం విషయంలో నూతన సామాజిక సిద్ధాంతాన్ని తయారుచేయడానికి మార్క్సిస్టు సైద్ధాంతిక చట్రంలో సాంఘిక వ్యవస్థల విశ్లేషణకు పరికరాలున్నాయా? అనికాకుండా అంబేద్కర్ ఆలోచనలను (విమర్శనాత్మకంగానే అని ఎదురీత రచనల్లో ఒక చోట కనిపిస్తుంది) మార్క్సిజానికి కలపాలని అనుకున్నారు. దీని అర్థం ఏమంటే - మార్క్సిజం వర్గాలను మాత్రమే విశ్లేషిస్తుంది. సాంఘిక సంబంధాలను విశ్లేషించలేదు అని. మార్క్సిజం-లెనినిజం సైద్ధాంతిక ఆయుధంగా తీసుకున్నామని చెప్తూనే తాము చేయబోతున్న ప్రయోగం ఈ అర్థాన్ని ప్రకటిస్తుందనే ఎరుక వారికి లేదు. ఎందుకంటే తాము సంప్రదాయ మార్క్సిస్టులని ఈసడించుకున్న విప్లవ పార్టీల మీద మార్క్సిస్ట్ సంవిధానం వైపు నుంచే విమర్శ పెట్టవచ్చనే సిద్ధాంత ఒరవడి వాళ్ళకు లేదు. కులం అనే సాంఘిక వ్యవస్థ చర్చనీయాంశం కాగానే, దాని గురించి జీవితమంతా అధ్యయనం చేసి, రాసి, పోరాడాడు కాబట్టి అంబేద్కర్‌ను స్వీకరిస్తే సరిపోతుంది. మార్క్సిజాన్ని, అంబేద్కరిజాన్ని (విమర్శనాత్మకంగా) కలపడమే నూతన సామాజిక విప్లవ సిద్ధాంతం అనుకున్నారు. అంబేద్కర్ వాదులతో అయితే ఏ పేచీ ఉండదు. వాళ్లు స్పష్టంగా అంబేద్కర్ ఆలోచనలే కుల వ్యవస్థను అర్థం చేసుకోడానికి, దాన్ని నిర్మూలించడానికి ఉపయోగపడతాయని నమ్ముతారు. కానీ మార్క్సిస్టులమని చెప్పుకున్నాక అంత సింపుల్‌గా పరిష్కారం కనిపెట్టడం ఆశ్చర్యం!

మార్క్సిస్టేతరులు ఆయా విషయాలపై చేసే అధ్యయనాలు, పరిశోధనలు వాస్తవికతపట్ల అవగాహన కలిగిస్తాయి. మార్క్సిస్టులు వాటిని స్వీకరించడానికి సంకోచపడనవసరం లేదు. నిజానికి చారిత్రక భౌతికవాద పద్ధతిలో చరిత్రగతిలో ఉత్పత్తి సంబంధాలు నిర్ణయాకంగా ఉండే ఉత్పత్తి వ్యవస్థ గురించేగాక, సమాజంలోని ఇతర వ్యవస్థల గురించి వివరించే సిద్ధాంతాలను తయారుచేయవచ్చు. అట్లా కులానికి సబంధించిన సోషల్ థీరిని నిర్మించాల్సి ఉంది. ఈ పని చేయడానికి ఆ విషయమై జరిగిన అన్ని పరిశోధనల సమాచారం నుంచి అవగాహన పొందవచ్చు. అయితే అవగాహనే శాస్త్రీయ సంవిధానం కాదనే ఎరుక ఉండాలి. అంబేద్కర్ రచనలు చదివితే, ఆయన ఆచరణను పరిశీలిస్తే కుల వ్యవస్థపై చాలా అవగాహన కలుగుతుంది. మార్క్సిస్టు పద్ధతిలో కులాన్ని విశ్లేషించడానికి అది ఉపయోగపడుతుంది. అంతకంటే ముందు సాంఘిక వ్యవస్థల విశ్లేషణకు మార్క్సిజంలో చోటు ఉందని అంగీకరిస్తే ఎట్లా ఉపయోగించుకోవాలనేది పెద్ద కష్టం ఏమీ కాదు.

ఉదాహరణకు మార్క్సిస్టు సాహిత్య సిద్ధాంతంలో, విమర్శలో.. సామాజిక ఉత్పత్తిగా సాహిత్యం, వస్తువు, దృక్పథం వగైరాలు వివరించవచ్చుగాని సాహిత్య శిల్పాన్ని విశ్లేషించలేమని రూపవాదుల ఆరోపణ. ఇది నిజమా? రూపం లేదా శిల్పం గురించి విస్తృత పరిశోధనలు చేసే వాళ్ళ నుంచి వాటికి సంబంధించిన సమాచారం ద్వారా అవగాహన పొంది మార్క్సిస్టు పద్ధతిలో వస్తు శిల్పాలను కలిపి విశ్లేషించాల్సి ఉంటుంది. సాహిత్యంలో ఈ పని ఎంతో కొంత జరిగి ఉండవచ్చు. కానీ కులం విషయంలో అంత కూడా జరగలేదు.

ఎంఎల్ సెంటర్‌గాని, అట్లాంటి ఒరవడిలో ఉండే వర్గకుల వాదులుగాని కుల వ్యవస్థ విషయంలో ఈ రకమైన ప్రయత్నం చేయలేదు. ఉత్పత్తి వ్యవస్థను విశ్లేషించడం మాత్రమే మార్క్సిస్టు పద్ధతి అనుకొని, దాని నుంచే కులాన్ని వివరించబోయి సంతృప్తి కలగక, అట్లాంటి పద్ధతికి దృఢంగా కట్టుబడ్డవాళ్ళ మీద సంప్రదాయ వర్గవాదులనే అసహనం కలిగి, నేరుగా అంబేద్కర్‌ను కలవడమే పరిష్కారంగా నిర్ణయించుకున్నారు.

సమాజంలో వర్గంలాగే కులం కూడా ఉంది కాబట్టి వర్గకుల సమాజం అనీ, అట్లాగే పితృస్వామ్యం, జాతుల సమస్యలు కూడా ఉన్నాయి కాబట్టి వాటన్నింటిని గుర్తిస్తూ పిలవాలనుకుంటే పిలుచుకోవచ్చు. కానీ ఈ మొత్తాన్ని విశ్లేషించడానికి మార్క్స్, అంబేద్కర్, అట్లాగే స్త్రీ వాద సిద్ధాంతకారులు, జాతి పరిశోధకులు అందరి రచనలు ఒక చోటికి చేర్చి సిద్ధాంతం తయారు చేయాలనుకోవడం ఎంత జటిలం, అసంగతం!

అందుకే ఎస్ఎం రాసిన అంబేద్కర్ కుల వర్గ వ్యూహం అనే వ్యాసంలో చారిత్రక విషయాలు ఉన్నతంగా, వాటి ఆధారంగా సైద్ధాంతికంగా ఏం చెప్పదలుచుకున్నారో లేదు. నిజంగానే సైద్ధాంతికతలంలోకి వెళ్తే చారిత్రక భౌతికవాదంలో అంబేద్కర్ ఆలోచనలను ఎక్కడ,ఎట్లా చొప్పించాలనే పెద్ద సవాల్ ఎదుర్కొని ఉండేవారు. అప్పుడు చారిత్రక భౌతికవాదాన్ని ఎలా అర్థం చేసుకున్నాం? అనే ముఖ్యమైన విషయం కూడా ముందుకు వచ్చేది. సమస్యను అసలు ఈ స్థాయిలోకి వెళ్ళి ఆలోచించలేదు కాబట్టి చాలా తేలిగ్గా కలిపే పని పెట్టుకున్నారు. ఈ ధోరణికి ఇరవై పాతికేళ్ళ వయసు ఉంటుందిగాని, ఇప్పటికీ ఎట్లా కలపాలి, అన్వయించాలో ఇతమిద్ధంగా తేల్చలేదు. ఎస్ఎం ఈ వ్యాసం రాయడానికంటే ముందే

ఎంఎల్ సెంటర్ ఇట్లాంటి ఒక ప్రాతిపదిక తయారు చేసుకున్నది. అది ఈ రచనకు దారి చూపింది.

ఈ దేశ సామాజిక వాస్తవికతను విశ్లేషించిన అంబేద్కర్ సామాజిక విప్లవ దృక్పథాన్ని కాగడాగా, ప్రపంచ కార్మికవర్గ విప్లవ సిద్ధాంతమైన మార్క్సిజాన్ని దిక్సూచిగా స్వీకరించి ఈ రెంటి మార్గదర్శకత్వంలో మార్క్సిజం లెనినిజం మావో ఆలోచనా విధానం స్ఫూర్తితో ఈ దేశ నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించి మన దేశ నూతన తరహా కార్మికవర్గ విప్లవాన్ని విజయవంతం చేయాలని ప్రతిజ్ఞ తీసుకుంది.

కాబట్టి ఆ కాలానికి అంబేద్కర్‌కున్న అవగాహన యథాతథంగా ఎస్ఎం రచనలోకి వచ్చేసింది.

అంబేద్కర్ వర్గాన్ని కూడా చూశాడు. పెట్టుబడిదారీ విధానాన్ని కూడా గుర్తించారు. కానీ ఆయనకు అది ప్రధానంకాదు. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ పెట్టినా కానీ దళితులను సామాజికంగా బంధించి వేసిన కుల వ్యవస్థనే ఆయన ప్రధాన లక్ష్యం. కమ్యూనిస్టు పార్టీతో, లేదా కార్మికపోరాటాలతో ఆయనకు సంబంధ బాంధవ్యాలు ఎలా ఉండేవనేవి ఉద్యమ సంబంధమైనవి. కానీ సామాజిక శాస్త్రవేత్తగా ఆయన సంవిధానంలో వీళ్ళున్నట్లు వర్గానికి చోటు ఉన్నదా? ఆయన రచనల్లో కనిపించే వర్గం అనే పదం మార్క్స్ చెప్పిన వర్గమేనా? వర్గం అంటే అదనపు విలువను ఉత్పత్తి చేయడం, దాన్ని దోపిడీ చేయడం అనే అర్థంలోనే మార్క్స్ ఉపయోగించాడు. అంబేద్కర్ ఈ అర్థంలో వాడలేదు. కులం వల్ల పీడితులైనవాళ్ళు, వర్కర్లు కలవాలనేరాజకీయ అవగాహన ఉండవచ్చు. ఆ వ్యాసం - అంబేద్కర్‌ది పార్లమెంటరీ పంథా అని, ఆయన వర్గకుల వ్యూహాత్మక దృక్పథానికి విప్లవ పంథాను కలిపితే సరిపోతుందనే అర్థంతో ముగిసిపోతుంది. మార్క్సిజం వైపు నుంచి ఏ ప్రయత్నం చేయకుండా ఇతర విప్లవ పార్టీలన్నీ సంప్రదాయక వర్గ దృక్పథంతో ఉన్నాయని, దానికి విరుగుడుగా ఈ మిశ్రమాన్ని తయారుచేశారు. నిజానికి తాము సంప్రదాయక మార్క్సిజమని అనుకున్నదాని మీద విమర్శ పెట్టగల మార్క్సిస్టు సిద్ధాంతపుష్టి ఏమీ లేకుండా చేసిన కసరత్తు ఇది.

సమాజంలో దీనికి ఆమోదం దొరికింది. ఒకరకంగా విప్లవ శిబిరంలోనే దీనికి చోటు దొరికింది. మొదటి కారణం.. ఆచరణలో సాంఘిక వ్యవస్థల దుర్మార్గాలతో తలపడుతున్నా దానికి అవసరమైన ఒక సైద్ధాంతిక దీపాన్ని వెలిగించుకోవాలని మార్క్సిస్టులు అనుకోకపోవడం. ఉత్పత్తి వ్యవస్థవైపు నుంచి సాంఘిక వ్యవస్థలను అర్థం చేసుకునే ప్రయత్నం కొంత జరిగింది. ఉత్పత్తి వ్యవస్థ ప్రాధాన్యత పట్ల శ్రద్ధ కనబరచడం మంచిదేగాని, అక్కడి నుంచి బయల్దేరడం వల్ల తలెత్తిన సమస్యలు కూడా ఉన్నాయి. ఈ పద్ధతి వల్ల చాలా అలవోకగా వర్గం స్థానాన్ని కులం ఆక్రమించింది. లేదా కులమే వర్గమని చెప్పడానికి అవకాశం కలిగింది. దీని వల్ల వర్గం విషయంలో మార్క్సిస్టు కచ్చితత్వం లోపించడమేగాక కులమనే సాంఘిక వ్యవస్థను దాని అసలైన స్వభావంతో గుర్తించి ఎదుర్కోవడంలో నష్టం జరిగింది.

మళ్ళీ ఎస్ఎం దగ్గరికి వస్తే - పైన చెప్పిన వ్యాసం చివర్లో అంబేద్కర్ కుల వర్గ వ్యూహానికి విప్లవపంథాను చేర్చాలని చెప్పిన ఎస్ఎం తానే నేరుగా పార్లమెంటరీ పంథాలోకి వెళ్ళిపోయారు. బిఎస్‌పి నాటికల్లా పార్లమెంటరీ దళిత రాజకీయాలు ప్రబలంగా రంగం మీదికి రావడం వల్ల ఆయన భ్రమశాడని సరిపెట్టుకుందామా? అంత మాత్రమే కాదు, విప్లవ రాజకీయాల ఉద్వేగ కవితాలాపన తప్ప ఆయనకు మార్క్సిస్టు పద్ధతి పట్టుబడలేదని, అందువల్లే కుల వ్యవస్థను ఆ పద్ధతిలో విశ్లేషించే ప్రయత్నమేమీ చేయలేకపోయారని, చివరికి వర్గకుల నూతన సామాజిక సిద్ధాంతం (అంబేద్కర్‌ను కలిపి) తయారు చేద్దామనుకొని.., అది సాధ్యమయ్యేది కాదు కాబట్టి విఫలమయ్యారని, ఈ వ్యవహారంలో తలమునకలవుతూ మార్క్సిజాన్ని, వర్గ పోరాటాన్ని సాంతం వదులుకొని పార్లమెంటరీ పంథాలోకి వెళ్ళిపోయారని అర్థం చేసుకోడానికి లేదా? సారాంశంలో బూర్జువా దళిత వాదం దగ్గర ఆయన ప్రస్థానం ముగిసిపోయిందని నిర్ధారించడానికి లేదా? ఆయన పీపుల్స్‌వార్ నుంచి బైటికి వచ్చినా, ఆ పార్టీని ఎంత దుమ్మెత్తిపోసినా, మార్క్సిస్టు లెనినిస్టు సెంటర్‌లో చేరారు కాబట్టి అప్పటిదాకా ఆయన విప్లవ జీవితమే గడిపారని అనుకుంటూనేఈ ప్రశ్నలు వేయాలి. ఇది కేవలం ఆయన ఒక్కడి ప్రయాణమే కాదని, పూర్వ విప్లవ జీవితం ఉన్న వాళ్ళలో చాలా మంది వర్గకుల సిద్ధాంతం, మార్క్సిజం - అంబేద్కరిజం అనే ప్రయోగాలు చూస్తూ అతికొద్ది కాలంలోనే బూర్జువా దళితవాదంలోకి, పార్లమెంటరీ రాజకీయాల్లోకి వెళ్ళారని చెప్పడానికి ఉదాహరణలు లేవా? ఎందుకిలా జరిగింది?

సామాజికవేత్తగా అంబేద్కర్‌ను గుర్తించి, ఆయన నుంచి అవగాహన కోసం తీసుకోవాల్సినవి తీసుకోవడంగాక, ఏకంగా అంబేద్కరిజం అనే పేరుతో మార్క్సిజంలో కలిపేయాలనుకోవడం వల్ల మార్క్సిజమేదో, అంబేద్కరిజం ఏదో తేడా తెలియకుండా పోయింది. పార్లమెంటరీ రాజకీయాల్లో దళితుల వాటా కోసం జరిగిన ప్రయత్నాల్లో అంబేద్కర్ అట్టడుగు స్థాయి ప్రజలకు ఒక ప్రతీకగా రూపొందినందు వల్ల... వర్గకుల ప్రయోగాల నుంచి సునాయాసంగా వీళ్ళంతా బూర్జువా రాజకీయాల్లోకి జారిపోయారు. బూర్జువా పద్ధతిలోనే దళితుల విముక్తి ఉంటుందని, దానికి అంబేద్కర్ ఆలోచనలను స్వీకరిస్తామని ఎవరైనా అంటే సమస్యే లేదు. నూతన సామాజిక సిద్ధాంతం తయారు చేద్దామనుకున్న వాళ్ళలో ఎక్కువ మంది ఇట్లా తయారయ్యారంటే.. ఈ అన్వయం సాధించిన ఫలితాల గురించి వాళ్లలో నేటికీ మార్క్సిస్టులుగా మిగిలి ఉన్న వాళ్ళతో చర్చించక తప్పదు.

మన పార్లమెంటరీ పంథా పట్ల చివరికి అంబేద్కర్‌కు కలిగిన అనుమానం, ఆ పరిధిలో అనేక రాజకీయ ప్రయోగాలు చేసి, దాన్నుంచి బైటపడి బౌద్ధంలోకి వెళ్ళిపోయిన విషయంకూడా విస్మరించి, పార్లమెంటరీ దళిత వాదులు అంబేద్కర్‌ను అడ్డం పెట్టుకుంటే చేయగలిగింది ఏమీ లేదు. అంబేద్కర్‌లో తాత్వికుడు, సామాజిక శాస్త్రకారుడు, రాజకీయనాయకుడు.. ముగ్గురూ ఉన్నారు. చివరి దశలో ఆయన బౌద్ధం తీసుకోవడాన్ని కేవలం మత వ్యవహారంగా కాక, పార్లమెంటరీ రాజకీయాల నుంచి ఒక రకమైన విముఖతగా అర్థం చేసుకోవాలి. బౌద్ధాన్ని ఆయన ప్రాచీన భారత దేశ చరిత్రలో విప్లవంగా భావించాడు. కాబట్టి ఆయన అక్కడికి

వెళ్ళిపోయారు. అందులో కూడా నానా రకాల బౌద్ధ శాఖలు ఉన్నందున, వాటి మీద విమర్శ ఉన్నందు వల్లనేమో ఆయన నవయాన బౌద్ధాన్ని స్థాపించి అందులోకి వెళ్ళాడు. తాత్వికంగా ఆయనకు బౌద్ధం తప్ప మరేదీ ప్రత్యామ్నాయం కాలేని ప్రత్యేకత ఆయనది.

బూర్జువా దళిత వాదులకు ఇవేవీ పట్టవు. ఎంఎల్ సెంటర్ నాయకుడిగా ఎస్ఎంకు కూడా ఇవేవీ పట్టలేదు. కాబట్టే అలవోకగా బి.ఎస్.పిలోకి వెళ్ళిపోయారు. అంతకంటే ముందు కొండా లక్ష్మణ్ బాపూజీతో జత కట్టారు. ఏ కారణాల వల్లో అక్కడెక్కడా ఉండలేదు. ఇండిపెండెంట్‌గా ఎన్నికల్లో నిలబడి ఓడిపోయారు. వీటన్నిటిని ప్రయోగాలని, అన్వేషణ అని మురిసిపోవడానికి లేదు. ఎంఎల్ సెంటర్ నుంచి బహిష్కృతుడు కావడానికి ప్రధాన కారణం ఆయన మార్క్సిజం నుంచి పక్కకు జరగడమే అని ఆ సంస్థ తీర్మానాల్లో, రచనల్లో స్పష్టంగా కనిపిస్తుంది.ఇతరేతర నిర్మాణ, ఆచరణాత్మక, వ్యక్తిగత సమస్యలు చాలానే ఉన్నా ఇప్పటికీ చర్చకు మిగల గలిగింది ఆయన మార్క్సిజం నుంచి పక్కకు జరిగి బూర్జువా దళిత ఉద్యమం వైపు, పార్లమెంటరీ రాజకీయాల వైపు నడవడమే. దీనికి సంబంధించిన అనేక వివరాలు, విమర్శలు ఎదురీత పత్రికల్లో ఉన్నాయి. ఆ సంస్థ అంతరంగిక నిర్మాణ సమస్యల గురించి మాట్లాడనవసరం లేదుగాని, మార్క్సిస్టు లెనినిస్టు రాజకీయాల వెలుగులో నూతన సామాజిక దృక్పథాన్ని ఏర్పాటుచేయాలనుకున్న సంస్థ నుంచి, మొత్తంగానే మార్క్సిస్టు ఆచరణ నుంచి ఎస్ఎం వైదొలిగిన సందర్భం అది.

భారతదేశంలో విప్లవం వర్గకుల దృక్పథం ద్వారానే సాధ్యమని, ఎంఎల్ఎంకు అంబేద్కర్ ఆలోచనలను కలపాలని (విమర్శనాత్మకంగానే కావచ్చు), తద్వారా మన సామాజానికి అవసరమైన నూతన సామాజిక సిద్ధాంతాన్ని సృజనాత్మకంగా తయారుచేయాలని ఎదురీత చేసిన ప్రయోగంలో దాని అధినాయకుడు మార్క్సిజానికి పూర్తిగా దూరమైపోయారు. ఎస్ఎం జీవన ప్రస్థానంలో పీపుల్స్‌వార్ నుంచి బహిష్కృతుడు కావడం ఎంత కీలకమో.. ఎంఎల్‌సి నుంచి బహిష్కృతుడు కావడం కూడా అంతే కీలకం. దీంతో ఒక రకంగా ఆయన మార్క్సిస్టు ప్రయాణం పూర్తయిపోయింది.

ఆ తర్వాత బిఆర్‌పి అనే పార్టీని స్థాపించారు. బిఎస్‌పిలో లేని అంశాన్ని భర్తీ చేస్తూనో, లేక అందులో తనకు నచ్చని విషయాన్ని సవరిస్తూనో దీన్ని ఏర్పాటు చేశారు. అంటే ఇది బిఎస్‌పికి కొనసాగింపే. బహుశా కాన్షీరాం ప్రాభవం ముందు తనకు సముచిత స్థానం దక్కలేదు కాబట్టి బైటికి వచ్చి సరిగ్గా అలాంటి ప్రయోగమే ఆంధ్రప్రదేశ్‌లో చేయాలనుకున్నారు. కాకపోతే అప్పటికే ఆయన ఇంత ప్రయాణం చేసినా విప్లవానికి సంబంధించినవాడిగా ప్రచారం ఉన్నందువల్ల కాన్షీరాం కంటే కొంత భిన్నమైన భాష వాడి ఉండవచ్చు. లేదా కొన్ని కొత్త విషయాలు చేర్చి ఉండవచ్చు. సారాంశంలో పార్లమెంటరీ పంథాలో కుల సమీకరణాల ద్వారా అధికారంలోకి రావాలనే వ్యూహం అందులో కీలకం. దాని చుట్టూ ఇంకా ఎన్నయినా ఉండవచ్చు. అయితే అక్కడ కూడా బహిష్కరణకు గురయ్యాడు.

మళ్ళీ 2000 సంవత్సరంలో సిపిఐ ఎం.ఎల్ ప్రతిఘటన పార్టీకి ఎకాఎకి రాష్ట్ర కార్యదర్శి కావడం ఒక విచిత్రమైన మినహాయింపు. ఆ పార్టీలో అప్పటిదాకా ఆయనకు ప్రాథమిక సభ్యత్వం కూడా లేదు. ప్రతిఘటన పార్టీ సామాజిక సమస్యల పట్ల పూర్తి చాదస్తంగా ఉంటుందని, రాజకీయ సైద్ధాంతిక రంగాల్లో దానికి చెప్పుకోదగ్గ ప్రతిష్ఠ ఏమీ లేదని విప్లవ శిబిరంలో బలమైన అభిప్రాయమే ఉంది. పైగా ఎంఎల్ఉద్యమ అవగాహన మీద ఎస్ఎం చాలా వివాదాస్పద అభిప్రాయాలు అప్పటికే ప్రకటించి ఉన్నారు. బూర్జువా దళిత రాజకీయాల్లోకి పీకలదాకా కూరుకపోయి ఉన్నారు. అయినా ప్రతిఘటన పార్టీ తన అత్యున్నత నిర్మాణ బాధ్యతను ఆయనకు అప్పగించడానికి ఏ మాత్రం అభ్యంతర పడలేదు. ఆ కాలంలో ఆయన తిరిగి మార్క్సిజానికి దగ్గరయ్యారని, అందువల్లే ఒక విప్లవ పార్టీకి నాయకత్వం వహించగలిగారని నమ్మడానికి ఏమీ లేదు.

అక్కడి నుంచి బైటికి వచ్చాక అంబేద్కర్ సూర్యుడు పుస్తకం రాయడం, కొన్నాళ్ళకు సూర్యుడు పార్టీ పెట్టడం, చివరికి ఆ పార్టీ నుంచి కూడా బైటికి రావడమో, పంపించబడడమో జరిగింది. అంబేద్కర్ సూర్యుడు పుస్తకం రాయడానికి వెనుక ఆయనకు మార్క్సిజం కాని, మరొకటిగాని సంవిధాన చట్రం ఉందని నమ్మకం కలగదు. మార్క్సిస్టుగా అంబేద్కర్‌ను అర్థం చేసుకొని, రంగనాయకమ్మ రాసిన విమర్శపై ఖండన రాశారని అనిపించాలి గదా? అదేమీ లేదు. సుదీర్ఘకాలం మేధో రంగంలో ఉంటూ ఒక పరిశీలనా చట్రం అంటూ ఏదీ లేకుండా రాయగల ఆత్మవిశ్వాసాన్ని చూస్తే ఆందోళన కలుగుతుంది. ఎదురీతలోని వ్యాసాలుగాని, ఈ పుస్తకంకాని చదివితే, మార్క్సిజానికి సంబంధించిన ఏ ప్రశ్నా వేసుకోకుండా, ఏ అన్వేషణా చేయకుండా ఎప్పటికేది కనిపిస్తే ఆ దారిలోకి వెళ్తూ, కొద్ది దూరం నడిచాక తానుగా బయటికి రావడమో, బైటికి పంపించబడడమో జరిగింది. ఎక్కడా ఎవరితోనూ నాలుగేళ్ళపాటు స్థిమితంగా ఉండి పని చేయలేదు. నిలకడగా ఒక ఆలోచనను దృఢపరుచుకోడానికి అవసరమైన సైద్ధాంతిక ప్రయత్నం చేయలేదు. ఇలాంటి ధోరణిని మామూలుగా అవకాశవాదం అంటారు. కానీ ఆ మాట ఎస్ఎం ఒక్కడినే అంటే ఈ వ్యవహారం అంతా అర్థం కాదు. ఇంత గజిబిజి ప్రయాణాన్ని ఆ ఒక్క మాట తూచలేదు. ఎందుకంటే – ఆయనగాని, ఆయనలాంటి అనేక మందిగాని రాజకీయ ఎత్తుగడలు, నిర్మాణ బాదరబందీలు, ఎప్పటికి ఏది మేలనిపిస్తే, ప్రయోజనకారి అనిపిస్తే దాన్ని పట్టుకొని పోవడం తప్ప చరిత్రగతికి, సామాజిక పరివర్తనకు సంబంధించిన దీర్ఘకాల పరిణామాలను విశ్లేషించే మార్క్సిస్టు పద్ధతి గురించి ఏమైనా పట్టింపు ఉన్నదా? అసలు ఆ ఊసు అయినా ఉన్నదా? ఆయనలాంటివాళ్ళు చాలా కాలం విప్లవ శిబిరంలో జీవించి కూడా ఇంత బోలుగా వ్యవహరించగల ఆత్మవిశ్వాసం ఎలా కలిగింది? మార్క్సిజమని, అంబేద్కరిజం అని విడివిడిగానూ, కలిపిగాని నేలమీద నిలబడగల వాదన ఒక్కటీ చేయకుండా కొట్టుకుపోతున్నామనే భయం కలగాలి. మార్క్సిజంతోనూ, సైన్సుతోనూ, చరిత్రతోనూ ఇష్టారాజ్యంగా మాట్లాడితే కుదరదని, వీటిపట్ల పిల్ల చేష్టలు చేసినా, అవకాశ వాదనలు చేసినా... చూస్తూ ఊరుకోరనే భయం కలగాలి గదా? అవేవీ లేకుండా

రాసెయ్యడం, ఏడాదికో పార్టీ మారి సూక్తులు చెప్పడం ఎలా సాధ్యమైంది? ఏ విషయం మీదైనా ఇంత అలవోకగా, ఏ రకమైన సిద్ధాంతం చట్రం లేకుండా రాసెయ్యడం అనే దుర్లక్షణం మన ఆలోచనారంగం అంతటా తరతమ స్థాయిలో నేటికీ కొనసాగుతున్నదే. ప్రగతిశీల, లేదా విప్లవ శిబిరం సైద్ధాంతికంగా దృఢంగా లేకపోవడం వల్లే ఇలాంటి పోకడలకు చోటుదొరుకుతున్నదా? అనే ప్రశ్న కూడా వేసుకోకపోతే లాభం లేదు. ఎవరి మార్క్సిజం వారిదే అయ్యేటట్లయితే ఎంత ప్రమాదం! ఈ సాపేక్షవాదాన్ని మార్క్సిజం అంగీకరిస్తుందా? ఎస్ఎం రచనలు చదువుతుంటే ఆయన మార్క్సిజాన్ని అర్థం చేసుకున్న తీరు ఆయన ఒక్కడికి సంబంధించిందే కాదని, అదొక వరవడిగాఉందని, మార్క్సిజం పేరుతో తోచినవన్నీ చెప్పవచ్చనే ధోరణి పాతుకు పోయింది. ఇదొక ఆలోచనా సంస్కృతి. కేవలం వ్యక్తులకు సంబంధించిందే కాదు.

ఇటీవలి ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆయన ఒక మాట అన్నారు. కవిత్వానికి ఉండాల్సిన సౌందర్యం గురించి చాలా మంచి మాటలు చెప్తూ ఈ సౌందర్య దృష్టి లేకపోవడం వల్లే సోవియట్ యూనియన్ కూలిపోయిందనే అర్థం వచ్చేలా అన్నారు. ఈ మాట దిగ్భ్రాంతికరం. సౌందర్య స్పృహ లేకుంటే కవిత్వం పాడైపోతుంది. కానీ సోషలిస్టు నిర్మాణం ఒక నిర్దిష్ట చారిత్రక పరిస్థితుల్లో జరిగిన సామాజిక ప్రయోగం. దాని వైఫల్యానికి అంతరంగిక కారణాలను, బైట జరిగిన శత్రువు దాడులను మాత్రమేగాక ఆ చారిత్రక పరిస్థితుల ప్రాబల్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని అంచనా వేయాలి. కానీ ఒక సుప్రసిద్ధ కవిగా, ఆలోచనాపరుడిగా, దీర్ఘకాలం విప్లవోద్యమంలో గడిపినవాడిగా సౌందర్య దృష్టి లేకపోవడం వల్ల సోవియట్ యూనియన్ కూలిపోయిందని అనడంలో కవితావేశం తప్ప శాస్త్రదృష్టి పిసరంత కూడా లేదు.

ఇప్పటిదాకా చర్చించిన వాటిలో ఉద్యమ, నిర్మాణపరమైనవి కూడా చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటివాటి గురించి ఇప్పుడు మాట్లాడడంలో ఇబ్బంది కూడా ఉంటుంది. ఉద్యమ, నిర్మాణ సంబంధమైనవి కూడా వస్తుగతమైనవేకావచ్చుగాని వాటిమీద అప్పటి తక్షణ ప్రభావాలు చాలా ఉంటాయి. వ్యక్తుల మీద పనిచేసే ఒత్తిళ్ళు ఉంటాయి. ఆ కాలం దాటిపోయాక వాటి స్వభావం, సామంజస్యం ప్రశ్నార్థకమవుతాయి. అయితే ఆయన జీవిత ప్రస్థానం ఉద్యమ నిర్మాణాల్లో భాగంగా సాగింది కాబట్టి, ఒక ఆలోచనాపరుడిగా ఆయన ఎప్పుడెప్పుడు ఏం ఆలోచిస్తూ వచ్చాడో, ఏ విషయాలపై ఏ వైఖరి తీసుకుంటూ ముందుకు సాగాడో కూడా ఇవి తెలియజేస్తాయి. అందువల్ల అనివార్యమైపోతాయి.

ఆయన అనేక నిర్మాణాలు ఏర్పరచడం, లేదా అప్పటికే ఉన్నవాటిలోకి వెళ్ళడం, తిరిగి రావడం అనేది పదేపదే ఆయన రాజకీయ, సిద్ధాంత దివాలాకోరుతనానికి నిదర్శనం. ఈ విషయాన్ని అతి సౌకర్యంగా విస్మరించి ఆయన చివరి దాకా విప్లవకారుడిగా లేదా దళిత విప్లవకారుడిగా జీవించాడని రాసేయడం ఎంత అన్యాయం? ఒకవేళ ఇదంతా దళిత రాజకీయాల్లో భాగమే అని సమర్థించుకుంటే.. ఆ రాజకీయాలు బూర్జువా దళిత రాజకీయాలని చెప్పక తప్పదు.

స్వార్థం శిరస్సును గండ్రగొడ్డలితో నరికినవాడే హీరో... అనే కవితా చరణాన్ని ఆయన విప్లవోద్యమానికి అంకితమిచ్చి వెనుదిరిగి వచ్చారు. ఆ స్ఫూర్తిని విప్లవోద్యమం ఎంతగా ఆచరణలో పెట్టిందంటే.. ఇవాళ దేశంలో విప్లవోద్యమం ఒక్కటే ఏకైక ఆలంబనగా నిలబడి ఉంది. గత పాతికేళ్ళుగా నూతన సామాజిక ప్రయోగాల పేరుతో, సిద్ధాంతాల పేరుతో ముందుకు వచ్చినవన్నీ ఏదో ఒక రకంగా బూర్జువా వ్యవస్థతో సర్దుకుపోయాయి. లేదా అందులో సంలీనమైపోయాయి. ఎస్ఎం బూర్జువా దళితవాదానికి చేరువయ్యారని బహిష్కరించిన ఎదురీత బృందంలో ఒకరిద్దరు తాము మొదటి నుంచి అనుకుంటూ వచ్చిన వర్గకులవాదంతో దృఢంగా ఉన్నా సంస్థగా అదీ ఆగిపోయింది. ఎస్ఎంను బహిష్కరించిన ఇతర దళిత సంస్థలేవీ మనుగడలో లేవు. ఏదీ నాలుగేళ్ళపాటు నిలకడగా పని చేయలేదు. ఈ ఉద్యమ నిర్మాణపరమైన ఉదాహరణలే చూపి ఆ ప్రయోగాలు విఫలమయ్యాయని చెప్పనవసరం లేదు. ఎందుకంటే సమస్య కేవలం ఉద్యమ, నిర్మాణపరమైదే కాదు.. సైద్ధాంతికమైనది. వాటి గురించి (వర్గకుల వాదం గురించి) ఇంతకముందే చెప్పుకున్నాం. సాంఘిక విముక్తి విషయంలో మార్క్సిస్టు సిద్ధాంత రంగంలో విప్లవోద్యమం ముందు కూడా సమస్యలు ఉండవచ్చు. దండకారణ్యంలో మహిళలు, ఆదివాసీ తెగలు సాంఘిక బంధనాల నుంచి విముక్తం అవుతున్న అద్భుత క్రమం మనకు కనిపిస్తుంది. అట్లా ఆచరణలో పురోగమిస్తూనే సైద్ధాంతిక సవాళ్ళను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

ఎస్ఎం పాతికేళ్ళ కింద అప్పటి పీపుల్స్‌వార్ గురించి ఏ ఆరోపణలు చేశారో అవేవీ నిజం కాదని కాలం నిరూపించింది. ఆయన క్రియాశీల ప్రజా జీవితంలో ఉన్న కాలంలోనే అవన్నీ రుజువయ్యాయి. మావోయిస్టు ఉద్యమం ఒక చేత్తో కేంద్ర ప్రభుత్వంతో యుద్ధం చేస్తోంది. మరో చేత్తో జనతన సర్కార్ నిర్మాణం చేస్తోంది. ఇంకా జరిగి ఉండాలని కోరుకోచ్చునేమోగాని, ఆనాటి పీపుల్స్‌వార్ విప్లవపంథా ఆచరణలో ఇట్లా రుజువవుతోంది. ఆ ఉద్యమం బూర్జువా రాజకీయాలతో తలపడుతూ పురోగమిస్తోంటే ఎస్ఎం దళిత విముక్తి అనే పేరుతో బూర్జువా రాజకీయాల్లో భాగమై ఆగిపోయారు.

మీ రచనలను అరుణతారకు ఈ-మెయిల్ కూడా చేయవచ్చు!

పేజ్‌మేకర్ ఓపెన్ ఫైల్, పి.డి.ఎఫ్. పద్ధతులలో (అను 6.0లో అయితే మేలు),

మైక్రోసాఫ్ట్ వర్డ్, ఎం.ఎస్. భాషలో కూడా అరుణతారకు మెయిల్ చేయగలరు

ఈ-మెయిల్ ఐ.డి. : arunatara1977@gmail.com

వ్యాసం

అట్టడుగు వర్గాల ఆహారపు అలవాట్లను పరిరక్షిస్తున్న విప్లవోద్యమం

- మిడ్కో

ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రగతిశీల విద్యార్థులు తలపెట్టిన 'బీఫ్ ఫెస్టివల్'ను భగ్నం చేయడానికి హిందూ మతోన్మాదులు దాడి చెయ్యడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయం. దీన్ని సెక్యులరిజంపై, ఈ దేశ మూలవాసులైన ఆదివాసీ, దళిత తదితర వెనుకబడిన ప్రజల ఆహార అలవాట్లపై, తద్వారా వాళ్ళ సంస్కృతిపై జరిగిన దాడిగా భావించాలి.

ఇష్టమున్న వాళ్ళెవరైనా సరే గొడ్డు మాంసం తినే హక్కును కాపాడుకోవడానికీ, గొడ్డు మాంసం తినడం పట్ల సమాజంలో ఉన్న చిన్నచూపును పోగొట్టడానికీ ప్రగతిశీల విద్యార్థులు 'బీఫ్ ఫెస్టివల్'ను ఎన్నుకున్నారనేది స్పష్టం. తొలి నుండి విప్లవోద్యమాలకు, ప్రజాస్వామిక ఉద్యమాలకు ఆలవాలంగా ఉన్న తెలంగాణ ప్రాంతంలో మొదలైన ఈ పోరాటం నేడు దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న విశ్వవిద్యాలయాలలో ఏదో మేరకు కదలికను పుట్టించింది.

ఈ నేపథ్యంలో విప్లవోద్యమం అట్టడుగువర్గాల ఆహారపు అలవాట్లను ఎలా సొంతం చేసుకొని, సంరక్షిస్తున్నదో మీతో పంచుకోవాలనిపిస్తున్నది. విప్లవోద్యమం ఒక్క గొడ్డు మాంసం తినే అలవాటునే కాదు సమాజంలో చాలా మంది నీచంగా భావించే పంది మాంసం, ఇంకా మరెన్నో రకాల మాంసాలను, అట్టడుగు వర్గాలు తినే వేటినైనా గౌరవించడమే కాదు సొంతం చేసుకుంటున్నది. ఆ అలవాట్లను పరిరక్షిస్తున్నది.

నా చిన్నతనంలో మా ఊళ్ళో మాల, మాదిగ, ఎరుకల వాళ్ళు గొడ్డు, పంది మాంసాలు తింటారని వినేవాళ్ళం. ఇంకా ఒక తెగవాళ్ళు పందికొక్కులు తింటారని, మరికొందరు ఎండ్రకాయలు తింటారని వింటుండేవాళ్ళం. ఇది మా ఊళ్ళోని ప్రత్యేకతనా అనేది నాకు తెలియదు గానీ మా ఊళ్ళోని గుంటూరు పల్లె వాళ్ళంతా (కోస్తా నుండి వలస వచ్చిన రెడ్డి కుల క్రైస్తవులు) పంది మాంసం తినేవారు. ప్రతి ఆదివారం గుంటూరు వాడలో పందిని కోసేవాళ్ళు. అయితే నాకు తెల్సినంత మేరకు అటు దళితులైనా, ఇటు గుంటూరు వాళ్ళయినా గొడ్డు, పంది మాంసాలను తింటారనేది బహిరంగ రహస్యంగానే ఉండేది గాని 'మేమది తింటాం' అని వాళ్ళు బహిరంగంగా చెప్పుకునే వాళ్ళు కాదు. మాతోపాటు చదువుకునే దళిత అమ్మాయిలూ, గుంటూరు వాడ అమ్మాయిలు మాతో ఎంత సన్నిహితంగా ఉన్నప్పటికీ తాము ఈ మాంసాలను తింటామని మాత్రం మాతో చెప్పేవారు కాదు. సాధారణంగా మేం కూడా వాళ్ళవి తింటారనే విషయం మాకు తెలియనట్లుగా ఉండేవాళ్ళం. నా చిన్ననాటి విషయమిది.

నేను చూస్తుండగానే ఈ పరిస్థితిలో చాలా వేగంగా మార్పు వచ్చింది. ఊళ్ళోకి రాడికల్ సంఘం వచ్చింది. దానితో గొడ్డు, పంది మాంసాలు తినడమనేది ఏవో కొన్ని కులాలు మాత్రమే, అది కూడా రహస్యంగా తినే విషయంగా ఇక ఎంత మాత్రం లేకుండాపోయింది. దాదాపుగా రాడికల్స్ అందరూ ఇటువంటి మాంసాలు తినడం మొదలుపెట్టారు. అప్పటిదాకా శాఖాహారం మాత్రమే తిన్నవాళ్ళు సైతం గొడ్డు, పంది మాంసాలను తినడం మొదలైంది. ఇటువంటి మాంసాలు తినడం రాడికల్స్‌కు ఒక ముఖ్యమైన అర్హతగా పరిగణించడం మొదలైంది. యువతరం ఇంటి బయట ఈ మాంసాలను తినడమేకాక ఇంట్లో వీటిని వండుకోవడానికి తల్లులతో ఘర్షణ పడడం మొదలైంది. అయితే ఈ మాంసాలను తినాలని ప్రత్యేకంగా ప్రచారం చేసినట్టు నాకైతే గుర్తు లేదు. అత్యంత సహజంగా ఈ మాంసాలను తినడమనేది విస్తరించింది. 'గ్రామాలకు తరలండి' క్యాంపెయిన్లలో 'ప్రజలు పెట్టిందేదయినా తినాలి' అని విద్య గరిపేవారు. ఈ క్యాంపెయిన్‌లలో భాగంగా విద్యార్థులు మొదట వెళ్ళింది దళితుల దగ్గరికే కాబట్టి దళిత తల్లులు పెట్టిన గొడ్డు, పంది మాంసాలతో సహ ప్రతిదీ విద్యార్థులు తిన్నారు. అలా తినడం చైతన్యానికి ప్రతీకగా పరిగణించబడేది. డీక్లాసిఫై అయ్యారని చెప్పుకోవడానికి ఇది కూడా ఒక గీటురాయి అయిపోయింది.

ఇక ప్రజా సంఘాలు అభివృద్ధి చెంది సాయుధ దళ నిర్మాణాలు ఏర్పడడం మొదలయ్యాక కూడా దళాలు ఎక్కువగా ఆధారపడింది మైదాన ప్రాంతాల్లో దళితులపై, అటవీ ప్రాంతాల్లో ఆదివాసులపై కాబట్టి ఆ సెక్షన్‌లు ప్రీతిగా తినే గొడ్డు, పంది తదితర మాంసాలు దళాల ఆహారంలో భాగం కాసాగాయి. నేడు ఎ.ఒ.బిగా, ఎన్.టి, డి.కెగా పిలవబడుతున్న ఆదివాసీ ప్రాంతాల్లో ప్రజలు గొడ్డు, పందితోపాటు ఎండ్రకాయలు, ఎలుకలు, పందికొక్కులు, కప్పలు, పాములు, నత్తలు, చీమలు వంటివెన్నింటినో తింటారు. ఇక అడవి జంతువులు సరే సరి. మైదాన ప్రాంతాల నుండి, పట్టణాల నుండి దళాల్లోకి వచ్చిన మొదటి తరం వారందరూ వీటిని తిన్నారు. అలా తినడం వల్లనే వాళ్ళు ఆదివాసులతో మమేకం అవగలిగారు. వాళ్ళు తినడమేకాక తమ తరువాత వచ్చిన వారిని కూడా అన్ని మాంసాలు తినేలా ప్రోత్సహించారు. అలా తినకపోవడం అంటే చైతన్యంలో ఒకమెట్టు వెనుకబడడమే అని విద్య గరిపారు. దానితో రకరకాల కుల, వర్గ, సామాజిక నేపథ్యం నుండి వచ్చిన వారు కూడా అన్ని రకాల మాంసాలూ, ఆహార పదార్థాలు తినడం అలవాటు చేసుకున్నారు. నేడయితే పార్టీ, ప్రజాసైన్యం, సంఘాలు వీటన్నింటిలో మెజారిటీ ఆదివాసీ, దళిత నేపథ్యం నుండి వచ్చిన వారే ఎక్కువ కాబట్టి ఇప్పటి తరాలకు ఇటువంటి మాంసాలు తినాలని ప్రత్యేకంగా విద్య గరపాల్సిన అవసరం పెద్దగా ఉండదు. దళాల స్థాయి నుండి నేడు బెటాలియన్లుగా ఎదుగుతున్న ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం

మెనూలో మాంసాహారం అంటే పంది, గొడ్డు మాంసాలే. కోడి, మేకలతో పోల్చుకుంటే అవి బాగా అగ్గువే కాకుండా బలవర్ధకం కూడా కాబట్టి ఈ మాంసాలే నేడు సాధారణం అయిపోయాయి.

ఆదివాసీ ప్రాంతాల్లో హిందూ మత చొరబాటు చాలా కాలంగా కొనసాగుతున్నది. అనేక మత సంస్థలు, ఆశ్రయాలు, బాబాలు ఆదివాసులను హైందవీకరించి వాళ్ళ ఆహారపు అలవాట్లను, ముఖ్యంగా మాంసాహారాన్ని మాన్పించారు. ఆదివాసీ సమాజాన్ని నిలువునా చీల్చి ఆహారపు అలవాట్ల ప్రాతిపదికపై అస్పృశ్యతను కూడా ప్రవేశపెట్టిన ఉదాహరణలు ఉన్నాయి. (క్రిస్టియన్ మతం చొరబాటు కూడా కొంత ఉన్నప్పటికీ అది ఆదివాసుల ఆహారపు అలవాట్ల విషయంలో విధి నిషేధాల్ని ప్రవేశపెట్టలేదు.) గొడ్డు మాంసం తినడాన్ని నీచమైనదిగా ప్రచారం చేస్తూ, అది తినేవాళ్ళను అంటరాని వాళ్ళుగా చూసే హిందూ మతోన్మాదులు, ఇదే మాంసం ప్రధానంగా తినే అమెరికా తదితర సామ్రాజ్యవాద దేశాధినేతలు, పెట్టుబడిదార్లు ఎవరు మన దేశానికొచ్చినా వంగి వంగి సలాంలు కొడతారు. అదే మాంసంతో వాళ్ళకు విందులు చేస్తారు. అయితే ఆదివాసులు తమ ఆహారపు అలవాట్లపై హిందూ మతోన్మాదులు విధిస్తున్న ఆంక్షలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. విప్లవోద్యమ వ్యాప్తికి ముందే ఇలాంటి ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర దండకారణ్య ఆదివాసులకున్నది.

విప్లవోద్యమం బలపడుతున్న క్రమంలో ఈ మతాల చొరబాటు, మత సంస్థల ప్రభావం చాలా వరకు నిలిచిపోయింది. అయితే విప్లవోద్యమం బలహీనంగా ఉన్న చోట హిందూమతం చొరబాటు ఇప్పటికీ బలంగానే ఉన్నది. ఆదివాసులలో హిందూ మత ప్రభావం మూలంగా గొడ్డు మాంసం తినడాన్ని నీచమని భావించే ధోరణి పెరుగుతున్నది. ముఖ్యంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు గొడ్డు మాంసం తినడాన్ని నిరుత్సాహపరుస్తున్నారు. చదువుతుంటే కొన్ని పదాలు పలకడం రాని విద్యార్థులను 'గొడ్డు మాంసం తినేవాళ్ళకు నోరెలా తిరుగుతుంద'ని హిందూత్వ భావజాలం గల ఉపాధ్యాయులు ఎగతాళి చేయడం సాధారణ విషయం. గొడ్డు మాంసం తినేవాళ్ళకు చదువు సరిగా రాదనే ప్రచారం కూడా ఉంది. ఈ కారణంగా కొంతమంది విద్యార్థి దశలోనే గొడ్డు మాంసం తినడాన్ని వదులుకుంటున్నారు. అయితే ఇటువంటి వాళ్ళు కూడా విప్లవోద్యమంలో, ప్రజాసైన్యంలో చేరాక గొడ్డుమాంసం తినడాన్ని అలవాటు చేసుకుంటున్నారు. విప్లవోద్యమం కొత్తగా విస్తరిస్తున్న ప్రాంతాల్లో అప్పటికే హిందూ మత ప్రభావంతో గొడ్డు మాంసం తినడం మానేసిన ఆదివాసులు ప్రజా విముక్తి గెరిల్లా సైనికులతో కలిసి తిరిగి గొడ్డు మాంసం తినడం ప్రారంభిస్తున్నారు. సంఖ్యలో తక్కువే అయినప్పటికీ ముస్లిం మత నేపథ్యం నుండి విప్లవోద్యమంలోకి వచ్చిన కామ్రేడ్స్ కూడా ఇక్కడ పందిమాంసం తినడాన్ని అలవాటు చేసుకుంటున్నారు. అట్లా తినడానికి అవసరమైన ప్రోత్సాహం, విద్య ఇక్కడ దొరుకుతున్నది. ఈ రకంగా విప్లవోద్యమం అట్టడుగు ప్రజల ఆహారపు అలవాట్లను తన ఆహారపు అలవాట్లుగా మార్చుకోవడమే కాకుండా వివిధ మతాల ఛాందస భావజాలాల నుండి ప్రజల ఆహారపు అలవాట్లను పరిరక్షిస్తున్నది. ప్రజల ఆహారపు అలవాట్లపై రుద్దుతున్న ఆంక్షలను పోగొడుతున్నది.

చత్తీస్‌గఢ్‌ను పాలిస్తున్న సంఘ్ ముఠా సర్కారు 2008లో రూపొందించిన బి.ఎ రెండో సంవత్సరం చరిత్ర పాఠ్య పుస్తకంలో ఆదివాసుల సంస్కృతిని, ఆహార అలవాట్లను అవమానపరుస్తూ పలు తప్పుడు సూత్రీకరణలు చేసింది. 'గోండ్' అనే పదం గొడ్డు మాంసం నుండి వచ్చింది కాబట్టి ఆదివాసులు తమను 'గోండ్'గా పిలవడాన్ని అవమానంగా భావిస్తారు అనే వ్యాఖ్య వాటిలో ఒకటి. దీనిపై స్పందిస్తూ ఆ పాఠ్యపుస్తకాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్రమంతటా ఆదివాసులు ఉద్యమించారు. అయితే ఈ ఉద్యమంలో 'గోండ్' అనే పదం గొడ్డు మాంసం నుండి వచ్చినది కాదని జరిగినంత చర్చ గొడ్డు మాంసం తినడాన్ని అవమానంగా భావించాల్సిన అవసరం లేదనే విషయంపై జరగలేదు. విప్లవోద్యమం కూడా ఈ సమస్యను చేపట్టి 'గోండ్' అనే పదానికీ, ఆదివాసులకు ఇష్టమైన గొడ్డు మాంసం తినే అలవాటుకూ ఎలాంటి పొంతన లేదని స్పష్టం చేస్తూనే ఇవేవీ కూడా ఆదివాసులు అవమానంగా భావించే అంశాలు కావని స్పష్టం చేసింది. ఆదివాసుల ఆహార అలవాట్లపై సంఘ్ ముఠా చేస్తున్న పరోక్ష దాడిగానే దీన్ని భావించాలని చెబుతూ ఈ కుట్రను యావత్ పీడిత ప్రజలు సమైక్యంగా ఎదిరించాలని ప్రజలకు పిలుపునిచ్చింది.

అయితే విప్లవోద్యమంలో భాగస్వాములైన ప్రతిఒక్కరూ గొడ్డు, పంది వంటి మాంసాలను తింటారని చెప్పుకోవడం అతిశయోక్తే అవుతుంది. కొందరు ఆరోగ్య కారణాల వల్ల ఈ మాంసాలకు దూరంగా ఉంటే చాలా కొద్ది శాతం కామ్రేడ్స్ డీ క్లాసిఫై కావడంలో వెనకబడడం వల్ల కోడి, మేకవంటి మాంసాలను మాత్రమే తింటూ, పంది, గొడ్డు వంటి మాంసాలను తినడానికి వెనుకాడుతున్నారు. ఆరోగ్య కారణాల వల్ల కాకుండా ఇటువంటి మాంసాలను తినని కామ్రేడ్స్ 'తాము తినము' అనే విషయాన్ని సిగ్గుపడుతూ చెప్పుకుంటారు. ఎవరైనా దాన్ని గర్వంగా, గొప్పగా చెప్పుకుంటే మాత్రం వాళ్ళ చైతన్య రాహిత్యానికి ఇతర కామ్రేడ్స్ మనసులోనే నవ్వుకుంటారు, లేదా విమర్శిస్తారు. ఇటువంటి మాంసాలను తినకపోవడం అనేది చైతన్య రాహిత్యం అనే విషయం పార్టీలో ఎంతగా స్థిరపడిపోయిందంటే... ఒకసారి అమరుడు కామ్రేడ్ ప్రసన్నతో ఒక కామ్రేడ్ మరొక సీనియర్ కామ్రేడ్ గురించి చెబుతూ ఆయన గొడ్డుమాంసం తినడని చెప్పాడు. వెంటనే కామ్రేడ్ ప్రసన్న 'అరే తినడా! ఆయనకేం జబ్బు?' అనడిగాడు. అప్పుడు 'తినకపోవడమంటే జబ్బే అనుకోవాల్నా, ఇష్టం లేకపోవడం కావొచ్చుగా' అని నేనంటే 'ఆ స్థాయి కామ్రేడ్‌లో ఆ మాత్రం చైతన్యం ఉండదా అక్కా' అన్నాడు తను. ఇక్కడ మరొక నా అనుభవాన్ని కూడా చెబుతాను. నేను బైట పని చేస్తున్న సమయంలో నేను, పార్టీ సభ్యురాలైన మరొక కామ్రేడ్ కలిసి ఏదో పనిమీద ఒక పట్టణానికి వెళ్ళాం. ఆ సమయంలో ఒకరి ఇంటికి వెళ్ళాం. ఉద్యోగి అయిన ఆ ఇంటి యజమానురాలు కూడా పార్టీ సభ్యురాలే. బ్రాహ్మణ కుల నేపథ్యం నుండి వచ్చిందామె. మా గురించి ఆమెకు పెద్దగా తెలియదు, ఆమె గురించి మాకూ పెద్దగా తెలియదు. మాకు ఒకరి గురించి మరొకరికి తెల్సిందల్లా

వ్యాసం

కర్నూలు మహాసభల ప్రసంగపాఠం

దండకారణ్య అభివృద్ధి నమూనా ప్రగతి భావన

- పాణి

(గత సంచిక తరువాయి...)

(2)

3.ప్రగతి భావన :

మార్క్సిస్టులకు దేనినైనా అర్థం చేసుకోవడానికి ప్రగతి, న్యాయం అనేవి ముఖ్యమైన గీటురాళ్లు. న్యాయం అనే విషయంలో మార్క్సిస్టులు చాలా అప్రమత్తంగా ఉంటారు. ఏ విషయంలోనైనా న్యాయ భావన లేకుండా ఏ వైఖరీ తీసుకోరు. నిజానికి న్యాయ భావనను మార్క్సిస్టులే కాక ప్రజాస్వామికవాదులందరూ పాటిస్తారు. పరిగణనలోకి తీసుకుంటారు. ఈ కారణం వల్లే రాజకీయ, సిద్ధాంతపరమైన ఏకీభావం లేకపోయినా ప్రజాపోరాటాల్లోని న్యాయకాంక్షను అలాంటి వాళ్లంతా సమర్థిస్తారు. దానికోసం ధృడంగా నిలబడతారు.

మార్క్సిస్టులకు ఇది మాత్రమే చాలదు. మార్క్సిస్టు సిద్ధాంత ధృక్పథంలో ప్రగతి భావన చాలా కీలకమైనది. కానీ మార్క్సిస్టు శిబిరంలోనూ, బయటా ప్రగతిని చాలా సాధారణ అర్థంలోనే చూస్తుంటారు. ఉనికిలో ఉన్నదానికంటే ఉన్నతమైన ఆలోచనలను, విలువలను, ప్రక్రియలను ప్రగతిగా భావిస్తుంటారు. ఇది తప్పుకాకపోవచ్చుగాని, మార్క్సిస్టులకు ఇదే సరిపోదు. నూతన సమాజ నిర్మాణం కోసం పోరాడేవాళ్లకు ప్రగతి అనేది చాలా లోతైనా, గంభీరమైన ఆచరణాత్మక భావన. అది ఎలా ఉంటుందో ఆదివాసీ పోరాటాలను ఇతరులు అర్థం చేసుకోవడానికి, మార్క్సిస్టులు అర్థం చేసుకోవడానికి ఉండే తేడాలో గమనించవచ్చు.

చరిత్రలో చాలా ప్రముఖమైన రెండు ఆదివాసీ పోరాటాలను ఇక్కడ గుర్తుకు చేసుకుందాం. 1. కాకతీయ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సమ్మక్క, సారలమ్మల పోరాటం. 2. బ్రిటిష్ వలసవాదానికి వ్యతిరేకంగా జరిగిన మహత్తర భూంకాల్ పోరాటం. మొదటిది ఆదివాసీ ప్రాంతంలోకి రాజరికపు చొరబాటును ఎదుర్కొంటే, రెండోది వలసవాదుల చొరబాటును ఎదిరించింది. ఈ పోరాటాలు ఇవ్వాల్టి ఉద్యమానికి గొప్ప ప్రేరణగా నిలుస్తాయి. ముఖ్యంగా భూంకాల్ పోరాటం ఎంత విస్తృతమైనదో, లోతైనదో దండకారణ్య విప్లవోద్యమమే వెలుగులోకి తెచ్చింది. ఆదివాసులు అప్పటిదాకా జరిపిన ఇతర పోరాటాలకంటే వలసవాద వ్యతిరేక భూంకాల్ చిరస్మరణీయమైనది. అయినా కూడా ఈ రెండు పోరాటాలకు - 1980లలో మొదలై ఇవాళ మావోయిస్టు పార్టీ నేతృత్వంలో కార్పొరేట్ సంస్థల చొరబాటుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జరుగుతున్న విప్లవోద్యమానికి ఒక ముఖ్యమైన తేడా ఉంది.

విప్లవకారులు దండకారణ్యం వెళ్లాక ఆదివాసులకు ఆధునికతా

మేమంతా పార్టీ సభ్యులం అనేది మాత్రమే. ఆమె మమ్మల్ని 'తింటారా తినరా' అనే విషయం కనుక్కోకుండానే పందిమాంసం తెప్పించి వండింది. నాతో ఉన్న మరో కామ్రేడ్ అప్పటి దాకా అటువంటి మాంసాలను తిని ఉండలేదు. 'ఎట్ల మరి నువ్వు తినవని చెబుదామా' అని నేనంటే, 'కనీసం మనం తింటామా తినమా అని కూడా కనుక్కోకుండా తను తెప్పించి వండిందంటే పార్టీ సభ్యులం కాబట్టి మనం కచ్చితంగా తింటామని తను అనుకొని ఉంటుంది. ఇప్పుడు నేను తిననంటే నా సిగ్గుపోతుంది, కాబట్టి నోర్మూసుకొని తింటాను' అంది తను. అలా మా అందరితోపాటు తను తిన్నది కూడా. అప్పుడే కాదు ఆ తర్వాత కూడా దాన్ని కొనసాగించింది.

బయటి సమాజంలో కొన్ని రకాల మాంసాల్ని తినడం నామోషిగా పరిగణించబడుతుంటే, విప్లవోద్యమంలో మాత్రం కొన్ని రకాల మాంసాలు తినకపోవడం చైతన్య రాహిత్యంగా పరిగణించబడుతుంది. అంటే తలకిందులుగా ఉన్న లేదా తలకిందులుగా తయారైన ఎన్ని విలువలు ఇక్కడ సరిచేయబడుతున్నాయో!

నేడు విద్యార్థులు గొడ్డు కూరను యూనివర్సిటీ హాస్టల్ మెనూలో చేర్చాలని చేస్తున్న డిమాండ్ నిజానికి చాలా చిన్నది. తమకు నచ్చిన ఆహారాన్ని తినే హక్కును కాపాడుకోవడం, తమ ఆహారపు అలవాటును గౌరవించాలనుకోవడం చాలా సహజమైన విషయం. అది ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం కూడా. కాని దీనికోసం పెద్ద పెనుగులాట జరుగుతున్నది. పెద్ద సాంస్కృతిక పోరాటం జరుపవలసి వస్తున్నది.

కాని విప్లవోద్యమం బలంగా ఉన్న ప్రాంతాల్లో ప్రజల ఆహారపు అలవాట్లు పరిరక్షించడమే కాదు వాటిని విప్లవోద్యమం సొంతం చేసుకుంది. అందుకోసం పోరాడుతున్న ప్రజలకు అండగా నిలబడింది. అలా అది ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నది. హిందూ మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా సైద్ధాంతికంగా పోరాడుతూ ప్రధానంగా విద్య గరపడం, చైతన్య స్థాయిని పెంచడం ద్వారానే ఇది సాధ్యమవుతున్నది. అంటే వర్గపోరాటం ముందుకు పోయే క్రమంలో ఇటువంటి ఎన్నో సాంస్కృతిక విజయాలు చేకూరుతాయనేది దీని ద్వారా అర్థం చేసుకోవచ్చు. నేడు విద్యార్థులు చేస్తున్న ఈ సాంస్కృతిక పోరాటం కూడా వర్గ పోరాటంలో భాగమే అనీ, దీన్ని మరింత స్పష్టతతో, విశాల ప్రాతిపదికపై కొనసాగించాల్సిన అవసరం ఉందనీ దీని ద్వారా తెలిసి వస్తున్నది.

(గొడ్డు మాంసాన్ని తమ మెనూలో చేర్చాలని పోరాడుతున్న విద్యార్థులకు సంఘీభావంతో)

సంపర్కం కలిగింది. 'ఆధునిక' సమాజంలో పుట్టి పెరిగినవాళ్లు కావడం వల్ల, పెట్టుబడిదారీ విధానం ఆధునికత మీద ప్రసరింపజేసిన నీలి నీడలపై తీక్షణమైన విమర్శ పెడుతూనే ఆధునికతకు అసలైన వారసుడిగా మార్క్స్ చూపిన ఒరవడిని స్వీకరించినందు వల్ల మావోయిస్టులు ఆదివాసీ ఉద్యమాలను మిగతా అందరికంటే చాలా స్పష్టంగా చూడగలిగారు. మార్క్సిజమనే ఆధునిక శాస్త్రీయ సిద్ధాంతం వెలుగులో ఈ సమాజాన్ని అర్థవంతమైన ఆధునిక వ్యవస్థగా తీర్చిదిద్దడమనే కర్తవ్యం స్వీకరించినవాళ్లు కాబట్టి దండకారణ్యంలో వాళ్లు చేసిన కృషిలో ప్రగతి భావన చోదకంగా పని చేసింది.

ఇక్కడ కాసేపు సాహిత్యంలోకి వెళ్లి ఒక ఉదాహరణ గుర్తు చేసుకుందాం. మనందరికి ప్రియమైన రాగో నవల మావోయిస్టుల కృషికి, అవగాహనకు సృజనాత్మక కరూపం. ఈ నవల సందర్భంగా చాలా విలువైన చర్చ జరిగింది. దాని గురించి మరో ముఖ్యమైన విషయాన్ని కూడా ఇక్కడ విశ్లేషించుకోవచ్చు. 1990లనాటికి రాగో అనే ఆదివాసీ యువతి కథానాయక కావడమే ఒక అపురూపం. ఇది ఎలా సాధ్యమైంది?

ఆమె ఇష్టం లేని పెళ్లికి తలవంచదల్చుకోలేదు. తన అభిరుచికి అనుగుణంగా బతకాలనుకుంటుంది. తన జీవితాన్ని తాను నిర్దేశించుకోవాలనుకుంటుంది. తన బతుకును ఏవో బాహ్యశక్తులు నిర్ణయిస్తే బేలగా ఉండిపోలేదు. ఇవి ఏం తెలియజేస్తున్నాయి?

తెగ కట్టుబాట్లలో వ్యక్తి ఇష్టా ఇష్టాలకు, అభిరుచులకు చోటు ఉండదు. అసలు తెగలో వ్యక్తి ఉండే అవకాశమే లేదు. వ్యక్తి అనే భావనే ఉండదు. అందునా ఆడకూతురికి తెగలో ఏ రకమైన ఉనికి లేదు. కేవలం మొగవాడి నీడ మాత్రమే. ఇట్లాంటి తెగ సంబంధాల్లో రాగో అనే అమ్మాయి మొదటిసారి 'నేను' అనే వైపు నుంచి ఆలోచిస్తుంది. నేను కేంద్రంగా తన ఆచరణను తీర్చిదిద్దుకుంటుంది. ఇవి ఏం తెలియజేస్తున్నాయి?

ఆధునికపూర్వ దశలోని తెగల సామాజిక.. సామూహిక సంబంధాల్లోంచి వ్యక్తి ఆవిర్భావం జరిగింది. అందువల్లనే సమస్త తెగ బంధనాలను, రీతి రివాజులను ఎదిరించేందుకు అవకాశం కలిగింది. మానవజాతి వికాసంలో వ్యక్తి ఆవిర్భావం ఆధునికతకు ఒకానొక సంకేతం.

ఇలాంటి ధిక్కారాలు గత చరిత్రలో ఇంకా జరిగి ఉండవచ్చు. కానీ విప్లవోద్యమం ఆదివాసీ సామాజిక వ్యవస్థనే కదలబార్చింది. వాళ్లు ఎంత స్వేచ్ఛావర్తనులైనా వాళ్లొక సామాజిక వ్యవస్థ బంధనాల్లో ఉన్నారని, అది ఆధునిక పూర్వ సామాజిక వ్యవస్థ అనీ మర్చిపోవడానికి లేదు. ఆ వ్యవస్థ అందరినీ.. అందునా మహిళలను దారుణంగా కట్టిపడేసింది. తెగ అంటే కేవలం సామూహిక కట్టుబాట్లు మాత్రమే అని చెప్పుకోదగిన వ్యవస్థ అది. ఆదివాసులు ప్రకృతిలో స్వేచ్ఛను అనుభవించి ఉండొచ్చుగాని సామాజిక వ్యవస్థలో స్వేచ్ఛ అనేదే లేదు. ఎందుకంటే – స్వేచ్ఛ అంటే వ్యక్తి స్వేచ్ఛ అనే అర్థం. అసలు వ్యక్తే లేని వ్యవస్థలో స్వేచ్ఛ గురించిన ప్రశ్నే లేదు. ప్రకృతిలో అనుభవించిన స్వేచ్ఛ కూడా పసిపిల్లల అనుభవం వంటిదే. ఆదివాసుల్లోని సమిష్టితత్వం కూడా ఆ వ్యవస్థ విధించిన పరిమితులకు లోబడినదే. పూర్తిగా ఆ వ్యవస్థ నిర్ణయించేదే. ఇతర జన సముదాయాలపట్ల.. ప్రత్యేకించి బైటి ఆధిపత్య శక్తుల పట్ల వాళ్ల దృఢమైన వ్యతిరేకత కూడా ఈ సామాజిక వ్యవస్థ నిర్మించిన సమిష్టితత్వం నుంచి వచ్చిందే. ఎట్టి పరిస్థితిలోనూ తమ సామాజిక వ్యవస్థకు భిన్నమైన శక్తులను లోపలికి రానీయరు. చరిత్రలో బైటి శక్తులకు వ్యతిరేకంగా ఆదివాసీ పోరాటాలన్నీ ఈ కారణం వల్ల జరిగినవే.

భూంకాల్ పోరాటం కూడా తెగ అనే అంతర్గత వ్యవస్థలోని సమిష్టితత్వం ప్రేరణతో, శక్తితో, తెగింపుతో చేసిందే. దాని విశిష్టతను ఇసుమంత కూడా తగ్గించకుండానే ఈ పరిశీలన చేయవచ్చు. కానీ మావోయిస్టులు అక్కడికి వెళ్లాక తెగలోని అంతర్గత వ్యవస్థ పట్టు సడలి దండకారణ్యంలో వ్యక్తి వికాసం ప్రారంభమైంది.

ఆదివాసుల సామాజిక వ్యవస్థ దాదాపుగా ఆచారాలు, సంప్రదాయాలు, కట్టుబాట్ల రూపంలో ఉనికిలో ఉంటుంది, వాటికి లోబడి ఉండే జన సముదాయం వల్ల ఆ వ్యవస్థ మనుగడలో ఉంటుంది. మావోయిస్టులు చాలా జాగ్రత్తగా దానితో తలపడ్డారు. బైటి సమాజం నుంచి వెళ్లీ.. వాళ్ల ఆంతరంగిక వ్యవస్థలో మార్పులు తీసుకరావడానికి ప్రయత్నించి సఫలం కావడంలోనే మావోయిస్టుల విజయం ఉంది.

ఫారెస్టు అధికారులతో, మైదాన ప్రాంతం వాళ్లతో ఆదివాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులతోపాటు ఆచారాలు, కట్టుబాట్లతో అతి జాగరూకతతో వ్యవహరించారు. వాళ్లు నొచ్చుకోకుండా ఆలోచించేలా ఆ పని చేశారు. అట్లాగే వలసానంతరం ఆదివాసీ సమాజం మీద ఎంత పలుచగానైనా బైటి సమాజం ప్రభావం మొదలైంది. ఒక రకంగా చెప్పాలంటే – ఆదివాసీల జీవితాన్ని.. మొత్తం సమాజంలో భాగంగా చూడాల్సిన దశ మెల్లగా మొదలైంది. మావోయిస్టుల ప్రయత్నానికి ఇది కూడా ఒక సానుకూల వాతావరణం ఏర్పరిచింది. భూంకాల్ పోరాటం నాటికి ఈ పరిణామం లేదనే చెప్పాలి.

ఆదివాసీ సామాజిక వ్యవస్థ ప్రాచీనమైనది, సొంత ఆస్తి లేనిది. దానిపట్ల విప్లవకారులు కాల్పనిక ఆరాధన ప్రకటించలేదు. దానికి ఏదో విపత్తు వస్తుందని, దాన్ని కాపాడాలనీ అనుకోలేదు. అసలు అలాంటి వ్యవస్థలను పరిరక్షించడం తమ కర్తవ్యం అనుకోలేదు. ఎందుకంటే వారి లక్ష్యం పరివర్తన. ఆ జీవితంలోని మానవీయాంశ, స్వచ్ఛత, సొంత ఆస్తి లేకపోవడం వల్ల స్వార్థరాహిత్యం మొదలైనవి అపురూపమైనవే. అయితే ఆదివాసులు తాము జీవిస్తున్న సామాజిక వ్యవస్థ నుంచి చైతన్యయుతమైన ప్రయత్నంతో, ఉన్నతమైన సామాజిక దశలోకి చేరుకోవాలనే ఇచ్ఛాపూర్వక సంసిద్ధతతో ముందుకు నడవాల్సిందే. ఆధునికులు కాబట్టి మావోయిస్టులు ఆ ప్రయాణానికి చేయూత నిచ్చారు. దానికి ఒక దారి, గమ్యం కూడా ఎలా ఉంటుందో వాళ్లకు అర్థమయ్యే పద్ధతిలో చెప్పి వొప్పించారు.

ఇదంతా ఆదివాసీ సామాజిక వ్యవస్థ కదలబారిందనడానికి నిదర్శనం. ఇందులోంచి అత్యద్భుతమైన శక్తి విడుదలైంది. రాగో అక్కడి నుంచే పుట్టింది. రాగో ఏమవుతుంది? అనే కొందరు చర్చించారుగాని అసలు ఈ రాగో అనే ఆదివాసీ పిల్ల ఎక్కడి నుంచి చరిత్ర రంగస్థలం మీదికి తోసుకొని వచ్చింది? ఆ పిల్ల ఒక్కతే కాదు..

లక్షోపలక్షల ఆడవాళ్లను వెంటేసుకొని వచ్చింది. ఆదివాసీ సామాజిక వ్యవస్థ బంధనాల నుంచి వాళ్లను విముక్తం చేసి ఒక ఆధునిక ప్రక్రియలోకి తీసుకొని వచ్చింది.

దండకారణ్యంలో ఏం జరుగుతోంది? అనేదానికి ప్రత్యామ్నాయ అభివృద్ధి కార్యక్రమాల్లోని విశేషాలు ఎన్నయినా చెప్పవచ్చుగాని ... ఈ మొత్తం ఆచరణలో మహిళలు 40% మంది ఉండడమే విప్లవం సాధించిన ఘన విజయం. రాజకీయ నిర్మాణాల్లో, విప్లవ సైన్యంలో, చివరికి ఎన్‌కౌంటర్ హతుల్లో, జెయిళ్లలో కూడా మహిళలు ఇంత పెద్ద ఎత్తున ఉండడం అనేది ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి సూచిక. అంతే కాదు.. ప్రగతికి ఒక దృష్టాంతం.

మావోయిస్టు ఉద్యమం వల్ల ఆదివాసులు రెండు రకాల బంధనాల నుంచి బైటికి వచ్చారు. ఒకటి సామాజిక బంధనాల నుంచి బైటికి రావడం. రెండు ప్రకృతిపట్ల భయంగా, విధేయంగా లోబడి ఉండే స్థితి నుంచి బైటికి రావడం. అంటే ప్రకృతిని అర్థం చేసుకోవడం. ఇవి రెండూ హేతుచింతనకు సంబంధించినవి. హేతుబుద్ధి అనేది ఆధునికతకు గుండెకాయ. ఇవాళ దండకారణ్యంలో యావత్ ప్రపంచాన్ని ఆకర్షించే అనేక అద్భుతాల వెనుక ఈ పరిణామం కీలకమైనది. వాళ్లు చేస్తున్న ప్రయోగాలేవీ అక్కడున్న పాత సామాజిక వ్యవస్థ అనుమతిచ్చేవి కావు. నాగలి పట్టడమే ఆడవాళ్లకు నిషిద్ధమైన చోట మహిళలు ఉత్పత్తిలో పాల్గొనడం, తుపాకీపట్టి వర్గయుద్ధంలో పాల్గొనడం ఆ వ్యవస్థలో ఎవ్వరూ ఊహించలేరు.

దండకారణ్యంలో ఆదివాసులను ఆర్థికేతర.. లేదా.. సాంఘిక సాంస్కృతిక బంధనాల నుంచి బైటికి నడిపించే ప్రక్రియే చాలా పెద్ద ఎత్తున జరిగింది. ఇది ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి దారి తీసింది. ఇది ఆదివాసీ సమాజానికి సంబంధించిన ప్రత్యేకమైన క్రమం. అన్ని సమాజాల్లో ఇట్లాగే జరగాలని లేదు. సాంఘిక సాంస్కృతిక బంధనాలు పెద్దగా మారకుండానే ఉత్పత్తి శక్తుల అభివృద్ధి జరిగే సమాజాలు కూడా ఉండొచ్చు. వలసవాద కాలంలో భారతదేశంలో జరిగిన మార్పులకు ఈ పార్శ్వం ఎక్కువగా ఉంది.

ఉత్పత్తిశక్తుల అభివృద్ధి వల్ల ఆర్థిక ఉత్పాదకత పెరగడం అనే అర్థంలోనేగాక, సాంఘిక సాంస్కృతిక బంధనాలన్నిటి నుంచి మనిషి విముక్తం కావడమే ప్రగతి. ఇది తిరిగి ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి దోహదకారి అవుతుంది. ఎందుకంటే అభివృద్ధి అనేది ప్రగతిలో భాగం. ప్రస్తుతం ఉన్న సామాజిక వ్యవస్థ నుంచి మరో వ్యవస్థలోకి పరివర్తన చెందడం ప్రగతి. అందువల్ల ప్రగతి అనేది చారిత్రకమైనది. అంతిమంగా ఇప్పుడున్న ఉత్పత్తి ప్రక్రియల్లో వర్గాల స్థానం మార్చుతూ కొత్త ఉత్పత్తి ప్రక్రియల దిశగా చేసే ప్రయాణం.

మార్క్సిస్టులు కేవలం న్యాయ భావన నుంచే మాట్లాడడం కుదరదు. న్యాయాన్యాయాల చర్చ ప్రస్తుత సమాజ పరిధిలోని రోజువారీ విషయాలు వివరించడానికి, అలాంటి వాటిపట్ల ఒక వైఖరి తీసుకోడానికి దారి చూపుతుంది. కానీ మార్క్సిస్టులు పరివర్తన కేంద్రంగా ఆలోచిస్తారు కాబట్టి దానికి ప్రగతి అనేది అత్యంత కీలకమైన పనిముట్టు. ప్రగతి భావన గురించి ప్రత్యేక శ్రద్ధ లేకుండా ఉద్యమ విషయాలను మార్క్స దృష్టితో వివరించడం కష్టం. అయినా ఇప్పటికీ ఈ భావన వల్ల అదనంగా వొనగూరే ప్రయోజనం ఏమిటి? అనే సందేహం ఉండొచ్చు.

ఆధునికతపట్ల మన అవగాహననుబట్టి ప్రగతి భావనకు ప్రాధాన్యత దొరుకుతుంది. బూర్జువా ఆధునికత మీద తిరుగులేని విమర్శ పెట్టిన మార్క్స్ సైద్ధాంతిక వారసులకు ఆధునికత అనేది అతి ముఖ్యమైన విషయం. దీని మీద ఎంత శ్రద్ధ ఉంటే అంతగా ప్రగతి భావన మన సామాజిక విశ్లేషణలో చోటు సంపాదించుకుంటుంది.

ఇది లేకపోతే వచ్చే చిక్కేమంటే – ఉదాహరణకు... ఆదివాసుల గురించి మాట్లాడుకొనేటప్పుడు ఆధునిక పూర్వ వైఖరులు తీసుకొనే ప్రమాదం ఏర్పడుతుంది. అనేకానేక కారణాల వల్ల మన విప్లవోద్యమం ఆదివాసీ సమాజంలో కేంద్రీకరించి ఉన్న ఈ ప్రత్యేక సందర్భంలో.. మొత్తం విప్లవం గురించీ, పరివర్తన గురించీ మాట్లాడుకోవడంలో కూడా ఈ ధోరణి తొంగి చూసే అవకాశం ఉంటుంది. ఆధునిక శాస్త్రీయ సామాజిక సిద్ధాంతం స్వీకరించినవాళ్లుగా మనం ఆధునికానంతరవాదులను, బూర్జువా ఆధునికులను ధాటీగా ఎదుర్కొన్నట్లు ఆధునిక పూర్వవాదులను నిలువరించలేకపోగా మన వాదనలో కూడా ఆధునికపూర్వ నొక్కు ఉంటే ప్రమాదమే.

ఆధునికానంతర వాదం మీద మార్క్సిస్టు వైఖరి ఏమిటి? అనే ప్రశ్న విప్లవ శిబిరాన్ని కొంచెం కకావికలం చేసినమాట వాస్తవమే. నిజానికి ఇది సైద్ధాంతిక స్థాయి నుంచికాక రాజకీయంగా ఆ వాదాలను ఎదుర్కోవాలనే ప్రయత్నం నుంచి పై ప్రశ్న వచ్చింది. అయినా అది చాలా అవసరమైనది. నిజంగానే సైద్ధాంతిక తలం నుంచి పై ప్రశ్న వచ్చిఉంటే అనుబంధంగానైనా మరో ముఖ్యమైన ప్రశ్న ఎదురయ్యేది. నిజానికి ఇది మొదటే వేసుకోవాల్సిన ప్రశ్న. అదేమంటే.. ఆధునికత మీద మన (మార్క్సిస్టు) వైఖరి ఏమిటి? అనేది. దీనికి సమాధానం వెతుక్కుంటే ఆధునికానంతర, ఆధునిక పూర్వ వాదాలను ఎదుర్కోవడం చాలా తేలిక.

మళ్లీ దండకారణ్యం దగ్గరికే వస్తే... అక్కడ ఆదివాసులు నిర్మిస్తున్న నూతన వ్యవస్థను బూర్జువా వ్యవస్థకు ప్రత్యామ్నాయమంటున్నామంటే- అంతిమంగా సోషలిజం దిశగా సాగే ప్రయాణంలో భాగం అనే అర్థంలో చెప్పడానికి ప్రగతి భావన చాలా అవసరం. అప్పుడు ప్రత్యామ్నాయం గురించి మాట్లాడడానికి కొత్త పరికరం మన చేతిలోకి వచ్చినట్టవుతుంది. ఇది మార్క్సిస్టు విశ్లేషణను విశాలం చేస్తుంది.

4. గ్రీన్‌హంట్ సందర్భంలో ప్రత్యామ్నాయ అభివృద్ధి గురించిన చర్చ :

ఈ ప్రసంగం మొదట్లో వివరంగానే చర్చించిన ప్రత్యామ్నాయ అభివృద్ధిని గ్రీన్‌హంట్ సందర్భంలో ఇంకా ముందుకు తీసుకపోవడానికి అవకాశం ఏమైనా ఉందా? అసలు ఆ అవసరం ఉన్నదా? ఉందనుకుంటే.. ఏ ఏ విషయాలు మన ముందుకు వస్తాయి? ఈ నాలుగో విభాగం ఇలాంటి ఆలోచనలతో ముగుస్తుంది. ఇందులో మూడు విషయాలు క్లుప్తంగా ప్రస్తావనకు వస్తాయి. దీంతో ఈ ప్రసంగపు చట్రం పూర్తవుతుంది.

1. గ్రీన్‌హంట్ అనే యుద్ధం వెనుక ఆదివాసీల ప్రత్యామ్నాయ అభివృద్ధిని ధ్వంసం చేయడం, ఆదివాసీ ప్రాంతాల్లోని కార్పొరేట్ సంస్థలు చొరబడి అక్కడి సహజ సంపదను కొల్లగొట్టడం అనే రెండు ముఖ్యమైన ప్రయోజనాలు పాలకవర్గానికి ఉన్నాయి. ఈ రాజకీయ, ఆర్థిక విషయాల గురించిన చర్చను యుద్ధం సమయంలో కొంచెం ముందుకు తీసికెళ్లవచ్చు.

ఇప్పటిదాకా విప్లవ, ప్రజాస్వామిక శిబిరాల నుంచి వచ్చిన విశ్లేషణ గమనిస్తే.. ఆదివాసీ ప్రాంతాల్లో ఎన్నెన్ని రకాల విలువైన ఖనిజ సంపదలు ఉన్నదీ, వాటిని కొల్లగొట్టడానికి ఎలాంటి ఒప్పందాలు జరిగిందీ, కార్పొరేట్ సంస్థలు అడవిలోకి ఎలా చొరబడుతున్నదీ చాలా వివరాలు కనిపిస్తాయి. ఈ కోణంలో సూక్ష్మస్థాయి సమాచారం, విశ్లేషణ వచ్చింది.

ఈస్టిండియా కంపెనీ కాలంలో కవలస దేశాల నుంచి ఇంగ్లాండ్‌కు ముడి పదార్థాల తరలింపు జరిగింది. అక్కడ సరుకులు తయారు చేసి తిరిగి భారత మార్కెట్లో అమ్ముకోవడం ద్వారా సామ్రాజ్యవాదులు లాభాలు పొందారు. వలసల విముక్తి, ఆ తర్వాత ప్రపంచ పెట్టుబడిదారీ విధానంలో వచ్చిన ముఖ్యమైన మార్పులు, ద్రవ్య పెట్టుబడి ప్రపంచీకరణ.. నేపథ్యంలో కార్పొరేట్ శక్తులు ఆదివాసీ ప్రాంతాల్లోని వనరులు కొల్లగొట్టాక వాటిని ఏం చేస్తాయి? అనేది ప్రధానమైన ప్రశ్న.

పెట్టుబడిదారీ విధానం... దాని ఉన్నత దశ అయిన సామ్రాజ్యవాద స్వభావం లాభాల వేట. లాభాల కాంక్ష ఆ వ్యవస్థను నడిపిస్తుంటాయి. కేవలం ముడిసరుకులు కైవసం చేసుకొని సంతృప్తి పడదు. దాని ఆయువు ఎక్కడ ఉంటుందంటే- ముడిపదార్థాలను కొల్లగొట్టాక శ్రమశక్తిని కారుచౌకగా కొని, ఉత్పత్తి చేసి అదనపు విలువను సొంతం చేసుకోవడంలో దాగి ఉంది. ఈ తర్కం మీద ఆధారపడి ఉండే సజీవ వ్యవస్థ అది. ఫ్యూడల్ కాలంలోలాగా రకరకాల రూపాల్లో సంపద దోచుకొని ఖజానా నింపుకొని రాజకీయాధికారం చెలాయించే వ్యవస్థ కాదు. మార్క్సిస్టు రాజకీయార్థిక విమర్శ - ముడి సరుకులు కొల్లగొట్టడంతోనే ముగిసిపోకుండా శ్రమశక్తిని సరుకుగా మార్చి, చౌకగా దాన్ని కొని, వస్తు ఉత్పత్తిలో అదనపు విలువ సొంతం చేసుకోవడం గురించి చెప్పడంతో పూర్తవుతుంది.

ఈ ద్రవ్య పెట్టుబడి యుగంలో సహజంగానే ముడిసరుకులు ఉన్న స్థావరాలకు పెట్టుబడి సునాయాసంగా తరలిపోతుంది. దండకారణ్యం, ఒడిషా లాంటి ప్రాంతాలకు పెద్ద ఎత్తున బహుళజాతి కంపెనీలు వెళ్లడం ఇందువల్లే. పెట్టుబడి ఆదివాసీ ప్రాంతాలకు వెళ్లడానికి సహజంగానే ప్రభుత్వాలు సాయం చేస్తాయి. దీని కోసం కొత్త చట్టాలను తీసుకొని వస్తాయి. పాత చట్టాలను కాళ్లకింద వేసి తొక్కుకుంటూ ముందుకు వెళ్తాయి. ఇందులో సహజంగానే బూర్జువా శక్తులకు ఉండే అవినీతి, లంచగొండితనం, పారదర్శకత లేకపోవడం, మోసం వంటివన్నీ పని చేస్తుంటాయి. బూర్జువావర్గంలో ప్రతిపక్షం వాళ్లు, అసమ్మతిదారులు ఈ చట్టాల ఉల్లంఘన గురించి, తప్పుడు చట్టాలు చేయడం గురించి, అవినీతి వంటి వాటి గురించి తరచూ మాట్లాడుతూ ఉంటారు. భూములు, గనులు తమ వర్గంలోనే ఒక బృందం హక్కుభుక్తం చేసుకోవడం గురించి ఆందోళన పడుతుంటారు.

సంపదను, వనరులను రకరకాల పద్ధతుల్లో ఈ దేశ బూర్జువా వర్గం దోచుకోవడం, సామ్రాజ్యవాద సంస్థలకు దోచిపెట్టడం, దానికి అవసరమైన పాలనాపరమైన అనుకూల విధానాలను అమలు చేయడం వంటి వాటితోపాటు ఈ దోచుకున్న వనరుల నుంచి లాభాలు పొందుతున్న తీరు వివరించడం మార్క్సిస్టు రాజకీయార్థిక విమర్శ అవుతుంది. లేకపోతే రాజకీయ విమర్శ దగ్గరే నిలబడి పోయినట్టవుతుంది. సామ్రాజ్యవాదానికి ఉండే వనరుల దోపిడీ అనే స్వభావంపై శ్రద్ధ పెట్టి లాభాలవేట కోసం పని చేసే ఆ వ్యవస్థలోని అంతర్గత తర్కాన్ని విస్మరించినట్టవుతుంది. దండకారణ్యం, గ్రీన్‌హంట్ సందర్భాల్లో ఇంత వరకు వచ్చిన మార్క్సిస్టు విశ్లేషణలో ఈ కోణం పెద్దగా లేనట్టే.

కాలక్రమంలో మన దేశంలో నైపుణ్యంగల శ్రమ చౌకగా అందుబాటులోకి వచ్చాక మైనింగ్‌తోపాటు ఉత్పాదక ప్రక్రియ కూడా పుంజుకుంటుంది. తద్వారా శ్రమశక్తిని కొల్లగొడతారు. మార్క్సిస్టు విశ్లేషణలో శ్రమశక్తిని దోచుకోవడం చాలా కీలకం. మార్క్స్ రాజకీయార్థిక శాస్త్రానికి అందించిన గొప్ప చేర్పు ఇది. పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదంగా పరిణమించాక కూడా ఆయన చేసిన ఈ మౌలిక సూత్రీకరణకు కాలం చెల్లలేదని, పైగా అమానవీయంగా, దుర్మార్గంగా శ్రమశక్తి, అదనపు విలువ దోపిడీ జరుగుతోందని నిరూపించడం ద్వారా మార్క్సిజం ఇప్పటికీ, ఎప్పటికీ అవసరమైన సిద్ధాంతం అని ప్రకటించగలం.

2. దండకారణ్య అభివృద్ధి నమూనా దీర్ఘకాల సుస్థిరత గురించి తప్పక మాట్లాడాల్సి ఉంది. సాల్వాజుడుం, ఆపరేషన్ గ్రీన్‌హంట్ మొదటి, రెండు దశల్లో ఎంతో నష్టాలు జరిగినా అక్కడి ప్రత్యామ్నాయ వ్యవస్థ నిలబడే ఉంది. ఇది ఒక గొప్ప భరోసా. అయితే ఏదైనా ఒక అభివృద్ధి నమూనా సుస్థిరంగా నిలబడి ఉండటానికి ఎన్ని అవకాశాలుంటాయి? వాటికి ఏమైనా అవరోధాలున్నాయా? అని ఆలోచించడం తప్పేమీ కాదు. దండకారణ్య నమూనా పూర్తిగా అక్కడి ఆదివాసీ సమాజానికి సరిపోయే నమూనా. ఆ ప్రత్యేకతలను దృష్టిలో పెట్టుకుంటూనే ఈ పరిశీలన చేయవచ్చు. మామూలుగా ఏ అభివృద్ధి నమూనాకు అయినా పర్యావరణం, స్థానిక వ్యవస్థలు, వనరులు అనే కోణాల్లో దాని సుస్థిరత ఆధారపడి ఉంటుంది. ఈ వైపు నుంచి చూస్తే .. ఈ యుద్ధాన్ని తట్టుకొని నిలబడడంలో ఏవైనా అవరోధాలుంటాయా? అని దీర్ఘకాల ప్రయోజనం దృష్ట్యా ముందస్తుగా ఆలోచించడం కూడా మంచిది.

3. దండకారణ్య నమూనా - ఆధునిక పూర్వ స్థితిలో ఉండే సామాజిక బంధనాలను ఛేదించుకొని హేతువు మీద ఆధారపడడం ద్వారా ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెంది ప్రగతి దిశగా సాగుతున్న ప్రయాణం. అయితే దేశంలోని వివిధ ప్రాంతాల్లోని ఉత్పత్తిశక్తుల అభివృద్ధి వైవిధ్యభరితంగా ఉంది. దండకారణ్యంలోని ఉత్పత్తిశక్తులను అభివృద్ధి చేస్తూ .. ఆ స్థాయికి తగినట్టుగా అక్కడి ప్రత్యామ్నాయ నమూనా పురోగమిస్తోంది. దాన్ని ధ్వంసం చేయడానికి నడుస్తున్న యుద్ధాన్ని ఎదుర్కొని, కాపాడుకోవడం దేశంలోని విప్లవ, ప్రజాస్వామికశక్తుల తక్షణ కర్తవ్యం. ఆ దిశగా రాజకీయ ఆందోళనలు

పుస్తక పరిచయం (సీరియల్)

గతితార్కిక భౌతిక వాదం

- ఐరా గోలోబిన్

(7)

(గత సంచిక తరువాయి...)

స్వేచ్ఛానువాదం : కొడవటిగంటి రోహిణీ ప్రసాద్

అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో తత్వశాస్త్రపు మార్క్సిస్ట్ లెనినిస్ట్ చరిత్ర

(ఒక అమెరికా సంయుక్త రాష్ట్రాల తత్వశాస్త్రపు చరిత్రనే మార్క్సిస్ట్ లెనినిస్ట్ పద్ధతిలో విశ్లేషించడం అవసరమనీ, తక్కిన దేశాలకది వర్తించదనీ కాదు; అటువంటి ప్రయత్నం ఇతర దేశాల విషయంలో జరగలేదు)

అణగారిన వర్గాలూ, అణచబడిన దేశాలూ ప్రాథమిక సామాజిక సత్యాలను అన్వేషించడం మానవు. స్వాతంత్ర్యం కోసం ఎన్ని కష్టాలు పడినా, జరుగుతున్న సంఘటనల తెర వెనక ఏమవుతోందో గమనిస్తూ, అనవసర, ప్రత్యేక విషయాలను లక్ష్యపెట్టకుండా, లోతైన సామాన్య సత్యాలను కనిపెట్టే ప్రయత్నాలు కొనసాగుతూనే ఉంటాయి. ఈ వర్గాల స్వాతంత్ర్య పోరాటాలని బలపరిచి, మార్గదర్శనం చెయ్యగలిగిన తాత్విక సత్యాలు కూడా ఈ ప్రయత్నాల్లో భాగమే. పాలకవర్గాల చరిత్రలో మాత్రం ఇటువంటి ఆలోచనలూ, చర్యలూ అన్నిటినీ అణిచెయ్యడం మామూలే; ఒకవేళ వాటిని ప్రస్తావించినా, వాటికి వక్రభాష్యాలూ, నిందలూ తప్పవు. ఇన్ని పరిమితులున్నప్పటికీ, ఈ ప్రయత్నాల గురించి మనకు తెలిసి నమ్మదగ్గ ఆధారాల్లో, ఆకరాల్లో అనేకచోట్ల కొన్ని వివరాలు మాత్రమే లభ్యమౌతున్నాయి. వీటిద్వారా అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రజల పోరాట చరిత్రను పునర్నిర్మించడం వీలవుతుంది.

రైతులూ, చేతిపనివారూ, తమతమ ఇతర వృత్తులలో ఉత్పాదన చేసేవారూ అందరిదీ ముఖ్యపాత్రే అయినప్పటికీ, వలస యుగంలో అమెరికా ఆర్థిక ప్రగతి ఎక్కువగా బత్తెం కూలీల, బానిసల, అర్ధ భూస్వామ్య నౌకర్ల శ్రమపైనే ఆధారపడింది. వలసవచ్చినవారిలో కొందరు (ముఖ్యంగా వారి సంతానం) సంఘంలో పెటీ బూర్జువా, బూర్జువా తరగతుల్లో పైకి రాగలిగారు. అయితే నల్లవారూ, అమెరికా ఆదిమ తెగలూ, మెక్సికో జాతులూ, ఆసియావాసుల్లో అధిక సంఖ్యాకులకు మాత్రం దేశవ్యాప్తంగా వర్గపీడన తప్పలేదు; దానితో వారి పోరాటమూ ఆగలేదు.

ఈ అల్ప సంఖ్యాకుల, మొత్తం కార్మికవర్గపు సాహిత్యం, సామెతలూ, పాటలూ, పోరాటాలూ అన్నిటిలోనూ కొన్ని దృక్పథాలు కనిపిస్తాయి. ఇవన్నీ సమాజం, మానవ జీవితం, ఆలోచనా విధానాల గురించి స్పష్టంగానూ, భావగర్భితంగానూ వ్యక్తపరిచినటువంటివి. నిరక్షరాస్యత ఒక సమస్యేగాని లోతైన ఆలోచనాశక్తికి అది పెద్ద

ఉధృతం చేయాలి. ఈ పని చేస్తూనే దేశం మొత్తానికి దండకారణ్య నమూనా మాత్రమే ప్రత్యామ్నాయం అవుతుందా? ఆయా ప్రాంతాల్లోని ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి, స్థానిక స్థితిగతులకు తగినట్టు పాలకవర్గ నమూనాకు ప్రత్యామ్నాయాలుంటాయా? అని ఇప్పటి నుంచే ఆలోచించాల్సి ఉంటుంది.

దండకారణ్య నమూనాకు ఆధారమైన స్థానిక వనరులు, స్వావలంబన... అనేవి సాధారణ స్థాయిలో అన్ని ప్రత్యామ్నాయ నమూనాలకూ ఉపయోగపడేవే అయినా ఇంకా చాలా ఆవసరం ఉంటుంది. బూర్జువా వ్యవస్థ ఏ ఏ ప్రాంతాల్లో ఎట్లా వనరులు, శ్రమశక్తి దోచుకుంటున్నదో గుర్తెరిగి దానికి ప్రత్యామ్నాయాలను రచించాల్సి ఉంటుంది.

దండకారణ్య ఉద్యమానికి ఈ యుద్ధకాలంలో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి కాపాడుకోవాలంటే అక్కడి ప్రత్యామ్నాయాన్ని బలంగా బైట ప్రచారం చేయాలి. అప్పుడు సహజంగానే 'ఈ ప్రత్యామ్నాయం ఆదివాసీ సమాజానికి సరిపోయేది కదా? ఇతర ప్రాంతాల మాటేమిట'నే సందేహం ఎదురవుతుంది. విప్లవకారులు ఇతర సమాజాల్లో రాజకీయ ఉద్యమాలు నిర్వహించే అవకాశమే వస్తే వాళ్ల దగ్గర ఆ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయం నిర్మించడానికి అవసరమైన విజన్ ఉందనే నమ్మకం కలిగించాలి. ఇలాంటివి ఏవైనా రాజకీయాల వల్ల, ఆచరణలో అంతిమంగా తేలాల్సి ఉంటుంది. వీలైన వరకైనా అట్లా ఇతర సమాజాల్లో విప్లవాచరణ పెంచితే ఆ దిశగా కొత్త వెలుగు ప్రసరిస్తుంది.

చుట్టుముట్టి మట్టుపెట్టడం అనే పద్ధతి యుద్ధతంత్రంలో ఏ వర్గమైనా అనుసరించేదే. గ్రీన్‌హంట్ రెండు దశల్లో శత్రువు ఈ పద్ధతే అనుసరిస్తున్నాడు. అయినా విప్లవ సైన్యం ఎదిరించి నిలబడింది. దీనికి తోడు ఇతర ప్రాంతాల్లో ప్రత్యామ్నాయాలు నిర్మించడానికి ప్రయత్నించడం వల్ల లేదా దానికి అవసరమైన చర్చ నడపడం వల్ల దండకారణ్యానికి బైటి నుంచి గొప్ప సంఘీభావం దొరుకుతుంది. ఇప్పుడు సంఘీభావం కూడగట్టడమే ముఖ్యం. అది ఎన్ని రూపాల్లో, ఎన్ని విషయాల్లో ఉంటుందో లోతుగా ఆలోచించాలి. శత్రువును కకావికలం చేయడానికి అన్ని వైపుల నుంచి కమ్ముకొని రావాలంటే - విప్లవ మార్గంలో దేశానికి అవసరమైన వేర్వేరు ప్రత్యామ్నాయాలుంటాయనే అవగాహన, వాటి గురించిన చర్చ, వీలైన వరకు ఆ దిశగా రాజకీయ ప్రయత్నం చాలా అవసరం.

దండకారణ్య అభివృద్ధి నమూనా- ప్రగతి భావన గురించి ఈ యుద్ధ కాలంలో సుదీర్ఘ సంభాషణ జరగవలసి ఉంది. అక్కడి ప్రజలు, పోరాటకారులు, రచయితలు చాలా పెద్ద ఎత్తున ఈ పని చేస్తున్నారు. వాళ్లతో మనం గొంతు కలిపాలి. చేయి కలపాలి. వాళ్ల ముందు, మన ముందు.. అంతిమంగా ఈ దేశ విప్లవం ముందు సామ్రాజ్యవాదం, పాలకవర్గం, వ్యవస్థలు పెడుతున్న సంక్లిష్టమైన సవాళ్లను విడమర్చుకోవాలి. దానికి అనేక ఆలోచనలను మేళవించి అవసరమైన, అర్థవంతమైన అన్వేషణ సాగించాలి.

- మార్చి 10, 11 విరసం 23వ మహాసభల ప్రసంగపాఠం

(అయిపోయింది)

ప్రతిబంధకం కాదు.

"ఏవో కొన్ని అరుదైన సందర్భాల్లో తప్ప అమెరికాలోని తత్వశాస్త్ర అధ్యయనమంతా విద్యారంగానికే పరిమితం".[49] అయితే స్వయంశిక్షితులైన కొందరు తత్వవేత్తలు మాత్రం కొంతవరకూ భౌతికవాద, గతితార్కికవైఖరి కలిగి ఉండేవారు. వైజ్ఞానిక ధోరణి ఉన్నా, లేకపోయినా "మొదటి నుంచీ తాత్విక ఆలోచనలూ, భావాలూ, ప్రతిపాదనలూ అమెరికా చరిత్రను మలచడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి".[50]

ప్రజాకవి వాల్ట్ విట్‌మన్ రచనల వల్ల ప్రజాస్వామిక ఉద్యమాల మీద చెప్పుకోదగ్గ భౌతికవాద, గతితార్కిక ప్రభావం ఉండింది. "గడ్డి పరకలు" అనే తన కవితలో విట్‌మన్ అంటాడు.

"ప్రశ్నించ సాహసించనిక దాన్ని,
యదార్ధత నాకు ఆమోదం
ఆద్యంతం రంగరించిన భౌతికవాదం
రూఢి అయిన విజ్ఞానానికి జయం కలగాలి -
ఖచ్చితమైన ప్రయోగాలు పెంపొందాలి".[51]

హెగెల్ గతితర్కాన్ని గురించిన తన వ్యాఖ్యానంలో *(హెగెల్ తత్వశాస్త్రానికి జె. గోస్టిక్ రాసిన టీక గురించిన వ్యాఖ్యానం)* విట్‌మన్ మేధావిగా గాంభీర్యాన్నీ, తన భావాలపై గతితర్కం ప్రభావాన్నీ ప్రదర్శిస్తాడు.

"*మనిషి మనసులో అతి గంభీరమైన భావన ఒకటుంటుంది. ఒకవంక నేను అనే మానవ సహజమైన అవగాహనా, భావాలూ, అంతరాత్మా, మేధావులకు కలిగే ఆనందమూ ఇలాంటివింకా ఎన్నెన్నో ఉంటే, మరొకవంక నేను కానిది అంటే మొత్తం వస్తుగతంగా కనబడుతున్న భౌతిక విశ్వాంతరాళమూ, దాని సూత్రాలూ, వీటన్నిటికీ అవతల స్థల, కాలాల్లో ఏముంటుంది. వగైరా ప్రశ్నలన్నీ ఉంటాయి. వీటినెలా సమన్వయించి వివరించడం, వీటి మధ్యనున్న సంబంధం ఎటువంటిది, అనే ప్రశ్నలకు సమాధానం పైనే విజ్ఞానమూ, కళలూ, దేశదేశాల ఆకాంక్షలూ, మొదలైనవన్నీ ఆధారపడి ఉంటాయి... ఈ అంశాల గురించి ఇప్పటివరకూ జి.ఎఫ్. హెగెల్ అంత బాగా పూర్తి వివరణ ఇచ్చినవారెవరూ లేరు*".[52]

విట్‌మన్ చెప్పేవాటిలో సమన్వయభావనా, సర్వస్వాన్నీ పరిగణించడం, వ్యతిరేక శక్తులను విడదీయరానివిగా భావించడం మొదలైన అంశాలున్నాయి. వీటన్నిటికీ నిర్మాణాత్మక ఆధారాలూ, మూలకారణాలూ హెగెల్ సూత్రాల ద్వారా లభిస్తాయి. అవన్నీ సౌకల్యాన్నీ, వ్యతిరేక శక్తుల సంఘర్షణ ద్వారా కలిగే స్వయంచలనాన్నీ గురించినటువంటివి.

"అన్నిటికన్నా ముఖ్యమైనదేమిటంటే హెగెల్ వివరణ సంఘర్షణ అనేదాన్ని గతితర్కానికి నమూనాగా అర్ధం చేసుకోవడానికి తోడ్పడుతుంది... విట్‌మన్ చెప్పిన ప్రజాస్వామిక సమన్వయానికి ఇది తగిన తత్వధోరణి".[53]

టూకీగా చెప్పాలంటే (బ్రూక్ ఫాం తదితర ఆదర్శ కమ్యూనిస్ట్ సమాజాలను స్థాపించిన) ట్రాన్సెండెంటలిస్ట్‌లనబడే అధిగమనవాద తాత్వికులు వాస్తవాలనుకాక, బూర్జువా వాస్తవాలను అధిగమించే ప్రయత్నం చేశారు. "ట్రాన్సెండెంటలిస్ట్‌లది ఏదో ప్రత్యేక సిద్ధాంతవాద వైఖరి కాదు, భావరహితమైన వ్యాపార సంస్కృతి ఒత్తిడి కారణంగా మనసున కలిగే ఆక్రోశం".[54] ("భావరహితమైన" అనే పదం *తాత్వికపరంగా కాక నీతిపరంగా వాడబడింది. మెటీరియలిజం అంటే భౌతికవాదం, భావరహితం అనే రెండు అర్ధాలు "భౌతికవాదం, ఆదర్శవాదం" అనే మూడో అధ్యాయం మొదట్లో వివరించబడ్డాయి)* వీరికి ప్రముఖ అనుయాయి అయిన రాల్ఫ్ వాల్డో ఎమర్సన్ ఇలా రూఢీగా అన్నాడు. "నేను సోషలిస్టుల ఉదారభావనలనీ, వారి సిద్ధాంతాల గొప్పతనాన్నీ, వాటి ప్రోత్సాహానికి తోడ్పడే ఉత్సాహాన్నీ నిజంగా గౌరవిస్తాను.[55] శాస్త్రాల్లో గతితర్కానికెటువంటి స్థానం ఉందో అతను చెప్పాడు. "నక్షత్రాలను వివరించే ఖగోళశాస్త్రమూ, సంఖ్యలను వివరించే గణితశాస్త్రమూ, స్వభావాలను వివరించే రసాయనశాస్త్రమూ ఉన్నట్టే శాస్త్రాలకు శాస్త్రం ఒకటుంది అదే గతితర్కం. అది నిజానికీ, అబద్ధానికీ విచక్షణ తెలిపే మేధ".[56]

అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో సోషలిజం వేళ్ళూనుకున్నది పంతొమ్మిదో శతాబ్దపు తొలి రోజుల కార్మికవర్గ పోరాటాల్లోనూ, సంఘాన్ని సంస్కరించి ఆదర్శవంతమైన సోషలిస్ట్ సమాజాలను నెలకొల్పే ప్రయత్నాల్లోనూను. 1848 నాటి అనుభవజ్ఞులైన జర్మన్ (జోసెఫ్ వేదర్‌మేయర్ తదితర) విప్లవకారుల రాకతోనూ, 1905 రష్యా విప్లవం తరవాత వలసవచ్చినవారితోనూ సోషలిజం బలపడి, శాస్త్రీయరూపంలో దర్శనమిచ్చి వికాసం చెందింది. మొత్తం మీద "అమెరికా తత్వధోరణికి నిరంతరం కొత్త జీవాన్నీ, దిశనూ ఇచ్చినది కెరటాల్లా వలసవచ్చిన ప్రజలే".[57]

కార్మికతత్వవేత్త అయిన జోసఫ్ డియెట్జెన్ హెగెల్‌ను అధ్యయనం చెయ్యకుండానే గతితర్కంలో అద్భుతమైన కృషి చేశాడు. ఒక సోషలిస్ట్ ప్రచురణకు సంపాదకుడుగా 1888లో అతను హే మార్కెట్ సమ్మెలో బలి అయినవారి తరపున వాదించాడు. "ద పాజిటివ్ ఔట్‌కమ్ ఆఫ్ ఫిలాసఫీ, ఫిలసాఫికల్ ఎస్సెన్స్" అనే తన రచనలూ, అనేక ఉపన్యాసాల ద్వారా డియెట్జెన్ గతితార్కిక భౌతికవాదంలోని ముఖ్యాంశాలకు కార్మికులలో ఆదరణ కల్పించాడు. ఎడ్వర్డ్ బెలమీ సోషలిస్ట్ సమాజం గురించి రాసిన "లుకింగ్ బ్యాక్‌వర్డ్" అనే నవల కూడా బాగా ప్రాచుర్యం పొందిందనేది గమనార్హం.

వైజ్ఞానిక తత్వశాస్త్రం గతితార్కిక భౌతికవాదం అమెరికా సంయుక్త రాష్ట్రాలలో బాగా వేళ్ళూనుకుని ఉన్నటువంటిది. దాని చరిత్ర తప్పక లిఖించబడుతుంది. జ్ఞానవికాసం కలిగించే అటువంటి చరిత్ర వెలువడడానికీ, సోషలిస్ట్ ధోరణి కలిగిన కార్మికవర్గపు ఆవిర్భావానికీ సంబంధం ఉంటుంది.

References:

49. Howard Mumford Jones, *American Humanism: Its Meaning for World Survival, p.24*
50. Werkmeister, *A History of Philosophical Ideas in America, p.3*
51. Quoted in Parrington, *Main Currents in American Thought*, Vol.3, p.81
52. Quoted in Schneider, *A History of American Philosophy*, p.162
53. Ibid., p.163
54. Miller, *The American Transcendentalists*, p.ix
55. Ibid., p.17
56. Seldes, *Great Quotations*, p.237
57. Schneider, *A Hostory of American Philosophy*, P. vii

(ఇంకా ఉంది)

సీరియల్

సూర్యుడు

- కె.వి. కూర్మనాథ్



ఆర్టిస్టు : రాయ్ లిచ్టెన్‌స్టీన్

(3)

(గత సంచిక తరువాయి...)

గత సంచికలో చదివింది హరన్న అనుభవం. హరన్న సూర్యుడి స్నేహితుడు. సూర్యుడు ఆవూరినుంచి వెళ్లిపోయాక అతడిని హరన్న యెన్ని సార్లు కలిసాడో తెలియదు. అసలు కలిసాడో లేదో కూడా తెలియదు. కానీ వాళ్ళకు యెవరు దేనికోసం నిలబడ్డారో తెలుసు. నిలబడగలిగిన విషయాలకోసం నిలబడి తీరాలన్న తత్వం వారిది. ఇద్దరూ అలాగే నిలబడ్డారు. యెవరికి వీలైన పద్ధతిలో వాళ్ళు. ఈ సంచికలో సూర్యుడి ఒకానొక స్నేహితురాలి అనుభవం.

* * *

లత

– స్నేహితురాలు

అన్న కలవకుండా ఉంటే ఇప్పుడు నేనెలా ఉండేదాన్నో నాకు తెలీదు. వూహించలేను కూడా. ఎలాగో ఒకలాగా, యెక్కడో ఒకచోట యేదో ఒక పని చేసుండేదాన్నేమో. బహుశా అసలు బతికి ఉండేదాన్ని కాదేమో!

ఇప్పుడు అన్న లేడు. ఎక్కడో ఒకచోట వున్నాడులే అని అనుకోవడానికి కూడా లేడు. విగత జీవిగా, నిశ్చలంగా వున్న అన్న శవాన్ని ఈ కళ్ళతో చూసాక కూడా ఇంకా ఎక్కడో ఒక చోట ఉండే ఉంటాడని ఎలా అనుకుంటాను? అన్న ప్రాణాలతో ఉండి ఉంటే, సజీవమైన నదిలా ప్రవహిస్తుంటే, మనసారా నవ్వుతుంటే అంతకంటే కావలిసింది ఏముంది నాకు!

కానీ అన్నను మట్టుపెట్టిన వాళ్ళకు తెలియనిది ఒకటి ఉంది. అన్న లేకపోయినా ఇప్పుడిక నాకు వచ్చిన వెలితి లేదు. ఈ

జన్మకి సరిపడా భరోసా ఇచ్చాడు. నా మీద నాకు నమ్మకం ఇచ్చాడు. ఏ తోవలో నడవాలో నేర్పించాడు. బతికినన్ని రోజులు నిప్పు కణికల్లా బతకాలని చెప్పేడు.

* * *

నిజానికి అన్న లేకపోతే చచ్చిపోయి ఉండేదాన్ని. ఒక వేళ బతికి ఉంటే జీవచ్ఛవంలాగా ఉండేదాన్ని తప్ప, బండరాయిలాగా ఉండేదాన్నే గాని ఇలా ఇపుడు నీతో మాట్లాడేదాన్ని కాదు. ఇలా ధైర్యంగా నిలబడగలిగే దాన్ని కాదు, అంది నాతో అన్న గురించిన జ్ఞాపకాలు నాతో పంచుకోమని అంటే.

* * *

నాకు తెలీకుండా, నా ప్రమేయం లేకుండా నేనొక పెను ప్రమాదంలో చిక్కుకున్నాను. నాకొచ్చిన జబ్బేమిటో తెలిసేలోగానే నా జీవితంలో చీకట్లు ముసురుకున్నాయి. తోడు లేకుండా తుపానులో ఒంటరిగా చిక్కుకుపోయాను. నొప్పికూడా తెలీని స్థాయిలో బాధ చుట్టుకుంది. కాచుక్కూచున్న చావు వేటు కోసం ఎదురు చూడాలా, లేకపోతే నేనే చావును కౌగిలించుకుని ఈ చిత్రవధనిఅంతం చెయ్యాలా? అనిమధన పడుతున్న రోజులవి. అప్పటి బాధని, మానసిక పరిస్థితిని ఇప్పుడు మీకు అనువదించి చెప్పగలనా అన్నది సందేహమే. లేకపోతే, ఒకవేళ చెప్పినాయెవరికైనా యెంత అర్థమవుతుందో కూడా సందేహమే నాకు. దేహం నడిచిన దారులు, లోతులు కనిపించినంతగా హృదయంలోని కల్లోలాలు కనిపించవుకదా.

* * *

దాదాపు ఆ రోజుల్లో వచ్చింది అన్న దగ్గర నుంచి కబురు. అప్పుడు తను జైల్లో వున్నాడు. మొదట పట్టించుకోలేదు నేను. కానీ కొన్ని రోజులకి మళ్ళీ కబురొచ్చింది. అన్న గురించి కానీ, పార్టీ గురించి కానీ నాకు పెద్దగా తెలిసిందీలేదు అప్పటికి. యెవరో తెలిసిన వాళ్ళ దగ్గర నుంచి విన్నట్టున్నాడు నా గురించి.

ఇన్నిసార్లు రమ్మంటున్నాడు కదా అని కలవడానికి వెళ్ళేను. ఆ తర్వాత చాలా సార్లు కలిసాను. కానీ ఆ మొదటి సారి కలిసిన అనుభవం ఇంకా గుర్తుంది. కలిసిన వెంటనే మాట్లాడలేదు. యెప్పుడూ అంతే. ఎలా ఉన్నావనో, లేకపోతే 'మొత్తానికి వచ్చేవనో" అని అడగలేదు. ముందు ఒకటి, రెండు నిమిషాల పాటు హాయిగా నవ్వేడు. ఏదో మొక్కుబడి పలకరింపు కాదది. హృదయంతో హృదయాన్ని పలకరించినట్టు, నా మనసుకి కలిగిన కష్టాన్ని గుర్తించి ఓదారుస్తున్నట్టు గాను అనిపించింది. ఎన్నో రోజుల క్రితం తప్పిపోయిన స్నేహితుడు కనిపించినట్టు, ఎన్నో ఏళ్ల తర్వాత కనిపించిన తోబుట్టువును పలకరించినట్టు నవ్వేడు. అప్పుడే కాదు, ఎప్పుడు కనిపించినా అట్లాగే పలకరించేవాడు. ఆ పలకరింపు కోసమే మళ్ళీ మళ్ళీ కలవాలనిపించేది.

మొదటిసారి కలిసింది కోర్టు దగ్గర. అన్నని వాయిదాకోసం తీసుకువస్తున్నారని అక్కడికే తీసుకెళ్లారు. నేను ఆ కోర్టును, అక్కడ ఉన్న మనుషులను, నల్లకోటు వేసుకున్న న్యాయవాదులను వింతగా అమాయకంగా చూస్తున్నాను. అంతలో అన్నా వాళ్ళ వ్యాన్ రావడం, అన్న దగ్గరికియెవరో నన్ను తీసుకెళ్లి పరిచయం చేసారు.

పలకరింపులయ్యాక అడిగేడు, 'మరి యేం చేద్దామని అనుకుంటున్నా'వని.

'ఇదేం ప్రశ్న' అనుకున్నాను. నావరకు జీవితం ముగిసినట్టే అనుకున్నాను కదా. అసలు ఇంకేం ఉందిక్కడ బతకడానికి? యేం చూసుకుని లేదా యేం ఆశించి బతకాలి? 'చనిపోదామని అనుకుంటున్నా'నని చెప్దామనిపించింది ఒక్క క్షణం. కానీ చెప్పలేకపోయాను. సమాధానంగా నవ్వేను. నేను నవ్వి చెప్పినా నేను చెబ్దామనుకున్న విషయం అర్థం అయినట్టుంది.

కానీ యేమీ అర్థంకానట్టే వున్నాడు. నా చదువు గురించి అడిగేడు. డిగ్రీ అయిపోయింది కదా లా చదువు అన్నాడు. 'జోకు గా వుందా' అనుకున్నాను. నేనేమిటీ లా చదవడమేమిటీ అనుకున్నాను. అలా చాలా విషయాలు చాలా తక్కువ సమయంలో మాట్లాడేడు. ఈలోపల కేసు టైమ్ అవడం వల్ల మా సంభాషణ ముగిసింది.

ఆ తర్వాత జైల్లో ములాకత్. కానీ కిటికీకి ఇవతల నేను, అవతల తను ఉండే సరికి యేమీ మాట్లాడలేక దుఃఖం వచ్చింది. జైలర్ తో మాట్లాడి లోపలికి పిలిపించుకున్నాడు. నేను యెందుకు చదవాలో చెప్పాడు.

నా జీవితం ముగింపు మలుపులో ఈ కొత్త మార్గం నాకు దుర్గమమనిపించింది. చివరి అడుగుల కోసం మానసికంగా సిద్ధపడ్డ నాకు ఈ సలహా దుర్భరంగా అనిపించిందా లేకపోతే నా బతుకుమీద ఇంత తిరుగులేని ఆశను చూసి దుఃఖం వచ్చిందా తెలీదు కానీ ఏడుపు పొర్లుకొచ్చింది.

ఆ ఏడుపు నాలోని దుఃఖాన్ని కడిగేసినట్టయింది. నా దుఃఖానికి, నా రోగానికి, నా నొప్పికి, నా వేదనకు, నా నిర్వేదనకు, నా నిరాశకు నేను కారణం కాదు కదా.

నా మనసుకు పట్టిన ముసురు తొలగినట్టయింది. లేదా యెవరో ఆ మబ్బుల్ని చేత్తో అలవోకగా తొలగించినట్టయింది. ఇంకా స్పష్టంగా ఇప్పుడు అర్థమవుతున్నదేమిటంటే నన్నలముకున్న మేఘాల్ని నా చేతుల్తోనే నన్నే తొలగించేటట్టు చేశాడు అన్న. ఇక్కడి సమస్యలకు ఇక్కడే సమాధానం దొరుకుతుందనేవాడు. అసలు సమాధానాలు లేని సమస్యలే ఉండవనేవాడు. నేను నవ్వుకునే దాన్ని అన్న అలా అంటున్నపుడు.

నాకు మా వూళ్ళో మా వాళ్ళు అన్న మాటలు గుర్తుకు

వచ్చేవి. 'దానికలా రాసిపెట్టి ఉంది, దాని కర్మ మనమేం చేస్తా'మని. మొదట్లో నేను కూడా నమ్మేదాన్ని.

ఇదే ఒకసారి అన్నాను అన్నతో. మళ్ళీ ఒక్క సారి అందమైన హాయైన నవ్వు!

ఆ నవ్వు మనల్ని వెక్కిరించినట్టో లేకపోతే చిన్నబుచ్చడానికో అన్నట్టు ఉండేది కాదు.

సమస్య బరువుని తగ్గించేట్టు, ఉపశమనం కలిగించేట్టు ఉండేది.

టేబుల్ మీద చిన్న దరువేస్తూ,
రాతంటరు కర్మంటరు
అది నీ అదృష్టమంటరు
ఆ రాత రాసే కొడుకెవ్వడు
ఆడి మూతిపళ్లు రాలగొట్ట
అని పాడేడు.

అప్పుడు నేనెంత నవ్వేనో! చాలా కాలం తర్వాత ఏడుపు వల్ల కాకుండా నవ్వుతో కళ్ళలో నీళ్ళు వచ్చాయి. అది నేను మారుతున్న కాలం. లేదా అన్న నన్ను మారుస్తున్న కాలం. ఆ నాలుగైదు సంవత్సరాలూ నా జీవితంలో ఒక ముఖ్యమైన దశ. జీవితంపై బోల్డన్ని రంగుల ఆశలతో సీతాకోకచిలుకలాగా యెగిరే నేను గొంగళి పురుగులాగా మారి పోతున్నానేమిటి అనుకునేదాన్ని నన్ను అనారోగ్యం చుట్టుకున్నపుడు. కానీ అన్న ఇచ్చిన ధైర్యంతో నా గొంగళి పురుగు దశ మారడం మొదలయ్యింది. అప్పటికప్పుడు మళ్ళీ బతకడానికి నాకు ప్రత్యేకమైన కారణమేమీ లేదు. అదే అన్నాను తనతో.

'నీ జీవితం నీదే అనుకుంటే ప్రత్యేకమైన కారణం కనిపించకపోవచ్చు. కానీ మన జీవితం కేవలం మనది మాత్రమే కాదు. నీ బతుకు ఇట్లా కావడానికి ఒక కారణం ఉంది కదా. అది ఏదో ఒక విడిసంఘటన కాదు. దానికొక సామాజిక నేపథ్యం ఉంది. సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఇట్లాంటి కారణాలు చాలానే వున్నాయి. వీటివల్ల నీలాటి వాళ్ళు, మన వాళ్ళు చాలామంది బలవుతున్నారు. ఘోరమైన విషయం ఏమిటంటే కనీసం ఈ బతుకుని దుర్భరం చేస్తున్న, నికృష్టం చేస్తున్న ఈకారణాల నేపథ్యం కూడా తెలీదు చాలా మందికి,' అన్నాడు.

'నిశ్శబ్దంగా బతుకుల్ని వెళ్లదీస్తూ గడిపేస్తున్నారు. ప్రాణాలు తీసేసుకుని తమ వరకు తాము అదే సమాధానమని అనుకుంటున్నారు. ఇలా అనుకోవడంలో వాళ్ళ తప్పేమీ లేదు. ఈ వ్యవస్థ అట్లాంటి సమాధానాల్ని ప్రచారం చేస్తుంది. అదే పరిష్కారమని నమ్మిస్తుంది,' అని చెప్పాడు నా మార్పు రోజుల్లో.

"ఎందుకంటే ఈ సమస్యలకు కారణం ఈ వ్యవస్థలో ఉంది. దీనికి పరిష్కారమంటే యేదో ఒక స్థాయిలో దాని ప్రయోజనం దెబ్బతింటుంది. అందుకే సులువుగా ఉండే ఒక దొంగ పరిష్కారాన్ని చూపిస్తుంది. దీనికి వత్తాసుగా కర్మ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొస్తారు. అంటే ఒక విలువైన బతుకుని చెల్లని కాణీగా రద్దు చేస్తారు. మనల్ని మనమే కించపర్చుకునేటట్టు చేస్తారు," అన్నాడు.

జీవితాన్ని మాత్రమే కాదు. పుస్తకాలని కూడా చదివించేడు. నా కాళ్ళ మీద నేను బతికి ఉండగలిగే చదువు చదివేను.

మనిషి మీద మనిషికి ఇంత గౌరవం వుంటుందా? మనిషి అంటే మరో మనిషికి ఇంత ఆపేక్ష వుంటుందా, అని అనిపించేది, అన్న నన్ను ఒక తొవ్వలోకి తెస్తూ ఉన్న రోజుల్లో.

"అందుకే ఇది నీ ఒక్కదాని సమస్య అనుకుంటే తప్పు. సమస్యలకు పరిష్కారం కర్మ కాదనుకుంటే మనం ఈసంగతిని నలుగురికి చెప్పగలగాలి. దానికి మన శక్తినంతటినీ, అది ఎంత తక్కువైనప్పటికీ, వుపయోగించాలి," అని చెప్పేడు.

* * *

అన్నతో కలిసి ఉన్న క్షణాలు అపురూపమైనవి. కలిసిన ప్రతి సందర్భమూ నాకు కళ్ళ ముందు కదలాడుతుంటుంది. నేను నిజంగా జీవించిన క్షణాలవి. మీకు అతిశయోక్తి అనిపించవచ్చు గాని, నేను మళ్ళీ పుట్టడానికి లేదా చచ్చి పోకుండా ఉండడానికి అన్నే కారణం. నా బతుకు కొనసాగింపులో అన్న వున్నాడు. అది నిజం. అది ఎంత నిజమంటే నేను ఇంకా నడుస్తూవుండటం. ఇది మీకు చెప్తూ వుండటం.

అసలు నా గతం చాల కొద్దిమందికి కొద్దిమందికి మాత్రమే తెలుసు. ఇప్పుడు నీతో పరోక్షంగానైనా చెప్పుకోవడం ఎందుకంటే, అన్న ఎక్కడెక్కడ ఎంతమందిలో బతికి ఉన్నాడో చెప్పే అవకాశం వచ్చింది కనుక.

అన్న అమరుడయ్యాడు. మన మధ్య లేడు. కానీ తను లేనట్టుండడు. ఎందుకంటే, తనలో కొంత భాగం -- అది చాల కొంచెమే కావచ్చు -- నాలో ఉంది. జీవితాన్ని సజీవంగా ఉంచగలిగే వాటిని నాలో మిగిల్చాడు. ఆ మేరకు అన్న నాతోనే ఉన్నాడు. అందుకే తను చెప్పిన, అప్పగించిన పనులను చేస్తూనే ఉన్నాను. చేస్తూనే ఉంటాను.

నాకు తెలుసు నాలాగే చాలమందిలో అన్న బతికే ఉన్నాడని. ఒక్కొక్కరూ ఒక్కోపని తలా కొంత చేస్తే అన్న చేసిన పని చెయ్యొచ్చని. నాకందుకే అన్న బతికి ఉన్నాడా లేదా అన్న ఆలోచన కలవర పెట్టడం మానేసింది. అతడు కాగడాలాగా బతికిన రోజుల్లోని వెలుతురు నాలో మిగిలి ఉంది. మిగిలేవుంటుంది. అది నన్ను వెలిగిస్తూనే ఉంటుంది.

(ఇంకా ఉంది)

కరపత్రం

తెలంగాణ కోసం పోరాడటం, గ్రీన్‌హంట్ యుద్ధాన్ని వ్యతిరేకించడం చట్ట వ్యతిరేకమా?

కాశీం, గంటి ప్రసాదం, భారతి, ఆకుల భూమయ్యలపై అక్రమంగా పెట్టిన ఉపా (UAPA) కేసులు ఎత్తివేయాలి.

నిర్బంధ వ్యతిరేక సభ, 27 జూన్, 2012 బుధవారం, సాయంత్రం 6 గంటలకు. ప్రెస్‌క్లబ్, బషీర్‌బాగ్, హైదరాబాద్.
వక్తలు: వేదకుమార్ (తెలంగాణ ప్రజా ఫ్రంట్), నందిని సిధారెడ్డి (మంజీరా రచయితల సంఘం), జూలూరి గౌరీశంకర్ (తెలంగాణ రచయితల వేదిక), పసునూరి రవీందర్ (సింగిడి-తెలంగాణ రచయితల సంఘం), పద్మకుమారి (అమరుల బంధుమిత్రుల సంఘం), వరవరరావు (ఆర్‌డిఎఫ్), అధ్యక్షత: గీతాంజలి (విరసం), ప్రజా కళామండలి మాట, పాట ఉంటాయి.

విరసం కార్యవర్గ సభ్యుడు, కవి, రచయిత వక్త, అధ్యాపకుడు, నడుస్తున్న తెలంగాణ పత్రిక సంపాదకుడు అయిన కామ్రేడ్ కాశీం మీద చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (UAPA) కేసు పెట్టారు. కాశీంతోపాటు అమరుల బంధుమిత్రుల సంఘం అధ్యక్షుడు కామ్రేడ్ గంటి ప్రసాదం, సభ్యురాలు కామ్రేడ్ భారతి, తెలంగాణ ప్రజాఫ్రంట్ అధ్యక్షుడు ఆకుల భూమయ్య మీద ఈ నెల 9వ తేదీన వరంగల్ జిల్లా ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు పెట్టారు.

ఈ కేసు వెనుక ఎప్పటిలాగే పోలీసుల అపూర్వ కల్పనా కథ ఉన్నది. నలభై ఏళ్లుగా విప్లవ రచయితల మీద, ప్రజా సంఘాల మీద తప్పుడు కేసులు పెట్టిన ప్రతిసారీ అల్లిన కుట్రపూరిత ఆరోపణల పర్వం ఈసారీ సాగింది. ఈ నెల తొమ్మిదో తేదీ అర్ధరాత్రి ఆరుగురు విప్లవకారులను వరంగల్ జిల్లా కానాపూర్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో మావోయిస్టు అగ్రనేత అమరుడు కామ్రేడ్ అజాద్ సహచరి పద్మ కూడా ఉంది. ఆమెతోపాటు మరో ఐదుగురిని అరెస్టు చేసి, మర్నాడు ఉదయం వరంగల్‌లో అమరుల బంధు మిత్రుల సంఘం సభ్యురాలు భారతిని అరెస్టు చేశారు. పద్మ తదితరులను భద్రాచలం మీదుగా చత్తీస్‌గడ్ పంపించడానికి ప్రయత్నించిందనే ఆరోపణ మీద భారతిని అరెస్టు చేశారు. భారతికి సహకరిస్తున్నారనే అభియోగం మోపి కాశీం, ప్రసాదం, భూమయ్యలపై కుట్ర కేసుతో (120బి) సహా అన్‌లాఫుల్ యాక్టివిటీ ప్రివెన్షన్ యాక్ట్ (UAPA) కింద కేసు పెట్టారు.

ఈ కల్పనలో మరో ఆసక్తిదాయకమైన వర్ణన ఉన్నది. కాశీం, ప్రసాదం, భూమయ్య పరారీలో ఉన్నారని రిమాండ్ కేసు డైరీలో రాశారు. ఈ ముగ్గురూ తమ రంగాల్లో అత్యంత క్రియాశీల కార్యకర్తలు. కాశీం అయితే దాదాపు ప్రతిరోజు తెలంగాణ సభల్లో, సాహిత్య-సాంస్కృతిక సభల్లో వక్తగా మాట్లాడుతుంటారు. రోజూ హైదరాబాదులోని సారస్వత పరిషత్ కళాశాలలో పాఠాలు చెప్తున్నాడు. క్రమం తప్పకుండా ప్రతీ నెల నడుస్తున్న తెలంగాణ పత్రికను తెస్తున్నాడు. 1998లో ఏర్పడిన తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్ (TSF)కు కన్వీనర్‌గా మొదలు ఈనాటి వరకు ఈ పదిహేను ఏళ్ళలో కాశీం తెలంగాణ ఏర్పాటు కోసం పనిచేస్తూ, మాట్లాడుతూ రాస్తున్నాడు. అతని కార్యరంగం తెలంగాణయే. కనుక తెలంగాణ ఉద్యమాన్ని అణచివేయాలనే కుట్రలో భాగంగానే ఈ కేసును బనాయించారు.

ప్రసాదం రాష్ట్ర వ్యాప్తంగా తమ సంస్థ కార్యకలాపాల్లో తలమునకలై ఉంటారు. ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ చేసిన భూమయ్య తెలంగాణ జనసభ కాలం నుంచి తెలంగాణ ఉద్యమంలో పని చేస్తున్నారు. భారతి వరంగల్ పట్టణంలో తమ సంస్థ తరపున రోజూ ప్రజా ఉద్యమ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటోంది. వీరి కార్యకలాపాల గురించి రోజూ పత్రికల్లో, టీవీల్లో వస్తుంటుంది. మరి వీరు పరారీలో ఉండడం ఏమిటి? పోలీసులు ఒక కుట్ర పన్ని పథకం ప్రకారమే వీరి ప్రజా కార్యకలాపాలను చట్ట వ్యతిరేక చర్యలుగా కట్టుకథను అల్లారు. ఈ నలుగురూ తమ రాజకీయ విశ్వాసాల ప్రకటనలో దాపరికం ఎరుగనివారు. వీరి రాజకీయాచరణ యావత్తూ బహిరంగమేగాని కుట్రకు ఆస్కారమే లేదు.

అయినా పోలీసులు కుట్రను రచించగలరు. అప్రజాస్వామిక చట్టాలు తయారు చేసుకొని వాటిపై ఆధారపడి బతుకీడ్చే ప్రభుత్వాలు రచయితల, ప్రజా సంఘాల కార్యకలాపాలను చట్ట వ్యతిరేక చర్యలుగా భావించగలవు. దీని కోసం ఎంత తప్పుడు ఆరోపణలైనా చేయగలవు. లేకపోతే... ముప్పై ఏళ్ళ నుంచి విప్లవోద్యమంలో అనేక స్థాయిల్లో పని చేస్తున్న పద్మగాని, ఎప్పటి నుంచో కార్యకర్తలుగా ఉన్న మిగతావారుగాని చత్తీస్‌గడ్ వెళ్ళడానికి భారతిలాంటి వాళ్ళు దారి చూపించాలా? అసలు వాళ్ళను కాశీం తదితరులు నిషేధిత పార్టీలోకి కొత్తగా ఇప్పుడు రిక్రూట్ చేయడం ఏమిటి? ఎంత పొంతన లేని ఆరోపణలివి?

విప్లవ రచయితల సంఘం, అమరుల బంధుమిత్రుల సంఘం ఆపరేషన్ గ్రీన్‌హంట్ వ్యతిరేక పోరాటంలో క్రియాశీలంగా ఉండడం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి గట్టి సంఘీభావం ప్రకటిస్తూ భాగం కావడం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ అయితే బూర్జువా పార్టీల అవకాశవాదాన్ని ఎండగడుతూ తెలంగాణ సాధన తన లక్ష్యంగా పని చేస్తుండడమే ఈ అక్రమ కేసులు బనాయించడానికి అసలు కారణం. ఇవేవీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కావు. నిజానికి భారత ప్రభుత్వమే ఈ దేశ ప్రజలపైన, అందునా ఆదివాసులపైన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా యుద్ధం చేస్తోంది. భారత ప్రజల సార్వభౌమాధికారాన్ని కాలరాచి దేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు ఆదివాసీ ప్రాంతాల్లోని అపార సహజ సంపదను దోచిపెడుతున్నది. ఆదివాసీలు దీన్ని వ్యతిరేకిస్తూ పోరాడుతున్నందున కార్పొరేట్ శక్తుల తరపున ప్రభుత్వం అర్ధ సైనిక బలగాలనేగాక ఏకంగా సైన్యాన్ని యుద్ధంలోకి దించింది. విదేశాల మీద ప్రయోగించే యుద్ధతంత్రాన్ని

లేఖలు

ప్రియమైన అరుణతార సంపాదకులకు -

లాల్‌సలాం. నా వల్ల జరిగిన ఒక పొరపాటును దిద్దుకోవడానికి ఈ లేఖ. దయచేసి ప్రచురించగలరు. నేను జార్ఖండ్‌లోని హజారీబాగ్ కేంద్ర కారాగారంలో ఉన్నాను. కొన్ని ఇబ్బందుల మూలంగా అరుణతార అందడం కష్టం అవుతోంది. కొన్నిసార్లు కొన్ని సంచికలు మిస్ కావడమో, ముందూ వెనుకా కావడమో జరుగుతోంది. కాబట్టి ఒక పొరపాటు జరిగింది. జీతన్‌మరాండి తదితరులకు విధించిన ఉరిశిక్ష రద్దు కోసం జరుగుతున్న ఆందోళన సందర్భంగా వరుసగా రెండు అరుణతార సంచికలలో ఈ విషయాలు ప్రచురితమయ్యాయి. (మే-జూన్ 2011; జూలై-ఆగస్టు 2011.) మొదటి సంచికలో కా. అమృత, జీతన్ మరాండి గురించి రాసిన 'రాజ్యం ఆ సంథాలీ సిరింగ్ గొంతు నులమకుండా ఆపాల్సింది మనమే' అన్న వ్యాసంలో తాను 2003లో ఝార్ఖండ్ అభేన్ గురించి రాసి తూర్పు కనుమకు పంపిన వ్యాసం ఎందువల్లనో అచ్చు కాలేదని, ఆ సమాచారం ఇప్పటికీ తెలుసుకోవాల్సినదే కాబట్టి పంపుతున్నానని రాశారు. బహుశా స్థలాభావం వల్ల కావచ్చు. తూర్పు కనుమ లేఖ తరువాత సంచికలో ప్రచురించారు. మొదటి సంచిక నాకు అప్పటికి అందలేదు. తర్వాతి సంచిక మొదలు అందింది. ఒకవైపు నలుగురు అభేన్ కళాకారులకు ఉరిశిక్ష పడిన సందర్భంలో 'ఈ సంఘంపై ఇంకా నిర్బంధం మొదలు కాలేదనే చెప్పాలి' అనే వాక్యం ఉన్న వ్యాసాన్ని దాని విలువైన సమాచారం కోసమే అయినా ఎడిటర్ నోట్ పెట్టి, వెయ్యాల్సింది అనే నా అభిప్రాయాన్ని వ్యక్తిగతంగా పంచుకుంటూ మరికొన్ని విషయాలతో కలిపి అరుణతార మిత్రులకు ఒక లేఖ రాశాను. అయితే అందులోని కొన్ని ముఖ్య విషయాలు అరుణతార పాఠకులకు కూడా అందవలసినవి. నేను బాధ్యతాయుతంగా వ్యవహరించి ఆ విషయాల్ని విడిగా అరుణతారకు రాయవలసి ఉండింది. నేనలా చేయలేదు. సంపాదకులు సహృదయంతో నా పొరపాటుని సహించి దానిలోని అంశాలు కొన్ని విడదీసి సెప్టెంబర్ - అక్టోబర్ 2011 సంచికలో ప్రచురించి తమ బాధ్యత సరిగానే నిర్వర్తించారు. అయితే ఆ క్రమంలో ఒక చిన్న పొరపాటు జరిగింది. కా. అమృత తూర్పు కనుమ లేఖలో చివరగా సంథాలి అని పేరు పెట్టుకోవడం గురించి నేను చేసిన వాఖ్య ఎడిటింగ్‌లో కొంత పొరపాటు అర్థం వచ్చేలా ఉన్నది. రచయిత సంథాలీ ఆదివాసీల కళారూపాల గురించి ప్రస్తావిస్తూ వీళ్ళు-వీళ్ళు అని రాశారు. దానివల్ల ఎవరికైనా కలిగే అభిప్రాయం రచయిత సంథాలీ కాదుకానీ సంథాలీల గురించి తన సహ కామ్రేడ్స్‌కు రాస్తోందనేదే. కాబట్టి చివరికి వచ్చేసరికి లేఖ కర్త పేరు సంథాలీ అని పెట్టుకోవడం అసంజమసంగా అనిపించింది. సంథాలీ తన గురించి తాను చెప్పుకొంటూ తన వాళ్ళని గురించి వీళ్ళు వీళ్ళు అనదు కదా అనేది మాత్రమే నా అభిప్రాయం. లేఖ రాసినది దండకారణ్యంలోని రాగో కావచ్చు, మాడియా కావచ్చు లేదా మన్యంలోని మరో ఆదివాసీనో లేక ఎవరైనా కావచ్చు. అంతే తప్ప 'ఆదివాసుల్లో భాగమై ఉద్యమం చేస్తున్న రచయిత ఇట్లా రాయకుండాల్సింది' అనేది నా అభిప్రాయం ఏ మాత్రం కాదు. ఈ అచ్చు పొరపాటుకు కారణం ఎవరైనా - పీడిత ప్రజలతో మమేకమై పోరాటం చేస్తూ అలాంటి అభిప్రాయం కలలో కూడా రావడానికి అవకాశం లేని కా. అమృతకు ఈ వాక్యం ఎంత క్షోభ కలిగించగలదో నాకు తెలుసు. అందుకే పత్రికా ముఖంగా రచయిత కా. అమృతకు క్షమాపణలు తెలుపుకుంటున్నాను. ఇది పొరపాటే తప్ప నాకే మాత్రం అలాంటి ఉద్దేశ్యం లేదని మరోసారి తెలియజేస్తున్నాను.

ఈ సందర్భంగా మరికొన్ని విషయాలు - కా. జీతన్ తదితరుల ఉరిశిక్షకి వ్యతిరేకంగా బయట జరిగిన ఆందోళన అనేక చోట్ల వివిధ రూపాల్లో పత్రికలలో చదివి ఉత్తేజం పొందాం. కాని పత్రికలలో కవర్‌కాని పోరాటాలు అనేకం జైళ్ళలోనూ జరిగాయి. తీర్పు వినిపించిన వెంటనే వాళ్ళ నలుగురినీ బట్టలు కూడా తీసుకోనివ్వకుండానే ఆఘమేఘాల మీద హజారీ బాగ్ కేంద్ర కారాగారానికి తరలించారు. జార్ఖండ్‌లోని ప్రతి చిన్నా పెద్దా జైలులో నిరాహార దీక్షలు జరిగాయని సమాచారం. బీర్సాముండా కేంద్రగారాం రాంచీ, జయప్రకాష్ నారాయణ్ కేంద్ర కారాగారం హజారీబాగ్, గిరిఢీ, లాతేహార్‌లోని జిల్లా కారాగారాలతోపాటు నాగ్‌పూర్ కేంద్ర కారాగారంలో (రెండుసార్లు) నిరాహార దీక్షలు జరిగాయి. గిరిఢీ జైలులో రాజకీయ

దండకారణ్య ఆదివాసీ స్థావరాల మీద అమలు చేస్తోంది. లక్షలాది సైన్యంతో, మానవ రహిత విమానాలతో దాడులు చేయిస్తోంది.

ఈ దుర్మార్గాన్ని సహజంగానే విరసం, అమరుల బంధుమిత్రుల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ సంఘాలు ఎంచుకున్న రంగాల్లో ఈ అంతర్యుద్ధానికి వ్యతిరేకంగా పని చేస్తున్నాయి. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసుకోవడానికి తెలంగాణ ప్రజలు చేస్తున్న పోరాటంలో కలిసి నడుస్తున్నాయి. దండకారణ్యానికి సైన్యం కదిలిపోయిన సమయంలోనే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని అణచివేయడానికి తెలంగాణ జిల్లాలకు, హైదరాబాదుకు ప్రత్యేక బలగాలు వచ్చాయి. పోరాటం, ధిక్కారం, న్యాయమైన ఆకాంక్ష ఎక్కడ... ఉంటాయో అక్కడికి బరితెగించి భారత ప్రభుత్వం సైన్యాన్ని పంపిస్తోంది. రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్యాన్ని సైనిక పద ఘట్టనలకు బలి ఇవ్వడానికి పాలకవర్గానికి సిగ్గనిపించడం లేదు. పైగా ఈ దేశ ప్రజల స్వావలంబనను, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కోరుకొనే దేశభక్తులను, విప్లవకారులను, ప్రజాస్వామికవాదులను అణచివేయడానికి ఉపా లాంటి దుర్మార్గ చట్టాలను తయారు చేసుకుంటోంది. తనకు ఎవరు, ఎప్పుడు కంటగింపుగా తయారవుతారో... వారి మీద ఈ చట్టాలను ప్రయోగించి ఒక తప్పుడు కథనాన్ని వినిపిస్తోంది.

ఈ రాష్ట్రంలో నలభై ఏళ్ళకుపైగా పాలకులు తయారు చేసుకుంటున్న అన్ని అప్రజాస్వామిక చట్టాల కింద విప్లవ రచయితలను నిర్బంధించడం ఆనవాయితీగా వస్తోంది. ఇప్పుడు విరసం నాయకుడు కాశీం మీద ఈ ఉపా కేసు పెట్టడం ఈ నిర్బంధాల చరిత్రలో భాగమే. తెలుగు నేలలో ఒక రచయిత, కవి, అధ్యాపకుడి మీద ఈ కేసు పెట్టడం ఇదే మొదలు. కనుక రచయితలు, కవులు, కళాకారులు, బుద్ధి జీవులు ఈ అక్రమ కేసుకు వ్యతిరేకంగా గొంతెత్తవల్సి ఉంది. కాశీంతో సహా మిగిలిన ప్రజా సంఘాల నేతలపై అక్రమ కేసులు ఎత్తివేయాలని ఉద్యమించాల్సి ఉంది. అందులో భాగంగా తలపెట్టిన ఈ సభకు అందరికీ ఆహ్వానం.

విప్లవ రచయితల సంఘం

జూన్ 20, 2012

లేఖలు

ఖైదీలతోపాటు సామాన్య ఖైదీలుసైతం పాల్గొన్నారు. ఇది నాకు తెలిసిన సమాచారం. నాకు తెలీని సమాచారం ఇంకా ఉండే ఉంటుంది. ఈ సమాచారం ఇప్పుడు రాయడానికి కారణం ఈ సమస్య ఇంకా సమసి పోకపోవడమే. నవంబర్-డిసెంబర్ 2011 నుంచి వెలువడిన అరుణతార సంచికలు ఇంకా నేను చూడలేకపోయాను కనుక నా ఈ సమాచారం పాతదైపోయి ఉండొచ్చు. జీతన్ తదితరులను హైకోర్టు నిర్దోషులుగా నిర్ణయించిన తర్వాత హజారీబాగ్‌లో ఒంటరిసెల్‌లలో మగ్గుతున్న అనీల్‌రామ్, ఛత్రపతి మండల్, మనోజ్ రాజ్వర్‌లు విడుదలయ్యి స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారు. జీతన్ అప్పటికి రాంచీ కేంద్ర కారాగారంలో ఉన్నాడు. తనపైన మరికొన్ని కేసులు ఉండటం వల్ల తాను విడుదల కాలేదు. తర్వాత ఆ అన్ని కేసుల్లోనూ బెయిల్ వచ్చింది. బెయిల్ దార్లను ప్రొడ్యూస్ చేశాక అన్ని సంబంధిత జైళ్ళ నుండి విడుదల కోసం జారీ అయిన కాగితాలు రాంచీ జైలుకి అందడానికి గంటముందు జీతన్‌పై క్రైం కంట్రోల్ ఏక్ట్ 2005 (సి.సి. ఏక్ట్)ని ప్రయోగించారు. స్థానికంగా ఉన్న పేరు గూండా యాక్ట్ - సాంకేతికంగా ప్రివెంటివ్ డిటెన్షన్. ఈ మధ్యకాలంలో రాజకీయ ఖైదీలను విడుదల కానీకుండా ఉండడానికి జార్ఖండ్ ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతి ఇది. ఇలా జీతన్ విడుదల కాకుండా అడ్డుపడ్డాక, రాజ్యం సుప్రీంకోర్టులో అపీల్ చేసింది. అది మంజూరయ్యి ఈ నలుగురూ సుప్రీంకోర్టులో మరోసారి ట్రయల్‌ని ఎదుర్కోబోతున్నారు.

ఈ అక్రమ కేసులు, వేధింపులకి వ్యతిరేకంగా రాజకీయ ఖైదీలం ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తున్నాం. కాని వాటికి ఉన్న అనేక పరిమితుల వలన వాటికి మద్దతుగా బయట కూడా పోరాటాలు జరిగినప్పుడే విజయం సాధించగలం. ఆంధ్రప్రదేశ్‌లో వలె మిగతా రాష్ట్రాలలో కూడా సిఆర్‌పిపి బలపడి క్రియాశీలకంగా పనిచేస్తుందని ఆశిస్తున్నాం.

విప్లవాభినందనలతో
ఎ.ఆర్.
మే 2012

ఇక్కడి ప్రియాతి ప్రియమైన గురు, బంధు, మిత్రులను, అలవాటైన పరిసరాలను వదలి, హైదరాబాద్ - దక్కన్ నుండి దండకారణ్యంలోని వనాలకు వలసపోయి, మీ విద్యా వ్యాసంగాలను, శక్తి సామర్థ్యాలను, సాహసాన్ని అడవి జనులకు అండగా నిలిపి, వారి తలలోని నాల్కలైన మీరు... నీవు నీజీవిత భాగస్వామి, మీ సహచరులైన సీనియర్ జూనియర్ కామ్రేడ్లందరూ - మా విప్లవాభినందనలు స్వీకరించవలసిందిగా కోరుతున్నాను.
అందరికీ లాల్ సలామ్....

మనదేశ వన సంపదనూ, ఖనిజ సంపదనూ స్వదేశ, విదేశ గుత్త పెట్టుబడీదారులకు అప్పనంగా అప్పజెప్పి ఆ సంపదను తరలించకపోవడానికి విశాలమైన రహదారులను, ఓడరేవులను అభివృద్ధిపరచి - తమ లాభాలేమో తాము చూసుకొని దేశాభివృద్ధి సాధించినామని చెప్పుకొనజూచే గోముఖ వ్యాఘ్రాలు;పయోముఖ విషకుంభాలైన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, హృదయ శల్యాలైన మీరు - నిజమైన దేశభక్తులందరికీ కన్నుల పండువైనారు.

సాహసికులు, సత్యధర్మ పరాయణులు, బడుగు జీవులైన, ఆదివాసీలకు, ఆత్మవిశ్వాసాన్ని, గెరిల్లా యుద్ధ తంత్రాన్ని నేర్పి శక్తివంతమైన, స్వచ్ఛందమైన ప్రజా సైన్యాన్నేర్పరచుకొన్న మీ తీరు శ్లాఘనీయం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంయుక్తంగా, విడివిడిగ్గా వేతన జీవులైన వేలాది రక్షకభటులతో, అర్థ సైన్యాలతో, అడవంతా, అడుగడుగునా జల్లెడ పడుతున్న సమయంలో కూడా - అధర్మం వైపు నిలిచి అసువులు బాయకూడదనీ, ఆయుధాలను త్యజించి, ప్రాణాలు కాపాడుకోండనీ, చెట్టు చెట్టుకూ కొమ్మకొమ్మకూ అంటించిన ప్రకటనలతో పోలీసు బలగాలకు తెలియజేసి; ధర్మం మీ వైపే ఉందనీ, ధర్మానికి విజయం తథ్యమనీ, దృఢ విశ్వాసంతో పురోగమిస్తున్న మీకు తుది విజయం వీలైనంత త్వరలో లభించాలని ఆకాంక్షిస్తున్నాను.

మీ సమర విజయానికి, సంసిద్ధతకు తోడు, రహస్య గోపనమునకు సమాన ప్రాధాన్యతకలదనుట మీకు తెలియనిది కాకున్నా-ఆ విషయంలో మీరు కొంత అలసత్వంలో ఉన్నారేమోనని, బాహ్య ప్రపంచానికనిపిస్తున్నది.

మీ పార్టీ అగ్ర నాయకులు, అమరులైన వారైనా, పట్టుబడి కారాగారాల్లో మగ్గుతున్న వారైనా వారి అలసత్వం కారణంగానో, సహచరుల విశ్వాస ఘాతకానికో బలైన వారే.

వస్తు వినియోగ సంస్కృతి, వ్యక్తి వాదం ఉరుకులు పరుగులతో విజృంభిస్తున్న ఈ బయటి ప్రపంచంలో, త్యాగాలను అభినందించేవారెక్కడైనా అగుపిస్తారేమో కాని, ఆచరించేవాడిని అంజనమేసి వెతకావాల్సిందే.

విప్లవం అనివార్యమైనప్పుడు, తన నాయకత్వాన్ని తానే సృష్టించుకొంటుందన్న మీ అధినాయకుని పలుకులే ఆశాజ్యోతులు. వీరెట్లా నాయకులైనారని అనిపించుకోకుండా, వీరెందుకు నాయకత్వ స్థానాన్ని అందుకోలేదనే విధంగా మీ ఆచరణ ఉన్నప్పుడే-విజయం కరతలామలకమౌతుంది. అధినాయకుల ఆశలు ఫలిస్తవి.

ప్రజల్లో సమానత్వం, సౌభ్రాతృత్వం సాధించినపుడే ప్రజాసార్వభౌమాధికారం నిలుస్తుంది - వికసిస్తుంది - విజయవంతమౌతుంది. అవి పూర్తిగా లోపించి, ధనస్వామ్యపు విష కౌగిలిలో నలిగిపోతున్నందుననే, ఈ వ్యవస్థ సమూలంగా నశించి, పై విలువల ఆధారంగా నూతన సమాజం స్థాపించబడాల్సిన అవసరముంది. స్త్రీలు, బాలలు, వృద్ధులందరికీ ఈ విషయాలను స్పష్టంగా చెప్పవలసిన బాధ్యత ప్రతి విప్లవ కార్యకర్తపై ఉంది. సమాజ రుగ్మతను సరిదిద్దడం సంస్కరణల వల్ల సాధ్యంకాదని, అరవై ఏళ్ళ స్వాతంత్ర్యానుభవం ఈ దేశవాసులెదుట స్పష్టంగా అగుపిస్తున్నది.

విప్లవకారుల, విప్లవాభిమానుల దీక్షాదక్షతలపైననే, వజ్ర సంకల్పంపైననే, రుజాగ్రస్త భారతం-జవసత్వాలు పొంది సుందర భారతం కాగలుగుతుంది. మీ, మా నడకలు, చేతలు, ఆలోచనలు, ఆ వైపుగానే సాగాలనే ఆకాంక్షతో,

హృదయపూర్వక దీవెనలతో ముగిస్తున్నాను.

మీ శ్రేయోభిలాషి
నాన్న

గమనిక:- మన ఉమ్మడి కుటుంబంలో, మీ పంథా అంగీకరించే వారైనా, విభేదించేవారైనా మీ సుఖ శాంతులను కోరేవారే. అవసరమై కోరితే తోచిన సహాయాన్ని అందించేవారే. అయాచితంగానే తమ సహాయాన్ని అందించిన కొందరు ఆత్మీయుల చర్యలను బట్టి ఇది నా అంచనా.

-: స్వీకారం :-



మా ఊరి కథలు
రచయిత :
డా॥ పి. విజయలక్ష్మి
ప్రచురణ :
మహిళా మార్గం
వెల : రు. 60/-
పేజీలు : 142



కొత్త బాటలు వేస్తూ...
మహిళా మార్గం కథలు
ప్రచురణ :
మహిళా మార్గం
వెల : రు. 80/-
పేజీలు : 252



ప్రజాకవి కాళోజీ
సాహిత్య సమాలోచన
సంపాదకులు :
డా. గంటా జలంధర్ రెడ్డి
వెల : రు. 300/-
పేజీలు : 632



జగిత్యాల నుంచి
జంగల్‌మహల్ దాకా
లాంగ్‌మార్చ్
రచయిత :
కెనరీ
ప్రచురణ :
విప్లవ రచయితల సంఘం
వెల : రు. 15/-
పేజీలు : 20



నడుస్తున్న దారి
గత దశాబ్దపు తెలుగు
సమాజ విశ్లేషణ
ప్రచురణ :
భాస్కర్ స్మృతి
వెల : రు. 50/-
పేజీలు : 152



సోమేపల్లి
పురస్కార కథలు
ప్రచురణ :
రమ్యభారతి
వెల : రు. 100/-
పేజీలు : 198



ఛూటే ఏరిన రచనలు
ప్రచురణ :
దిక్సూచి ప్రచురణలు
వెల : రు. 125/-
పేజీలు : 366

కిషన్‌జీ యాదిలో
ప్రచురణ :
ఎర్రనక్షత్రం ప్రచురణలు
వెల : రు. 10/-
పేజీలు : 96



ఎర్రమట్టి బండి
రచయిత :
తైదల అంజయ్య
ప్రచురణ :
మంజీర రచయితల సంఘం
వెల : రు. 70/-
పేజీలు : 126



అంబేద్కర్
ఓ అగ్ని ప్రవాహం
విగ్రహ విధ్వంస నిరసన
కవిత్వం
వెల : రు. 20/-
పేజీలు : 31



బీల - భూమి -
సముద్రం
రచయిత :
రెడ్డి రామకృష్ణ
వెల : రు. 30/-
పేజీలు : 54



ఓడిపోతానని
తెలిసికూడా
రచయిత :
మానేపల్లి
ప్రచురణ :
బుక్స్ అండ్ బుక్స్
వెల : రు. 65/-
పేజీలు : 148



జ్ఞాపకాలు
(అనుభూతుల సంకలనం)
రచయిత :
డా. కె. సుబ్బనాచారి
ప్రచురణ :
జన విజ్ఞాన వేదిక
వెల : రు. 25/-
పేజీలు : 88



మన్యం వెలుగులు
(కామ్రేడ్స్ బి.కె. కరుణల స్మృతిలో)
ప్రచురణ :
దిక్సూచి ప్రచురణలు
వెల : రు. 20/-
పేజీలు : 60



వీరవనం
వడ్డెబోయిన శ్రీనివాస్ దీర్ఘ కవిత
ప్రచురణ :
గోదావరి సాహితి
మిత్రులు
వెల : రు. 10/-
పేజీలు : 24

KLVA101M160

ARUNATARA ... Cultural Telugu Monthly Journal of Revolutionary Writers' Association (VIRASAM)
● RNI Regn.No.21152/72 ● Published on 17/08/2012 292 - May - June, 2012

నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుదాం...

UAPA

మాటకు స్వాతంత్ర్యం.. చేతికి చలనం...
నడకకు చైతన్యం....
లేకుండా చేయడానికి పుడుతూనే ఉంటుంది

ఓ.... నల్లచట్టం

68

Edited, printed, published and owned by Chalasani Prasad, H.No. 33-13-3, Seetharampuram, Vijayawada - 520 002
Printed at Nagendra Printing Press, Vijayawada - 520 002.
Editor : Chalasani Prasad

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA101M160
పుస్తకం పేరు	అరుణతార
తారీఖు	08 February 2025
ముందు అట్ట	[illegible]
వెనుక అట్ట	[illegible]
మొత్తం పేజీలు	69
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	Naima
పేజీలు విడదీసినది	Bhanu
స్కాన్ చేసినది	Shaymila
పరీక్ష చేసినది	HASEEMA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good